19-02Pg1exHMNWJQEBPR:Layout 1 2/19/23 12:40 AM Page 1



గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ 2023
మార్చి 3-4, విశాఖపట్నం..
www.advantageap.in



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త




ఎడ్వాంటేజ్ ఆంధ్రప్రదేశ్
వనరులు విస్తారం..
అవకాశాలు అపారం...
మార్చి 3-4, విశాఖపట్నం..
www.advantageap.in



epaper.vaartha.com WWW.VAARTHA.COM శ్రీకాకుళం : fb.com/vaartha

PUBLISHED FROM SRIKAKULAM, VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM

19-2-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 19, పేజీలు : 10+6 వెల : 8.00



విశాఖపట్నంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ కు ప్రతి ఒక్కరిని సాదరంగా ఆహ్వానిస్తున్నాను.
మా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పరిశ్రమల స్థాపన, వ్యాపార నిర్వహణ ఎంత సులభతరమో, సరళతరమో స్వయంగా వచ్చి చూడండి..
- మీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి
శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి



## గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ 2023

మార్చి 3-4, విశాఖపట్నం..

www.advantageap.in

## ఎడ్వాంటేజ్ ఆంధ్రప్రదేశ్

## వనరులు విస్తారం.. అవకాశాలు అపారం...

### ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో నెంబర్ వన్ ర్యాంక్

ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో వరుసగా గత మూడేళ్లు దేశంలోనే మొదటి స్థానం.. స్టేక్ హోల్డర్స్ ఫీడ్ బ్యాక్ ఆధారంగా నిర్వహించిన సర్వే ద్వారా ఇది సాధించడం గమనార్హం..

### రెండంకెల వృద్ధి రేటు

రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తిలో 2021-22లో దేశంలోనే అత్యధికంగా 11.43 % వృద్ధిరేటు నమోదు..

### పటిష్టమైన మారిటైమ్ మౌలిక సదుపాయాలు

974 కి.మీల తీరంతో దేశంలోనే 2వ అతిపెద్ద సముద్ర తీరం గల రాష్ట్రం.. ఇప్పటికే ఉన్న 6 పోర్టులు, రాబోయే 4 పోర్టులతో ఆగ్నేయాసియాకు ముఖ ద్వారంగా మన రాష్ట్రం..

### పారిశ్రామిక అనుకూల వాతావరణం

పరిశ్రమ అనుకూల విధానాలు.. సమర్థ నాయకత్వంతో కూడిన ప్రభుత్వం.. దేశంలో రాబోతున్న 11 ఇండస్ట్రియల్ కారిడార్లలో 3 ఆంధ్రప్రదేశ్ లోనే..

### అవార్డులు

- లీడ్స్ (లాజిస్టిక్స్) అవార్డు 2022
- ఎనర్షియా (విద్యుత్) అవార్డు 2022
- పోర్టులెడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్స్‌లో ఈటీ అవార్డు 2022

### ఇవీ మా బలాలు

- విస్తారంగా భూమి లభ్యత
- అపారమైన ఖనిజ సంపద
- పుష్కలంగా నీటి వనరులు
- నిరంతర విద్యుత్ సరఫరా
- నైపుణ్యం కలిగిన యువత
- ఆరు విమానాశ్రయాలు
- రాబోయే 4 పోర్టులతో కలిపి మొత్తం 10 పోర్టులు..



ఏరోస్పేస్ & డిఫెన్స్ | అగ్రి & ఫుడ్ ప్రాసెసింగ్ | ఆటోమోటివ్ & ఎలక్ట్రికల్ వాహనాలు | ఎలక్ట్రానిక్స్ & ఐటీ | ఆరోగ్య భద్రత & వైద్య పరికరాలు | పరిశ్రమలు & లాజిస్టిక్స్ మౌలిక వసతులు | MSME లు, స్టార్టప్‌లు & నూతన ఆవిష్కరణలు | పెట్రోలియం & పెట్రో కెమికల్స్ | ఫార్మాస్యూటికల్స్ & లైఫ్ సైన్సెస్ | పునరుత్పాదక శక్తి | విద్య & నైపుణ్యాభివృద్ధి | వస్త్రాలు & దుస్తులు | పర్యాటకం & ఆతిథ్యం

శ్రీ గుడివాడ అమర్‌నాథ్, పరిశ్రమలు, మౌలిక వసతులు, పెట్టుబడులు, వాణిజ్యం మరియు ఐటీ శాఖా మాత్యులు

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

19-02Pg2exHMNWJQE:Layout 1 2/19/23 12:41 AM Page 1





శనివారం నోయిడాలో హస్తకళల ఎగ్జిబిషన్‌ను పరిశీలిస్తున్న కేంద్రమంత్రి గిరిరాజ్ సింగ్, తదితరులు

# తారక రత్న మరణం పట్ల సిఎం కెసిఆర్, మాజీ సిఎం చంద్రబాబు సంతాపం

## పాదయాత్రను నిలిపివేసిన నారా లోకేష్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి 18:** ప్రముఖ నటుడు నందమూరి తారకరత్న మరణం పట్ల తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు సిఎం తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఇదిలా ఉండగా, నందమూరి తారకరత్న మృతితో టిడిపి యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్రకు బ్రేక్ పడింది.

తారకరత్నకు నివాళులు అర్పించేందుకు లోకేశ్ ఆదివారంనాడు ఉదయం హైదరాబాద్‌కు బయలుదేరుతున్నారు. బావా అంటూ ఆప్యాయంగా పిలిచే ఆగొంతు ఇక నాకు వినిపించదని, నేనున్నా నంటూ నా వెంట నడిచిన ఆ అడుగులు చప్పుడు ఆగిపోయిం దన్నారు. మాజీ సిఎం నారా చంద్రబాబు నాయుడు సంతాపం తెలిపారు. నందమూరి తారకరత్న మరణ వార్త తీవ్రమైన దిగ్భ్రాంతిని బాధను కలిగించిందని పేర్కొన్నారు.

### తారకరత్న మృతి బాధాకారం: కాసాని జ్ఞానేశ్వర్

సినీ హీరో,తెలుగుదేశం పార్టీ నేత నందమూరి తారకరత్న మృతి పట్ల తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు.ఉజ్వల రాజకీయ భవిష్యత్తు ఉన్న ఆయన చిన్న వయస్సులోనే మరణించడం బాధాకరమన్నారు.

### తారకరత్న మరణం దిగ్భ్రాంతికి గురి చేసింది: అచ్చెన్నాయుడు

టిడిపి యువకెరటం నందమూరి తారకరత్న ఇక లేరన్న వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని టిడిపి ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. తిరిగి వస్తారనుకున్న తారకరత్న తిరిగి రాని లోకాలకు వెళ్లడన్ని నమ్మలేకపోతున్నామని పేర్కొన్నారు.

# తారకరత్న అకాల మరణం అత్యంత బాధాకరం: ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని కోరుకున్నాం. కాని విధి మరోలా తలచింది. నందమూరి తారకరత్న అకాల మరణం అత్యంత బాధాకరం. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని ప్రార్థిస్తున్నాను. అభిమానులకు నా ప్రగాఢ సానుభూతి.

# ఆదాయ వృద్ధిలో ఎపి నం.1

≫ వంగా 8ఫిషింగ్ హార్బర్లు నిర్మిస్తోందన్నారు. టెక్స్‌టైల్ క్లస్టర్లు కోల్డ్ చైన్లు ఏర్పాటు చేస్తున్నారు.ఈ విధమైన నిర్దిష్ట చర్యలు ప్రణాళిక ద్వారా ఓడరేవులు,పోర్టులపై ఆధారపడిన పరిశ్రమలను ప్రోత్సహించడం,తద్వారా ఆర్థిక పురోగతి సాధించడంతో పాటు,సువిశాల తీర ప్రాంతం ఉన్న రాష్ట్రంలో నూతన ఆర్థిక నగరాల నిర్మాణం జరిగే విధంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. దేశంలో ఆదాయ వృద్ధిలో ఏపీ ముందంజ ఉందన్నారు. 11.43శాతంగా వృద్ధి రేటు ఉందన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ప్రపంచ వేదికపై ఏపీని నిలబెట్టడానికి మీ సహకారం మాకు అవసరమన్నారు.ఈ విషయంలో ప్రధాన మోడికి కృతజ్ఞతలు తెలిపారు. ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో ఏపీ వరుసగా మూడేళ్లు నుంచి నంబర్‌వన్‌గా ఉంటోందని తెలిపారు.ఏపీలో పెట్టుబడులకు ఉన్న అనుకూల పరిస్థితులను వివరించారు.పారిశ్రామిక వేత్తలు ఇప్పన్న ఫీడ్ బ్యాక్ కారణంగానే తమ రాష్ట్రం ఈ ప్రగతిని సాధించిందన్నారు.రాష్ట్రంలో ఖనిజ సంపద పుష్కలంగాలో ఉందన్నారు.48 రకాల ఖనిజాలు ఇక్కడ ఉన్నాయన్నారు.దేశంలో ప్రధాన నరేంద్రమోడీ 11 ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు అనుమతినిస్తే, వాటిలో మూడు రాష్ట్రానికి రావడం శుభ పరిణామంగా తెలిపారు. పరిశ్రమలకు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే వారికి సింగిల్ డెస్క్ సిస్టమ్ ద్వారా 21 రోజుల్లోనే ఇండస్ట్రియల్ ఫర్మిట్స్ అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే ఆరు విమానాశ్రయాలున్నాయన్నారు. మూడు అంతర్జాతీయ స్థాయిలో ఉన్నాయన్నారు.త్వరలోనే కొన్ని అందుబాటులోకి వస్తాయని వివరించారు. ఆరు పోర్టులు ఉన్నాయన్నారు.అదనంగా మరి కొన్ని పోర్టులు అందుబాటులోకి వస్తాయన్నారు. రాష్ట్రంలోని 9 ఫిషింగ్ హార్బర్లలో తొలిదశలో నిర్మాణం చేపడుతున్న 4 ఫిషింగ్ హార్బర్లను త్వరలో పూర్తి చేస్తామని సిఎం జగన్‌కు అధికారులు వివరించారు. తొలిదశలో ఉప్పాడ (తూర్పు గోదావరి), నిజాంపట్నం (గుంటూరు), మచిలీపట్నం (కృష్ణా), జువ్వలదిన్నె (నెల్లూరు) జిల్లాల్లో ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం, రెండో విడతలో చేపడుతున్న మిగిలిన 5 హార్బర్ల నిర్మాణాన్ని నిర్దిష్ట కాలపరిమితిలోగా నిర్మిస్తామని సిఎంకు అధికారులు తెలిపారు. ఈ 5 ఫిషింగ్ హార్బర్లకు త్వరలోనే టెండర్లు ఖరారు చేస్తామని అధికారులు తెలిపారు. ఫేజ్–2లో బుడగట్లపాలెం (శ్రీకాకుళం), పూడిమడక (విశాఖపట్నం), బియ్యపుతిప్ప (పశ్చిమ గోదావరి), ఓడరేవు (ప్రకాశం), కొత్తపట్నం (ప్రకాశం) జిల్లాల్లో ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం కానున్నాయని అధికారులు సిఎం వైఎస్ జగన్‌కు వివరించారు. నౌకాశ్రయ ఆలోచ్యను బాగుచేయడానికి ఇప్పటి వరకు టెండర్లు పిలిచామన్నారు. మిగిలిన పోర్ట్ కూడా ఎక్కడైనా టెండర్లు పిలవకపోతే వెంటనే పిలవాలన్నారు. విజయవాడ– బెంగళూరు, విశాఖ పీలానగర్–సబ్బవరం, అనకాపల్లి నుంచి ఆనందపురం రోడ్ లో ప్లైవోవర్లురోడ్లు,వంతెనలు పూర్తయిన చోట అప్రోచ్ రోడ్ల నిర్మాణం జరుగుతుందన్నారు. ప్రభుత్వ సంబంధిత వ్యాపారంగంలో అత్యంత పురోగతిని సాధించిందని తెలిపారు.ఈ క్రమంలోనే రాష్ట్రంలో రామాయపట్నం, మచిలీపట్నం, భావనపాడు వద్ద పర్యావరణానికి ఏమాత్రం విఘాతం కలిగించకుండా మూడు గ్రీన్‌ఫీల్డ్(హరిత నౌకాశ్రయాలు) పోర్టులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వివిధ ఉత్పత్తులకు సంబంధించి తయారీ రంగంలో క్లస్టర్లు ఉన్నాయన్నారు.రాష్ట్రంలో ఇండస్ట్రియల్,ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్లు ఉన్నాయన్నారు.వీటిలో ప్రధానంగా టాయ్ క్లస్టరు, ఫుడ్ ప్రాసెసింగ్ టెక్స్‌టైల్స్, సిమెంట్ క్లస్టరు, మెడికల్ డివెసెస్ మాన్యు ప్యాక్చరింగ్ క్లస్టర్, ఫార్మా, ఆటో మొబైల్ క్లస్టర్స్ ఉన్నాయన్నారు.

# క్రియేటివ్ హెడ్‌గా జోగినాయుడు

**విజయవాడ,ఫిబ్రవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ క్రియెటివిటీ అండ్ కల్చర్ కమిషన్ క్రియెటివ్ హెడ్‌గా ఎల్.జోగినాయుడుని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె. రజత్‌భార్గవ్ ఉత్తర్వులు జారీ చేసారు.జీవో నెంబరు46 పేరిట ఈ ఉత్తర్వులు విడుదలయ్యాయి. జోగి నియామకానికి సంబంధించి తదుపరి చర్యలు తీసుకోవాలని ఏపీ క్రియెటివిటీ అండ్ కల్చర్ కమిషన్ క్రియెటివ్ హెడ్‌గా ఎల్.జోగినాయుడు సీఈవోకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.రజత్‌భార్గవ్ ఆదేశాలు జారీ చేసారు. చలన



చిత్రాల్లో జోగి బ్రదర్స్ జంట హాస్య నటులు. యాంకర్లుల్లో జోగినాయుడు ఒకరుగా ఉన్నారు. గుణ చిత్ర నటునిగాను గుర్తింపు పొందారు.గత ఎన్నికల్లో ఆయన సీఎం జగన్‌కు ఎన్నికల ప్రచారంలో చోదేడువాదోడుగా నిలిచారు. తరువాత కాలంలోను పార్టీ కార్యక్రమాల్లో ఆయన క్రియాశీలకంగానే వ్యవహరిస్తున్నారు.



మహాశివరాత్రి సందర్భంగా విజయవాడలోని కృష్ణానదిలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్న భక్తులు

# శివనామ స్మరణతో మార్మోగిన ఆలయాలు

≫ జామునే పుణ్యస్నానాలు చేసారు.పూర్వీకులకు తర్పణాలు విడిచారు.సముద్ర తీరాల్లో భక్తులు శివరాత్రి పర్వదినం సందర్భంగా పుణ్యస్నానాలు చేసారు. శనివారం తెల్లవారుజాము నుంచే శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి.ఆలయాల్లో శివుడికి రుద్రాభిషేకాలు, ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించారు. ఇంద్రకీలాద్రిపై కొలువైయున్న శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్లను కూడా దర్శించుకోవడానికి భక్తజనం సముద్రంలా పోటెత్తారు. ఆలయంలో శ్రీ మల్లేశ్వర స్వామి వారికి నేటి ఉదయం నుండి నమక చమకములతో మహాన్యాస పూర్వకముగా శివాభిషేకములు నిర్వహించారు.వేద పండితులు మంత్ర పఠనంతో, సూర్య నమస్కారాలతో ప్రత్యేక సూర్యోపాసన సేవలు నిర్వహించారు. అదేక్రమంలో రాత్రి 8.30 నుండి 10 గంటల వరకు మహాన్యాసం, రాత్రి 10.30 నుండి 12గంటలు వరకు లింగోద్భవ కాల అభిషేకం, అనంతరం 12.30నుండి ఉదయం 3.30గంటల వరకు శ్రీ గంగా పార్వతి సమేత మల్లేశ్వర స్వామి వార్ల దివ్య లీలా కళ్యాణ మహోత్సవం నిర్వహించబడుతుందని ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు. ఎపిలోని శ్రీశైలం మల్లన్న ఆలయానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. దీంతో క్యూలైన్లు నిండిపోయాయి. ఉచిత దర్శనానికి ఆరు గంటలు, ప్రత్యేక దర్శనానికి రెండు గంటల సమయం పడుతోంది.ఉదయం నుంచి దర్శనాలు రాత్రవుతున్నా కొనసాగాయి. పాతాళగంగ వద్ద భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. పాతాళగంగలో నీటిమట్టం తగ్గడంతో జల్లు స్నానానికి ఏర్పాట్లు చేశారు. మరోవైపు మల్లనకు ఎనిమిదో రోజు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. శ్రీకాళహస్తీశ్వర ఆలయంలోను భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. స్వామి, అమ్మవార్ల దర్శనానికి భక్తులు బారులు దీరారు. మహాశివరాత్రి సందర్భంగా ఇక్కడ రాహు, కేతు, సర్పదోష నివారణ పూజలు రద్దు చేశారు. మరో ప్రముఖ క్షేత్రం కోటప్పకొండలో మహాశివరాత్రి తిరునాళ్ల మహోత్సవం వైభవంగా జరుగుతోంది. త్రికోటేశ్వరుడికి తొలిపూజలో తిరునాళ్ల ప్రారంభమైంది. స్వామివారి దర్శనానికి భక్తులు బారులు దీరారు. అమరావతి అమరలింగేశ్వరస్వామి ఆలయంలోను భక్తుల రద్దీ నెలకొంది.శ్రీకళహస్తిలో ప్రత్యేక పూజలు అభిషేకాలు జరిగాయి. కృష్ణాజిల్లా పెద్ద కల్లెపల్లిలో దుర్గా నాగేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఇక్కడ కృష్ణానది ఉత్తర వాహినిగా ప్రవహించే ముక్త్యాల వద్ద నది ఒడ్డున భక్తులు పుణ్యస్నానాలు చేస్తున్నారు.ముక్తేశ్వరస్వామి వారికి ప్రతు అనంతపురంలోని కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా పూజలు నిర్వహించారు. గుంటూరు జిల్లా పొన్నూరు,కృష్ణా జిల్లాలోని ముక్త్యాల కోటి లింగాల క్షేత్రం భక్తులు ప్రత్యేక పూజలు చేసారు.తూర్పు చాళుక్యుల కాలం నాటికే ప్రతిష్టమైన కృష్ణా జిల్లా,గుడిమెట్ల,గుంటూరు జిల్లా దమ్ముగూడెం,పశ్చిమ గోదావరి జిల్లాలోని భీమవరం భీమేశ్వర,సోమేశ్వరరావు స్వామి ఆలయంలో తెలంగాణా,ఆంధ్ర సరిహద్దులో దాములూరు కూడలి సంగమం వద్ద సంగమేశ్వరస్వామి ఆలయంలోను,సహస్ర వత స్రాల నందిగామ శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలోను.మున్నలూరు,మొగులూరు ఆలయాల్లోను స్వామి వారికి శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.విజయవాడ యనమలకుదురు శివాలయం భక్తులతో పోటేత్తింది,హంసలదివిలో శివరాత్రి సందర్భంగా శివాలయాల్లో పూజలు జరిగాయికడప,ప్రకాశం,ఉభయగోదావరి జిల్లాలు,శ్రీకాకుళం, విజయనగరం,విశాఖ జిల్లాల్లోని ప్రసిద్ద శివాలయాల్లో శివరాత్రి ఉత్సవాలు జరిగాయి.తూర్పుగోదావరి జిల్లాలో ద్రాక్షరామంలోను ప్రత్యేక పూజలు జరిగాయి.ఆయా ఆలయాల వద్ద.పుణ్యక్షేత్రాల్లో శివరాత్రి సందర్భంగా తీర్థాలు,తిరునాళ్ళు ఘనంగా జరుగుతున్నాయి.దాదాపు అన్ని శివాలయాల్లోను నేటి రాత్రి శివ పార్వతుల కల్యాణం ఘనంగా నిర్వహించారు.



శ్రీశైలంలో శివయ్య దర్శనానికి బారులు తీరిన భక్తులు

# 27 నుంచి అసెంబ్లీ

≫ పరిశ్రమలకు సంబంధించి పెట్టుబడుల అంశాలు,ఇతరంశాలపై చర్చించడంతో పాటుగా,మూడు రాజధానులకు సంబంధించి సంచలనాత్మక బిల్లులను ప్రవేశపెడతారని చెబుతున్నారు.నూతన గవర్నర్‌గా నియమితులైన జస్టిస్ నశీర్ రెండు మూడురోజుల్లో బాధ్యతలు స్వీకరిస్తారంటున్నారు. అదే ఆయన రెండు సభలను ఉద్దేశించి చేసే తొలి ప్రసంగం అవుతుంది.అప్పటి వరకు గవర్నర్ బిశ్వ భూషణ్ హరిచందన్‌కొనసాగితే ఆయన చివరి ప్రసంగం అవుతుంది.

# మాజీ సిఎం చంద్రబాబుపై కేసు నమోదు

≫ షరతులతో కూడిన అనుమతిచ్చామని, షరతులను అతిక్రమంచి ప్రధాన రహదారిపై మీటింగు పెట్టండంతో అడ్డుకున్నామని డీఎస్పీ ఫిర్యాదులో పేర్కొన్నారు.నిబంధనలు అతిక్రమించిన చంద్రబాబు ప్రోత్సాహంతో మాజీమంత్రి ఆర్.ఎస్.జవహార్, ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, మాజీ ఎమ్మెల్యేలు వనమాడి కొండబాబు,అయితాబత్తుల ఆనందరావు, గొల్లపల్లి సూర్యారావు, నాయకులు అల్లాడి స్వామినాయుడు, జ్యోతుల నవీన్‌కుమార్‌లతో పాటు వెయ్యి మంది టీడీపీ శ్రేణులు మమ్మళ్ను త్రోసి మా విధులకు భంగం కలిగించినట్లు ఫిర్యాదు చేసారు.41/13 అండర్ సెక్షన్,143,353 ఆర్/డబ్యు 149 ఐపీసీ క్రింద కేసు నమోదు చేసినట్లు ఎస్సై బుచ్చిబాబు తెలిపారు.

# కోటంరెడ్డిని అరెస్టు చేయరా?

≫ చడం జరిగిందన్నారు. మూడున్నరేళ్ళలో కోటంరెడ్డి.శ్రీధర్‌రెడ్డి టీడీపీ నాయకులపై ఎన్నో దాడులు, అరాచకాలు, దోపిడీలు, దౌర్జన్యాలకు పాల్పడ్డారని వెల్లడించారు. 105 రోజులు పూర్తయిన నిందితులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో అబ్దుల్‌అజీజ్ మీడియా సమావేశం పెట్టి పోలీసులను ప్రశ్నిస్తే ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేయించారని విమర్శించారు. పోలీసులు 11 మంది నిందితులని చెపుతున్నారని, 11 మంది కాదని ఇంకా పదిమంది నిందితులు ఉన్నారన్నారు. తాటి.వెంకటేశ్వర్లును అరెస్టు చేసి హైవేపై తిప్పుతున్నారని రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేస్తున్నాడని, దారికాచి నాపై దాడి చేసి నన్ను కారులో ఎక్కించుకుని దారి పొడవునా కొట్టుకుంటూ తీసుకెళ్ళినప్పుడు నీకు జాలి కలగలేదా శ్రీధర్‌రెడ్డి అని వారు ప్రశ్నించారు. మాపై దాడి చేసినందుకు వరిపై కేసు నమోదు చేశారని, దానిని శ్రీధర్‌రెడ్డి పార్టీని వీడినందుకు సజ్జల కేసులు బనాయిస్తున్నారని ప్రజలను నమ్మించాలని చూస్తున్నాడన్నారు. కేవలం రూరల్ నియోజకవర్గంలోనే కాదని, జిల్లాలో అందరకి శ్రీధర్‌రెడ్డి చేస్తున్న అరాచకాలు గురించి అందరికీ తెలుసన్నారు. టీడీపీ నాయకులే అజెండాగా చేసుకుని కోటంరెడ్డి దాడులు చేశారని మండిపడ్డారు. టీడీపీ నాయ కులపై దాడి, హత్యలకు పాల్పడి టీడీపీలోకప వస్తానని చెబుతున్నాడని, ఆయనని టీడీపీలోకి తీసుకునే ప్రసక్తే లేదన్నారు. శ్రీధర్‌రెడ్డి టీడీపీలోకి వస్తే మా భార్యబిడ్డలు రోడ్డుపైన పడే పరిస్థితి వస్తుందని వివరించారు. అబ్దుల్ పోరాటంతోనే ఇప్పుడు అరెస్టులు కొనసాగుతున్నాయన్నారు. తమపై దాడి జరిగి నాలుగు నెలలైందని ఇప్పటి వరకు పోలీసులు ఎందుకు కిమ్మనకుండా ఉన్నారో, అర్థం కాలేదని అంటే ఆయన అప్పట్లో అధికార పార్టీలో కొనసాగుతున్నారని ఊరుకున్నారాని పోలీసు అధికారులను ప్రశ్నించారు, ఇప్పుడు కోటంరెడ్డి.శ్రీధర్‌రెడ్డి పార్టీ నుంచి బయటకు వచ్చారని ఇప్పుడు అరెస్టులు కొనసాగించడం పోలీసులు అధికార పార్టీకి అండగా ఉన్నారని అర్థం చేసుకోవచ్చున్నారు. అసలు ముద్దాయిలను పక్కనపెట్టి మిగతా వారిని అరెస్టు చేస్తున్నారని, ప్రధాన ముద్దాయిలైన ఎమ్మెల్యే కోటంరెడ్డి.శ్రీధర్‌రెడ్డి, ఆయన తమ్ముడు గిరిధర్‌రెడ్డిలతోపాటు, మిగతా కార్పొరేటర్లను కూడా తక్షణమే అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి సాభిర్‌ఖాన్, దత్తాత్రేయ, కప్పిర.రేవతి, అస్లామ్, వెంకటశేషు, ఇజ్రాయెల్, మారుతి, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

# నందమూరి తారకరత్న కన్నుమూత

≫ యువగళం పాదయాత్ర ప్రారంభం సందర్భంగా నందమూరి తారకరత్న తీవ్ర గుండెపోటుకు గురైన విషయం విదితమే. కుప్పం పిఇఎస్ వైద్య కళాశాలలో చికిత్స అనంతరం అదేరోజు అర్థరాత్రి తారకరత్నను బెంగళూరు నారాయణ హృదయాలయకు తరలించారు. అప్పటినుంచి తారకరత్న అక్కడే చికిత్స పొందారు.గుండె,నరాలు, మెదడుకు సంబంధించిన వైద్య చికిత్సలను తారకరత్నకు వైద్యులు అందించారు. నటుడు నందమూరి బాలకృష్ణ దగ్గరుండి తారకరత్నకు వైద్యం అందేలాచూశారు. విదేశాలనుంచి సైతం వైద్య నిపుణులు వచ్చి తారకరత్నకు చికిత్సలు అందించారు. అయితే ఫలితం లేకపోయింది. తారకరత్న 1983 సం॥ఫిబ్రవరి 22న నందమూరి మోహనకృష్ణ, నందమూరి శాంతిమోహన్ దంపతులకు జన్మించారు. తారకరత్నకు భార్య అలేఖ్యరెడ్డి, కుమార్తె ఉన్నారు. 2003వ సంవత్సరంలో నందమూరి తారకరత్న ఒకటో నెంబర్ కుర్రాడు సినిమాతో తెలుగు సినీ పరిశ్రమలో నటుడిగా పరిచయమయ్యారు. అనంతరం దాదాపు 22 చిత్రాల్లో తారకరత్న నటుడిగా తనదైన శైలిలో ముందుకు సాగారు. ఒకేసారి 9 సినిమా చిత్రాల షూటింగ్‌ను ప్రారంభించి ప్రపంచరికార్డును సైతం తారకరత్న స్థాపించారు. 2002లో తారక్, 2009లో వెంకటాద్రి, అమరావతి తదితర సినిమాలు చేశారు. అమరావతి సినిమాలో ఉత్తమ నటనకుగాను నంది అవార్డు పొందారు. అలాగే అలెగ్జాండర్, మహాభక్త సిరియాళ,మైక్ టెస్టింగ్ 123, విజేత,దయా, నందీశ్వరుడు, రాజా చెయ్యివేస్తే, ఖయూ ్యంభాయ్, ప్రాణంఖరీదు, కాకతీయుడు తదితర చిత్రాల్లో నటించారు. తారకరత్న మృతితో నందమూరి కుటుంబం విషాదంలో నిండిపోయింది. తెలుగుచలనచిత్ర పరిశ్రమలో మంచి నటుడిగా పేరు తెచ్చుకున్న తారకరత్న మృతి పట్ల సినీ ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.

## వారం - వర్జ్యం

19-2-2023 ఆదివారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
మాఘ మాసం, కృష్ణ పక్షం, శార్తి ధనిష్ఠ
చతుర్దశి మ.03-47; శ్రవణం మ.02-22
వర్జ్యం సా.05-59 ల 07-26
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** క్రయ-విక్రయాలు సామాన్యం. దేశాంతర ప్రయాణం చేయాల్సి వస్తుంది.

**వృషభం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. విలువైన వస్తువులు కొనుగోలు.

**మిథునం:** పెట్టుబడులు లాభిస్తాయి. వృత్తి వ్యాపారులకు లాభదాయకం.

**కర్కాటకం:** కుటుంబ ఖర్చులు అధికం. అన్ని వ్యవహారాల్లో మీదే విజయం.

**సింహం:** సొంతింటి స్వప్నం సాకారం. బ్యాంకు రుణాలు తీరుస్తారు.

**కన్య:** స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి. హోల్ సేల్ వ్యాపారులకు లాభదాయకం.

**తుల:** సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు. స్థిరాస్తులు కొనుగోలు చేసే సూచన.

**వృశ్చికం:** చిరు వ్యాపారులకు సామాన్యం. ముఖ్యమైన నిర్ణయాలు అమలు చేస్తారు.

**ధనుస్సు:** ఉద్యోగులకు స్థాన చలనం. దేవాలయాలు సందర్శిస్తారు. గృహ ప్రాప్తి.

**మకరం:** ఉత్సాహంగా గడుస్తుంది. శుభ కార్యాల్లో పాల్గొంటారు. వాహన యోగం.

**కుంభం:** తీర్థ యాత్రలు చేయాలన్న కోరిక తీరుతుంది. స్థిరాస్తి లభిస్తుంది.

**మీనం:** సాహస నిర్ణయాలు అమలు. ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:18/02/23

DAY - SINGAM SERIES Dr No:174
1st Prize Rs.100000/- 785791
2nd Prize Rs.7000/- 39213
3rd Prize Rs.3500/-
07133 09966 20780 29147 37535
64157 80287 83778 87069 94834
4th Prize Rs.200/-
1045 2008 2753 4297 4754 5790 8728
8729 8893 9098
5th Prize Rs.100/-
0204 0763 2077 3620 5235 6023 6384
8802 8843 9576
6th Prize Rs.50/-
0054 1221 2912 4946 6150 7650 8691
0072 1419 3003 5201 6173 7806 9226
0237 1551 3034 5367 6286 7807 9361
0275 1612 3120 5451 6300 7949 9455
0285 1744 3187 5556 6644 7993 9523
0304 1854 3189 5636 6696 8034 9531
0395 1973 3631 5639 6785 8179 9582
0517 2067 4204 5691 6909 8185 9604
0614 2254 4257 5769 6988 8214 9645
0731 2307 4268 5794 7172 8245 9816
0772 2508 4392 5814 7254 8272
0813 2575 4430 5825 7266 8478
0838 2606 4537 5855 7300 8567
0913 2634 4812 5864 7412 8583
0959 2834 4917 5879 7464 8621

DAY - KUIL SERIES Dr No:174
1st Prize Rs.100000/- 256476
2nd Prize Rs.7000/- 22826
3rd Prize Rs.3500/-
08046 15383 18584 39060 40397
40943 53977 61483 73099 87533
4th Prize Rs.200/-
1196 2779 2823 2839 6929 7485 7774
8999 9448 9815
5th Prize Rs.100/-
1239 1510 1543 2761 3472 4887 5467
6262 7987 8968
6th Prize Rs.50/-
0086 1600 3171 4715 6465 7819 9237
0287 1702 3188 4826 6608 7831 9254
0415 1709 3424 5306 6960 7877 9458
0530 1728 3490 5330 6983 7934 9461
0618 1769 3654 5441 7023 7981 9528
0769 1857 3720 5453 7059 8026 9695
0860 1943 3727 5536 7135 8483 9703
0896 2010 4047 5544 7139 8527 9795
1063 2306 4051 5816 7306 8659 9896
1082 2348 4055 5861 7315 8708 9968
1158 2707 4131 5943 7337 8972
1243 2841 4390 5990 7399 9000
1302 2863 4495 6297 7493 9047
1409 2912 4524 6418 7535 9139
1546 3078 4708 6438 7796 9177

### ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:18/02/23

DAY - ROSA SERIES Dr No:174
1st Prize Rs.100000/- 617842
2nd Prize Rs.7000/- 91281
3rd Prize Rs.3500/-
33829 40135 43156 44136 58110
59510 62893 63545 80962 93987
4th Prize Rs.200/-
0729 1226 1514 2324 3267 7011 7351
7441 8058 8291
5th Prize Rs.100/-
0463 1359 1531 1912 3782 5118 6661
8297 9162 9263
6th Prize Rs.50/-
0122 1780 3129 5078 6625 7495 8894
0215 2020 3359 5143 6638 7516 8943
0257 2028 3612 5226 6657 7699 9002
0325 2039 3625 5425 6742 7896 9021
0348 2153 3704 5463 6775 7944 9204
0795 2244 3751 5574 6905 7982 9455
0829 2343 3918 5625 6916 7986 9537
0939 2524 3993 5950 6929 8158 9634
1097 2653 4338 6018 7126 8234 9685
1248 2913 4401 6100 7134 8307 9944
1276 2916 4534 6148 7150 8366
1446 2958 4572 6216 7192 8523
1551 3064 4760 6312 7257 8611
1593 3067 4860 6408 7391 8640
1665 3125 4932 6410 7443 8755

DAY - DEAR SERIES Dr No:174
1st Prize Rs.100000/- 479123
2nd Prize Rs.7000/- 39061
3rd Prize Rs.3500/-
03599 13653 30729 33567 33610
64221 66444 69758 94346 99058
4th Prize Rs.200/-
1104 1228 1416 1631 2818 3261 3461
5317 6298 9985
5th Prize Rs.100/-
1639 2144 2858 3777 4229 4260 5337
7609 7751 8971
6th Prize Rs.50/-
0241 1321 2443 4424 6253 7910 9207
0363 1387 2597 4481 6270 7989 9224
0477 1452 3059 5035 6357 8055 9252
0510 1498 3117 5158 6446 8087 9507
0514 1560 3132 5166 6635 8234 9523
0515 1677 3310 5258 6695 8282 9590
0642 1765 3319 5278 6901 8617 9617
0716 1821 3404 5470 6930 8626 9801
0807 1855 3422 5489 7130 8717 9816
0961 1876 3470 5520 7520 8935 9861
1028 1970 3594 5692 7546 9029
1047 1996 3829 5772 7594 9035
1107 2229 3947 5788 7617 9089
1197 2312 4040 6052 7846 9155
1257 2408 4361 6178 7896 9186

### THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:18/02/23

DAY - THANGAM SERIES Dr No:174
1st Prize Rs.100000/- 577618
2nd Prize Rs.7000/- 69269
3rd Prize Rs.3500/-
08583 15239 31161 42323 59261
68517 79785 80566 89572 94370
4th Prize Rs.200/-
2175 2496 3659 4028 4346 4895 5423
6398 9132 9861
5th Prize Rs.100/-
0157 5227 5429 6573 6845 7928 8596
9088 9112 9307
6th Prize Rs.50/-
0005 1595 2884 3682 5437 7256 8441
0264 1684 2886 3754 5466 7314 8696
0266 1702 2895 3878 5600 7315 8700
0530 1892 3074 3952 5921 7371 8772
0773 1923 3165 4268 5934 7505 9205
0902 2135 3232 4688 6201 7525 9250
0940 2151 3327 4864 6220 7715 9291
1153 2202 3403 4889 6232 7852 9466
1200 2354 3414 4897 6560 7901 9719
1235 2463 3417 4933 6693 7906 9915
1258 2612 3439 5024 6813 7939
1369 2756 3440 5035 6946 8102
1487 2804 3601 5286 7047 8254
1493 2808 3624 5294 7082 8366
1573 2849 3634 5374 7185 8392

DAY - VAIRAM SERIES Dr No:33
1st Prize Rs.50000/- 156135
2nd Prize Rs.7000/- 74119
3rd Prize Rs.3500/-
00093 19772 23784 28244 50158
61875 73601 78509 83004 90867
4th Prize Rs.200/-
0244 0373 0509 0871 1438 1933 4887
5009 6136 7793
5th Prize Rs.100/-
0639 3812 5760 6000 6156 7828 8512
9078 9780 9992
6th Prize Rs.50/-
0056 1115 2280 4376 6143 7522 9092
0131 1173 2326 4728 6201 7575 9180
0139 1211 2351 4731 6255 7611 9401
0169 1275 2390 4969 6310 7770 9616
0232 1449 2567 5001 6517 7855 9633
0253 1505 2601 5098 6570 7963 9653
0300 1576 2658 5121 6662 7985 9833
0415 1731 2730 5291 6733 8109 9893
0616 1744 3024 5310 6893 8267 9951
0729 1952 3276 5335 6919 8669 9981
0777 2071 3510 5767 6968 8712
0935 2100 3799 5818 7009 8849
0974 2134 3918 5926 7035 8893
1068 2169 4116 6044 7320 8917
1099 2278 4188 6126 7469 9004

### NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:18/02/23

DAY - NALLANERAM SERIES Dr No:174
1st Prize Rs.50000/- 423967
2nd Prize Rs.7000/- 33330
3rd Prize Rs.3500/-
10110 11146 32872 42350 46480
52168 59688 71818 75983 99173
4th Prize Rs.200/-
2403 2525 3779 4035 5202 6074 6189
9550 9924 9962
5th Prize Rs.100/-
0407 0527 4069 4283 4325 4591 4747
4976 6269 8912
6th Prize Rs.50/-
0027 1268 2771 3975 5512 7400 8868
0140 1364 2851 4028 5523 7645 9036
0217 1686 2895 4217 5537 7678 9044
0231 1767 2924 4419 5546 7721 9085
0320 1835 2944 4488 5673 7733 9226
0359 1848 2966 4820 5729 7760 9251
0507 1900 3092 4836 5812 7791 9286
0588 1974 3172 4984 5990 7840 9589
0817 2179 3230 5132 6145 7849 9682
0848 2245 3288 5177 6205 8156 9711
0905 2250 3492 5272 6584 8227
1010 2271 3677 5310 6665 8451
1206 2273 3762 5323 6758 8547
1209 2622 3819 5400 6791 8572
1267 2677 3925 5463 6849 8782

DAY - MANI SERIES Dr No:33
1st Prize Rs.50000/- 689767
2nd Prize Rs.7000/- 62828
3rd Prize Rs.3500/-
11527 19553 39314 43495 53881
65173 71978 86834 87051 89724
4th Prize Rs.200/-
0411 0695 1888 2751 3164 4052 4177
5452 7236 9425
5th Prize Rs.100/-
1233 1675 1804 2049 3426 5398 6343
6904 7646 8133
6th Prize Rs.50/-
0306 1783 3076 4894 5884 7456 9023
0334 1934 3088 4930 5985 7814 9037
0544 1977 3224 4980 6094 7909 9240
0615 2255 3329 5032 6228 8061 9252
0830 2301 3413 5079 6320 8070 9506
0930 2338 3477 5187 6481 8219 9562
1043 2387 3536 5220 6522 8226 9568
1091 2439 3769 5264 6607 8318 9758
1115 2549 3880 5268 6624 8450 9789
1188 2629 3918 5291 6818 8500 9869
1502 2632 4007 5294 6831 8618
1574 2671 4203 5404 7014 8832
1586 2898 4396 5631 7220 8910
1634 2910 4425 5697 7304 8931
1764 3054 4435 5708 7388 9017

### KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:18/02/23

DAY - KUMARAN SERIES Dr No:174
1st Prize Rs.50000/- 772104
2nd Prize Rs.7000/- 48542
3rd Prize Rs.3500/-
00124 04383 12903 31343 47789
61324 69068 71804 86668 96647
4th Prize Rs.200/-
0168 1291 2256 2273 3488 5566 6015
6941 7071 7364
5th Prize Rs.100/-
0644 0997 1004 2911 3695 3726 4933
5640 6692 9768
6th Prize Rs.50/-
0208 1749 3242 5116 6466 7385 8740
0302 1760 3252 5281 6483 7442 9099
0588 1898 3348 5403 6724 7519 9106
0956 2120 3648 5473 6792 7738 9115
0998 2222 3847 5649 6889 7779 9166
1123 2562 4001 5797 7020 7825 9204
1239 2589 4162 5842 7038 7896 9283
1245 2607 4400 5856 7102 8198 9514
1311 2705 4455 5996 7120 8207 9536
1424 2774 4477 6143 7123 8232 9600
1430 2801 4490 6228 7200 8343
1608 2947 4555 6275 7240 8364
1678 3067 4776 6394 7264 8376
1722 3141 4897 6415 7294 8408
1738 3236 4946 6426 7380 8682

DAY - VISHNU SERIES Dr No:174
1st Prize Rs.50000/- 934531
2nd Prize Rs.7000/- 53805
3rd Prize Rs.3500/-
03207 18752 27293 33908 54146
63478 72928 75722 81989 84101
4th Prize Rs.200/-
0212 0934 1151 1749 2970 3817 4719
8405 9161 9341
5th Prize Rs.100/-
1764 2734 3187 4540 5881 6215 6752
7046 7456 8027
6th Prize Rs.50/-
0059 1273 3137 4816 6793 8269 9555
0092 1397 3293 4993 6802 8493 9730
0103 1561 3585 5331 7057 8569 9801
0153 1627 3703 5416 7084 8659 9816
0381 1784 3815 5533 7128 8680 9827
0424 1867 3856 5534 7206 8838 9835
0583 1872 3925 5900 7295 9040 9843
0660 1945 3976 5903 7476 9125 9870
0733 2323 4150 5977 7489 9149 9881
0856 2569 4204 6062 7494 9312 9885
1008 2616 4232 6364 7660 9328
1051 2623 4311 6402 7714 9357
1121 2777 4316 6490 7765 9368
1197 2947 4577 6528 8234 9370
1254 3081 4734 6680 8241 9490

### SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:18/02/23

SWARNALAXMI SERIES Dr No:174
1st Prize Rs.50000/- 893542
2nd Prize Rs.7000/- 58700
3rd Prize Rs.3500/-
14152 14729 25663 36135 36425
47513 47952 69446 71778 82740
4th Prize Rs.200/-
0036 0647 0745 1278 2958 3031 4556
4921 5792 8750
5th Prize Rs.100/-
0794 1215 1479 1972 2530 5138 5564
6919 7394 7445
6th Prize Rs.50/-
0043 1426 3410 5039 6533 7515 9166
0080 1777 3413 5041 6557 7552 9243
0095 2062 3802 5198 6601 7678 9467
0131 2090 3856 5338 6747 7763 9609
0141 2422 3914 5371 6764 7802 9667
0327 2496 3958 5406 6876 7846 9739
0656 2526 3987 5454 6891 7900 9760
0678 2635 4348 5481 6955 7936 9795
0743 2787 4393 5625 7065 8060 9842
0789 2882 4464 5636 7162 8084 9911
0971 3072 4711 6257 7269 8232
1014 3086 4847 6274 7306 8254
1056 3150 4903 6283 7349 8672
1148 3236 4977 6356 7361 8767
1246 3254 5006 6519 7384 8914

DAY - LION SERIES Dr No:33
1st Prize Rs.50000/- 135444
2nd Prize Rs.7000/- 46970
3rd Prize Rs.3500/-
13264 24901 35945 46521 57611
57955 68619 79841 81227 92174
4th Prize Rs.200/-
0209 1700 3486 4322 5102 5596 5776
5859 7660 8279
5th Prize Rs.100/-
1329 1816 3770 5076 5446 5937 6125
6381 6425 8559
6th Prize Rs.50/-
0048 2220 4146 5845 6727 8077 9089
0112 2302 4341 5872 6775 8106 9353
0187 2790 4377 5874 6841 8123 9368
0385 3015 4674 5915 7073 8160 9521
0671 3143 4733 5999 7263 8204 9644
0715 3272 4759 6083 7281 8208 9655
0841 3274 4765 6142 7296 8264 9674
0957 3295 5094 6192 7415 8576 9767
1015 3525 5124 6330 7430 8674 9790
1038 3681 5424 6382 7558 8735 9929
1057 3728 5495 6451 7581 8820
1269 3815 5512 6520 7587 8833
1568 3926 5627 6529 7596 8889
1579 4114 5669 6554 7752 8915
1618 4122 5788 6562 7829 9026

ఆదివారం
గత వారం రోజుల్లో విశేషాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
19-2-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 19, పేజీలు : 10+6 వెల : 8.00

ఢిల్లీ డిప్యూటీ సిఎం సిసోడియాకు సిబిఐ సమన్లు 5లో

గ్వాలియర్‌కు చేరిన దక్షిణాఫ్రికా చిరుతలు



మహాశివరాత్రి సందర్భంగా శ్రీకాళహస్తిలో భక్తుల రద్దీ

## శివనామ స్మరణతో మార్మోగిన ఆలయాలు

### పలు క్షేత్రాలకు పోటెత్తిన భక్తులు

**విజయవాడ, ఫిబ్రవరి18 ప్రభాతవార్త ప్రతినిధి :** ఏపీలో శివరాత్రి పర్వదినం సందర్భంగా శైవాలయాలన్నీ భక్తులతో పోటెత్తాయి. శివాలయాలన్నింటా శివనామస్మరణ ప్రతిధ్వనించింది. శంభో, శివశంభో, హరహర మహాదేవఅనే నినాదాలతో మారుమ్రోగాయి. కృష్ణా, గోదావరితో సహా పలునదులు, ఉపనదుల్లో భక్తులు వేకువ ≫2



మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైలంలోని కృష్ణానదిలో పెద్దసంఖ్యలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్న భక్తులు

నందమూరి తారకరత్న

## కన్నుమూత

23 రోజులుగా మృత్యువుతో పోరాడుతూ బెంగళూరు ఆసుపత్రిలో మృతి

23 చిత్రాలలో నటించిన ఎన్టీఆర్ మనుమడు

జనవరి 26న కుప్పంలో హార్ట్ అటాక్‌తో కుప్పకూలిన తారకరత్న

రేపు హైదరాబాద్‌లో అంత్యక్రియలు



**కుప్పం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** ప్రముఖ సినీ నటుడు నందమూరి తారకరత్న (39) శనివారం రాత్రి కన్నుమూశారు. బెంగళూరు నారాయణ హృదయాలయ ఆస్పత్రిలో గత 23రోజులుగా ఆయన మృత్యువుతో పోరాడి శనివారం రాత్రి తుది శ్వాస విడిచారు. తారకరత్న ఆరోగ్య పరిస్థితి విషమించడంతో సినీనటుడు నందమూరి బాలకృష్ణ, కుటుంబసభ్యులు శనివారం సాయంత్రమే హుటాహుటిన బెంగళూరు నారాయణ హృదయాలయ ఆస్పత్రికి చేరుకుని వైద్యులతో తారకరత్న ఆరోగ్యస్థితిపై చర్చించారు. అయితే శనివారం రాత్రి తారకరత్న మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. తారకరత్న మృతదేహాన్ని శనివారం రాత్రే ప్రత్యేక విమానంలో హైదరాబాదుకు తరలించేందుకు కుటుంబీకులు చర్యలు చేపట్టారు. కాగా జనవరి 27వతేదీ కుప్పంలో టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారాలోకేష్ చేపట్టిన ≫2

# ఆదాయ వృద్ధిలో ఎపి నం.1

## రాష్ట్రంలో వృద్ధిరేటు 11.43%

### విదేశీ పెట్టుబడిదారులకు 21 రోజుల్లోనే పారిశ్రామిక అనుమతులు

### మార్చి 3, 4న జరిగే విశాఖ గ్లోబల్ సమ్మిట్‌ను జయప్రదం చేయాలని సిఎం జగన్ పిలుపు




**విజయవాడ,ఫిబ్రవరి18,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి లక్ష్యంగా ఏపీ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా మార్చి 3,4తేదీల్లో విశాఖలో ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌ను నిర్వహిస్తుంది.ఈ సదస్సు విస్తృత పూర్వ సన్నాహక ప్రచారం చేస్తోంది. కేంద్ర మంత్రులను, పొరుగు రాష్ట్ర పాలకులను రాష్ట్రం సదస్సుకు ఆహ్వానిస్తోంది.ఇందుకు అనుగుణంగా ఆయా రాష్ట్రాల్లో ప్రచార కార్యక్రమాలు చేపట్టింది. ఈ సదస్సును విజయవంతం చేసే దిశలో సీఎం జగన్ స్వయంగా పర్యవేక్షణ సాగిస్తున్నారు. సదస్సుకు నేరుగా ప్రధానిని ఆహ్వానించే దశలో సీఎం జగన్ యత్నిస్తున్నారు.ఇందుకు అవసరమైన కార్యచరణ సిద్దమగుతుంది. పారిశ్రామిక వేత్తలకు గణనీయ ఆదాయాన్ని అభివృద్ధి చేసే దిశలో తమ రాష్ట్రం ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.రాష్ట్రంలో పరిశ్రమలకు అవసరమైన కీలక రోడ్డు, సముద్ర,విమాన రవాణా సేవలు ఏపీలో విస్తృతంగా ఉన్నాయని సీఎం జగన్ తెలిపారు.కీలకంగా కోస్తా తీరం అధిక విస్తీర్ణంలో ఉందని వివరించారు.ఏపీకి 974కిలో మీటర్ల సుదీర్ఘమైన తీర ప్రాంతం ఉందని తెలిపారు.పోర్టులను అనుసంధానం చేస్తూ పటిష్టమైన రహదారి వ్యవస్థ అందుబాటులో ఉందన్నారు. రాష్ట్రానికి సువిశాలమైన తీర ప్రాంతం ఉండటమే కాకుండా దేశంలోనే రెండో పెద్దతీర ప్రాంతమన్నారు.భారత తూర్పు తీరంలో అత్యంత పొడవైన తీర ప్రాంతమన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో విశాఖలో అతి పెద్ద నౌకాశ్రయంతో పాటు అయిదు చోట్ల పోర్టులు,మరో పది గుర్తించిన ఓడ రేవులు ఉన్నాయన్నారు.వాటన్నింటిలో ప్రపంచస్థాయి సదుపాయం కల్పించడం ద్వారా ఏటా 170 మిలియన్ టన్నులకు పైగా సరుకులు( కార్గో) రవాణాజరుగుతోందన్నారు. కార్గో రవాణాలో గుజరాత్ అగ్రస్థానంలో ఉండగా,ఆంధ్రప్రదేశ్ రెండవ స్థానంలో నిలిచిందన్నారు. మొత్తం దేశీయ దిగుమతుల్లో రాష్ట్ర నౌకాశ్రయాలు,ఓడ రేవుల ద్వారా నాలుగు శాతం వరకు కొనసాగుతుందన్నారు. 2030 నాటికి కనీసం 10శాతం దిగుమతులు రాష్ట్రం మీదుగా జరగాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. గ్రీన్‌పోర్టుల నిర్వాహణ విషయంలో ప్రభుత్వం ప్రత్యేకచర్యలను తీసుకుంటుందన్నారు. ప్రైవేటు రంగంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పోర్టుల నిర్వహణను అప్పగిస్తామన్నారు.ఈ ఓడరేవుల నిర్మాణం పూర్తయిన తరువాత ప్రభుత్వానికి అత్యంత ఆధాయం వచ్చే దిశలో వీటిని అభివృద్ధి చేస్తామన్నారు.పోటీ పద్దతిలో వాటి నిర్వహణను బిడ్డరులకు అప్పగించడం జరుగుతుందన్నారు. సరుకుల రవాణాకు పూర్తి అనుకూలరీతిలో ఈ పోర్టులు ఉంటాయన్నారు. వీటి ద్వారా యేటా 100మిలియన్ టన్నుల కార్గో రవాణాకు వీలుచిక్కుతుందన్నారు. రాష్ట్రంలో ఆక్వా వర్సిటీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. అంతేకాకుండా ఆక్వా రంగాభివృద్ధికి అనుగు ≫2




## 27 నుంచి అసెంబ్లీ

### రెండు విడతలుగా సమావేశాలు

**విజయవాడ,ఫిబ్రవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 27 నుంచి ప్రారంభం కానున్నాయి.ఈ నెల చివరి వారంలో ఇందుకు అనుగుణంగా షెడ్యూల్‌ను ప్రభుత్వం ఖరారు చేసినట్లు సమాచారం.అయితే ఈ సమావేశాలు రెండు విడుతలుగా నిర్వహించాలని నిర్ణయించారు.తొలుత రెండు రోజులు పాటు అసెంబ్లీ సమావేశాలు ఉంటాయి.మొదటి రోజున గవర్నర్ ప్రసంగం, బీఏసీ సమావేశం ఉంటాయి.రెండో రోజున సంతాప తీర్మానాలు, వాయిదా ప్రకటన ఉంటాయి. రెండో విడుత సమావేశాలు మార్చి 6న ప్రారంభం అవుతాయి.13 రోజుల పాటు నిర్వహించాలని నిర్ణయించారు.విశాఖలో మార్చి3,4 తేదీల్లో ప్రపంచ పెట్టుబడిదారుల సదస్సు నిర్వహిస్తున్న నేపథ్యంలోనే అసెంబ్లీ సమావేశాలు రెండు విడుతల్లో జరపనున్నట్లు తెలిసింది.ఈ సమావేశాల్లో ఇటీవల వివిధ ≫2

## ఎస్ఐ ఉద్యోగాలకు నేడు రాత పరీక్ష

**విజయవాడ,ఫిబ్రవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఎస్ఐ ఉద్యోగాలకు ఈనెల 19 ఆదివారం రాత పరీక్ష జరగనుంది.ఇందు కోసం 291 కేంద్రాలనుఏర్పాటు చేసారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పేపర్-1పరీక్షజరుగుతుంది.మధ్యాహ్నం 2.30 గంటలనుంచి సాయంత్రం 5.30గంటల వరకు పేపర్-2 పరీక్షజరుగనుంది. ఈ రెండు పరీక్షలకు నిమిషం ఆలస్యమైన అభ్యర్థులను అనుమతించారు.అభ్యర్దులంతా పరీక్షా కేంద్రాన్ని ముందుగానే సందర్శించి ధృవీకరించుకోవాల్సి ఉంటుంది.ఆధార్‌కార్డు,పాన్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఓటరు గుర్తింపు కార్డు, రేషన్ కార్డు ఒరిజినల్ ఫోటో గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి తీసుకుని రావాలని పోలీసు నియామకమండలి స్పష్టం చేసింది. మొత్తం 411 పోస్టులను భర్తీ చేయనుండగా ఒక్కో పోస్టుకు 418 మంది పోటీ పడుతున్నారు.ఇప్పటి వరకు 1,71,936 మంది హాల్ టిక్కెట్లును డౌన్‌లోడ్ చేసుకున్నారు.

# జిఎస్టీ బకాయిలు పూర్తిగా చెల్లిస్తాం




శనివారం న్యూఢిల్లీలో జరిగిన జిఎస్టి సమావేశంలో అభివాదం చేస్తున్న కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

- కౌన్సిల్ సమావేశం అనంతరం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల
- పలు వస్తువులపై పన్ను తగ్గింపు
- ద్రవరూప బెల్లంపై జీరో జిఎస్టీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18:** వస్తుసేవలపన్ను సందర్భంగా రాష్ట్రాలకు ఉన్న బకాయిలు మొత్తం క్లియర్ చేస్తామని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టంచేసారు. 2022 జూన్‌నాటికి ఉన్న మొత్తం 16,982 కోట్ల రూపాయలను త్వరలోనే సర్దుబాటు అవుతాయన్నారు. 49వ జిఎస్టీ మండలి సమావేశం తర్వాత ఆమె మాట్లాడుతూ ఆరు రాష్ట్రాలకు సం బంధించి 16,524 కోట్లు రావాలని ఎజి సర్టిఫికేట్‌ను కూడా అందించాయని వాటిని కూడా క్లియర్ చేస్తున్నట్లు తెలిపారు. ఢిల్లీ, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలు ఈ ఆరు రాష్ట్రాల్లో ఉన్నాయి. ఈరాష్ట్రాలు ఎజి సర్టిఫికేట్లు అందచేసినట్లు తేలింది. జిఎస్టి పరిహారం కోరేందుకు ఎజి సర్టిఫికేట్‌కూడా అవసరం అవుతున్నది. అయితే ఇదేమి తప్పనిసరి విధానం కాదని 90శాతం నిధులు ఇప్పటికే రాష్ట్రాలకు విడుదలచేసామని తెలిపారు. మిగిలిన మొత్తం ఎజిసర్టిఫికేట్లు వచ్చినతర్వాత పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. విజ్ఞాన్‌భవన్‌లోజరిగిన జిఎస్టీ మండలి సమావేశంలో అప్పిలేట్ ట్రిబ్యునళ్ల ఏర్పాటుపైనా, పాన్ మసాలా, గుట్కా వ్యాపారులు పన్నుల ఎగవేతను కట్టడిచేయాలన్న అంశంపైనే ఎక్కువ చర్చలు జరిగాయి. పాన్ మసాలాలపై జిఎస్టీమదింపునకు సంబంధించి మంత్రుల బృందం ఇచ్చిన నివేదికను మండలి ఏకగ్రీవంగా ఆమో దించింది. ఇక పెన్సిల్ షార్పనర్లు, కొన్ని ట్రాకింగ్ పరికరాలపై జిఎస్టీని తగ్గించాలని నిర్ణయించింది. ద్రవరూప బెల్లంపైనా ప్రస్తుతం ఉన్న జిఎస్‌టి 18శాతాన్ని పూర్తిగా తొలగించింది. ఆ ద్రవరూప బెల్లం ముందుగానే ప్యాకింగ్‌చేసి లేబుల్ వేసి ఉంటే పన్నురేటు ఐదుశాతంగా ఉంటుంది. ఇక జీఎస్టీ వార్షిక రిటర్నుల దాఖలులో జాప్యం జరిగితే విధించే అపరాథ రుసుంను కూడా క్రమబద్ధీకరించాలని నిర్ణయించింది. ఇక ఎస్‌యువిలు, ఎంయువిలపై పన్నువిధానం తగ్గింపు లేదా పెంపు వంటి అంశాలపై ఇప్పటికీ ఒక నిర్ణయానికి రాలేదు. పన్నులసేవలను కోర్టులు, ట్రిబ్యునళ్లద్వారా అందినవాటికి రివర్స్ ఛార్జ్ యంత్రాంగం అమలుకు మండలి నిర్ణయించింది. అలాగే జీఎస్టీ అప్పిలేట్ ట్రిబ్యునల్ ఏర్పాటుకు మండలి పూర్తిగా ఏకీభవించింది. అయితే భాషను మార్చాలని ప్రతిపాదనలు వచ్చాయని, ఇందుకు సంబంధించిన ముసాయిదాను జిఎస్‌టి మండలి సభ్యులందరికీ వారంరోజుల్లోపు పంపిణీచేస్తామని సీతారామన్ చెప్పారు. జిఎస్‌టి ట్రిబ్యునళ్ల స్వల్పంగా సవరణలతో మార్చి ఒకటవ తేదీనాటికి సిద్ధం అవుతాయని, వాటిని ఆర్థికబిల్లులో చేరుస్తామని ఆర్థిక మంత్రి వివరించారు. ఆన్‌లైన్ గేమింగ్‌పై మంత్రుల కమిటీఇచ్చిన నివేదికను ఈ సమావేశంలో చర్చించలేదు. ఈ కమిటీ ఛైర్మన్ మేఘాలయ ముఖ్యమంత్రి కోన్రాడ్ సంగ్మా ఈ సమావేశానికి రాలేదు. ఆరాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్నందున హాజ రుకాలేదని అందువల్ల ఈ నివేదికపై చర్చించలేదని ఆర్థిక మంత్రి వివరించారు.

కడప ఎంపి అవినాష్, తండ్రికి

## సిబిఐ తాఖీదులు

### వివేకా హత్య కేసు విచారణ

**హైదరాబాద్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** ఉమ్మడి ఎపి దివంగత సిఎం వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి సోదరుడు వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో కడప ఎంపి అవినాష్ రెడ్డికి సిబిఐ మరోసారి తాఖీదులు జారీ చేసింది. ఈ నెల 24వ తేదీన హైదరాబాద్‌లో జరిగే విచారణకు హాజరు కావాలని ఈ కేసును విచారిస్తున్న హైదరాబాద్ సిబిఐ అధికారులు ఆదేశాలు జారీచేశారు. అవినాష్ రెడ్డికి వాట్సాప్ ద్వారా సిబిఐ అధికారులు నోటీసులు జారీ చేశారు. దీంతో పాటు అవినాష్ తండ్రి భాస్కర్ రెడ్డికి కూడా సిబిఐ అధికారులు తాఖీదులు జారీ చేశారు. భాస్కర్ రెడ్డిని ఈ నెల 23వ తేదీన విచారణకు రావాలని ఆదేశించారు. కాగా వివేకానంద రెడ్డి హత్య కేసులో ఇ ంతకు ముందు ఓసారి అవినాష్ రెడ్డిని సిబిఐ అధికారులు హైదరాబాద్‌లో నాలుగు గంటలకు పైగా విచారించడం తెలిసిందే. అ ప్పట్లో మరోసారి విచారణకు పిలుస్తామని చెప్పిన సిబిఐ అధికారులు అందుకు అనుగుణంగా తాజాగా తాఖీదులు జారీ చేశారని తెలిసింది.

# కోటంరెడ్డిని అరెస్టు చేయరా?

### పోలీసులకు ఇంత నిర్లక్ష్యమెందుకన్న టిడిపి నేతలు మాతంగి కృష్ణ, అల్లాబక్ష్



శనివారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాతంగి కృష్ణ

**నెల్లూరు ఫిబ్రవరి 18, ప్రభాతవార్త-వైద్యం:** నా మీద దాడి చేసింది వారిలో ప్రథమ, ద్వితీయ వ్యక్తులు నెల్లూరురూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఆయన తమ్ముడు గిరిధర్‌రెడ్డిలని అప్పుడే వారి అరెస్టు చేయాల్సిందిపోయి నాలుగు నెలల తరువాత ఇప్పుడు కూడా ఆయనను అరెస్టు చేయకుండా, ఇతరులను అరెస్టు చేయడం ఏమిటని తక్షణమే శ్రీధర్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డిలని అరెస్టు చేయాలని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మాతంగి కృష్ణ, నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షుడు అల్లాబక్షులు డిమాండ్ చేశారు. శనివారం నగరంలోని తెలుగుదేశంపార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో మాతంగి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో తమపై దాడి అక్టోబర్ 17న అల్లాబక్షుపై రూరల్ ఎమ్మెల్యే అనుచరులు దాడికి యత్నించారని, ఆ సమయంలో అల్లాబక్షుకు అండగా ఉన్నానని అర్టోబర్ 18 ఉదయం తొమ్మిది గంటల సమయంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి.శ్రీధర్‌రెడ్డి అనుచరులు తనపై దాడి చేసి చంపబోయారని మాతంగి అన్నారు. పురుషోత్తం, మురారి, తాటి వెంకటేశ్వర్లుతోపాటు దాదాపు 25 మంది తనపై దాడి చేశారని కృష్ణ ఆరోపించారు. దానికోసం వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేశారని, అయితే ఆ సమయంలో పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, దానితో తాను నేషనల్ ఎస్సీ కమిషన్‌ను ఆశ్రయించడం జరిగిందన్నారు. కమిషన్ నుంచి నోటీసులు వచ్చాకే పోలీసులు స్పందిం ≫2



శనివారం అనపర్తిలో టిడిపి నాయకులతో సమాలోచన చేస్తున్న చంద్రబాబు

మాజీ సిఎం చంద్రబాబుపై

## కేసు నమోదు

**బిక్కవోలు,ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** ఏపీ మాజీ సీఎం చంద్రబాబునాయుడుపై బిక్కవోలు పోలీస్ స్టేషన్‌లో కేసునమోదు అయ్యింది.తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలంలో ఈ నెల 17న చంద్రబాబు అనపర్తిలో నిర్వహిస్తున్న ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొనేందుకు బిక్కవోలు మీదుగా వస్తుండగా ఆర్.ఎస్.పేట, బలభద్రపురంలలో పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేయగా టీడీపీ శ్రేణులకు, పోలీసులకు మధ్యవాగ్వివాదం జరిగింది.పోలీసుల అడ్డును తొలగించుకుని చంద్రబాబు కాన్వాయ్‌ను ముందుకు తీసుకెళ్ళడంతో పోలీసు విధులకు భంగం కలిగించారంటూ డీఎస్పీ భక్తవత్సలం బిక్కవోలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ఎస్సై బుచ్చిబాబు కేసు నమోదు చేసారు.దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. బిక్కవోలు నుండి అనపర్తి వరకు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు వస్తున్నారని, దానికి పర్మిషన్ ఇవ్వాలంటూ స్థానిక మాజీ ఎమ్మె ల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కోరగా ≫2

## వచ్చేనెల 25 నుంచి కేదార్‌నాథ్ దర్శనం 5లో

శీతాకాలంలో చలి తీవ్రత పూర్తిగా తగ్గక ముందే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో విద్యుత్‌వినియోగం రోజురోజుకూ గణనీయంగా పెరుగుతోంది. భానుడి ప్రతాపం, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు తెలుగు రాష్ట్రాల విద్యుత్ శాఖకు ముచ్చెమటలు పట్టిస్తున్నాయి. ఈ యాసంగి (రబీ)తో పాటు, పగటి ఉష్ణోగ్రతలు పెరగడంతో రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ వినియోగ డిమాండ్ పెరిగింది. జనవరి మొదటి నెలనుంచే ఈ వినియోగం ప్రారంభమై ఇప్పటికే పతాక స్థాయికి చేరింది. రబీపంటల సాగు ప్రారంభం కావడంతో విద్యుత్ వినియోగం గరిష్ట స్థాయిని దాటింది. తెలంగాణలో అత్యధికంగా బోరుబావుల అధారంగాను, ఆంధ్రప్రదేశ్‌లోని మెట్ట ప్రాంతాల్లో విద్యుత్ పంప్‌సెట్లపై ఆధారపడి సాగు చేస్తున్నారు. దీనికితోడు నీటిఆధారిత మెట్ట పైర్ల సాగుపై రైతులు మక్కువ చూపించారు. ఇందు వల్ల విద్యుత్ వినియోగం రికార్డుస్థాయిలో పెరుగుతుండటంతో సబ్ స్టేషన్లలోని ఫీడర్లు ఒత్తిడికి గురైతట్టుకోలేక పేలిపోతున్నాయి. ఈ విధంగా పెరుగుతున్న విద్యుత్‌వినియోగం తెలుగురాష్ట్రాల్లో కరెంటు కష్టాలు రైతులు వెంటాడుతున్నాయి. నిండు వేసవి రాకముందే అనధికారిక విద్యుత్ కోతలు అమల్లో ఉండగా, రానున్న రోజుల్లో మరిన్ని ఇబ్బందులు తప్పేటట్లు కనిపించడంలేదు. ప్రస్తుతం తెలంగాణలోని దాదాపు అన్నిజిల్లాల్లోనూ వ్యవసాయానికి త్రిఫేస్‌కరెంటు 10నుండి 16గంటలపాటు కోత పెడుతున్నారు. గ్రామాల్లో వ్యవసాయానికి వేళాపాలా లేకుండా కోతలు విధిస్తున్నారు. విద్యుత్ సరఫరాలో లో వోల్టేజీ, తరచూ ట్రిప్ కావడం వంటి వాటితో తరచుగా మోటార్లు కాలిపోతున్నాయి. అధిక లోడుతో ట్రాన్సఫర్మర్లు మరమ్మతులకు గురవుతున్నాయి. ఈ విధంగా వ్యవసాయానికి విద్యుత్ సరఫరాఅస్తవ్యస్తంగా మారడంతో రైతులు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారు. అప్రకటిత కోతలతోవిద్యుత్ ఎప్పుడువస్తుందాని రైతులు బోర్ల వద్ద పడిగాపులు పడుతున్నారు. పంటకు నీరు అందడంలేదు. దీంతో రైతులురోడెక్కి నిరసనలు, రాస్తారోకో, విద్యుత్ కార్యాలయాల ముట్టడి, అధికారులనిర్బంధంవంటివాటికి పాల్పడుతున్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో కరెంటు టెర్రర్

**సిహెచ్ వి వి రఘుబాబు**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు, దేశవ్యాప్తంగా విద్యుత్‌కు డిమాండ్ పెరిగింది. రబీ పంటల సాగు సీజన్ అక్టోబరు నుండి మార్చి నెల వరకూ ఉంటుంది. వేసవి ఉష్ణోగ్రతలు పెరగడంతో పాటు, ఈ సీజనులో వరిసాగు భారీగా పెరగడంతో కరెంటుకు డిమాడ్ పెరిగి వినియోగం ఎక్కువైంది. తెలంగాణలో ప్రస్తుత యాసంగి సాధారణ విస్తీర్ణం 47 లక్షల 85 వేల 513 ఎకరాలు కాగా, ఇంత వరకూ 139.67 శాతం చొప్పున 66 లక్షల 84వేల 156 ఎకరాల్లో వివిధ పంటలను వేశారు. గత ఏడాది ఇదే సమయానికి పోల్చిచూస్తే ఈ యాసంగిలో సాగు భారీగా పెరిగింది. ఇదే సమయానికి గత ఏడాది 44 లక్షల 56 వేల 43 ఎకరాల్లో వివిధ పంటలు సాగు కాగా, ఈ సారి 22 లక్షల 28 వేల 113 ఎకరాలు ఎక్కువగా వేయడం జరిగింది. యాసంగిలో వరి పంటదే అగ్రస్థానం. రాష్ట్రంలో వరి సాధారణ విస్తీర్ణం 33 లక్షల 53 వేల 921 ఎకరాలు కాగా, ఇప్పటి వరకూ 153.67 శాతం మేర 51 లక్షల 53 వేల 858 ఎకరాల్లో నాట్లు వేశారు. ప్రస్తుత యాసంగి పైర్లకు సాగు నీరు అందించేందుకు రోజూ 27లక్షలకు పైగా బోర్లను రైతులు నడుపుతున్నారు. తెలంగాణలో రోజూ వినియోగం అవుతున్న 230మిలియన్ యూనిట్ల విద్యుత్‌లో 40శాతానికి పైగా వ్యవసాయానికి వినియోగం అవుతోంది. దీనికి తగినట్లుగా వ్యవసాయ మోటార్లకు ఆటోమేటిక్ స్టార్టర్లను రైతులు ఏర్పాటు చేసుకోవడంతో కరెంటు వినియోగం భారీగా పెరుగుతోంది. దీన్ని నియంత్రించేందుకు గ్రామాల్లో విద్యుత్ అధికారులు ప్రత్యేకడ్రైవ్‌లు నిర్వహిస్తున్నారు. డిసెంబరు 16న అత్యధికంగా 203 మిలియన్ యూనిట్ల కరెంటును వినియోగించారు. డిసెంబరు నుండి ఈ ఏడాది జనవరి నెలాఖరు వరకూ 47 రోజుల నుండి రోజుకు 205 నుండి 237 మిలియన్ యూనిట్ల కరెంటు వినియోగం జరిగింది. జనవరి 23న గరిష్టంగా 237 మిలియన్ యూనిట్లను రాష్ట్రంలో వినియోగించారు. ఒక్క ఈనెల 17వ తేదీన రికార్డు స్థాయిలో 284.236 మిలియన్ యూనిట్లు ( 14371 మెగావాట్లు)విద్యుత్‌ను వినియోగించారు. ఈ విధంగానే గత వారం రోజులకు పైగా తెలంగాణలో విద్యుత్ వినియోగం పెరిగింది. ఇందులో 30 మిలియన్ యూనిట్లకు పైగా ఇంధన ఎక్స్ఛేంజ్‌లో యూనిట్‌కు 12 రూపాయల చొప్పున ఖర్చు చేయాల్సి రావడంతో తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థల ఆర్థిక పరిస్థితి దయనీయంగా తయారైంది. ఇందుకుగాను రోజుకు 50కోట్ల రూపాయల వరకూ కరెంటును బహిరంగ మార్కెట్‌లో కొనుగోలు చేస్తున్నారు. ఈనెల 15న అత్యధికంగా 51 కోట్లు రూపాయలు ఖర్చు చేశారు. గత డిసెంబరు 16వ తేదీ నుండి కరెంటు కొనుగోలుకు అదనంగా 1,000 కోట్ల రూపాయల మేర డిస్కంలు ఖర్చు చేస్తున్నాయి. డిమాండ్



పెరుగుతున్నందున వచ్చే మార్చినాటికి 2వేల కోట్ల రూపాయల వరకూ విద్యుత్ కొనుగోలుకు ఖర్చుచేయాల్సిన పరిస్థితి తప్పనిసరి కానుంది. డిస్కంలు ఆర్థిక ఇబ్బందుల నుండి గట్టెక్కేందుకు వ్యవసాయానికి సరఫరా చేసే త్రీఫేజ్ విద్యుత్‌లో రోజూ 12నుండి 16 గంటల పాటు బ్రేక్‌డౌన్స్, లైన్ల మరమ్మతులు, ట్రాన్సఫర్మర్ల మార్చడం వంటి వాటితో పాటుగా, అనధికార కోతలు విధిస్తున్నారు. ఇక గ్రేటర్ హైదరాబాద్‌లో ఫిబ్రవరి మొదటి వారంలో రోజూ సగటు విద్యుత్ డమాండ్ 52 మిలియన్ యనిట్లు ఉండగా, ప్రస్తుతం 57 మిలియన్ యూనిట్లకు చేరుకుంది. శనివారం అయితే విద్యా సంస్థలతో పాటు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు, వర్కింగ్ డేస్‌తో పోలిస్తే సెలవు దినాల్లో విద్యుత్ వినియోగం కొంత తగ్గాల్సి ఉన్నా ఇందుకు విరుద్ధంగా రికార్డుస్థాయిలో కరెంటు వాడకం నమోదు కావడం ఆందోళనకు గురిచేస్తోంది. మార్చివివరినాటికే హైదరాబాద్ నగరంలో 75 నుండి 80మిలియన్ యూనిట్లకు చేరుకునే అవకాశంఉంది. ఇక ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ డిమాండ్ అనూహ్యంగా పెరిగింది. గతయేడాది ఇదే సమయంలో నమోదైన డిమాండ్ 9994మెగావాట్లతో పోలిస్తే ప్రస్తుతం అదనంగా 1561 మెగావాట్లు వినియోగమయ్యాయి. గ్రిడ్ గరిష్ట డిమాండ్ ఈనెల 16వ తేదీన 11555 మెగావాట్లుగా నమోదైంది. ఉష్ణోగ్రతలు అంతగా లేనప్పుడే డిమాండ్ ఇలా ఉంటే ఇకమార్చి, ఏప్రిల్‌లో భారీగా పెరిగి 13500 మెగావాట్లకు చేరే అవకాశం ఉంది. గత ఏడాది ఏప్రిల్ 8న నమోదైన 2293 మెగావాట్లే ఇప్పటివరకూ రికార్డు స్థాయి వినియోగం. ప్రస్తుత పరిస్థితుల్లో మార్చి మొదటి వారంలోనే ఈ డిమాండ్‌ను అధిగమించే అవకాశం కన్పిస్తోంది. రానున్న రోజుల్లో పెరిగే డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్‌సరఫరా కోసం అధికారులు అష్టకష్టాలుపడాలిన సవస్తోంది. జెన్‌కో థర్మల్ కేంద్రాల్లో ప్రస్తుతం అంతం మాత్రంగానే బొగ్గునిల్వలు ఉన్నాయి. విజయవాడ వీటీపీఎస్, అర్‌పిటీఎస్, కృష్ణపట్నం థర్మల్ కేంద్రాల్లో కలిపి దాదాపు 100 వేల టన్నుల బొగ్గు మాత్రమే ఉంది. జెన్‌కో అధ్వర్యంలోని 5850మెగావాట్ల థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలకు రోజుకు సుమారు 80 వేల టన్నుల బొగ్గు అవసరం ఉంటుంది. దీనికి తగినట్లుగా కృష్ణపట్నం విద్యుత్ కేంద్రంలో ఈ ఏడాది 800మెగావాట్ల కొత్త ప్లాంటు ఉత్పత్తిలోకి వచ్చిది. వీటన్నింటి నిర్వహణకు కనీసం 10 లక్షల టన్నుల బొగ్గు అవసరం ఉంటుంది. గతయేడాది ఇదే సమయానికి 1.60లక్షల టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయి. ఇప్పటికే రాష్ట్రంలో ఏర్పడిన డిమాండ్ సర్దుబాటుకు రోజూ కనీసం 30 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఆంధ్రప్రదేశ్ విద్యుత్ పంపిణీ సంస్థలు బహిరంగ మార్కెట్ నుండి కొనుగోలు చేస్తున్నాయి. దీంతో విద్యుత్ సర్దుబాటుకు బహిరంగ మార్కెట్లో అధిక ధర చెల్లించాల్సివస్తోంది. రాష్ట్ర జెన్‌కో నుండి రోజూ సుమారు 90 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. మరోపక్క కరెంటు వాడకం పెరగడంతో భారత ఇంధన ఎక్స్ఛేంజ్‌లో వాటి ధరలు భగభగ మండుతున్నాయి. దేశంలో వచ్చేకొద్ది రోజుల్లో విద్యుత్‌డిమాండ్ రికార్డుస్థాయిలో పెరుగుతుందని విద్యుత్ మంత్రిత్వశాఖ అంచనా వేస్తోంది. ఈ వేసవి కాలంలో విద్యుత్ డిమాండ్ దాదాపు 225 గిగావాట్లకు చేరుతుందని లెక్కకట్టింది. వేసవి రాకముందే ఈ ఏడాది జనవరి నెలలోనే విద్యుత్ వినియోగం 13 శాతం వృద్ధితో 126.16 బిలియన్ యూనిట్లకు చేరింది. ఇక ఎండలు తీవ్రతరం అయితే విద్యుత్‌కు మరింత డిమాండ్ పెరిగి బొగ్గు అత్యవసరం కాబోతోంది. దేశంలో కేవలం దిగుమతి చేసుకున్న బొగ్గుద్వారానే 17600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. ఈ నేపథ్యంలో దేశంలోని అన్ని థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు పూర్తి స్థాయి సామర్థ్యం మేరకు కరెంటు ఉత్పత్తి చేయాలని ఇటీవల ఆదేశించింది. వేసవిలో విద్యుత్ డిమాండ్ 225 గిగావాట్లకు చేరుకునే వీలుండటంతో, పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చేందుకు బొగ్గు దిగుమతికి, బ్లెండింగ్‌కు కేంద్రం సిద్ధమైంది. కాగా 2023-24 ఆర్థిక సంవత్సరం ప్రథమార్థంలో బొగ్గు నిల్వల్లో 24 మిలియన్ టన్నుల వరకూ లోటు ఉంటుందనిఅంచనా. వీటన్నింటి దృష్ట్యా దేశీయ బొగ్గుతోపాటు, దిగుమతి చేసుకున్న వాటితో సహా బొగ్గు ఆధారిత (ఐసిబి) పవర్ ప్లాంట్లు పూర్తి సామర్థ్యంతో పనిచేసేందుకు అవసరమైన ఏర్పాట్లు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ చేస్తోంది. అన్ని దిగుమతి చేసుకున్న బొగ్గు ఆధారిత పవర్ ప్లాంట్లు పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చేందుకు వాటి పూర్తిసామర్థ్యంతో పనిచేసి విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలని నిర్దేశించింది. మరోపక్క బొగ్గు ఉత్పత్తిలో 12.94శాతం పెరుగుదల నమోదైంది. జనవరి నెలాఖరు వరకూ దేశంలోని వివిధసంస్థల ద్వారా 89.96 మిలియన్ టన్నులకు బొగ్గుఉత్పత్తి చేరుకుంది. ఈ ఏడాదిజనవరిలో కోల్ ఇండియా 11.44 శాతం వృద్ధిని నమోదు చేయగా, సింగరేణి, క్యాప్టివ్ మైన్స్ 13.93 శాతం, ఇతరసంస్థలు 22.89శాతం వృద్ధిని నమోదుచేశాయి. దేశంలోని 37బొగ్గు ఉత్పత్తి చేసే గనుల్లో 28 గనులు 100శాతం కంటే ఎక్కువ ఉత్పత్తిచేశాయి. జనవరిలో ప్రారంభించిన మరో మూడుగనుల ఉత్పత్తి 80నుండి 100 శాతం మధ్యలో బొగ్గు ఉత్పత్తి ఉంది. అలాగే బొగ్గు ఆధారిత విద్యుత్ ఉత్పత్తి గత నెలలో 17.79శాతం వృద్ధిని సాధించింది. గత ఏడాది జనవరిలో ఉత్పత్తి చేయబడిన విద్యుత్ కంటే ఈ ఏడాది జనవరిలో మొత్తం విద్యుత్ ఉత్పత్తి 18.33శాతం ఎక్కువగా ఉంది. అదే విధంగామొత్తం విద్యుత్‌ఉత్పత్తి గత ఏడాది డిసెంబరు నెలలో 128 మిలి యన్ యూనిట్ల నుండి ఈ ఏడాది జనవరి నెలాఖరు వరకూ 8.56 శాతం వృద్ధిని నమోదు చేసింది. ●

# అసలు శివుడు?

అసోం

**ఎ.వి.వి ప్రసాద్**

గిల్లికజ్జాలు పెట్టుకోవడమంటే ఇదే. తమ రాష్ట్రంలో ఉన్న భీమశంకర క్షేత్రమే అసలైన జ్యోతిర్లింగమని అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ ఇటీవల చేసిన ఒక ప్రకటన మహారాష్ట్ర, అసోం మధ్య మరోసారి తగవులు రెచ్చగొట్టింది. మహాశివరాత్రి సందర్భంగా రెండురాష్ట్రాల మధ్య చెలరేగిన ఈ వివాదం భక్తులు, యాత్రికులలో కూడా కొత్త సందేహాలను పెంచింది. ఎందుకంటే ముఖ్యమంత్రే అలా ప్రకటించడంతో అసోంలోని భీమశంకరానికి పర్యాటకుల వరద కూడా పెరిగింది. మహారాష్ట్రలోని భీమశంకరానికి పర్యాటకుల సంఖ్య తగ్గకపోయినా, అసోంలోని భీమశంకరానికి పెరగడంతో ఇప్పుడు అసలు జ్యోతిర్లింగం అదా, ఇదా అనే మీమాంస శివభక్తులందరిలోను పెరిగిపోయింది. ఇంతకాలం లేని సందేహం ఇప్పుడు మొదలవడంతో అసలు జ్యోతిర్లింగం తమదేనంటూ మహారాష్ట్ర ప్రభుత్వం కూడా పత్రికలలో ప్రకటనలు వేయవలసి వచ్చింది. అయితే అసలు జ్యోతిర్లింగం ఏదిఅనే అంశం జాగ్రత్తగా పరిశీలించవలసి ఉంది. ద్వాదశ (12జ్) జ్యోతిర్లింగాలలో ఆరవదైన భీమశంకర జ్యోతిర్లింగం అసోంలోనిదేననీ, పర్యాటకులు పెద్ద సంఖ్యలో దానిని దర్శించి తమ భక్తి ప్రపత్తులు చాటుకోవాలనీ అసోం సిఎం బిశ్వశర్మ శివరాత్రికి నాలుగు రోజులు ముందు పత్రికలలో పెద్దపెద్ద ప్రకటనలు ఇచ్చారు. కానీ ఆరవ జ్యోతిర్లింగంగా భావిస్తుండడంతో వివాదం పెల్లుబి కింది. అసోంలో గువాహతి సమీపంలోని డాకిని కొండ దిగువన ఒక భీమశంకరాలయం ఉంది గాని దానిని జ్యోతిర్లింగంగా ఇంతకాలం ఎవరూ చెప్ప లేదు. పుణేలోని భీమశంకరాలయాన్నే జ్యోతిర్లింగంగా కేంద్ర ప్రభుత్వం కూడా పర్యాటక పటంలో నోటిఫై చేసింది. అసోంలోని భీమశంకరాలయానికి ఇంతకాలం అలాంటి ప్రాముఖ్యత లేకపోవడంతో స్థానికుల వరకే గాని దేశంలోని ఇతర ప్రాంతాల నుండి అక్కడికి వెళ్లే వారు తగినంతగా లేకపోవడంతో, దానికి కూడా తగిన ప్రాముఖ్యత తేవడానికి బిశ్వశర్మ శివరాత్రి సందర్భంగా కొంత ప్రయత్నం చేశారు. అది ఫలించి నట్లే కనిపించింది కూడా. శివరాత్రి (18 ఫిబ్రవరి) సందర్భంగా నాలుగైదు రోజుల ముందు నుంచే అసోంలోని భీమశంకర ఆలయానికి కూడా రద్దీబాగా పెరిగింది. శివరాత్రి రోజున అటు పుణె ఆలయానికి వచ్చినట్లే అసోం ఆలయానికి కూడా భక్తులు తండోపతండాలుగా వచ్చారు. బిశ్వశర్మ వ్యూహంఅలా ఫలించింది గాని శివుడు కేంద్రంగా వివాదం మాత్రం మరింత ముదిరింది. 'మేం కొత్త జ్యోతిర్లింగాన్ని కనుగొన్న లేదు.



భీమశంకర ఆలయం

శివపురాణంలో కామరూపేశ్వర్, డాకిని కొండల ప్రస్తావన ఉంది. ఆ కొండలు మా ప్రాంతంలో ఉన్నాయి గనుక ఇదే అసలైన జ్యోతిర్లింగం కావచ్చు' అని బిశ్వశర్మ అంటున్నారు. గువాహతి సమీపంలో ఉన్నది భీమశంకర ఆలయమేకానీ, జ్యోతిర్లింగం కాదనీ, పురాణాలలో చెప్పిన ప్రకారం చూసినా అది తమ భీమశంకర ఆలయమేననీ, మహారాష్ట్ర సిఎం షిండే, డిప్యూటీ సిఎం ఫడ్నవీస్ కూడా ఒక ప్రకటన చేశారు. కానీ ప్రతిపక్షాలు మాత్రం వదలకుండా మహారాష్ట్రలోని జ్యోతిర్లింగాన్ని షిండే ప్రభుత్వం వదిలేసుకొంటున్నదనీ, అందుకే బిశ్వశర్మ అంతధైర్యంగా ఆప్రకటన చేయగలిగారంటూ కాంగ్రెస్, ఎన్‌సిపి నేతలు దుమ్మెత్తిపోస్తున్నారు. దానితో ఈ వ్యవహారం భక్తుల వివాదంగానేగాక రాజకీయ వివాదంగా కూడా మారిపోయింది. ఎన్‌సిపి ఎంపి సుప్రియా సూలె ఒక ప్రకటన చేస్తూ రికార్డుల ప్రకారం పుణె వద్దగల భీమశంకరమే అసలైన జ్యోతిర్లింగమనీ, కాదని ఎవరైనా అంటే దానిని నిరూపించడానికి తాము ఎంతకైనా వెళ్తామనీ అన్నారు. ఒకవంక మహాశివరాత్రి వేడుకలు ఎంత ఘనంగా జరిగాయో, మరోవంక ఈ వివాదం వేడి కూడా అంతగానే తగిలింది. ఇంకో విచిత్రమైన విషయం ఇక్కడ గమనించవలసి ఉంది. భీమశంకరం, భీమేశ్వరం వంటి పేర్లతో శివాలయాలు దాదాపు ప్రతిరాష్ట్రంలోను కనిపిస్తాయి. ఒడిశా, జార్ఖండ్, ఆంధ్రప్రదేశ్, తమిళనాడులో కూడా ఇవే పేర్లతో శివాలయాలు ఉన్నాయి. ముఖ్యంగా ఒడిశా, జార్ఖండ్‌లో 'భీమ శంకర్ ఆలయం' పేరు పాపులర్ అయింది కూడా. అయితే అంత మాత్రాన వాటిని జ్యోతిర్లింగాలుగా ఎవరూ చెప్పరు. అలాగే అసోంలో కూడా ఉంది. దానిని భీమశంకర్ ఆలయంగానే ఇంతవరకు చెప్పారుగాని, జ్యోతిర్లింగం అని ఎవరూ అనలేదు. అయితే పర్యాటకులను ఆకర్షించడానికో, మరో కారణం వల్లనో బిశ్వశర్మ అలా ప్రకటించడంతో శివరాత్రి సందర్భంగా శివుడు కూడా వివాదాస్పదమై కొత్త చర్చకు తెర తీశాడు. అసోం ప్రభుత్వ ఆర్కియాలజీ డైరెక్టర్ అయిన దీపిరేఖాకౌలి చేసిన ఓ ప్రకటన కూడా ఈ వివాదం వేడిని మరింత పెంచింది. పన్నెండు జ్యోతిర్లింగాలలో ఒకటి, అసోంలోని డాకిని కొండల్లో ఉన్నదని శివపురాణంలో స్పష్టంగా ఉన్నదనీ, అందువల్ల ఇక్కడ ఉన్నదే అసలైన జ్యోతిర్లింగమనీ ఆమె అన్నారు. శివరాత్రి వచ్చి వెళ్లిపోయింది గాని, తాజా వివాదం మాత్రం అలాగే ఉంది. దీని మీద ఆర్కియాలజీ విభాగం ఏమంటుందో, కేంద్రం ఎలాంటి తీర్పు చెబుతుందో చూడాలి. వీరిలో ఒకరు సుప్రీంగడప తొక్కినా ఆశ్చర్యపోనక్కరలేదు. ఈ వివాదం మీద శివసేన, కాంగ్రెస్ రంగంలోకి దిగుతున్నాయి. ఇది మరింత ముదరకుండా ఫుల్‌స్టాప్ పెట్టవలసిన అవసరం ఉంది. రెండు రాష్ట్రాలలో ఉన్నది బిజెపి అనుకూల ప్రభుత్వమే గనుక తమ సిఎంలకు నచ్చచెప్పి వివాదం ముదరకుండా చూడాలి. శివభక్తులు కూడా వాస్తవాన్ని గ్రహించి అనవసరమైన ఆవేశాన్ని ప్రదర్శించకుండా నిగ్రహించుకోవాలి. ఏదిఏమైనా మహాశివరాత్రి పెద్ద సంచలనమే సృష్టించిందని చెప్పాలి. ●

# కొత్త చీఫ్ అల్ అదేల్‌పై నిఘానేత్రం!

ఈజిప్టు

**గన్ని మోహన్**

పాశ్చాత్య దేశాలకు కంటిలో నలుసుగా మారిన ఉగ్రవాదసంస్థ వ్యవస్థాపకుడు, కర్కశవాదానికి మారుపేరుగా నిలిచిన ఒసామా బిన్‌లాడెన్ తర్వాత ఉగ్రవాద సంస్థ అల్‌ఖైదా విస్తరణకు బ్రేకులు పడిన మాట వాస్తవమే. బిన్ లాడెన్ అనంతరం పగ్గాలు చేపట్టిన ఆయ్‌మన్ అల్‌జవహరిని ఉగ్రవాద సంస్థ అధ్యక్షుడుగా ప్రకటించింది. గత యేడాది అమెరికా నిఘా వేగులు జరిపిన క్షిపణి దాడిలో మృతిచెందినట్లుగా పేర్కొంటున్న అల్‌జవహరి తర్వాత ఇపుడు కొత్తగా ఎలాంటి పోటీలేని నాయకుడిగా సైఫ్ అల్‌అదేల్‌ను అల్‌ఖైదా తమ కొత్త చీఫ్‌గా ప్రకటించింది. ఈజిప్టు ప్రత్యేక దళాల ప్రత్యేక కమాండర్‌గా పనిచేసిన అత్యున్నత ర్యాంక్ అధికారి ఇపుడు అల్‌ఖైదాకు పోటీలేని అధ్యక్షుడుగా వచ్చారు. అతనిపై ఇప్పటికే అమెరికా పది మిలియన్ డాలర్ల రివార్డును కూడాప్రకటించింది. గత ఏడాది కాబూల్‌లోనే యుఎస్ ఇంటెలిజెన్స్ వర్గాల నేతృత్వంలో క్షిపణిని ప్రయోగించి అల్‌ఖైదా చీఫ్ అల్‌జవహరిని హతమార్చాయి. సుదీర్ఘకాలంపాటు వేచిచూసి సమగ్ర సమాచారంతో ప్రతినిత్యం తాను ఉంటున్న ఇంట్లోని కారిడార్‌లోకి వచ్చి దినపత్రికలు చదివే అలవాటుందని పూర్తిగా నిర్ధారించుకుని యుఎస్ నిఘా వేగులు క్షిపణిని ప్రయోగించి అల్ జవహరిని హతమార్చినట్లు ప్రకటించాయి. అదే విధంగా పాకిస్థాన్‌లోని అబొట్టాబాద్‌లో తలదాచుకుంటున్న ఒసామా బిన్‌లాడెన్‌ను అమెరికా సీల్స్ దళాలు ప్రత్యేక హెలికాప్టర్లలో హఠాత్తుగా నిర్వహించిన ఆపరేషన్‌లో అక్కడికక్కడే హతమార్చాయి. తర్వాత వచ్చిన అల్‌జవహరి మృతి తర్వాత నాయకత్వం అల్‌ఖైదాలో సందిగ్ధంగానే ఉందని అమెరికా భావిస్తూ వచ్చింది. అగ్రరాజ్యాలు, ఇతర పాశ్చాత్య దేశాల అంచనాలను తల్లకిందులు చేస్తూ ఇపుడు అల్‌ఖైదా సైఫ్ అల్ అదేల్‌ను తెరపైకి తెచ్చింది. ఆయన పేరు ప్రకటించకముందునుంచే అల్ అదేల్ ఉగ్రసంస్థ కార్యకలాపాలను కొనసాగిస్తున్నట్లు కూడా నిఘా వర్గాలు పసిగట్టాయి. ఒకరకంగా చెప్పాలంటే జవహరి తర్వాత అల్‌ఖైదాకు డీఫ్యాక్టో చీఫ్‌గా వ్యవహరిస్తున్నాడు. ప్రపంచ వ్యాప్తంగా అతడి వీడియోలు అతని వివరాలు వెలుగులోకివచ్చాయి. ప్రత్యేకించి అల్‌అదేల్ అమెరికా ఇతర అగ్రరాజ్యాలను హెచ్చరిస్తూనే ఈ ప్రసంగాలు చేసాడు. అంతేకాకుండా అదేల్ ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన ఉగ్రవాద సంస్థగా అల్‌ఖైదాను తీర్చిదిద్దడంలోనే ఇప్పటి వరకూ తలమునకలయినట్లు తెలుస్తోంది. టాంజానియా, కెన్యాల్లోని అమెరికా రాయబార కార్యాలయాలపై దాడులు జరపడం ద్వారా 224 మంది పౌరులను హతమార్చి, ఐదువేల మందికిపైగా గాయపరిచిన దాడులను అదేల్ వ్యూహరచనలోనే కొనసాగినట్లు ఇప్పటికీ చెపుతారు. అమెరికా ఎఫ్‌బిఐ మోస్ట్‌వాంటెడ్ జాబితాల్లో అదేల్‌ఫోటోలను కూడా ప్రకటించింది. ఆఫ్రికాలో శిక్షణా శిబిరాలు నిర్వహిస్తున్నసమయంలోనేఅమెరికా



సైఫ్ అల్ అదేల్

జర్నలిస్టు డేనియల్‌పెర్ల్‌ను 2002లో పాకిస్థాన్‌లో హతమార్చిన అభియోగాలు కూడా ఉన్నాయి. అదేల్ బేస్ మొత్తం ఇరాన్‌లోనే ఉందని ఇప్పటికీ అమెరికా విశ్వసిస్తోంది. అంతేకాకుండా అతనిపై పది మిలియన్ డాలర్ల రివార్డునుకూడా ప్రకటించింది. అల్‌ఖైదా నాయకత్వ మండలిలో అదేల్‌ప్రముఖుడని ఇప్పటికీ ఎఫ్‌బిఐ భావిస్తోంది. హఠాత్తుగా 2003 ఏప్రిల్‌లో అదేల్‌తో పాటు ఇతర అల్‌ఖైదా నాయకులందరినీ ఇరాన్ గృహ నిర్బంధంలోకి పంపించింది. ఇందుకు ప్రతిగా యెమెన్‌లోని ఇరాన్ దౌత్యాధికారిని కిడ్నాప్ చేయడంతో అల్ అదేల్ బయటపడ్డాడు. జీహాది ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లే బాధ్యతలు చేపట్టిన అదేల్ తన కెరీర్‌ను 1981లోనే ప్రారంభించాడు. ఈజిప్టు అధ్యక్షుడు అన్వర్ అల్ సాదత్‌ను ఇస్లామిస్ట్ సైనికులు హత్య సంఘటనలో అదేల్ ప్రమేయం ఉందని అప్పటినుంచి ఈజిప్టు నమ్ముతుంది. 9/11 దాడులకుముందునుంచి కూడా సైఫ్ అల్‌అదేల్ మిలిటరీ బ్యాక్‌గ్రౌండ్ అల్‌ఖైదాకు కలిసి వచ్చిందని అగ్రరాజ్యం ఇంటెలిజెన్స్ సమగ్ర సమాచారం సేకరించింది. అల్‌ఖైదా నేతలు అంతం అవుతున్న తరుణంలో పాతతరం గార్డుల్లో ఒకడిగా నిలిచిన అదేల్ సెంట్రల్ కమాండ్ చీఫ్‌గా కొన్నిదశాబ్దాలు పనిచేసాడు. మధ్యప్రాచ్యం, ఆఫ్రికా, ఆసియా దేశాల అల్‌ఖైదా కేడర్‌ను పర్యవేక్షించాడని నిఘావేగుల నివేదికలు చెపుతున్నాయి. ఉగ్రశిబిరాల్లో ఎక్కువగా శిక్షణ, వ్యూహాత్మక కుట్రల్లోనే కొనసాగిన అదేల్ సూడాన్, పాకిస్థాన్, అఫ్ఘానిస్థాన్‌లలో కూడా శిక్షణ ఇచ్చాడు. సోమాలియాలోని మొగాదిశులో యుఎస్ హెలికాప్టర్లను మట్టుబెట్టి 18మంది అమెరికా సర్వీస్‌మెన్‌ను చంపిన సంఘటనల్లోకూడా అదేల్‌వ్యూహమే పనిచేసిందని అంచనా. అప్పటినుంచే యుఎస్ యుఎన్ పీస్‌కీపింగ్‌ఫోర్స్ సోమాలియానుంచి వెనుదిరిగింది. చివరకు ఇపుడు అల్‌ఖైదా కొత్తఅధ్యక్షుడిగా వచ్చాడు. ఇందుకోసమే ఇపుడు అల్‌ఖైదా విస్తృతవ్యాప్తి తప్పదన్న భావనతో అమెరికా ఇతర ప్రపంచదేశాలను హెచ్చరించింది. అదేల్ కేవలం అమెరికా జాతీయులను హతమార్చడం, అమెరికా భవనాలను ధ్వంసం చేసేందుకు కుట్రలు చేయవచ్చని ముందుగానే నిఘాసంస్థలు హెచ్చరించాయి. జీహాదీపరంగా అదేల్‌కు ఎంతో అనుభవం ఉంది. పలు ఆపరేషన్లను నిరాఘాటంగా అమలుచేసాడని, అంతేకాకుండా అఫ్ఘనిస్తాన్‌లో సోవియట్ ఆక్రమించిన ప్రాంతాల్లో అరబ్ మిలిటెంట్లతో కలిసి పోరాటం కూడా చేసినట్లు ఎఫ్‌బిఐ నివేదికలు స్పష్టంచేస్తున్నాయి. అందువల్లనే ఉగ్రవిస్తరణ ప్రణాళికల్లో అందెవేసిన చేయిగా మారినందువల్లనే సైఫ్ అల్ అదేల్ ఇపుడు ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకర ఉగ్రవాద సంస్థకు చీఫ్‌గా వచ్చినట్లు యుఎస్ అనుమానిస్తోంది. ఏది ఎలా ఉన్నా ఇపుడు అల్‌ఖైదాకు కొత్తచీఫ్ రావడంతో మళ్లీ వ్యూహాలను మార్చి కొత్త పంథాను అనుసరించేందుకు ప్రపంచంలోని అగ్రరాజ్యాలు సిద్ధం అవుతున్నాయని చెప్పకతప్పదు. ●

# గ్రామాలకు పట్టుకొమ్మలు సచివాలయాలు!

**వి.వి.రమణ**

ఆధునిక రాజ్యం సంక్షేమ రాజ్యం, సంక్షేమ రాజ్య భావనను ప్రతిబింబించే ఆర్థిక, సాంఘిక లక్ష్యాలను పేర్కొనడం ఆధునిక రాజ్యాల సంప్రదాయం. ఇదే విషయాన్ని భారత రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు నొక్కి వక్కాణించాయి. నిర్దేశిక నియమాలు మానవుని 'ఆర్థిక సామాజిక, లక్ష్యాల సముదాయం. వీటి ఉద్దేశం సమాజంలోని అసమానతలను తొలగించి హక్కులను అందరూ అనుభవించడానికి 'నూతన సమాజం రూపకల్పన'కు కృషి చేయడం. ఆ ఆదేశిక సూత్రాల లక్ష్యాలను సాధించడానికి రాష్ట్రంలో గ్రామ, వార్డు సచివాలయాలు ఆ బాధ్యతను తన భుజస్కంధాలపై వేసుకొని ముందుకు స్వారీ చేస్తున్నాయి. గ్రామ, వార్డు సచివాలయాలు సంక్షేమానికి, సేవలకు వారధులుగా పనిచేస్తున్నాయి. ఈ క్రమంలోనే ఈ సచివాలయాలు ముందుగా తమ పరిధిలో ఉన్న అర్హులను గుర్తించడంతో తన బాధ్యతను మొదలు పెడుతుంది. అందుకు రాష్ట్రంలో సుమారుగా 15,004పై సచివాలయాలు ఉన్నాయి. వీటిలో సుమారుగా 1,34,694 మంది ఉద్యోగస్తులు పనిచేస్తున్నారు. అంతేకాకుండా ప్రతి సచివాలయాల కింద ప్రతి 50 ఇళ్లకు సంక్షేమం, సేవలను అందించడానికి 10వ తరగతి చదివిన ఒక వలంటీర్ చొప్పున పనిచేయడానికి రాష్ట్రంలో సుమారుగా 2,53,768 మంది ప్రస్తుతం తమ సేవలను అందిస్తున్నారు. ఏ సచివాలయాల ఉద్దేశ్యం అవినీతి కానీ, వివక్షతకు కానీ అనగా ఏ పార్టీతో కూడా సంబంధం లేకుండా కులం, పలుకుబడి, ధనిక, పేద, లాంటి వివక్షతకు తావులేకుండా పరిపాలనను, సంక్షేమాన్ని, సర్వీసులను ప్రజలందరికీ చేరవ కావాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ సచివాలయ వ్యవస్థను ప్రజలకు అందుబాటులోకి తీసుకు వచ్చారు. ఈ సచివాలయాలు సుమారు 35 ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సుమారుగా 540కు పైగా సేవలను స్థానిక ప్రజలకు అందించగలుగుతున్నాయి. ఇప్పటికే ఈ సచివాలయాల సేవలను పొందని కుటుంబం లేదు అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా పాలసీ విధానాలను తమకు అనుకూలంగా ఉండేటట్లు, కొన్ని విధానాలను తొక్కిపెడుతూ ఉంటాయి. కానీ ప్రజలకు సేవ చేయడం అనే ఉద్దేశంతోనే సచివాలయాలను ఏర్పాటు చేసి వాటిలో అతి తక్కువ సమయంలోనే లక్షల ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగులకు అండగా నిలిచింది జగన్ సర్కార్. అన్ని ఉద్యోగాలను రిక్రూట్మెంట్ చేసి వీళ్ల ద్వారా సంక్షేమానికి, సేవలను ప్రజలకు చేరువ చేసింది ఈ సర్కార్. ఈ సచివాలయాలను రాష్ట్ర ప్రభుత్వానికి మానస పుత్రికలు అని అంటుంటారు. నిజమే ప్రభుత్వం అనగా ప్రజలు, అనగా రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్క ప్రజానీకానికి ఇవి మానస పుత్రికలే. ఇది కాదనలేని సత్యం. అందుకనే దేశంలోనే ప్రతి ఒక్క రాష్ట్ర ప్రభుత్వానికి ఈ సచివాలయాలు ఆదర్శప్రాయంగా నిలిచాయి. అన్నిరకాల డిపార్ట్మెంట్‌లను ఒక్క తాటిపైకి తీసుకొచ్చి ఒక్క ఆఫీసులో కూర్చోబెట్టడం అనగా అన్ని రకాల సేవలను వీటి ద్వారా ప్రజలు స్థానికంగా పొందేందుకు, ఈ గవర్నెన్స్‌ను సులభతరం చేయడం అనేది ఒక గొప్ప విప్లవం అని చెప్పవచ్చు. భావితరాలు మాట్లాడుకునేటప్పుడు సచివాలయ వ్యవస్థ ఏర్పడక ముందు, ఏర్పడిన తర్వాత పనితీరు అనే మాట్లాడుకునే సందర్భాలు వస్తాయి. బ్యాంకింగ్ సేవలను కూడా సచివాలయం ద్వారా స్థానిక ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తే వారు సేవింగ్స్‌కు అలవాటుపడడం, దూరంలో ఉన్న బ్యాంకుకు వెళ్లడం వలన ఒకరోజు సమయం వృధా అవ్వకుండా ఉంటుందనే అభిప్రాయం కలుగుతుంది. వెల్ఫేర్‌లో భాగమైన మహిళా కానిస్టేబుళ్లకు ఈ పని అప్పగించవచ్చు. ప్రస్తుతానికి రోజుకు 1 లేదా 2 లక్షల పరిమితితో ఈ పనులను జరిపించవచ్చు. సచివాలయాల పనితీరును అంతర్గతంగా గమనించినట్లయితే ఇవి





మంచి విజయాలు సాధిస్తున్నాయి. సంక్షేమ పథకాల లబ్ధిదారులను గుర్తించగలగడం అనేది కత్తిమీద సాము లాంటిది. అలాంటి పనులను సైతం అవలీలగా చేయగలగడం అనేది ఒక గొప్ప విజయంగా భావించాలి. ఒక సంక్షేమమేకాకుండా సుమారు 540 రకాల ఇతర సర్వీసులను సైతం మండల కేంద్రాలకు ప్రజలు వెళ్లనవసరం లేకుండా సర్వీసులను స్థానికంగా దగ్గర చేయడం అనేది మరో విజయంగా చెప్పవచ్చు. గ్రామీణ ప్రాంతాలలో గ్రామ సచివాలయం, పట్టణాలలో వార్డు సచివాలయం పనిచేస్తున్నాయి. గ్రామ సచివాలయాలలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఉంటారు. ఇతను మిగిలిన సిబ్బందిని సమన్వయ పరుస్తూ జనన, మరణ ధ్రువీకరణ, వివాహ ధ్రువీకరణ పత్రాలను ఇచ్చే పనులతోపాటు మిగిలిన అన్నిరకాల పనులపై సమీక్షిస్తూ సమాచారాన్ని మండల, జిల్లా అధికారులకు అందుబాటులో ఉంచుతారు. ఇదే పనిని పట్టణాలలో వార్డు, అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ నిర్వహిస్తూ ఆస్తిపన్ను, నీటి పన్నులకు ప్రాధాన్యత ఇస్తారు. ఇదే కార్యాలయంలో విఆర్‌ఓ పన్నుల వసూళ్లు, నివాస ధ్రువీకరణ, కుల ధ్రువీకరణ పత్రాలు అందించే బాధ్యతను కలిగి ఉంటారు. వీరితోపాటు విలేజ్ సర్వేయర్ కూడా ఉంటూ గ్రామ సరిహద్దుల పరిరక్షణను ప్రధాన బాధ్యత కలిగి ఉంటారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలను పరిశీలించి ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు నివేదికలు అందించాలి. ఇదే పనిని వార్డు సచివాలయాలలో వార్డు రెవెన్యూ సెక్రటరీ, ప్లానింగ్ అండ్ రెగ్యులేషన్ సెక్రటరీ నిర్వహిస్తుంటారు. గ్రామ సచివాలయాలలో ఏఎన్‌ఎంలు కూడా అందుబాటులో ఉండి గ్రామ ప్రజలకు, గర్భిణులకు బాలింతలను చూసుకుంటూ ఎప్పటికప్పుడు తమ పర్యవేక్షణ కొనసాగిస్తుంటారు. కరోనా సమయంలో వీరు మరింత బాధ్యతలను తమ భుజాలపై వేసుకొని వ్యాక్సిన్‌లను అందించగలిగారు. ఇదే పనిని వార్డు సచివాలయంలో కూడా ఒక వార్డు హెల్త్ సెక్రటరీ నిర్వహిస్తుంటారు. పుట్టిన బిడ్డలకు వ్యాక్సినేషన్ టీకాలను సైతం వీరు అందిస్తారు. గ్రామంలోని మౌలిక సదుపాయాలైన సిసి రహదారులు, గ్రావెల్ రహదారులు, బిటి రహదారులు, చెరువులు, డ్రైనేజీలు, మంచినీటి సరఫరా పనులను ఇంజినీరింగ్ అసిస్టెంట్లు స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం నాడు-నేడు పనులను కూడా వీరు నిర్వహిస్తుంటారు. ఇదే పనిని వార్డు సచివాలయాలలో వార్డ్ ఎనిమినిటీస్ సెక్రటరీలు నిర్వహిస్తుంటారు. గ్రామాలలో ఉద్యాన పంటల సాగు వివరాలు, రైతుల వివరాలు సేకరించి ఆ పంటలకు సంబంధించి సదుపాయాలను కల్పిస్తుంటారు. విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్, రైతులకు తగు మార్కెటింగ్ కూడా కల్పించి సబ్సిడీ పథకాలను అర్హులకు అందించగలుగుతున్నారు. గ్రామాలలోని శాంతిభద్రతలు, అలజడుల సమాచారాన్ని ఎప్పటికప్పుడు స్టేషన్‌హౌస్ ఆఫీసర్‌కు తెలియపరుస్తూ తన బాధ్యతలను నిర్వహిస్తుంటారు. మహిళా పోలీసు అండ్ చైల్డ్ వెల్ఫేర్ అసిస్టెంట్ గ్రామంలోని మహిళల సమస్యలను పరిష్కరించి పాఠశాలలో, కళాశాలలో సైబర్ నేరాల నివారణకు చర్యలు చేపడతారు. తప్పిపోయిన ఆడపిల్లల వివరాలను ఐసిడిఎస్ అధికారులకు తెలియ చేస్తుంటారు. ఇదే పనిని వార్డు సచివాలయాలలో ఒక మహిళా కానిస్టేబుల్ ఈ పనిని నిర్వహిస్తుంటారు. గ్రామాల్లో విద్యుత్ సమస్యలను పరిష్కరించడానికి ఎలక్ట్రికల్ అసిస్టెంట్ ఆ సచివాలయాల్లో ఉంటారు. వార్డు సచివాలయాల్లో ఎనర్జీ అసిస్టెంట్ ఉంటారు. కొన్ని సచివాలయాల్లో రైతులకు మల్బరీ తోటల పెంపకంలో సాంకేతిక సలహాలు అందించడానికి విలేజ్ సెరి కల్చర్ అసిస్టెంట్ ఉంటారు. ప్రజల మానస పుత్రికలు ఈ సచివాలయాలు అనుటకు ఇంతకన్నా నిదర్శనం ఉండాలా! అందుకనే వీటిని ఆంధ్రప్రదేశ్‌కు పట్టుకొమ్మలుగా భావించవచ్చు. పరిపాలన నిష్పక్షపాతంగా ఉండాలంటే ఈ వ్యవస్థలో స్థానిక రాజకీయ నాయకుల జోక్యాన్ని తగ్గించాలి. ●

19-02Pg5:Layout 1 2/19/23 12:43 AM Page 1



## ఢిల్లీ కార్పొరేషన్ సమావేశం 22వ తేదీకి గవర్నర్ ఆమోదం

### మూడుసార్లు వాయిదాపడి నాలుగోసారి భేటీ అవుతున్న కార్పొరేషన్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18:** మూడుసార్లు వాయిదాలుపడిన ఢిల్లీ మేయర్ ఎన్నికల నిర్వహణకు ఈనెల 22వ తేదీ ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేయాలని ఎట్టకేలకు లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా ఆమోదముద్రవేసారు. అదేరోజు మేయర్ డిప్యూటీ మేయర్ ఎన్నికతోపాటు ఆరు స్థాయీ సంఘ సభ్యుల ఎన్నికకూడా నిర్వహించేందుకు ఇపుడు అధికారంలోని ఆప్ ప్రభుత్వం నిర్ణయించింది. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్ ఈ తేదీలను ప్రతిపాదించారు. సుప్రీంకోర్టు 24 గంటల్లో మొట్టమొదటి మున్సిపల్‌కార్పొరేసన్ సమావేశం నిర్వహించాలని, అందుకు సంబంధించి మేయర్, డిప్యూటీమేయర్‌స్థాయీ సంఘం సభ్యుల ఎన్నికకకు తేదీలు నిర్వహించాలని కూడా ఆదేశాలు జారీచేసింది. ఎన్నికలు జరిగిన



తొలిసమావేశంలోనే మేయర్, డిప్యూటీ మేయర్‌ల ఎన్నికలు జరగాలి. అయితే మున్సిపల్ ఎన్నికలు జరిగిన రెండునెలలు కావస్తున్నా ఇప్పటికీ జరగలేదు. గత ఏడాది డిసెంబరు నాల్గవ తేదీ ఎన్నికలు జరిగితే రెండునెలలు గడిచినా జరక్కపోవడంతో ఆప్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. గడచిన మూడు సందర్భాల్లోను మున్సిపల్ కార్పొరేషన్‌కు మేయర్, డిప్యూటీమేయర్ ఎన్నికలు జరగలేదు. బిజెపి కౌన్సిలర్లు, ఆప్ కౌన్సిలర్లు పరస్పరం వాగ్వాదాలకు దిగారు. నామినేటెడ్ సభ్యుల ఓటింగ్ హక్కులపై ఇద్దరిమధ్య వాగ్వాదమే నడిచింది. మొదటి సమావేశం జనవరి ఆరవ తేదీ జరిగింది. ఆ తర్వాత మరో రెండుపర్యాయాలు వాయిదా పడింది. 250 మంది సభ్యులున్న మున్సిపల్‌కార్పొరేషన్‌లో ఆప్‌కు 134 మంది కౌన్సిలర్ల మెజార్టీ వచ్చింది. బిజెపి నామినేటెడ్ సభ్యులకు ఓటింగ్ హక్కులు లేకుండాచేస్తే బిజెపి మేయర్‌పీఠంపై రావచ్చన్న వ్యూహంతో వారికి ఓటింగ్ హక్కులుండకూడదని వాదించింది. ఎన్నికల్లో బిజెపికి 104 స్థానాలు లభించాయి.

## జార్జ్ సోరోస్ వ్యాఖ్యలపై విదేశాంగమంత్రి జైశంకర్ ఆగ్రహం



### వయసు మళ్లిన బిలియనీర్ చెప్పినట్లే ఉండాలా? అంటూ జైశంకర్ మండిపాటు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18:** ప్రధాని నరేంద్రమోడీని ఉద్దేశించి అమెరికా పెట్టుబడిదారుడు జార్జ్ సోరోస్ చేసిన వ్యాఖ్యలపై భారత విదేశాంగమంత్రి ఎస్. జైశంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జార్జ్ సోరోస్‌కు వయసు మళ్లింది. బిలియనీర్, మూర్ఖమైన అభిప్రాయాలు కలిగిన వ్యక్తి. న్యూయార్క్‌లో ఉండే ఈ వ్యక్తి..ప్రపంచం మొత్తం ఎలా పని చేయాలో తన అభిప్రాయాలే నిర్ణయించాలని ఇంకా ఆలోచిస్తున్నారు. ఇలాంటివారు తమకు అనుకూల కథనాలు రూపొందించడం కోసం పెట్టుబడులు పెడుతుంటారు. వారు తమకు అనుకూల వ్యక్తి అధికారంలోకి వస్తే.. ఎన్నికలు సక్రమంగా జరిగాయంటారు. లేదంటే అవకతవకలు జరిగాయంటారు. స్వేచ్ఛా సమాజం అనే పేరుతో ఈ వాదనలు చేస్తుంటార్లు అని జైశంకర్ విమర్శించారు. గురువారం జర్మనీలోని మ్యూనిక్ భద్రతా సదస్సులో ప్రసంగించిన జార్జ్ సోరోస్..హిండెన్ బర్గ్ నివేదిక అనంతరం భారత స్టాక్ మార్కెట్‌లో జరిగిన పరిణామాలను ప్రస్తావించారు. ఆ నివేదిక తర్వాత అదానీ గ్రూప్ షేర్లు భారీగా పతనం కావడాన్ని గుర్తు చేస్తూ..ప్రధాని మోడీ మౌనం వీడి సమాధానం చెప్పాలని వ్యాఖ్యానించారు.' మోడీ, అదానీ చాలా సన్నిహితులు. వారి భవితవ్యం ఒకరితో ఒకరికి ముడిపడి ఉంది. అదానీ గ్రూప్ స్టాక్ మార్కెట్‌లో అవకతవకలకు పాల్పడినట్లు ఆరోపణలొచ్చాయి. ఆయన సంస్థల షేర్లు పేకమేడలా కూలిపోయాయి. ఈ వ్యవహారంలో ప్రధాని మోడీ మౌనంగా ఉన్నారు. ఈ అంశంలో విదేశీ పెట్టుబడిదారులతోపాటు దేశంలోని పార్లమెంట్ నుంచి వస్తున్న ప్రశ్నలకు ఆయన సమాధానం చెప్పాల్లి అని జార్జ్ సోరోస్ అన్నారు.

గౌతమ్ అదానీ విషయంలో జరుగుతున్న పరిణామాలు భారత ప్రభుత్వంలో మోడీ పట్టును బలహీనపరిచే అవకాశమున్నదని, దాంతో దేశంలో ప్రజాస్వామ్యం పునరుద్ధరణకు తలుపులు తెరుచుకుంటాయని కూడా జార్జ్ సోరోస్ వ్యాఖ్యానించారు. భారత్ ప్రజాస్వామ్య దేశమైనప్పటికీ మోడీ మాత్రం ప్రజాస్వామ్యవాది కాదని కూడా ఆయన అన్నారు. సోరోస్ వ్యాఖ్యల పట్ల బిజెపివర్గాల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఇప్పటికే మరో కేంద్రమంత్రి స్మృతీ ఇరానీ కూడా జార్జ్ సోరోస్‌ను విమర్శిస్తూ..విదేశీయుల జోక్యాన్ని సహించబోమంటూ హెచ్చరించారు. జార్జ్ సోరోస్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఆర్థికమంత్రి పి.చిదంబరం తనదైన రీతిలో స్పందించారు. సోరోస్ గతంలోనూ, ఇప్పుడూ చెప్పినవాటిలో చాలా అంశాలతో తాను ఏకీభవించనని చిదంబరం అన్నారు. అయితే, ఆయన వ్యాఖ్యలను భారత్‌లో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నం అని బిజెపి ఆపాదించడం తుంటరిగా ఉన్నదని చిదంబరం విమర్శించారు. ప్రభుత్వంలో ఎవరు ఉండాలి, ఎవరు బయటకు పోవాలి అనేది భారత ప్రజలు నిర్ణయిస్తారు. 92 యేళ్ల వృద్ధుడైన ఓ విదేశీ ధనవంతుడు దారితప్పి చేసిన ప్రకటనతో కూలిపోయేంత బలహీనంగా మోడీ ప్రభుత్వం ఉన్నదని తనకు తెలియదంటూ చిదంబరం ఎద్దేవా చేశారు.



## యుపిలో తయారయ్యే ఫిరంగులు గర్జించడం మొదలైతే

### ప్రపంచ పటంలో పాక్ ఉండదు యోగి ఆదిత్యనాథ్

**లక్నో, ఫిబ్రవరి 18:** ఉత్తర్‌ప్రదేశ్‌లో రక్షణ కారిడార్ అందుబాటులోకి రానుండటంపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. అక్కడ తయారయ్యే ఫిరంగులు గర్జించడం మొదలు పెడితే..ప్రపంచపటం నుంచి పాకిస్థాన్ దానంతట అదే మాయమవుతుందన్నారు. బుందేల్‌ఖండ్ ప్రాంతం బాందాజిల్లాలో నిర్వహించిన కలింజార్ మహోత్సవ్ ప్రారంభ వేడుకల్లో యోగి ప్రసంగించారు. బుందేల్‌ఖండ్‌ను అభివృద్ధి చేయడానికి బుందేల్‌ఖండ్ ఎక్స్‌ప్రెస్ హైవేను నిర్మించినట్లు ఆయన గుర్తు చేశారు. దాంతో, చిత్రకూట్..ఢిల్లీ మధ్య ప్రయాణ సమయం ఐదున్నర గంటలు తగ్గిందన్నారు. చిత్రకూట్‌లో త్వరలో ఎయిర్‌పోర్టు నిర్మాణం కూడా జరుగుతుందని యోగి తెలిపారు. రక్షణ కారిడార్ నిర్మాణం జరుగుతోందన్న ఆయన అక్కడ తయారైన ఫిరంగులు గర్జించడం ప్రారంభిస్తే..పాక్ గుండెల్లో వణుకు పుట్టడం ఖాయమన్నారు. భారత్ ఏరోస్పేస్ రక్షణ విభాగాల కోసం విదేశీ సరఫరాదారులపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు ఉత్తర్‌ప్రదేశ్ డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్(యుపిడిఐసి)ని ఏర్పాటు చేశారు. రూ.3700 కోట్ల అంచనాతో ఈ ప్రాజెక్ట్‌ను 2018 ఆగస్టులో ప్రారంభించారు. ఈ కారిడార్ కోసం ఆగ్రా, అలీగఢ్, చిత్రకూట్, ఝాన్సీ, కాన్పూర్, లక్నోలను గుర్తించారు.

## మోడీకి బానిసగా మారిన ఎన్నికల సంఘం

### శివసేన నేత ఉద్ధవ్‌థాకరే

**ముంబయి, ఫిబ్రవరి 18:** కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాని మోడీకి బానిసగా మారిందని, గతంలో ఎన్నడూ లేనివిధంగా వ్యవహరించిందని మహారాష్ట్ర మాజీ సిఎం ఉద్ధవ్‌థాకరే ఆగ్రహావేశాలు వ్యక్తంచేసారు. పార్టీపేరు, పార్టీ గుర్తును కూడా తన వైరి వర్గానికి కేటాయించి ఘోర తప్పిదంచేసిందని ఆయన మండిపడ్డారు. పార్టీ కార్యకర్తలందరూ సంయమనంతో వ్యవహరించాలని విజ్ఞప్తిచేసారు. ముంబయిలోని మాతోశ్రీ నివాసం వద్ద భారీ ఎత్తున గుమికూడిన పార్టీ కార్యకర్తలు అభిమానులనుద్దేశించి ఆయన ప్రసంగించారు. తన కారు పైనుంచే ఆయన మాట్లాడుతూ తన తండ్రి బాల్‌థాకరే ప్రసంగించినట్లే ఆయన కూడా నేడు కారు టాప్‌పైనుంచే మాట్లాడారు. పార్టీ గుర్తు చోరీచేసారని, ఆ దొంగకు సరైన గుణపాఠం చెప్పాలని థాకరే అన్నారు.



దేశంలోప్రజాస్వామ్యం క్షీణించిపోతున్నదని, స్వతంత్రంగా వ్యవహరించాల్సిన కేంద్ర ఎన్నికల సంఘం నరేంద్రమోడీకి తొత్తుగాను, బానిసగాను మారిపోయిందని ఆయన ధ్వజమెత్తారు. ముందస్తు వ్యూహంతోనే ఎన్నికల సంఘం తన ప్రత్యర్థులకు మేలుచేయాలని చూసినపుడు ఈ ఫార్సు డ్రామా అంతా దేనికని డాక్యుమెంట్లు, అఫిడవిట్లు ఇవ్వాలని కోరడం దేనికని, విచారణ ఇక ఎందుకని ఆయన మండి పడ్డారు. ఎన్నికలసంఘం ఉత్తర్వులు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్‌కావడానికి ముందే మహారాష్ట్ర డిప్యూటీ సిఎం ప్రకటించారని, ఎన్నికల సంఘం ఉత్తర్వులు షిండేకు అనుకూలంగా ఉంటాయని చెప్పారని దీన్నిబట్టే ఎన్నికల సంఘం వ్యవహారశైలి తెలుస్తోందన్నారు. ఈసీ నిర్ణయం ప్రకటించకముందే బిజెపి నాయకులకు ఎలా తెలుస్తుందనిఆయన ప్రశ్నించారు. దీన్నిబట్టే అన్ని సంస్థలు, వ్యవస్థలను బిజెపి దుర్వినియోగంచేస్తోందని తెలుస్తోందన్నారు. ఎన్నికల సంఘం వాళ్ల రాజకీయ బాస్‌లు చెప్పినట్లుగా తలాడిస్తోందన్నారు సుప్రీంకోర్టు తుది ఉత్తర్వులు వచ్చేంతవరకూ ఎన్నికల సంఘం తుది ఉత్తర్వులు ఇవ్వవద్దని కోరామని 16 మంది శివసేన ఎమ్మెల్యేల అనర్హత వేటుపై తీర్పు వచ్చేంతవరకూ వేచి చూడాలనికోరామని అయినా కూడా ఈసీ హడావిడిగా ఉత్తర్వులు జారీచేసిందన్నారు. ఉప ఎన్నికలు జరుగుతునానయని, ఎన్నికల నియమావళి అమలులో ఉందని,ఎన్నికలసంఘం హడావిడిగా ఉత్తర్వులు జారీచేసి ప్రకటించిందనిఆరోపించారు. స్వతంత్ర సంస్థలన్నింటినీ బిజెపి తన గుప్పెట్లోకి మార్చుకుని దుర్వినియోగంచేస్తోందన్నారు. 75వ స్వాతంత్ర్యదినోత్సవంలోకి ప్రవేశించిన భారతావనిలో నేడు ఏంజరుగుతుందో చూస్తే సిగ్గుచేటుగా ఉందన్నారు. ఒక్క భారతీయ న్యాయవ్యవస్థపై మాత్రమే ఇపుడు ఎంతోకొంత విశ్వాసం ఉందని ఆ వ్యవస్థను కూడా నిర్వీర్యంచేసే కుట్రలు కొనసాగుతున్నాయన్నారు. అత్యవసరపరిస్థితిని ప్రకటించకుండానే అప్రకటిత వ్యవస్థను నడిపిస్తున్నారని అన్నారు. ప్రజాకోర్టులోకి వెళతామని, ప్రజలమద్దతు పొందుతామని, 1960లో తన తండ్రి రూపొందించిన విధంగానే శివసేనను నిర్మిస్తామని ఆయన అన్నారు. నేడు ఎన్నికల సంఘం ఒక దొంగను రాజుగా గుర్తించిందని, అయితే దొంగ ఎప్పటికీ దొంగగానే ఉంటాడన్నది ఈసీ గుర్తించాలని సూచించారు. అతి త్వరలోనే వృద్ధిలోకి వస్తామని, ఎన్నికలసంఘం ఉత్తర్వులపై మహారాష్ట్రప్రజలు గుణపాఠం చెపుతారన్నారు. దొంగిలించిన గుర్తుతోనే ప్రజలమధ్యకువస్తే తాము మండే జ్వాలతోనే ఎదుర్కొంటామని హెచ్చరించారు. షిండేకు వ్యతిరేకంగా థాకరే వర్గీయులు భారీ సంఖ్యలో మాతోశ్రీకి చేరుకుని షిండేకు వ్యతిరేకంగా నినాదాలు చేసారు.

## ప్రపంచదేశాల్లో 67.85కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

### 67.90 లక్షలకు చేరుతున్న మరణాలు

**జెనీవా, ఫిబ్రవరి 18:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతూపోతున్నాయి. చిన్నచిన్నదేశాల్లో అయితే ఈ పెరుగుదల మరింత కలవరం కలిగిస్తోంది. శనివారం నాటికి ప్రపంచ దేశాల్లో మొత్తం 67.85కోట్లమందికికరోనాసోకి వారిలో 67.90 లక్షలమంది చనిపోయారు. మరో 40,878 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.11 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.58 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.14 లక్షలమంది చనిపోయారు. మరో 6443 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.13 కోట్లకుపైగా నమోదుకాగా మరో 24.54 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోసతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.42 కోట్లకుపైగా కరోనాకేసులునమోదుకాగా వారిలో 16.07 లక్షలమందిచనిపోయారు. మరో 8032 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.93 కోట్లకుపైగా నమోదుకాగా మరో 32.46 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నట్లు తెలుస్తోంది. ఆసియా దేశాల్లో మొత్తం 21.39 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.34 లక్షలమందిచనిపోయారు. మరో 15,573 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.84 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.39 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.79 కోట్లమందికికరోనాసోకి 13.49 లక్షలమంది చనిపోయారు. మరో 10,212 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 6.61 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,60,379 మంది ఇప్పటికీ వైరస్‌తో ఆసుపత్రుల్లో సతమతం అవుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,562 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,61,030 మంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నట్లు తేలింది. ఇక 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.39 కోట్లకుపైగా కరోనా బాధితులున్నారు. వారిలో 25,943 మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,19,231 మందిపరిస్థితి ఇప్పటికీ విషమంగా ఉన్నట్లు తేలింది.



## వచ్చేవారం భారత్‌కు యుఎస్ ఆర్థిక మంత్రి రాక

### ప్రపంచ ఆర్థికవృద్ధిపైనే ఫోకస్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 18:** అమెరికా ఆర్థిక మంత్రి జన్నెట్ యెల్లెన్ వచ్చే వారం భారత్‌లో పర్యటిస్తున్నారు. జి20 ఆర్థికమంత్రుల సమావేశంలో పాల్గొనేందుకు ఆమె భారత్‌కు రానున్నారు. భారత్ అధ్యక్షతన జి20 సమావేశాలు జరగనున్న సంగతి తెలిసిందే ఇందులోభాగంగానే జి20 దేశాల ఆర్థికమంత్రులు, కేంద్ర బ్యాంకుల గవర్నర్లతో సమావేశం జరగనున్నది. ఈ భేటీలోనే యెల్లెన్ రష్యా ఉక్రెయిన్‌పై దండయాత్ర అంశాన్ని కూడా ప్రస్తావించనున్నట్లు తేలింది. యుద్ధప్రభావాలను దేశాలు ఎదుర్కొంటాయోకూడా ఆమె వివరించనున్నట్లు తెలుస్తోంది. ప్రపంచ ఆర్థికవ్యవస్థ మరింతగా వృద్ధిలోకి వచ్చేవిధంగా కార్యాచరణ, ఎదురుకానున్న సవాళ్లు, రష్యా ఉక్రెయిన్ యుద్ధంతో ఎదురయ్యే ఆర్థిక విపత్తులపై ఆమె జి20 దేశాల ఆర్థికమంత్రులతో చర్చలు జరుపుతారని తేలింది. ఆర్థిక అంశాలపైనే కాకుండా జన్నెట్ ఎల్లెన్ ఇతర ద్వైపాక్షిక సమావేశాల్లోకూడా పాల్గొంటారు. ఆమెతోపాటు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, యుకె ఆర్థికమంత్రి జెరేమీ హంట్‌లు కూడా వివిధ సమావేశాల్లో పాల్గొంటారు.

## ఎంపాస్‌పోర్టు పోలీస్‌యాప్‌తో ఐదురోజుల్లోనే తనిఖీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18:** కొత్తపాస్‌పోర్టుల జారీ ప్రక్రియ మరింత సులభతరం అవుతోంది. ఇకపై పాస్‌పోర్టు పరిశీలన కేవలం ఐదురోజుల్లోనే జరుగుతుందని ఇప్పటివరకూ 15 రోజులు ఉండే వ్యవధి ఇకపై ఐదురోజులు మాత్రమే ఉంటుందని విదేశాంగశాఖప్రకటించింది. పాస్‌పోర్టు దరఖాస్తులపై పోలీస్ పరిశీలనను మరింత సులభతరంచేసేందుకు ఎంపాస్‌పోర్టు పోలీస్‌యాప్‌ను ప్రారంభించినట్లు విదేశాంగశాఖప్రకటించింది. మొత్తం ప్రక్రియ ఐదురోజుల్లోనే పూర్తి అవుతుందని విదేశాంగశాఖ అధికారులు వెల్లడించారు. మొత్తం 350 మొబైల్ టాబ్లెట్లు పోలీస్ స్పెషల్‌బ్రాంచ్ ఢిల్లీపోలీసులకు అందించినట్లు తెలిపారు. కాగితరహిత పరిశీలనతోనే పూర్తిచేస్తారని అన్నారు. అయితే ఇది కేవలం ఢిల్లీ నగరానికే పరిమితమా లేక దేశం మొత్తం అమలవుతుందా అన్నది విదేశాంగశాఖ వివ రించలేదు. డిజిటల్ పరిశీలనతో మరింత పార దర్శకంగా పరిశీలన విచారణజరుగుతుందని పోలీస్ టెక్నాలజీమిషన్ సాయంతోనే స్మార్ట్‌పోలీసింగ్ వ్యవస్థలో ఇదొక భాగంగా ఉన్నట్లు తెలిపారు. ముందురోజు హోంమంత్రి అమిత్‌షా 76వ పోలీస్ రైజింగ్‌డే సందర్భంగా స్మార్ట్‌పోలీసింగ్‌కు ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. పాస్‌పోర్టు పరిశీలనకు పోలీస్ పరిశీలన అనేది తప్పనిసరి అవుతున్నది. డిజిటల్ ఇండియాతో పాస్‌పోర్టుల జారీలో కూడా సులభతర ప్రక్రియ అమలవు తుదందని, విధినిర్వహణ మరింత సులువవు తున్నదని ప్రాంతీయ పాస్‌పోర్టులపై భారం కూడా పడదని విదేశాంగశాఖ వెల్లడించింది. పాస్‌పోర్టు కోసం పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికేట్లు కూడా సులువవుతాయన్నారు. ఈ పనిసికోసం వివిధ రకాలుగా విధానాలు అమలయ్యాయి. పోలీస్ అధికారి దరఖాస్తులో చూపించిన ఇంటికి వ్యక్తిగతంగా వెళ్లి సమాచారం మొత్తంసేకరించి తనిఖీ చేసేవారని, ఆతర్వాతనే పోలీస్ స్టేషన్‌నుంచి పాస్‌పోర్టు కార్యాలయానికి నోటిఫికేషన్ వెళ్లేదని అభ్యర్థులకుజారీ అవుతుండేది.



## ఒక్కరోజులో కరోనా కేసులు 117

### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,84,775

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి18:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 117 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,84,775 కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,52,151మంది కోలుకోగా 1867మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,757కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,37,361కి చేరగా,79,88,844 మంది వరకు కోలుకున్నారు.1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 68,30,297కి చేరింది.అందులో 67,57,466మంది కోలుకున్నారు.71,580మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,73,349చేరింది.అందులో 40,32,887మంది కోలుకున్నారు.40,310మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,758కి చేరింది.అందులో 35,56,666 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.



## మార్చి 25నుంచి కేదార్‌నాథ్ దర్శనం

### ఉదయం నుంచి సందర్శకులకు అనుమతి

**డెహ్రాడూన్, ఫిబ్రవరి 18:** ఉత్తరాఖండ్‌లోని ఎగువ గర్హ్వాల్ పర్వతశ్రేణుల్లో ఉన్న కేదార్‌నాథ్ మందిరాన్ని వచ్చేనెల 25వ తేదీ తెరిచేందుకు ఉత్తరాఖండ్‌ప్రభుత్వం నిర్ణయించింది. శీతాకాలం ఆరునెలలపాటు మూసివేసి ఉండే ఈ మందిరాన్ని మరో వేసవి కాలంలో తెరిచి ఉంచుతారు. హిమాలయ పర్వతశ్రేణుల్లో ఉన్న ఈ మందిరం లో దేవుడి దర్శనం ఉదయం ఆరున్నర గంటలనుంచి ప్రారంభం అవుతుందని బద్రినాథ్‌కేదార్‌నాథ్ మందిర్ సమితి వెల్లడించింది. శనివారం ఉఃమర్‌లో ఓంకారేశ్వర్ దేవాలయంలోజరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ తేదీలు సమయం ప్రకటించారు. మహాశివరాత్రి పర్వదినాన వెల్లడించాలనిని ర్ణయించామని ఆలయకమిటీ వెల్లడించింది. ఈ కార్యక్రమంలో బద్రినాథ్‌కేదార్‌నాథ్‌మందిరమండలి (బికెటిసి') ప్రతినిధులు కూడా హాజరయ్యారు. తీర్థ్‌పురోహిత్‌లు, జిల్లా అధికారులు సైతం పాల్గొన్నారు. ఈ మందిరంలో ఉండే శివుని విగ్రహాన్ని ఆలయం ఆరునెలలపాటు మూసివేసిన సమయంలో దిగువ ప్రాంతంలో ఉన్న ఉఃమర్‌లోని ఓంకారేఝశ్వర మందిరాని తీసుకువస్తారు. బద్రినాథ్, గంగోత్రి, యమునోత్రిలను కూడా వచ్చేనెల 22, 27 తేదీల్లో తెరిచేందుకు నిర్ణయించారు. చార్‌ధామ్ మందిరాలుగా పేర్కొనకే కేదార్‌నాథ్‌తోకలిపిన ఈ మందిరాలను ప్రతి ఏటా అక్టోబరు నవంబరుల్లో విపరీతమైన మంచు వాతావరణం కారణంగామూసివేస్తారు. తిరిగి ఏప్రిల్‌నెలలోనే తెరవడం ఆనవాయితీగా వస్తోంది.

## మద్యం కుంభకోణం కేసులో ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి సిసోడియాకు సిబిఐ సమన్లు

**నేటి ఉదయం విచారించనున్న అధికారులు**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18:** మద్యం కుంభకోణం కేసులో ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియాకు సిబిఐ మరోసారి సమన్లు జారీ చేసింది. ఫిబ్రవరి 19న ఉదయం సిబిఐ కేంద్ర కార్యాలయానికి రావాలని నోటీస్ జారీ చేసింది. ఇప్పటివరకు ఈ కేసులో సిబిఐ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌లో సిసోడియా పేరు లేదు. కాగా, సిబిఐ తాజాగా సేకరించిన ఆధారాలతో ఆయన్ని ప్రశ్నించేందుకు నోటీస్ జారీ చేశామని ఆ దర్యాప్తు సంస్థ వర్గాలు తెలిపాయి. తనకు సమన్లు జారీ చేయడంతో సిసోడియా కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.' మద్యం కుంభకోణంలో విచారణకు రావాలని సిబిఐ నన్ను మరోసారి పిలిచింది. నాకు వ్యతిరేకంగా వారు(కేంద్ర ప్రభుత్వం) సిబిఐ, ఇడిలకు ఉన్న పూర్తిస్థాయి అధికారాలను ఉపయోగిస్తున్నారు. సిబిఐ అధికారులు గతంలో నా ఇంట్లో పలుమార్లు సోదాలు చేశారు. నా బ్యాంక్ లాకర్‌నూ తనిఖీ చేశారు. అందులో వారికి ఏమీ దొరకలేదు. ఢిల్లీలోని పిల్లలకు ఉత్తమ విద్యను అందించేందుకు నేను ప్రయత్నిస్తున్నా. నన్ను అడ్డుకోవాలని వారు చూస్తున్నారు. విచారణకు నేను ఎప్పుడూ సహకరిస్తూనే ఉంటాన్ను అని సిసోడియా ట్వీట్ చేశారు. ఈ కేసులో సిసోడియాను సిబిఐ గతంలోనూ విచారించింది. గతేడాది అక్టోబర్‌లో 9 గంటలపాటు ఆయన్ని అధికారులు ప్రశ్నించారు. ఢిల్లీ మద్యం కుంభకోణంలో సిసోడియా పాత్ర ఉన్నట్లు ఆరోపణలొచ్చాయి. దాంతో, ఆయనపై కేసు నమోదు చేసిన సిబిఐ దర్యాప్తు జరుపుతోంది. సిసోడియా సన్నిహితుడైన విజయ్ నాయర్‌ను ఇప్పటికే అరెస్ట్ చేసింది.

## ప్రైవేటీకరణకన్నా ముందే ఎయిరిండియా బెటర్

### ఇక ఆ విమానాల్లో ప్రయాణించను

### ప్రధానమంత్రి ఆర్థిక సలహాదారు వివేక్‌దెబ్రాయ్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18:** ప్రస్తుతం టాటాల ఆధీనంలోకి వెళ్లిపోయిన ఎయిరిండియాపై ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి ఛైర్మన్ వివేక్ దెబ్రాయ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఎయిరిండియాతో విసిగిపోయామని, ప్రైవేటీకరణ కంటే ముందే ఆ విమానయాన సంస్థ మెరుగ్గా ఉన్నదన్నారు. ముంబయి నుంచి ఢిల్లీ వెళ్లాల్సిన ఎయిరిండియా విమానం ఆలస్యమవడంతో వివేక్ ట్విట్టర్ వేదికగా ఎయిరిండియాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై తాను ఎయిరిండియాలో ప్రయాణించబోనన్నారు. ' ఎయిరిండియాతో విసిగిపోయా..ఈ ఎయిర్‌లైన్‌కు చెందిన విమానంలో ఢిల్లీకి టికెట్ బుక్ చేసుకున్నా..సాయంత్రం 4.35 గంటలకు విమానం బయలుదేరాల్సి ఉంది. కానీ, విమానం ఆలస్యమైంది. దానికి సంబంధించి ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. ప్రైవేటీకరణకు ముందే ఈ సంస్థ సేవలు మెరుగ్గా ఉండేవ్ణి అంటూ వివేక్ ప్రస్తుత యాజమాన్యాన్ని విమర్శించారు. ఎక్కువ విమానాలను ఆర్డర్ చేసినంత మాత్రాన విమాన సేవలు వాటంతటవే మెరుగుపడవని ఆయన మరో ట్వీట్‌లో ఎద్దేవా చేశారు. దీనిపై ఎయిరిండియా సమాధానమిచ్చింది. నిర్వహణ కారణాల వల్ల ఆలస్యమైందని తెలిపింది. ప్రయాణీకులకు సాయం చేయడానికి తమ అధికారులు నిరంతరం శ్రమిస్తూనే ఉంటారని తెలిపింది. ఎయిర్‌లైన్ సమాధానం పట్ల వివేక్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎయిరిండియా సిబ్బంది ప్రయాణీకులకు ఎలాంటి సాయం చేయలేదని మండిపడ్డారు. సంస్థ తీరు పట్ల ప్రయాణీకుల్లో ఆగ్రహం వ్యక్తమవుతోందన్నారు. ఏడు దశాబ్దాలుగా ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఎయిరిండియా గతేడాది జనవరిలో టాటా గ్రూప్ ఆధీనంలోకి వెళ్లింది.

ఇటీవల ఆ సంస్థ 470 విమానాల కొనుగోలుకు ఎయిర్‌బస్, బోయింగ్ సంస్థలకు ఆర్డర్ ఇచ్చింది.



## పాక్ ఏదో ఒకరోజు తాలిబన్ల చేతికి

### బంగ్లాదేశ్ రచయిత్రి తస్లీమానస్రీన్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18:** తాలిబన్ల చేతికి పాకిస్థాన్ ఏదో ఒకరోజు వెళ్తుందని బంగ్లాదేశ్‌కు చెందిన ప్రముఖ రచయిత్రి తస్లీమా నస్రీన్ అన్నారు. కరాచీలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌పై శుక్రవారం జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ ఘటనలో పలువురు భద్రతా సిబ్బందితోపాటు తెహ్రీక్ ఇ తాలిబన్‌కు చెందిన ఐదుగురు ఉగ్రవాదులు చనిపోయారు. ఈ ఘటనపై తస్లీమా తన అభిప్రాయాలను ట్వీట్ చేస్తూ..పాకిస్థాన్‌ను ఉగ్రవాద దేశంగా మార్చేందుకు ఐఎస్ఐఎస్ అవసరం లేదని, పాకిస్థానీ తాలిబన్లు ఆ పని చేయగలరని పేర్కొన్నారు. ఏదో ఒకరోజు పాకిస్థాన్‌ను తాలిబన్లు స్వాధీనం చేసుకున్నా తాను ఆశ్చర్యపోనని ట్వీట్ చేశారు. ఇస్లాం మతంలోని ఛాందసవాదాన్ని వ్యతిరేకించే తస్లీమాకు పలు మతోన్మాత సంస్థల నుంచి బెదిరింపులున్నాయి. దాంతో, ఆమె 1994లో బంగ్లాదేశ్‌ను వీడి ప్రవాస జీవితం గడుపుతున్నారు. తెహ్రీక్ ఇ తాలిబన్ పాకిస్థాన్ సంస్థను పాక్ తాలిబన్ సంస్థగా వ్యవహరిస్తారు. అటు అఫ్ఘానిస్థాన్‌లో తాలిబన్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇటు పాక్‌లో ఈ సంస్థ దాడులు ఉధృతమయ్యాయి. దాంతో, అఫ్ఘాన్‌లోని తాలిబన్ ప్రభుత్వంతో పాక్ తాలిబన్లకు లింకులున్నట్లు భావిస్తున్నారు. ఈ యేడాది జనవరి 30న ఇదే సంస్థకు చెందిన ఆత్మాహుతి దళసభ్యుడు ఒకరు పెషావర్‌లోని పోలీస్ హెడ్‌క్వార్టర్స్ ప్రాంగణంలో ఉన్న మసీదులో తనను తాను పేల్చుకోవడంతో 80మంది చనిపోయారు. మధ్యాహ్నం ప్రార్థనల సమయంలో ఈ ఆత్మాహుతి దాడి జరిగింది. మృతుల్లో అధికభాగం పోలీస్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.




విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
ఆదివారం 19 ఫిబ్రవరి 2023 7




## ఈ సంజీవినితో డిజిటల్ ఆరోగ్య సేవలు బలోపేతం

### ఎంపి విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

డిజిటల్ వైద్య సేవల్లో ఈ సంజీవిని యాప్ సరికొత్త చరిత్ర సృష్టించిందని యాప్ ద్వారా దేశ వ్యాప్తంగా 10కోట్ల టెలీ కన్సల్టేషన్లు అందించిందని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ట్విట్టర్ వేదికగా శనివారం ఆయన పలు అంశాలను వెల్లడించారు. దేశంలో డిజిటల్ హెల్త్ ఎకో సిస్టం నిరంతరంగా బలోపేతం మిగతా11లో



ఈస్ట్‌పాయింట్ కాలనీలోని షిర్డీసాయిబాబా ఆలయంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులకు మిరియాల పాలు పంపిణీ చేస్తున్న దృశ్యం (ప్రభాతవార్త, విశాఖపట్నం)

## వడ్డాది గ్రోయిన్ నిర్మాణ పనులను పరిశీలించిన ఆడారి ఆనంద్‌కుమార్

### పని వేగవంతం చేయాలని ఆదేశాలు



విశాఖపట్నం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త



శ్రీ కళ్యాణ పోతురాజు బాబుని సందర్శించి ప్రజలందరూ సుఖ సంతో షాలతో వర్ధిల్లాలని పశ్చిమ నియో జకవర్గం సమన్వయకర్త విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ కోరారు. విశాఖ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ ఆధ్వర్యంలో రావికమతం మండలం, కళ్యాణ పోతు రాజుబాబు ను సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఓమల్లపూడి గ్రామం నందు కోనేరు వద్ద శివపార్వతుల విగ్రహాల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. తదుపరి వడ్డాది గ్రామంలో గతంలో మాట ఇచ్చిన ప్రకారం 10గ్రామాల ప్రజలకు పాడి రైతులకు తాగునీరు, సాగునీరు సౌకర్యార్థం నిరి ్మంచబడుతున్న వడ్డాది గ్రోయిన్ నిరా ్మణ పనులను పరిశీలించి మిగతా11లో

# మహాశివరాత్రి పర్వదినం నేపథ్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన వై.వి.సుబ్బారెడ్డి

11లో




## తారకరత్న అకాల మరణం

## అత్యంత బాధాకరం

### ఎంపి విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని కోరుకున్నాం. కాని విధి మరోలా తలచింది. నందమూరి తారక రత్న అకాల మరణం అత్యంత బాధాకరం. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని ప్రార్థిస్తున్నాను. అభిమానులకు నా ప్రగాఢ సానుభూతి.



## కేంద్ర మాజీ మంత్రి టి.సుబ్బరామిరెడ్డి ఆధ్వర్యంలో మహాశివరాత్రి ఉత్సవాలు



విశాఖపట్నం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

ప్రతిఏటా కేంద్ర మాజీ మంత్రి టి.సుబ్బరామిరెడ్డి ఆధ్వర్యంలో జరిగే మహాశివరాత్రి ఉత్తవాలు విశాఖ రామకృష్ణా బీచ్ తీరంలో ఈ ఏడాది కూడా వైభవంగా జరిగాయి. ఉదయం నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అభిషేకాలు నిర్వహించారు. మహాకుంభాభిషేకంలో భక్తులు పాల్గొని తరలించారు. పంచామృతం, సుగంధ ద్రవ్యాలు, పళ్ళరసాలతో స్వామి వారికి కోటి ఎనిమిది లక్షల మిగతా11లో



## నగర సుందరీకరణ పనులు

## త్వరితగతిన పూర్తి చేయండి

### జివిఎంసి కమిషనర్ పి.రాజాబాబు



11లో

## శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకున్న మాజీమంత్రి ముత్తంశెట్టి

విశాఖపట్నం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

శ్రీశైలంలో మహాశివరాత్రి ఉత్సవాల సందర్భం గా మాజీ మంత్రి, భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు కుటుంబ సమేతంగా శ్రీశైలం మల్లికార్జున స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. శనివారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీస్వామివారికి పంచామృతం, సుగంధ ద్రవ్యాలు, పళ్ళరసాలతో స్వామి వారికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

మహాశివరాత్రి పర్వదినానిన పురస్కరించుకొని ఆ పరమశివుడు ఆశీస్సులు ప్రజలందరిపై చల్లాగా ఉండాలని వేడుకుంటూ బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో పరమాతు ్మని భక్తి భావంతో సేవించి ముక్తి ఆయారారోగ్యాములు ప్రజలందరికీ ప్రసాదించాలని ఆ శివయ్యను ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తితో వేడుకోవడం జరిగింది. తదుపరి ఎక్స్ సర్వీస్మెన్ కాలనీలో వేంచేసియున్న శ్రీపార్వతి పరమేశ్వరస్వామి శివాలయంలో పూజలు అందుకోవడం జరిగింది. 60వ వార్డు పార్టీ నాయకులు ఆడారి హరీస్ ప్రమాదవశాత్తు గాయపడినందుకు పరామర్శించి త్వరగా కోలుకొని పార్టీ కార్యక్రమాల్లో గతంలో వలే చుకుకుగా పాల్గొవాలని కోరుకుంటూ వాళ్ళు కుటుంబానికి ధైర్యం మిగతా11లో



# మైనర్ బాలికపై లైంగిక దాడి

### - న్యూపోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధి ఆర్‌హెచ్ కాలనీలో ఘటన - రంగంలోకి దిశా పోలీసులు

### - కామాంధుడిపై పోస్కో చట్టం కింద కేసు నమోదు - అరెస్ట్... రిమాండ్‌కు తరలింపు

**అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినా నైతికత విషయంలో రోజు రోజుకీ దిగజారిపోతున్నాం. నాగరికతకు నిదర్శనంగా నిలిచినప్పటికీ బాలికల ఆక్రందనలు ఆగటం లేదు. బాలికలపై అత్యాచార పర్వాలు కొనసాగుతూనే ఉన్నాయి. చాక్లెట్ కొనిస్తానని ఒకడు. హోలీ ఆడుకునేందుకు రంగులు కొనిస్తానని, మామిడి పండిస్తానని పిలిచి ఒకడు, అభం శుభం తెలియని పసిమొగ్గల బతుకులను చిదిమేస్తున్నారు. తాజాగా విశాఖలో కూడా ఇదే తరహాలో బాలికపై ఓ కామాంధుడు లైంగిక దాడికి పాల్పడ్డాడు. రంగంలోకి దిగిన దిశా పోలీసులు నేరస్తుడ్ని అరెస్ట్ చేసి కటకటాల వెనక్కి నెట్టారు.**

విశాఖ క్రైమ్, ప్రభాతవార్త



విశాఖ మహానగర... అందులోనూ కాబోయే పరిపాలన రాజధాని.. కానీ బాలికలు, మహిళలపై కామాంధుల దౌర్జన్యాలు పెరిగిపోతూనే ఉన్నాయి. గురువారం రాత్రి వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మహిళా దుస్తులను ఆకతాయిలు చించేసిన ఘటన మరువక ముందే న్యూ పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో పదమూడేళ్ల మైనర్ బాలికపై ఓ మగ మృగం లైంగిక దాడికి పాల్పడ్డాడు. వివరాల్లోకి వెళ్తే న్యూపోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్చ్ కాలనీలో 8వ తరగతి చదువుతున్న బాలికను అదే ప్రాంతానికి చెందిన అప్పారావు అలియాస్ సంతోష్ మాటలతో మభ్యపెట్టేవాడు. చాక్‌లెట్ కొనిస్తానంటూ మాయ చేసేవాడు. ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం కూఆ ఇలాగే చేయడంతో బాలికకు అనుమానం వచ్చి తిరస్కరించింది. దీంతో సంతోష్ ఆమెపై దాడి చేసి దౌర్జన్యానికి దిగి అత్యాచార యత్నానికి పాల్పడ్డాడు. బాలిక తల్లిదండ్రులకు తెలియజేయడంతో స్థానికుల మిగతా11లో

### అక్రమంగా వ్యాన్‌లో తరలిస్తున్న ఐదువేల కిలోలు

## రేషన్ బియ్యాన్ని పట్టుకున్న రెవెన్యూ అధికారులు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం అమీనాబాద్ పంచాయతీ ఎ.వణకరాయి గ్రామసమీపంలో వ్యాన్‌లో అక్రమంగా తరలిస్తున్న ఐదువేల కిలోలు రేషన్ బియ్యాన్ని రాజవొమ్మంగి తహశీల్ధారు వై.వి.సుబ్రమణ్యాచారి, డిప్యూటీ తహశీల్ధారు అల్లు సత్యనారాయణ,ఇన్‌చార్జి విఆర్వో సీతారపు నానాజీ బృందం శనివారం సాయంత్రం పట్టుకున్నారు. మండల తహశీల్ధారు వై.వి.సుబ్రమణ్యాచారి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. శనివారం రాజవొమ్మంగి మండల తహశీల్ధారు సమాచారం రావడంతో ఆప్రాంతంలో ఉన్న వ్యాన్ మండల తహశీల్ధారు వై.వి.సుబ్రమణ్యాచారి ప్రశ్నించగా వ్యాన్‌లో ఉన్న వ్యక్తి తను రేషన్ బియ్యాన్ని లబ్ధిదారుల నుండి కొనుగోలు చేసి అధిక ధరకు తరలిస్తానని, వ్యాన్ కూడా తనదేనని అంగీకరించినట్లు తహశీల్ధారు ప్రభాతవార్తకు తెలిపారు. పట్టుబడ్డ వ్యాన్‌ను జెడ్డంగి పోలీస్‌స్టేషన్‌కు అప్పగించామని, బియ్యాన్ని జెడ్డంగి మండల లెవిల్‌స్టాక్ పాయింట్‌లో భద్రపర్చామన్నారు. సంబందిత పట్టుబడ్డ వ్యక్తిపై 6 ఏ క్రింద కేసు నమోదు చేయడం జరుగుతుందని



తహశీల్ధారు అన్నారు. రేషన్‌బియ్యంను కొనుగోలు చేసి మిల్లులకు తరలిస్తే కఠినచర్యలు తప్పవని తహశీల్ధారు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో తహశీల్ధారు వై.వి.సుబ్రమణ్యాచారి, డిప్యూటీ తహశీల్ధారు అల్లు సత్యనారాయణ, ఇన్‌చార్జి విఆర్వో సీతారపు నానాజీ పాల్గొన్నారు.

## అనకాపల్లి డీఎస్పీపై వేటు

### - డిజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశం

### - అనకాపల్లి ఇన్‌చార్జ్ డీఎస్పీగా మల్ల మహేష్

వార్త ప్రభావం



11లో

## కురుపాం మార్కెట్లో నిత్యాన్నదాన పథకం ప్రారంభం



విశాఖపట్నం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

కురుపాం మార్కెట్లో నిత్యాన్నదాన పథకం ప్రారంభించారు. దేవదాయ ధర్మాదాయ శాఖచేపడుతున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా వన్‌టౌన్ లోని కురుపాం మార్కెట్లో ప్రతిరోజు మధ్యాహ్నం వంద మందికి అన్నదానం చేసే నిత్యాన్నదాన పథకంను ఆ శాఖ సహాయ కమిషనర్ కె శిరీష మహాశివరాత్రి పర్వదిన వేడుకలు సందర్భంగా శనివారం మథా ్యహ్నం ప్రారంభించారు. ఈసం దర్భంగా శిరీష మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవగా తలచి దేవదాయ శాఖ ఈ మహోత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందనివ తెలిపారు. ప్రతిరోజు వందమందికి రుచికరమైన ఆహారాలను వడ్డిస్తామని పేద ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. కురుపాం మార్కెట్ చేపడుతున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ అన్నదాన పథకాన్ని ప్రారంభించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కురుపాం మార్కెట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శేఖరబాబు, శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వెంపల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## 23 వరకు ఎమ్మెల్సీ ఓటర్ రిజిస్ట్రేషన్ నమోదుకు పొడిగింపు

విశాఖపట్నం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

ఈనెల 23వ తేదీ అం రాత్రి 12 గంటల వరకు ఎమ్మెల్సీ ఓటర్ రిజిస్ట్రే షన్ నమోదు చేసుకోవ డానికి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావున ఇంకా ఎవరైనా ఉండి పోయినట్టయితే నమోదు చేయించుకోవాలని తెలిపారు.

## మహాశివరాత్రికి భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు

### -అత్యంత వైభవంగా ఆలయాల అలంకరణ-శివాలయాలకు పోటెత్తిన భక్తులు

### -జాగారాలకు అనువుగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు

జగదాంబ, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

శ్రీనీలమ్మ వేపచెట్టు అమ్మవారి దేవస్థానం దేవదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో మహాశివరాత్రి వార్షిక జాతర మహోత్సవంలో భాగంగా శనివారం మహాశివరాత్రి తొలేళ్ళు





రోజున శ్రీఅమ్మవారి ఉత్సవ విగ్రహానికి ఉదకాభిషేకం, పంచామృతాభిషేకం, సుగంధ ద్రవ్యాభిషేకం, కుంకుమ పూజలను సిఎఫ్ఒ ఎస్.ప్రసన్నలక్ష్మి, ఇఒ దేవుళ్ళు, చైర్మన్ బొర్రార విజయలక్ష్మి శ్రీనివాసరెడ్డి జరిపారు. పల్లకి సేవమిగతా11లో

## ద్విచక్రవాహనంతో కానిస్టేబుల్‌పైకి దూసుకెళ్ళిన ముగ్గురు యువకులు

### ప్రమాదంలో కానిస్టేబుల్ కాశీకు విరిగిన కాళ్ళు... చేతులు



పాయకరావుపేట, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

యువత రాష్ డ్రైవింగ్ అనకాపల్లి జిల్లా పాయకరావుపేటలో ఒకకానిస్టేబుల్ కాళ్ళూచేతులు విరిగిపోడానికికారణం అయ్యింది. యువత రాష్ డ్రైవింగ్‌కు అడ్డూఅదుపూ లేకుండా పోతోంది. పాయక రావుపేటమెయిన్‌రోడ్‌మీద ముఖ్యంగా యువకులు అతివేగంతో రాష్ డ్రైవింగ్‌చేస్తూ వారు ప్రమాదాలకు గురవ్వడమే కాకుండా అభం శుభం తెలియని ప్రయాణికులను ప్రమాదంలోనికి నెట్టుతున్నారు. జనం మధ్యలోనుంచి జుమ్‌జుమ్ అంటూ అతివేగంతో పోతున్న ఈ యువకుల్ని పట్టుకునే లోపు కనురెప్పలో మాయం అవుతున్నారు. కొన్ని సంధర్భాల్లో బండిమీద ముగ్గురుఒక్కోసారి నలుగురూ కూడా బండిమీద ప్రయాణిస్తూ ప్రమాదాలకు కారణం అవుతున్నారు. ఇప్పటివరకూ సామాన్యప్రజల్లో యువత రాష్‌డ్రైవింగ్ వల్ల ప్రమాదాలు జరగ్గా ఇప్పుడు ఏకంగా పోలీసులకే పంగనామం యువత రాష్ డ్రైవింగ్ పెట్టింది. ప్రమాదానికి సంభందించిన వివరాలు ఇలా ఉన్నాయి. రాత్రి రెండు గంటలసమయంలో పాయకరావుపేట పోలీస్‌స్టేషన్లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న కాశీఅనేవ్యక్తి నైట్‌డ్యూటీ చేస్తుండగా ముగ్గురు యువకులు ఒకే బండిపై ఎక్కి కనోసాస్కూలు రోడ్డుపై అతివేగంతో వెళుతుండగా కానిస్టేబుల్ ఆ ముగ్గురు యువకుల్ని ఆపేందుకు ప్రయత్నించారు. ఆ యువకులు యూనిఫారంలో ఉన్న కానిస్టేబుల్ అని చూడకుండా అతన్ని గుద్దుకుంటూ పోయారు. ఈ ప్రమాదంలో కానిస్టేబుల్ కాశీకి కాళ్ళూ చేతులూ విరిగిపోగా తలమీద బలమైన గాయాలు తగిలాయి. దీంతో కానిస్టేబుల్ కాశీని చికిత్స నిమిత్తం విశాఖపట్నంలో కేర్ ఆసుపత్రికి తరలించారు. కాళ్ళూచేతులు విరిగిపోయిన కాశీకు ఆపరేషన్ జరగనున్నట్లు పోలీసులు తెలిపారు. కానిస్టేబుల్‌ను గుద్దుకుంటూ ముందుకుపోయిన ఆముగ్గురుయువకులు కూడా అదుపుతప్పి రోడ్డుమీద కిందపడి గాయపడ్డారు. మద్యం మైకంలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. సిఐ అప్పలరాజు కేసు నమోదుచేసి దర్యాప్తు సాగిస్తున్నట్టు తెలియజేశారు.

## రాష్ట్రప్రభుత్వ తీరు పట్ల టిడిపి నేతలు

### నల్లబ్యాడ్జీలతో నిరసన ర్యాలీలు



పాయకరావుపేట, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

మాజీముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మీటింగ్‌ను పోలీసులు అడ్డుకున్నందున నిరసనగాటిడిపినాయకులు పాయకరావుపేటలో శనివారం నల్లబేడ్జీలు ధరించి నిరసన ర్యాలీని ర్వహించారు. దానికి మంగవరం రోడ్డు జంక్షన్ నుండి అంభేధ్కర్ విగ్రహం వరకూ ర్యాలీ నిర్వహించి అనంతరం అంభేధ్కర్ విగ్రహంనకు రాష్ట్రప్రభుత్వం చేస్తున్న తప్పిదాలు ఎత్తిచూపుతూ వినతిపత్రం అందచేసారు. ఈ సందర్భంగా మండలపార్టీఅధ్యక్షులు పెదిరెడ్డిచిట్టిబాబు మాట్లాడుతూ ప్రతిపక్షాలపై రాష్ట్రప్రభుత్వం కక్షసాధింపుచర్యలకు పాల్పడుతుందని విమర్శించారు.తూర్పుగోదావరిజిల్లా అనపర్తిలో చంద్రబాబునాయుడు నిర్వహిస్తున్న ఇదేం కర్మ బహిరంగసభకు ఉదయం అనుమతి ఇచ్చి రాత్రి అనుమతి లేదంటూ పోలీసులు సభను అడ్డుకోవడంపైతీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులతో కార్యకర్తల్ని కొట్టించి తిరిగి కార్యకర్తలే పోలీసులను కొట్టినట్లుగా చిత్రీకరిస్తున్నారని అన్నారు. జీవో నెంబర్‌వన్‌పేరుతో టిడిపి పర్యటన అడ్డుకునే ప్రయత్నం చేస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు పెదిరెడ్డిశ్రీను, జిల్లాఎస్సీ సెల్ ప్రధానకార్యదర్శి పల్లావిలియంకేరి,లెక్కలగోవిందు, చింతకాయలరాంబాబు, సూరాసుబ్రహ్మణ్యం, రమాకుమారి, గుల్లా నాగరాజు,వేములపూడిఅప్పారావు, బొందుకాశీవిశ్వనాధం, శ్రీరామపురంగ్రామసర్పంచ్ గారాకృష్ణప్రసాద్, నామవరంగ్రామసర్పంచ్ కురందాసుశివ, జూరెడ్డిప్రసాద్, పద్దు, కట్టాశ్రీను, పెన్నింటిసూరిబాబు, రావాడగోవిందరెడ్డి, సురేష్‌రెడ్డి, మలిపెద్దిసతీష్, కుమార్, పల్లాశ్రీను, బంగారిలక్ష్మణ్, బంగారాజు, మంజులూరిదుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గృహసారథులు కన్వీనర్లు ప్రభుత్వ పథకాలు

### ప్రజలకు చేరవేసే విషయంలో కీలకపాత్ర పోషించాలి

పాయకరావుపేట రూరల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసేవిష యంలో ప్రభుత్వం కొత్తగా నియమించిన గృహసారథులు సచివాల య కన్వీనర్లు కీలకపా త్రపోషించి ప్రభు త్వానికి మంచిపేరు ప్రఖ్యాతలు తీసుకురా వాలని ఎమ్మెల్యే గొల్లబాబూరావు తెలియ చేసారు. మండలంలోని వెంకటనగరం గ్రామంలో శనివారం గృహసారథులు సచివాల యకన్వీనర్లకు శిక్షణాకార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ తరగతులలో సచివాలయకన్వీనర్లు, గృహసారథులు విధివిధానాలను ఎమ్మెల్యే వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొల్లబాబూరావు మాట్లాడుతూ ఇప్పటివరకు ప్రభుత్వరంగాల వైస్సార్సీపి ప్రజల్లోకి వెళ్ళి ప్రభుత్వ సంక్షేమాలు తెలుసుకుంటుందని అన్నారు. జగనన్న ప్రభుత్వం అధికారులతోపాటు పార్టీపరంగా కన్వీనర్లు గృహసారథుల ప్రతి ఇంటికి వెళ్లి వైసీపి చేపడుతున్న సంక్షేమకార్యక్రమాలు ఎవరైనా అర్హులకు అందకపోతే వారికి అందించేవిధంగా గృహసారథులు నిరుపేదలకు అండగా ఉం డాలని అన్నారు. 2024 ఎన్నికల్లో వైసీపి మళ్లీ అఖండమెజార్టీతో గెలుపొందడం ఖాయమని ఈగెలుపులోకన్వీనర్లు గృహసారథులు కీలకపాత్రపోషించాలని అన్నారు. ఏరాష్ట్రంలోనూ లేనివిధంగా మన రాష్ట్రంలో సంక్షేమపథకాలు అమలుఅవుతున్నాయని మనరాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకుని ఇతరరాష్ట్రాలు కూడా సంక్షేమపథకాలు అమలుచేసేందుకు ఆలోచనలో ఉన్నాయని అన్నారు.నూతనగా గృహసారథులు కన్వీనర్లకు మనమ్మకం నువ్వేజగన్ అనే స్టిక్కర్లను ఎమ్మెల్యేగొల్లబాబూరావు పంపిణీ చేసారు. ఈస్టిక్కర్లను ప్రతి ఇంటికి వెళ్లి అంటించడంతోపాటు జగన్ సంక్షేమకార్యక్రమాలు వివరించాలని జగన్ ప్రజలకు ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలు చాలాబాగున్నాయని ఆలోచన వచ్చేవిధంగా ప్రతిఒక్కరి మనస్సుమార్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ చిక్కాల రామారావు, జెడ్పీటీసీ లంకసూరిబాబు, వైసీపీ నాయకులు బోడిపల్లిశ్రీను, పరువు తాతా రావు, కోడకోటేశ్వరరావు, కొంకిపూడి రామకృష్ణ,పన్నీరుపాపారావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సమాజాన్ని మేలుకొల్పిన రచయిత



కశింకోట ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

సమాజాన్ని మేలుకొల్పిన రచయిత సిరివెన్నెల సీతారామశాస్త్రి అని విశ్రాంత ఉపాధ్యాయులు సత్యారావు అన్నారు. శనివారం కశింకోటలోని శ్రీ నూకాంబిక ఫంక్షన్ హాల్లో కశింకోట మాజీ సర్పంచ్ దివంగత ద్వారపురెడ్డి నూకరాజు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కశింకోటకు చెందిన గుంటూరు వెంకటేశ్వరరావు రచించిన పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్రాంత ఉపాధ్యాయులు సినీ రచయిత సిరివెన్నెల సీతారామశాస్త్రి గురువు అయిన ఎర్రంరెడ్డి సచారిప్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిరివెన్నెల సీతారామశాస్త్రి సమాజానికి దర్పణం సమాజాన్ని మేల్కొల్పే విధంగా సినిమా పాటలు సమాజంలో ఎప్పటికీ ప్రజల గుండెల్లో నిలిచి ఉంటాయన్నారు. దేశం బాగుండాలి సమాజం బాగుండాలి అని ఆలోచించి రచనలు చేశారన్నారు.సిరివెన్నెల సీతారామశాస్త్రి మీద అక్షర యోధుడు పుస్తకం రాయడం చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు.ఇంకా ఆ కార్యక్రమంలో సిరివెన్నెల సీతారాశాస్త్రి సోదరుడు చెంబోలు శ్రీరామశాస్త్రి ప్రసంగించారు.ఆయన మాట్లాడుతూ సీతారామశాస్త్రి ముందు సినిమా కథ విని కథకు తగ్గట్లుగా సన్నివేశాలకు తగ్గట్టుగా పాటల రాసేవారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ నాయకులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి నిరూపిస్తే పదవికి రాజీనామా చేస్తా

### జెసికి రామారావుదొర రాజీనామా చేస్తారా? - జెడ్పీటీసి నూకరాజు



కొయ్యూరు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

ఆదివాసీజెసి కన్వీనర్ రామారావుదొర తనపై నిరాధార ఆరోపణలు చేయడం సబబుకాదని, తానెక్కడా భూకబ్జాలకు పాల్పడలేదని, తనపై వచ్చిన ఆరోపణలను రుజువుచేస్తే తన జెడ్పీటీసి పదవికి రాజీనామా చేస్తానంటూ కొయ్యూరు జెడ్పీటీసి వారానూకరాజు సవాల్ విసిరారు. ఘటిక్షీపురం, గడబపాలెం, రాజేంద్రపాలెం గ్రామాల్లో తాను భూకబ్జాలకు పాల్పడుతున్నానంటూ, ఆదివాసీలకు అన్యాయం చేస్తున్నానంటూ ఆదివాసీజెసి కన్వీనర్ రామారావుదొర ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. రాజేంద్రపాలెంలో తాను జలుమూరి కుటుంబీకులనుండి భూమిని కొనుగోలు చేసేందుకు యత్నిస్తున్నాను తప్పా, కబ్జా చేయలేదని, జలుమూరి కుటుంబీకులవద్ద రికార్డులు సక్రమంగా లేకపోతే తాను తప్పుకుంటానన్నారు. తనపై చేసిన ఆరోపణలను జెసినేత రామారావుదొర నిరూపించలేకపోతే జెసినుండి పదవికి రాజీనామా చేస్తారా? అని ప్రశ్నించారు. తాను ఎన్నో భూపోరాటాలుచేసి గిరిజన రైతులకు భూములను సంపాదించిపెట్టానని, అంతేతప్పా వారి భూములు కబ్జా చేయలేదని వివరించారు. నిరాధార ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవుపలికారు.

## అపారఅనుభవంతో స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నా

### పట్టభద్రులంతా మొదటి ప్రాధాన్యత 1 ఓటు వేసి గెలిపించాలి

### ఉత్తరాంధ్ర పట్టభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీఅభ్యర్థి ఈర్లె శ్రీరామమూర్తి





పాడేరు,ఫిబ్రవరి18,ప్రభాతవార్త:

విశాఖపట్నం,అనకాపల్లి,అల్లూరిసీతారామరాజు,విజయనగరం,మన్యం పార్వతీపురం,శ్రీకాకుళం జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానికి స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని తనకు అపారమైనఅనుభం ఉన్న ఒదున ఉత్తరాంధ్ర పట్టభద్రులంతా మొదటి ప్రాధాన్యత ఓటును తనకు వేసి అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్సీగా గెలిపించాలని స్వతంత్ర అభ్యర్థి ఈర్లె శ్రీరామమూర్తి విజ్ఞాప్తి చేసారు.శనివారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పాడేరులో ఎమ్మెల్సీ స్వతంత్రఅభ్యర్థి ఈర్లె శ్రీరామమూర్తి పర్యటించారు.ఈ సందర్భంగా గిరిజన ఉద్యోగుల సంఘ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయనమాట్లాడారు.అపారమైన అనుభవంతో ఉద్యోగులు,నిరుద్యోగుల సమస్యలు పరిష్కారానికి తన వంతు కృషిచేస్తానన్నారు.వంద సంఘాలతో మద్దతు ఉన్న తాను ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానన్నారు.నందమూరి తారకరామారావు స్ఫూర్తితో 1982లో తెలుగుదేశం పార్టీలో చేరి బుచ్చయ్యపేట టిడిపి సెక్రటరీగా ఎన్నికయ్యానని ఉద్యోగిగా ఉంటూ ఉమ్మడి రాష్ట్రంలో టిడిపి సభ్యత్వం తీసుకున్న ఏకైక ఉద్యోగిగా ఉన్న వ్యక్తిని తానొక్కడినేని ఈర్లె శ్రీరామమూరి గుర్తు చేసారు.టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటిస్తారను కున్నాని అయితే సీనియర్లును కట్టడి చేయడంతో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు విఫలం అయ్యాయని అయితే తాను చంద్రబాబుకు వ్యతిరేకం కానని ఈర్లె శ్రీరామమూర్తి స్పష్టం చేసారు.ఉత్తరాంధ్ర పటక్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేస్తున్నానని పట్టభద్రులంతా మొదటి ప్రాధాన్యతా ఓటుకు ఓటు వేసిఅత్యధిక మెజార్టీతో గెలిపిస్తే ఉత్తరాంధ్ర అభివృద్ధికి,పరిశ్రమల స్థాపనకు,ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పైనా పెన్షనర్లు సమస్యలు పైనా నిరుద్యోగుల సమస్యలపై,కాంట్రాక్టు,ఔట్‌సోర్సింగ్,తాత్కాలిక ఉద్యోగుల భద్రత కొరకు,రైతు సమస్యలు కోసం,ప్రైవేటు రంగాల్లో పనిచేస్తున్న ప్రతీ ఒక్క పట్టభద్రునికి అన్ని విధాల శాసన మండలిలో ప్రజల తరుపున సమస్యలు అన్నింటిపై గొంతెత్తి గట్టిగా పోరాడుతానని ఈర్లె శ్రీరామమూర్తి స్పష్టం చేసారు.సుమారు 40 సంవత్సరాలుగా వివిద ఉద్యోగ సంఘాలకు ఉమ్మడి రాష్ట్రం అధ్యక్షునిగా ప్రజాస్వామ్య వ్యవస్థలో అనేక పదవులు చేసి నిరంతరం శ్రమించి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినని ఆయన తెలిపారు.అపారఅనుభవంతో స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని అన్ని సంఘాల మద్దతు తనకు ఉందన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులంతా తనక మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రుల వద్దకు వెళ్లి అన్ని జిల్లాల్లో ఇప్పటికే ప్రచారం చేస్తూ అల్లూరి జిల్లా పాడేరులో పట్టభద్రులను కలిసి తనకు ఓటు వేయాలని విజ్ఞాప్తి చేయడానికి పాడేరు జిల్లా కేం ద్రానికి వచ్చినట్టు ఎమ్మెల్సీ అభ్యర్థి ఈర్లె శ్రీరామమూర్తి పేర్కొన్నారు.అంతకు ముందు జ్యోతిరావుపూలె చిత్రపటానికి పూలదండవేసి ఈర్లె నివాళులు అర్పించారు.అనంతరం పట్ట భద్రుల వద్దకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు పలా సికృష్ణారావు,జంపరంగి ప్రసాద్,విఆర్ఒల సంఘం జిల్లా అధ్యక్షులు మ్రరిచెట్టు రాంనా యుడు, విఆర్ఒలు జోగారావు తదితరుల వద్దకు వెళ్లి ఎన్నిక ప్రచారం చేస్తూ కరపత్రాలను అందజేసారు.

## శివరామ స్మరణతో మారుమోగిన శివాలయాలు

కశింకోట ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని అన్ని శివాలయాలలో భక్తులతో శివరామస్మరణతో శివాలయాలు మారుమోగాయి. ఈ సందర్భంగా కశింకోటలోని శివాలయం బయ్యవరం నర్సింపల్లి ఏ.ఎస్ పేట సోమవారం తాళ్లపాలెం తదితర గ్రామాలలోగల శివాలయాల్లో శనివారం ఉదయం నుంచి శివునికి పాలాభిషేకాలు జువా జువాలతోరణ వంటి కార్యక్రమాలు భక్తులు చేపట్టారు నర్సింపల్లి సోమవారం ఏఎస్ పేట గ్రామాలలో భారీఎత్తున శివాలయాలు వద్ద అన్నసమారాధన నిర్వహించారు. ఏఎస్ పేటలో మాజీ జడ్పిటిసి స్థానిక సర్పంచ్ మనసాల ధనమ్మ విశాఖ డైరీ డైరెక్టర్ మనసుల రమణారావు ఆధ్వర్యంలో స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మధ్యాహ్నం అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు ఉపవాసంతో ఉండి శివనామ స్మరణ జపిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## శివనామంతో హోరెత్తిన శైవక్షేత్రాలు

### పెరిగిన భక్తులతాకిడి- భారీ ఎత్తున అన్నసంతర్పణలు



కొయ్యూరు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

శనివారం మండలంలోని పలుశివాలయాలు శివనా మంతో హోరెత్తిపోయాయి. మహాశివరాత్రి పర్వది నాన్ని పురస్కరించుకుని భక్తులు ముఖ్యంగా మహిళలు ఇంటిల్లిపాది తెల్లారుజామునుండే శివాలయాలకు చేరుకుని పుణ్యస్నానాలను ఆచరించారు. కుటుంబీ కులతో కలిసి ప్రత్యేకపూజలు, అభిషేకాలు చేయించుకున్నారు. మండల కేంద్రంలోని కొయ్యూరు శివాలయానికి ఈ ఏడాది గతమెన్నడూలేని విధంగా భక్తులు తాకిడి విపరీతంగా పెరిగిపోయింది. టిడిపినేత,జిసిసిమాజీచైర్మన్ ఎంవివిప్రసాద్ నేతృత్వంలో ఉత్సవకమిటీ సభ్యులు అనిశెట్టిచిరంజీవి, మేడిబోయినచిన్నా, తోటదొరబాబు, మొట్టడంఅశోక్, సర్పంచ్ మాకాడ బాలరాజు తదితరులు ఆలయం వద్ద భక్తులకు ఇబ్బందికలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అనిశెట్టి చిరంజీవి కుటుంబీకులు ఒకచోట, అలాగే కాకరపాడుకు చెందిన కొప్పిశెట్టి లోవరాజు, కొప్పిశెట్టి కామేశ్వర్రావు సోదరులు మరొకచోట ఆలయప్రాంగణంలో వేర్వేరుగా, పోటాపోటీగా నిర్వహించిన అన్నసంతర్పణ కార్యక్రమాలకు సుమారు 5వేల మందికి పైబడి భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. మండలంలోని గాదిగుమ్మి, పెదమాకారం, ఎం.మాకవరం, గరిమండ, తదితరగ్రామాల్లోని శివాలయాల్లో మహాశివరాత్రి వేడుకలను స్థానికులు ఘనంగా నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినంతో మండలంలోని పలుగ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది.

## 22న మండలంలో 'జగనన్నే మా భవిష్యత్'




### విచ్చేయనున్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

కొయ్యూరు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

ఈనెల 22న మండలకేంద్రంలో 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమానికి శ్రీకారం చుట్టను న్నట్టు, ఈ కార్యక్రమానికి పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ముఖ్యఅతిధిగా విచ్చేయ నున్నట్టు మండల పార్టీ అధ్యక్షులు జల్లిబాబులు ఒకప్రకటనలో తెలిపారు. మండల కేంద్రమైన రాజేంద్రపాలెం అల్లూరి సీతారామరాజు కళామందిరంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి మం డలంలో నూతనంగా ఏర్పడిన కన్వీనర్లు, గృహసారధులు, గ్రామవాలంటీర్లు విధిగా హాజరుకావాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి, జెడ్పీటిసి, వైస్‌ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, మార్కెట్‌కమిటిచైర్మన్, డైరెక్టర్లు, ఉపసర్పంచులు, వివిధ కార్పోరేషన్ల డైరెక్టర్లు అంతా విధిగా తమతమ పరిధిలోని గృహసారధులు, కన్వీనర్లను విధిగా తీసుకువచ్చి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ ప్రకటనలో కోరారు.

## శివనామస్మరణతో మారుమోగిన శైవక్షేత్రాలు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త



మహాశివరాత్రి సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో శైవక్షేత్రాలు శివ పంచాక్షరీ నామస్మరణతో మారుమ్రోగాయి. రాజవొమ్మంగి, లబ్బర్తి, కిర్రాబు, గొబ్బిలమడుగు, వాతంగి, కుంతీదేవిఆలయం, అమ్మిరేకుల ఆలయాల్లో పూజలు చేయడానికి ఉదయం నుండే భక్తులు బారులు తీరారు. శతాబ్ధచరిత్ర గల జెడ్డంగి శ్రీశ్రీశ్రీ భ్రమరాంబికా మల్లిఖార్జునస్వామి ఆలయంలో తెల్లవారుజామునుండే అభిషేకాలు, పూజలు ప్రారంబించడం జరిగింది. ఆలయ సమీప మడేరు వాగులో స్నానాలను చేసిన భక్తులు పురోహితులు జలసూత్రం సాంబశివరావుకు స్వయంపాక దానాలను చేసి ఆశీర్వచనాలను పొందారు. పులిహోర ప్రసాదాన్ని ఆర్యవైశ్యులు వూర వీర్రాజు, కృష్ణవేణి దంపతులు, వూర పాపారావు దంపతులు ధర్శనానికి వచ్చిన భక్తులకు పంపిణీ చేసారు. ఆలయ ధర్మకర్త కొంగర బాబ్జీదొర కుటుంబీకులు, దువ్వా దొరబాబు, లలిత దంపతుల ఆద్వర్యంలో 10 వేల మంది భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. జెడ్డంగి పిహెచ్‌సి వైద్యాధికారి డా.సుజి ఆద్వర్యంలో ప్రభుత్వ వైద్యశిబిరాన్ని నిర్వహించి 200 మందికి వైద్యసేవలను అందించారు. జిసిసి మేనేజర్ విజయలక్ష్మి పర్యవేక్షణలో సేల్స్ ఉమెన్ మాతయ్యమ్మ జిసిసి స్టాల్‌ను ఏర్పాటు చేసి జిసిసి ఉత్పత్తులను తక్కువదరకే నాణ్యమైన వస్తువులను అందించారు. పంచాయతీ కార్యదర్శి పావని పర్యవేక్షణ భక్తులకు త్రాగునీటిని వలంటీర్లు అందించి దాహార్తిని తీర్చారు. భక్తులు వెళ్ళే ప్రాంతాల్లో రాకపోకలకు అంతరాయం కలుగకుండా ఎస్ఐ షరీఫ్ ఆద్వర్యంలో సివిల్, ఎపియస్‌పి పోలీసులు విధులను నిర్వహించారు. జెడ్డంగి పురవీధులు గుండా శ్రీశ్రీశ్రీ భ్రమరాంబికా సమేత మల్లిఖార్జునస్వామి రధంపై ఊరేగింపు మేళతాళాలు బాజీబజంత్రీలుతో సాగింది. భక్తులు స్వామిని దర్శించుకుని పూజలను చేసారు. ఈకార్యక్రమంలో జెడ్డంగి ఆలయకమిటీ కొంగర బాబ్జీదొర, శింగిరెడ్డి రామకృష్ణ, కొంగర మురళీకృష్ణ, గణజాల తాతారావు, శింగిరెడ్డి రవి, తోట సూరిబాబు, శింగిరెడ్డి మల్లిఖార్జునరావు, బదిరెడ్డి శ్రీధర్, శింగిరెడ్డి సురేష్, వూర వీర్రాజు, వూర పాపారావు, కాళ్ళకూరి రాంబాబు, అడపా కామేశ్వరరావు, సాయి, వైద్యసిబ్బంది డా.సుజి, హెల్త్‌ఎడ్యుకేటర్ సుధాకర్, హెచ్‌వి బి.వి.రమణమ్మ, ఎఎన్‌ఎమ్‌లు నూకాలమ్మ, శేషారత్నం, కుమారి, ఆశవర్కర్లు పాల్గొన్నారు.



## యాచకులకు తువాళ్లు పంపిణీ

చోడవరం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

శనివారం మహాశివరాత్రి సందర్భంగా చోడవరం స్వయం భు గౌరేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో రిటైర్డ్ మండల అభివృద్ధి అధికారి దొడ్డి నాగరాజు యాచకులకు తువాళ్లు పంపిణీ చేశారు. గతంలో సామాజిక కార్యక్రమంలో నిర్వహించి ప్రజల మన్ననలను పొందారు. ఆలయ ప్రాంగణం లోని భక్తులు రిటైర్డ్ ఎండీఓను అభినందించారు.

## రామాలయంలో ప్రత్యేక పూజలు



భీమునిపట్నం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

మహాశివరాత్రి సందర్భంగా సంగివలస అల్లూరి సీతారామ రాజు కాలనీ రామాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. లింగాకృతిపై దీపాల అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భక్తులు, భక్తి శ్రద్దలతో పరమ శివుని పూజించారు. కమిటీ ప్రెసిడెంట్ గంగాధర్, అప్పలరాజు, సన్యాసిరావు, రమేష్, వెంకటరావు పాల్గొన్నారు.

## భక్తులకు వాటర్ ప్యాకెట్లు పంపిణీ



పాడేరు, ఫిబ్రవరి18,ప్రభాతవార్త

మహాశివరాత్రి సందర్భంగా మచ్చ గుండం వెళ్లే జాతరకు ఎండ తీవ్రతం దృష్టిలో పెట్టుకొని స్థానిక పాడేరు ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో వాసవి క్లబ్ పాడేరు హిల్స్ వారి ఆధ్వర్యంలో వాటర్ ప్యాకెట్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ డైరెక్టర్ శ్రీనాథ్ శ్రీను ఫాస్ట్ ప్రెసిడెంట్ శ్రీనాథ్ రామారావు క్లబ్ ప్రెసిడెంట్ పుట్టా సంతోష్, క్లబ్ సెక్రటరీ పుట్టా రమేష్, ఆర్టీసీ డిఎం నాయుడు, స్టాఫ్ పాల్గొన్నారు.

### అయ్యప్ప స్వామి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి

## పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి ప్రత్యేక పూజలు

పాడేరు, ఫిబ్రవరి18,ప్రభాతవార్త



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం పాడేరులోని పురాతన శ్రీశ్రీశ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి ఆలయం హర హర మహాదేవ శంభో శంకర నామస్మరణతో మారుమ్రోగింది. శ్రీ సుబ్రహ్మణ్య స్వామి, అయ్యప్ప స్వామి విగ్రహాల వద్ద పాడేరు శాసనసభ్యులు శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డా.తమర్భ నరసింగరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు శ్రీశ్రీశ్రీ ఉమానీల కంఠేశ్వర స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన మహాన్యాస రుద్రాభిషేక పూజలలో పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్ళి భాగ్య లక్ష్మి, డా.తమర్భ నర్సింగరావు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొని ఉమానీల కంఠేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినాన పురస్కరించుకొని భక్తులకు అన్నదాన ప్రసాద కార్య క్రమాన్ని ఎమ్మెల్యే దంపతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ఏటా శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి వేడుకలను వైభవోపేతంగా నిర్వహించడం ఆన వాయితీగా వస్తుందని ఈ ఏడాది కూడా మహాన్యాస రుద్రాక్ష పూజలు, సహస్రనామార్చనలు చేయించడం జరిగిందని, అనంతరం స్వామివారి దర్శనానికి వచ్చే భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లుగా చెప్పారు. గిరిజన ప్రాంతంలో అత్యంత ప్రసిద్ధి చెందిన శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి చల్లని దీవెనలు ఆదివాసీల అందరి పైనా ఉండాలని కోరుకున్నట్లుగా చెప్పారు. ఆలయ ధర్మకర్త కొట్టగుళ్ళి సింహాచలం నాయుడు, పాడేరు సర్పంచ్ కొట్టగుళ్ళి ఉషారాణి, ఆధ్యాత్మిక సేవా బృందం ప్రధాన కార్యదర్శులు ఉప్పల వెంకటరత్నం, శివరాత్రి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు కొట్టగుళ్ళి రామారావు, కొట్టగుళ్ళి రమేష్ నాయుడు, కొట్టగుళ్ళి పోతురాజు, సంయుక్త కార్యదర్శులు పలాసి బాలన్న, సిద్ధరాతి కొండలరావు, దాసరి నాగు, మిగిలిన కార్యవర్గ సభ్యులు దొర, రమేష్ నాయుడు, వినయ్, కొత్తగుల్లి సుబ్బారావు, బురెడ్డి రామానాయుడు, వర్తక సంఘం పెద్దలు, గ్రామ మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## భక్తుల దర్శనాలతో కిటకిటలాడిన శివాలయాలు



నక్కపల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

మండలంలోని శివరాత్రి పర్వదిన సందర్భంగా పలు ఆలయాలు భక్తులు దర్శనాలతో కళకళలాడాయి. తెల్లవారు జాము నుంచే గుడిచర్ల, పాటిమీద, వేంపాడు, రాజయ్యపేట గ్రామాల్లో ఉన్న ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇలా ఉండగా అమలాపురం శివారు పాటిమీద శివాలయంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, మాజీ డిసిఎంఎస్ ఉపాధ్యక్షులు అయినంపూడి మనిరాజు, చందనాడ ఎంపిటిసి గంట తిరుపతిరావు, సర్పంచులు తల్లా భార్గవ్ కొలుకులూరి సురేష్ వర్మ, మాజీ ఎంపిటిసి మనబాల తాతారావు, రొకల శ్రీను, చిన్నితోపాటు పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు.

## నక్కపల్లిలో టిడిపి నిరసన



నక్కపల్లి ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

తూర్పు గోదావరి జిల్లా అనపర్తిలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనకు అనుమతి నిరాకరించిన ప్రభుత్వ చర్యలకు నిరసనగా శనివారం నక్కపల్లి మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో తెదేపా శ్రేణులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలం కేంద్రంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద కళ్ళకు గంతలు కట్టుకుని వెళ్లి నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలియజేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జాతీయ రహదారిపై ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో నిరంకుశ పాలన సాగుతుందని, మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష పార్టీ నాయకుడు ప్రజా సమస్యలపై పర్యటన చేస్తుంటే ఈ విధంగా వ్యవహరించడం సరైనది కాదని అన్నారు. చంద్రబాబు పర్యటన చూసి ముఖ్యమంత్రికి చెమటలు పడుతున్నాయని, ప్రజల్లో వస్తున్న ఆధరణకు భయపడి ఇటువంటి నీచ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. ఇదే విధంగా గత టిడిపి ప్రభుత్వం ఆలోచించి ఉంటే జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో పర్యటించ గలిగేవాడా అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా ఈ ముఖ్యమంత్రికి మంచి బుద్ధిని ప్రసాదించాలని ఆ దేవుడిని కోరుతున్నామని, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాదని, రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపమాక శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి, మాజీ వైస్ ఎంపీపీ బోయిన వెంకటరమణ, ఆ పార్టీ నాయకులు గింజాల లక్ష్మణరావు, మీగడ సత్తిబాబు, అద్దూరి లోవరాజు, గింజాల శ్రీనివాసరావు, గరికిన సింహాద్రి, సన్యాసిరావు, తాతా రావు, ఉమా మహేశ్వరరావు, ఏడిద సత్యనారాయణ, వీరబాబు, అప్పారావు, శ్రీనివాసరావు, సింహాద్రి, సూరకాసుల పెదకాపు, ప్రగడ వీరబాబు, దివానం, గంగరాజు, రాము, బాబ్జా, నూకరాజు, కార్యకర్తలు అభిమానులు పలువురు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్రగాయాలు

### తృటిలో తప్పిన ప్రమాదం

నక్కపల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



నక్కపల్లి జాతీయ రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులకు తీవ్రగాయాలయ్యాయి. ఎస్. రాయవరం గ్రామానికి చెందిన బాబి, హరి, కళ్యాణ్‌లు కలిసి అడ్డురోడ్డు నుంచి నక్క పల్లి వైపు బైక్‌పై వస్తుండగా అదుపు తప్పి ఎంఇవో కార్యాలయం సెంటర్ వద్ద మలుపు త్రిప్పుతున్న వ్యాన్‌ను ఢీకొట్టడంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. గాయపడిన వారిని స్థానిక 50 పడకల ఆసుపత్రికి తరలించారు. ఇదిలా ఉండగా దేవవరం శివారు ఒడ్డిమెట్ట వద్ద ఎదురెదురుగా ఇరులారీలు ఢీకొట్టడంతో తృటిలో ప్రమాదం తప్పింది. పోలీసులు కేసు నమోదు చేయాల్సి ఉంది.



## నేడు చందనాడ దుర్గాదేవి

## ఆలయ వార్షికోత్సవం... ఏర్పాట్లు

నక్కపల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

మండలంలోని చందనాడ గ్రామంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన దుర్గాదేవి ఆలయ 14వ వార్షికోత్సవంను ఘనంగా ఆదివారం నిర్వహించేందుకు ఘనంగా ఏర్పాట్లు చేశారు. ఉత్సవ కమిటీ ఈ వార్షికోత్సవం కోసం ఏర్పాట్లు చేయగా ఆలయ ప్రాంగణంలో అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

# ఘనంగా మహాశివరాత్రి వేడుకలు



విశాఖపట్నం, ఫిబ్రవరి 18. ప్రభాతవార్త

పశ్చిమ నియోజకవర్గం సమన్వ యకర్త ఆడారి ఆనంద్ కుమార్ శనివారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకోని ఆ పరమశివుడు ఆశీస్సులు ప్రజలందరిపై చల్లగా ఉండాలని వేడుకుంటూ బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో పరమాత్ముని భక్తి భావంతో సేవించి ముక్తి, ఆయురారోగ్యాలు ప్రజలందరికీ ప్రసాదించాలని ఆ శివయ్యను ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తితో వేడుకోవడం జరిగింది. తదుపరి ఎక్స్ సర్వీస్మెన్ కాలనీలో వేంచేసి యున్న శ్రీ పార్వతి పరమేశ్వరస్వామి శివాలయంలో పూజలు అందుకోవడం జరిగింది. 60వ వార్డు పార్టీ నాయకులు ఆడారి హారీష్ ప్రమాదవశాత్తు గాయపడినందుకు పరామర్శించి త్వరగా కోలుకొని పార్టీ కార్యక్రమాల్లో గతంలో వలె చురుకుగా పాల్గొనలని కోరుకుంటూ వాళ్ళ కుటుంబానికి ధైర్యం చెప్పడం జరిగింది. అదేవిధంగా ఏదైనా కష్టం ఉంటే నేనున్నానని భరోసా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ టియుసి జిల్లా అధ్యక్షులు కలిదిండి బద్రీనాథ్ స్టాండింగ్ కమిటీ సభ్యులు పీవీ సురేష్, కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు, ఇంటక్ నాయకులు బోగవిల్లి నాగభూషణం, 61వ వార్డ ఇంచార్జి దాడి సత్యనారాయణ, 90వ వార్డు నాయకులు నమ్మి శ్రీను, గుడాల బాబురావు పోట్టి మూర్తి, రాయపరెడ్డి అనిల్, సంతోష్, నూకరెడ్డి, హనుమంతరావు సచివాలయ కన్వీనర్లు పార్టీ కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొనడం జరిగింది.

# గీతంలతో ఐపిఇఎ 26వ వార్షిక సమావేశాల ముగింపు



రుషికొండ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదకగా గత రెండు రోజులుగా ఇనిస్టిట్యూట్ ఫర్ డవలప్‌మెంట్ స్టడీస్ ఆంధ్రప్రదేశ్ గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఇండియన్ పొలిటికల్ ఎకానమీ అసోసియేషన్ (ఐపిఇఎ) 26వ వార్షిక సమావేశాలు శనివారం ముగిసాయి. పంజాబ్ విశ్వవిద్యాలయం ఆర్థిక శాస్త్ర విభాగం విశ్రాంత ప్రొఫెసర్ బల్వీందర్ సింగ్ తివానా కార్యక్రమానికి అధ్యక్షత వహించి ప్రసంగించారు. దేశ ప్రజాస్వామ్యంలో అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసేలా ధన వినియోగం కీలక పాత్ర వహిస్తుండటం విచారకరమన్నారు. అధికార కోసం కార్పొరేట్ సంస్థలు కలిసి నడుస్తున్న తీరును ప్రజలు అర్థం చేసుకొని వాటి పర్యవసానాలను గమనించాలన్నారు. దేశంలో పంజాబ్ రైతులు, మేధావులతో సహా వివిధ వర్గాల ప్రజలతో నడిచిన రైతు ఉద్యమాలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. దేశ ప్రజల భావప్రకటన స్వేచ్ఛకు భంగం కలగకుండా చూడాలని ఆయన ప్రభుత్వాలను కోరారు. ఐపిఇఎలో తీర్మానాలను వెల్లడించారు. ఇనిస్టిట్యూట్ ఫర్ డవలప్‌మెంట్ స్టడీస్ ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ ప్రొఫెసర్ గాలిబ్ మాట్లాడుతూ రాజకీయ ఆర్థిక శాస్త్రంపై పరిశోధనలు జరగాలని వాటి ఫలితాలు ప్రణాళికలను రూపొందించడానికి సమాజ హితానికి ఉపయోగపడాలన్నారు. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎమ్) ఆర్థిక శాస్త్ర విభాగం ప్రొఫెసర్ కె కళ్యాణ్ తన ప్రసంగంలో ఆర్థిక శాస్త్రం క్రమేపి రాజనీతి శాస్త్రంతో ఏ విధంగా కలిసి ప్రస్తుత రూపందాల్సిందో వివరించారు. కార్యక్రమంలో హైదరాబాద్ యూనివర్సిటీ ఆర్థిక శాస్త్ర విభాగం డీన్ ప్రొఫెసర్ ఆర్‌వి రమణమూర్తి, సమావేశాల కన్వీనర్ డాక్టర్ ధనుంజయ కుమార్ గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి నళిని తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశాలలో పాల్గొన్న ప్రతినిధులకు ఐపిఇఎ సర్టిఫికేట్‌లను అందజేశారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా కొణతాల శ్రీనివాస్



జగదాంబ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

నగర కాంగ్రెస్ అధ్యక్షులు గొంప గోవిందరాజు అధ్యక్షతన శనివారం నగరకాంగ్రెస్ కార్యాలయంలో పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐసిసి సేవాదళ్ కోఆర్డినేటర్ బమ్మిడి గంగాధర్ పిసిసి అధికార ప్రతినిధి వజ్జపర్తి శ్రీనివాస్ రాష్ట్రయువజన కాంగ్రెస్ అధ్యక్షులు లక్కరాజు రామారావు రాష్ట్ర బిసి సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుత్తుల శ్రీనివాస్, నగర ఎస్సీ సెల్‌చైర్మన్ కస్తూరి వెంకట్రావు, సీనియర్ మహిళా నాయకురాలు అబీద, సీనియర్‌కాంగ్రెస్ నాయకులు పరదేశి వెంకటేష్, సిహెచ్ అప్పారావు పాల్గొని మార్చి 13వ తేదీన జరగనున్న ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఇండియన్‌నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరుపున ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది ఉత్తరాంధ్ర అభివృద్ధి సాధన వేదిక కన్వీనర్ శ్రీరాయపతిదేవి చారిటబుల్ ట్రస్టు చైర్మన్,ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ జిల్లా అదనపు ప్రధానకార్యదర్శి ఎడిటర్‌కొణతాల వెంకటఅప్పారావు, ఇలియాస్ కొణతాల శ్రీనివాస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా రాష్ట్ర పిసిసి అధ్యక్షులుగిడుగు రుద్రరాజు ఆదేశాల మేరకు పత్రికా సమావేశం నిర్వహిస్తున్నామని నగర అధ్యక్షుడు జి.గోవిందరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొణతాల శ్రీనివాస్ గత రెండు సంవత్సరాల నుండి నవీన బిసి సంక్షేమ సేవా సంఘం ద్వారా ఉత్తరాంధ్రలో వెనుకబడిన ఆయా నియోజకవర్గాలలో సమస్యలను తెల్లుకోగలిగారని ఆయనకు కాంగ్రెస్‌పార్టీతో పాటుగా రాష్ట్ర బిసిసంక్షేమ సేవా సంఘం హ్యుమన్‌రైట్స్ యాంటీ క్రైమ్ అసోసియేషన్‌ఆఫ్ ఇండియా యొక్క సపోర్టు కూడా ఉందని మా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఆ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయంసాధించి కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర అభివృద్ధికి పాటుపడుతుందని తెలిపారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకోస్తే ప్రతి ఇంటికి 500 రూపాయలకే గ్యాస్‌సిలిండర్ అందిస్తామని ఆంధ్రప్రదేశ్‌కు కూడా హోదా వచ్చేస్తామని ప్రత్యేక హోదా ప్రత్యేకప్యాకేజీ కాంగ్రెస్‌పార్టీతో సాధ్యమౌతుందని [illegible] ఉత్తరాంధ్రలో విద్య, ఉపాధి, వైద్యం అందించడమే నా లక్ష్యమని అధిక శాతం ఉన్న బిసిలు అభివృద్ధికి నా ధ్యేయమన్నారు. ఈ అవకాశం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దలు పిసిసి అధ్యక్షులు గిడుగురుద్రరాజుకు నగర అధ్యక్షుడు గొంపా గోవిందరాజు, నగరనాయకులు వి.శ్రీనివాస్, జి.శ్రీనివాస్, విజయనగరం డిసిసి అధ్యక్షులురమేష్, వైఎస్‌ఆర్ నాయకులు వేగి వెంకటేష్, శ్రీకాకుళం డిసిసి అధ్యక్షులు బి.సత్యవతిలకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేస్తున్నానన్నారు.

# మహాశివరాత్రి భక్తులకు అన్నదానం



జగదాంబ, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని విశాఖదక్షిణ నియోజకవర్గం జనసేన నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డా.కందుల నాగరాజు ఆధ్వర్యంలో అల్లిపురం నేరెళ్ళకోనేరు జంక్షన్ వద్ద మహాన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా 35వ వార్డు దుర్గమ్మ పందిరి పురస్కరించుకుని భవానీలకు రెండు ఆయిల్ డబ్బాలను వితరణగా అందించిన అనంతరం మహాన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మహాశివునికి అభిషేక ప్రత్యేకపూజలు తన నివాసం వద్ద మహాన్నదానం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో జెనిసిస్ వారియర్స్‌బృందం చైర్మన్ కందుల నరేని, వార్డు ఇన్‌ఛార్జ్ కందుల ఇద్రనాథ్, వైస్ చైర్మన్ కందుల కేదార్నాథ్, మహేశ్వరావు, వివిఎస్,యజ్ఞేశ్వర్ రమణ, తెలుగు లక్ష్మి, ఆంటోని, శ్రవణ్,రాజు,త్రినాథ్, రాజ్‌కుమార్, యుద్ధరిగుప్తా, బండారు రమేష్, శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు భగవన్నామస్మరణ చేయాలి



జగదాంబ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

ప్రతిఒక్కరు భగవన్నామస్మరణ చేయాలని ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్ పేర్కొన్నారు. ఆర్జీకె కాంప్లెక్స్ పరిధిలో గల శ్రీనగర్లో శ్రీసత్యనంద విశ్వతోష్ట మహాశివరాత్రి ఉత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆధ్యాత్మిక ప్రసంగంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్ పాల్గొని భగవన్నామ స్మరణ విశిష్టతను తెలిపారు. ఆధ్యాత్మిక ప్రసంగంచేస్తూ భగవన్నామ స్మరణతోనే ఆధ్యాత్మిక చైతన్యం, మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. నిరంతరం క్రమం తప్పకుండా ఎవరైతే భగవన్నామ స్మరణ చేస్తారో వారికి దైవానుగ్రహం తప్పకుండా కలుగుతుందని తెలిపారు. ఆధ్యాత్మిక చింతనతో జీవించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాతాజీ సునంత విస్వస్తామి అధిక సంఖ్యలో భక్తులు పరిసర ప్రాంతవాసులు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన విద్య అందించాలి

## ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి



అగనంపూడి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

విలువలతో కూడిన విద్య అందించాలని గాజువాక ఎమ్మెల్యే తిప్పలనాగిరెడ్డి అన్నారు. అగనంపూడి ఫార్మాసిటి కాలనీలో ఉన్న ఎబిఎస్ స్కూలు వార్షికోత్సవంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ నేటి సమాజంలో విద్య ఎంతో ఉపయోగకరమన్నారు. ప్రతి విద్యార్థి చదువుపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిం చాలన్నారు. దీని కారణంగా ఉన్నత శిఖరాలను అందుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పరవాడ మండల విద్యాధికారి సునీత, స్కూల్ కరస్పాండెంట్ కొండయ్య, ప్రిన్సిపల్ పద్మదీపక్, స్థానిక కార్పొరేటర్లు, రౌతు శ్రీనివాసరావు,ఎల్లపు వరలక్ష్మిప్రసాద, జనసేన వీర మహిళ గొన్న రమాదేవి, టిడిపి వార్డుప్రెసిడెంట్ కార్యదర్శి సంద్ర, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం



అగనంపూడి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

జనసైనికులకు అండగా రెండు తెలుగు రాష్ట్రాల్లో కార్యకర్తలకు భరోసా ఇచ్చే విధంగా జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన కళ్యాణ్ ప్రవేశపెట్టిన మూడవ విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం శనివారం జీవీఎంసీ 85వ వార్డులో చేరిన కొండయ్య వలస మినీ జగదాంబ సెంటర్లో గాజువాక నియోజకవర్గం జనసేన పార్టీ సీనియర్ నాయకులు, జీవీఎంసీ 85వ వార్డు ఇంచార్జి గవర సోమశేఖరరావు ఆధ్వర్యంలో కోలాహాలంగా జరిగింది. ఎక్కువమంది కొత్తవారు జనసేన పార్టీ కోసం పనిచేయాలని ఉత్సాహంతో క్రియాశీలక సభ్యులుగా చేరుటకు ఆసక్తి కనపరిచారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పి.వసంత్‌కుమార్, మోటూరు గంగరాజు, బుద్ధిరెడ్డి అప్పారావు, కళ్ళబంటి సుధాకర్ లక్కరాజు సనా ్యసిరావు సీరంశెట్టి వెంకట్రావు మోటూరు అప్పరావు, విందుల పాపారావు, విందుల నర్సింగరావు, కోట శ్రీధర్, దానబాల శ్రీనివాసరావిఉ, జాజుల శ్రీనివాసరావు, లక్కరాజు అప్పలరాజు, నారాయణ, పిల్ల శివకుమార్, జాజుల కృష్ణ, లక్కరాజు నూకరాజు, విందుల జానీ అలియాస్ అప్పలరాజు, ఇతర జనసైనికుల వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# రాజ్యాంగం ప్రజలకు ఇచ్చిన హక్కులను పోలీసులు కాలరాస్తున్నారు

## మాజీ శాసనమండలి సభ్యులు బుద్ద నాగజగదీష్



అగనంపూడి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

శాంతి భద్రతలు కాపాడాల్సిన పోలీసులు ప్రజలకు వారిపట్ల నమ్మకం పోయే విధంగా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఆదేశాలను పాటిస్తూ వారి విలువలను తగ్గించుకుంటున్నారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు, మాజీ శాసనమండలి సభ్యులు బుద్ద నాగజగదీశ్వరరావు పోలీస్ యంత్రాగంపై విరుచుకుపడ్డారు. భారతదేశం రాజముద్ర మూడు సింహాలు ధరించిరాజ్యాంగం నియమాలు పాటిస్తామని ప్రమాణం చేసి ఉద్యోగాల్లో చేరుతారని అటువంటి అధికారులు నేడు జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి శిరస్సు వంచి కొంతమంది అధికారులు పనిచేస్తున్నాని విమర్శించారు. ఆ రాజముద్ర విలువలు నాశనం చేస్తున్నారని వైసిపి కార్యకర్తల వ్యవహరిస్తున్నారని నాగజగదీశ్ మండిపడ్డారు. జగన్‌రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు ఇదే పోలీసులపై పదేపదే ఆంధ్ర పోలీస్‌లపై నమ్మకం లేదని, వారిని అవమానించి దూషించారని అటువంటి వ్యక్తిపట్ల వారి ఉద్యోగ ధర్మాన్ని కూడా మరిచిపోయి ఊడిగం చేస్తున్నారని రాజకీయ పార్టీలకు రాష్ట్రంలో అన్నింటికి పోలీసులు ఒకే విధమైన రూల్స్ రెగ్యులేషన్ ఉంటాయని అధికార పార్టీకి ఒకలాగా, ప్రతిపక్షాలకు ఒకలాగా ఉండవని రాజ్యాంగం చెబుతున్న చట్టాన్ని అమలు చేయడంలో పోలీసులు పూర్తిగా విఫలం చెందుతున్నారనని ప్రజల్లో వారి పట్ల విశ్వాసం కోల్పోతున్నారని ఇటీవల పరిణామాలు పరిశీలించినట్లయితే తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ పాదయాత్రలో అడుగడుగునా ఆటంకాలు కల్పిస్తూ నాన్న యాగచేస్తున్నారని, అలాగే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ప్రతిపక్ష నాయకులు నారా చంద్రబాబునాయుడు రాష్ట్రంలో పర్యటనలు చేస్తున్నప్పుడు జడ్‌క్యాటగిరిలో ఉన్న వ్యక్తికి కల్పించాల్సిన రక్షణ చర్యలలో తూర్పుగోదావరి జిల్లాలో పర్యటనల్లోరక్షణ కల్పించాల్సిన పోలీసులు అడ్డంకులు సృష్టించి చంద్రబాబు వాహనానికి ముందు పోలీసులు ధర్నా చేయడం ఒక డివిజన్ స్థాయి అధికారి పార్టీకి అడుగులకు మడుగులు ఒత్తుతున్నారని నాగజగదీష్ మండిపడ్డారు. గతంలో ఏ ప్రభుత్వంలో పోలీస్ యంత్రాంగం ఇంతలా దిగజారి పనిచేయలేదని, కొంతమంది అధికారులు వల్ల చెడ్డపేరు వస్తుందని తెలిసనప్పటికి మంచి పేరున్న పోలీసు అధికారులు మౌనం పాటించడం ఎంత మాత్రం సమంజసంగా లేదని నాగజగదీష్ ఆవేదన వ్యక్తపరిచారు. ఇకనైనా ఉద్యోగ ధర్మాన్ని పాటించాలని పోలీసుల పట్లనమ్మకం కలిగే విధంగా వ్యవహరించాలని పోలీసు అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# వాల్తేర్‌లో వృశ్చికలింగ ప్రతిష్ఠ

## విష్ణుమూర్తి భక్తబృందం ఆధ్వర్యంలో...



విశాఖపట్నం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

శ్రీ విష్ణుమూర్తి భక్త బృందం ఆధ్వర్యంలో నీలాపు వీధి పెద్దవాల్తేరులో వృశ్చికలింగ ప్రతిష్ట మహాశివరాత్రి సందర్భంగా పూజా కార్యక్రమానికి విచ్చేసిన ప్రభుత్వ చాతి ఆసుపత్రి వైద్యురాలు పల్ల పద్మజ దంపతులు, వార్డ్ కార్పొరేటర్ గేదెల నాగరాజు, రాజీవ్‌గాంధీ మానవసేవ జాతి అవార్డు గ్రహీత రూపాకుల రవికుమార్ స్వామి వారి అభిషేకంలో పాల్గొన ఆనరు. లోక కళ్యాణ్ అర్ధం జరుగుతున్న ఈ కార్యక్రమంలో ఇల్లపు శ్రీను, ఉమా మహేష్, నూకరాజు అధిక సంఖ్యలో స్థానిక భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న అయ్యన్ ప్రణతి గాత్ర సంగీత కచేరి



జగదాంబ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

బీచ్‌రోడ్డులో గల ప్రసన్న పాండురంగస్వామి దేవస్థానంలో అయ్యన్‌ఆడియో స్టూడియో వారి ఆధ్వర్యంలో మహాశివరాత్రి సందర్భంగా భక్తిసంగీత విభావరి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని దేవస్థానం చైర్మన్ మట్టపల్లి హనుమంతరావు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కుమారి ఆర్ అయ్యన్ ప్రణతి పాల్గని పలు భక్తి సంకీర్తనలను శ్రావ్యంగా ఆలపించి అందరి మన్ననలను పొందారు. మృదంగంపై బాలాజీ యువరాజ్‌వయోలిన్‌పై ప్రణతి వాయిద్య సహకారం అందజేశారు. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్టుబోర్డుసభ్యులుప్రముఖ సంగీత దర్శకులూ ఉదయ్‌కుమార్ భారతిదంపతులు ఆలయ అర్చకులు, సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో అంగన్‌వాడీ వర్కర్ మృతి

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

రాజవొమ్మంగి బిసికాలనీలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వర్కరుగా పనిచేస్తున్న చీడి బేబి శనివారం అనారోగ్యంతో ఇంటి వద్దే మరణించారు. మరణించిన వర్కరుకి కుమారుడు, కుమార్తె ఉన్నారు. 35 సంలు పాటు వర్కరుగా బేబీ విధులను నిర్వహిస్తోంది. వర్కరు మృతి పట్ల అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు యూనియన్ లీడర్లు చిన్ని కుమారి, కలింకోట వెంకటలక్ష్మి, సిఐటియు నాయకులు పుట్టా రామరాజు పలువురు సంతాపం తెలిపారు.

# విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీ క్యాంపస్ డ్రైవ్

## 66 మంది అభ్యర్థులు ఎంపిక

విశాఖపట్నం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

జవహార్ నాలెడ్జ్ సెంటర్ విశాఖ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల ట్వంటీ ఫోర్ సెవెన్ డాట్ ఏ 1 సహకారంతో మహిళల కోసం జాబ్ డ్రైవ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ శోభారాణి అభ్యర్థులను ఉద్దేశించి ప్రసంగించారు. వారికీ అత్యుత్తమ పనితీరును ప్రదర్శించండి ఆత్మవిశ్వాసంతో ఉండాలని వారిని ప్రేరేపించారు. వి.నరేంద్ర, హెచ్ ఆర్ విభాగాధిపతి తమ కంపెనీలో కెరీర్ అవకాశాలు, ఉద్యోగ పాత్రలు గురించి వివరించారు. ఎంపిక విధానం రాత పరీక్ష ఇంటర్వూల గురించి ప్రోగ్రామ్ మేనేజర్ జి.రోహిత్ మాట్లాడారు ఎం ప్రవీణ్ ప్లేస్‌మెంట్ అధికారి ఆన్‌లైన్‌లో అభ్యర్థులు నమోదు, ఆన్‌లైన్ పరీక్ష నిర్వహణను సులభతరం చేశారు. మొత్తం 360 మంది అభ్యర్థులు జాబ్ డ్రైవ్‌కు హాజరయ్యారు. ఆన్‌లైన్ అర్హత పరీక్షకు హాజరయ్యారు. 185 మంది అభ్యర్థులు ఆన్‌లైన్ పరీక్షలో అర్హత సాధించారు తదుపరి స్థాయి రాత పరీక్షకు హాజరయ్యారు. ఇందులో 66మంది అభ్యర్థులు ఇంటర్వ్యూకు ఎంపికయ్యారు. జాబ్ డ్రైవ్‌ను జెకెసి కోఆర్డినేటర్ డి అరుణపద్మ, జెకెసి మెంటార్ మిస్టర్ వివిఎస్ రాజు నిర్వహించారు.

# ఘనంగా 87వ త్రిమూర్తి శివజయంతి వేడుకలు




విశాఖపట్నం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

ప్రజా పిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం విశాఖపట్నం రైల్వే న్యూకాలనీ వారి ఆధ్వర్యంలో శనివారం మహాశివరాత్రి పర్వదినం అతి అద్భుతంగా పురస్కరించుకోవడం జరిగింది. 87వ త్రిమూర్తి శివజయంతి వేడుకలు ఉదయం 6.30 ని.లకు ప్రారంభించి మధ్యాహ్నం 3గం.కు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆధ్యాత్మిక ప్రసంగాలు, శివరాత్రి మహోత్సవం సందర్భంగా పరమ శివుని జెండా వందనం కార్యక్రమం, 10 అడుగుల పెద్ద శివలింగాన్ని పుష్పాలతో అలకరించి, 21 కలపలతో, శివ పరమాత్ముని జెండాలతో రైల్వే న్యూకాలనీ, శుభలక్ష్మి నగర్, దొండపర్తి, అక్కయ్యపాలెం ఏరియాలలో విశ్వశాంతి పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 3 జిల్లాలు నుంచి 300 మంది సభ్యులు పాల్గొన్నారు. అనంతరం రైల్వే న్యూ కాలనీ కల శిరిర వర్షిణి ఇన్‌పంక్షన్ హాల్లో శివ జయంతి ఉత్సవం జరిపారు. ఈ ఉత్సవంలో ముఖ్య అతిధిలుగా సీనియర్ కమాండెంట్ సిఐఎస్‌ఎఫ్ విశాఖపట్నం విజయ్‌కుమార్, ఎంఎంఎస్ పరుసరం, బీజేపీ స్టేట్ బిల్డింగ్ కమిటీ మెంబర్, ఏపీ, నాని కమాండర్ నిఖిల్, బ్రహ్మకుమారీస్, విశాఖపట్నం న్యూ కాలనీ బ్రాంచ్ ఇన్‌చార్జి శశికళ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శశికళ శివజయంతి ప్రాముఖ్యతను తెలియజేస్తూ శివుడు కళ్యాణకారుడని దివ్యకర్తవ్యం కోసం ఈ భూమి మీద అవతరించారని తెలియజేశారు. అలాగే సీనియర్స్ కమాండెంట్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ మెడిటేషన్ ద్వారా మన శరీరంలో ఉన్న పంచతత్వాలు బ్యాలెన్స్ అవుతాయని మహాశివరాత్రి పర్వదినం కారణంగా పరమ శివుని శక్తి తరంగాలు ప్రపంచంలో వ్యాపించి ఉంటాయి అందువలన కాస్మిక్ ఎనర్జీ అవసరంగా లభిస్తుందనే కారణంతో వీరు ఈ మహాశివరాత్రి పండుగను జరుపుకుంటారని వివరించారు.

# మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని 62వ వార్డులో పరసలో పాల్గొన్న సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్



విశాఖపట్నం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

62వ వార్డులో త్రినాధపురం, దుర్గానగర్, గుడివాడ అప్పన్న కాలనీ, తదితర గ్రామాల ప్రజలు శనివారం సాయంత్రం 6గం. నుంచి ఘనంగా జరుపుకుంటున్న తీర్థంలో శ్రీదుర్గామాత సాయిబాబా ఆలయాల్లో పూజా కార్యక్రమాలు పాల్గొని దేవదేవతల ఆశీస్సులు తీసుకుని పరసలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభించి ఈ మహా శివరాత్రి పర్వదినం నాడు ఆ ముక్కోటి దేవతలు, ఆ శివయ్య ప్రజలందరికి సుఖశాంతులతో ఆయురారోగ్య ఐశ్వర్యాలు కలుగ జేసి కుల, మత, ప్రాంతాలకు సంబంధం లేకుండా అందరూ సోదర భావంతో కలిసి మెలిసి ఆచార సాంప్రదాయాలను పాటిస్తూ ఇలాంటి మహోత్సవాలు మరెన్నో జరుపుకోవాలని ఆశించారు. ఈ తీర్థ మహోత్సవంలో ఆనంద్‌కుమార్‌తో కలిసి గౌరవ కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు, గుండపు నాగేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు, సచివాలయ కన్వీనర్స్, గృహ సారథులు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.



# శివనామస్మరణతో హోరెత్తిన శివాలయాలు



ఆరిలోవ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

మహాశివరాత్రి పురస్కరించుకొని శనివారం ఆరిలోవ ప్రాంతాల్లో పలు శివాలయాలు శివనామస్మరణతో హోరెత్తాయి. స్థానిక 11వ వార్డు ఆరిలోవ శ్రీశ్రీశ్రీ బాలాత్రిపుర సుందరి సహిత మమ మల్లేశ్వరస్వామి వారి దేవాలయంలో మహాశివరాత్రి, శనిత్రయోదశి విశిష్ఠత కావడంతో వేకువజాము నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపారు. శివున్ని దర్శించుకునేందుకు ఆలయం వద్ద భక్తులు బారులు తీశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ, సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. రాత్రి జాగరణ సందర్భంగా ఆలయ పరిసరాలలో పలు సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

### మహాశివున్ని దర్శించుకున్న మేయర్ దంపతులు



మహాశివరాత్రి పురష్కరించుకొని శనివారం నగరంలో పలు శివాలయాల్లో మేయర్ గొలగాని హారివెంకటకుమారి శ్రీనివాస్ దంపతులు మహాశివున్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సిబ్బంది మేయర్ దంపతులకు ఘనస్వాగతం పలికారు. ఆరిలోవ, అల్లిపురం తదితర ప్రాంతాల్లో పలు శివాలయాలోనూ, దుర్గ అమ్మవారి దేవాలయాలలోనూ ప్రత్యేక పూజలు నిర్వహించి వారి చేతుల మీదుగా భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# భక్తులకు మజ్జిగ పంపిణీ




జగదాంబ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

మహాశివరాత్రిని పురస్కరించుకుని రైల్వే న్యూకాలనీ శ్రీఉమా నీలకంఠేశ్వరస్వామి ఆలయం వద్ద చంద్ర మిల్క్‌ఫుడ్స్ ఆధ్వర్యంలో శనివారం భక్తులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఆలయానికి వచ్చిన భక్తులందరికీ ఈ మజ్జిగ పంపిణీ చేశారు. సంస్థ వ్యవస్థాపకులు కర్రి తులసీరావు ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదినంను పురస్కరించుకుని ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమంను గత 15 సంవత్సరాల నుండి నిర్విరామంగా జరుగుతుందని ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సి యువ నాయకుడు ఆళ్ళ శివగణేష్, కె.చిన్ని, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్కియాలజీ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకట్రావును సస్పెండ్ చేయాలి

## -తొట్లకొండలో బౌద్దేతర గుడి నిర్మాణ ఘనను పక్కదరి పట్టించిన ఎడి

## -బుద్దిస్ట్ మాన్యుమెంట్స్ ప్రొటెక్షన్ కమిటీ, ఇతర సంఘాలు



జగదాంబ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

నగరంలోని ప్రముఖ చారిత్రక బౌద్ధ క్షేత్రం తొట్లకొండలో బౌద్దేతర గుడి నిర్మాణం నిబంధనలనకువిరుద్ధంగా జరిగిందని బుద్ధిష్టు మాన్యుమెంట్స్ ప్రొటోక్షన్‌కమిటి కన్వీనర్ కొత్తపల్లి వెంకటరమణ, కో కన్వీనర్ ఎం.మలయల్యారాజు తెలిపారు. రామాటాకీసు సమీపంలో గల అంబేడ్కర్ భవన్‌ప్రాంగణంలో జరిగిన విలేకరులసమావేశంలో వారు మాట్లాడుతూ బౌద్ధ, దళిత సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేయడంతో ఆ గుడిని తొలగించారు కానీ, అలాంటి నిర్మాణం ఏమి జరగలేదంటూ ఆర్కియాలజీ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్.వెంకట్రావు అబద్దప్పురచారాన్ని చేస్తున్నారన్నారు. అంతేకాకుండా ఉద్దేశ్యపూర్వకంగా నే సంఘాలు ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారంటు జి-20 సదస్సు జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా అభూతకల్పనలుసృష్టిస్తున్నారంటు ఒక బూటకపు ప్రకలనను ఆయన చేశారన్నారు.నిజానికి జి-20 సదస్సుకు, పార్శిఆమిక అభివృద్ధికి తాము అనకూలమన్నారు. తొట్లకొండపై ఊబౌద్దేథర గుడి నిర్మించారనే ఆధారం ఉన్నప్పటికి వాటిని మాయం చేసే ప్రయత్నానికి ఆయనే కారణమన్నారు. అయినప్పటికి ఆధారాలు చూపించగలమని చెప్పారు. అక్కడ వాచ్‌మ్యాన్‌గా పనిచేస్తున్న చిన్నారావు ఈ గుడిని నిర్మించాడని సంఘాలు అభ్యంతరం తెలియచేయడంతో అతన్ని విధుల నుండి తొలగించారన్నారు. కానీ అతనిపై ఎలాంటి కేసులు నమోదు చేయలేదని తెలిపారు. దీనంతటికి కారనం అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్.వెంట్రావు అని పేర్కొన్నారు. తక్షణమే ఆయనను విధుల నుండితొలగించి సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు.తప్పుడు ప్రకటనలు ఇస్తు నేరస్తులను కాపాడుతున్న అసిస్టెంట్ డైరెక్టర్‌ను విధుల నుండి తొలగించాలని డిమాండ్‌చేశారు. ఈ సమావేశంలో బుద్దిష్ట సొసైటీ ఆఫ్ ఇండియా ప్రతినిధులు కర్రి సత్యనారాయణ, ఉమామహేశ్వరి, భీమ్‌సేన వార్ ప్రతినిధి పి.ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

## శివయ్యకు ప్రత్యేక పూజలు.. తరలివచ్చిన భక్తజనం



మాధవధార, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

మహాశివరాత్రి సందర్భంగా శివయ్యకు ప్రత్యేక పూజలు జరిగాయి. వేలాది భక్తులు పూజల్లో పాల్గొన్నారు. మహాశివరాత్రి సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రం మాధవధారలో వెలసిన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయం చారిత్రాత్మకమైనదని చుట్టూ కొండలు, ఆహ్లాదకరమైన వాతావరణం మధ్యలో ఈ శివలింగం 17వ శతాబ్దంలో రావిచెట్టు కింద వెలసిందని అర్చకులు శ్రీనివాస్ శర్మ తెలిపారు. ఆలయంలో శివరాత్రి సందర్భంగా శనివారం తెల్లవారుజాము నుంచి రుద్రాభిషేకం, ఏకవార అభిషేకాలు జరిగాయని, అదే విధంగా సాయంత్రం కలశాలతో పూజలు రాత్రి తొమ్మిది గంటలకి లింగవార పూజలు చాలా ఘనంగా జరిగాయని శ్రీనివాస్ శర్మ పేర్కొన్నారు. ఆలయానికి విచ్చేసే భక్తుల సౌకర్యార్థం సింహాచల దేవస్థానం అన్ని ఏర్పాట్లు చేశారని తెలిపారు.

## భక్తులకు అన్నప్రసాద్ అందజేస్తున్న నందం చంద్రశేఖర్ సతీమణి

దేవీపట్నం/రంపచోడవరం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



రంపచోడవరం మండలం రంప గ్రామంలో వెలసిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్న భక్తులందరికీ నా వంతు సహాయంగా అన్న ప్రసాదం ఏర్పాటు చేయడం జరిగిందని రావుల పాలెం గ్రామానికి చెందిన శ్రీ సాయి బాలాజీ లారీ ట్రాన్‌పోర్ట్ అధినేత నందం సత్యనారాయణ కుమారులు నందన్ చంద్రశేఖర్ నందం రాజా రమేష్ ఆధ్వర్యంలో సుమారు 2000 మందికి అన్న ప్రసాదం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా నందం చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శివ రాత్రి రోజు భక్తులందరికీ అన్నసంతర్పణ ఏదో ఒక శివాలయం వద్ద అన్నసంతర్పణ నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా ఈ సంవత్సరం శ్రీ మల్లికార్జున స్వామి వారి ఆలయం వద్ద అన్న సంతర్పణ ఏర్పాటు చేయడం జరిగిందని నందం చంద్రశేఖర్ తెలిపారు. ఈ సంవత్సరం సుమారు 2000 మంది మంది భక్తులకు అన్న సంతర్పణ నేను నా సహోదరుడు రాజా రమేష్ ఇరువురు కలిసి ఈ అన్నసంతార్పణ నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ రంపలో వేసిన మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్న ఎవరికైనా శివుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని ఆయన అన్నారు. ఈ అన్న సంతర్పణ కార్యక్రమానికి ఆలయ కమిటీ సభ్యులు వివిధ శాఖలకు సంబం ధించిన అధికారులు సిబ్బంది సహకరించినందుకు మట్టరాజు గౌడ్ మట్ట సుజిత్ గౌడ్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## పదివేల మందికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన భాను సప్లై



రంపచోడవరం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

రంపచోడవరం మండలం రంప గ్రామంలో వెలసిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్న భక్తులందరికీ తనవంతు సహాయంగా అన్నసంతార్పణ ఏర్పాటు చేయడం జరిగిందని రంపచోడవరం భాను సప్లై అధినేత బత్తిన శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ సందర్భం గా బత్తిన శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శివరాత్రి రోజు వచ్చిన భక్తులందరికీ అన్నసంతార్పణ నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా ఈ సంవత్సరం సుమారు పదివేల మంది భక్తులకు అన్న సంతర్పణ నా భార్య బత్తిన లక్ష్మి ఇరువురు కలిసి ఈ అన్నసంతార్పణ నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ రంప గ్రామంలో వేసిన మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్న ఎవరికైనా శివుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని ఆయన అన్నారు. అదేవిధంగా ఈ అన్న సంతర్పణ కార్యక్రమానికి ఆలయ కమిటీ సభ్యులు వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సిబ్బంది భాను సప్లై సిబ్బంది వెంకటేశ్వరరావు తదితరులు సహకరించినందుకు పేరుపేరునా ధన్య వాదాలు తెలుపుకుంటున్నానని ఆయన అన్నారు.

## శివుని ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలి

### పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి

ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



ముంచింగిపుట్టు మండలం దారెల గ్రామంలో మహ శివరాత్రి సందర్భంగా శివునికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ శివుని ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ప్రతి కుటుంబానికి ఉండాలని శివుని దీవెనలతో విజయాలు సాధించాలని శివుని ఆజ్ఞ లేనిదే చీమ కూడా కుట్టదని పెద్దలు చెబుతుంటారని శివుని దీవెనలు ఆశీస్సులు మనకు ఎప్పుడూ ఉండాలని దైవ సంకల్పం చాలా గొప్పదని దేవుని ఆశీస్సులతోనే మనము ఏదైనా సాధించగల మని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టు వస్త్రాలు సమర్పించడం ఎంతో ఆనందంగా ఉందని ప్రతి కుటుంబానికి శివుని ఆశీస్సులు దీవెనలు ఉండాలని భగవంతునికీ ప్రార్థిస్తున్నానని సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి అన్నారు. ఆదివారం జరిగే జాతరకు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దారెలలో ఉన్న శివాలయానికి ముంచంగిపుట్ మండల ఇతర గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## హర హర.. మహాదేవా, శంభో శివ శంభో శంకర

### నినాదాలతో మార్మోగిన శివక్షేత్రాలు -వైభవంగా శివపార్వతుల తిరుకళ్యాణం

వి.ఆర్.పురం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

మహా శివరాత్రి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం శివక్షేత్రాలు హర హర, మహాదేవ, శంభో శివ శంకర నినాదాలతో మార్మోగాయి. ఒడ్డిగూడెం వద్ద గోదావరి నది ఒడ్డునగల చరిత్రాత్మక రుద్ర కోటేశ్వర స్వామివారి ఆలయంలో రాత్రి 10.గంటలకు శివ పార్వతుల తిరు కళ్యాణం ఆలయ ప్రధాన అర్చకులు సిహెచ్ శివ కామేశ్వర శర్మ వేద మంత్రోచ్ఛరణాలు, భక్త జనుల ఆహాకారాలు, కోలాహల నడుమ అత్యంత వైభవంగా జరిగింది. స్వామివారి తిరు కళ్యాణాన్ని తిలకించటానికి మండల నలు మూల నుండి భక్తులు తరలివచ్చారు. స్వామివారి తిరు కళ్యాణాన్ని కనులారా తిలకించి పులకించి పోయారు. స్వామివారి తీర్ద ప్రసాదాలను స్వీకరించి, మొక్కులు చెల్లించుకున్నారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ, పాలక మండలి వారి ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండ ఏర్పాట్లు చేశారు. భక్తులకు పులిహోర ప్యాకెట్లు, మంచినీళ్ళ ప్యాకెట్లను అందించారు. రెవెన్యూ శాఖ వారు ఏర్పాట్లను సమీక్షించగా, పోలీస్ శాఖవారు సాయుధ పోలీసులతో గట్టి బందోబస్త ఏర్పాటు చేయటంతో స్వామివారి కల్యాణం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా వైభవంగా ముగిసింది.

**శభరి, గోదావరి సంగమంలో పుణ్య స్నానాలు.......**

శభరి, గోదావరి రెండు పవిత్ర పుణ్య జీవనదుల సంగమమ ప్రాంతమైన ఒడ్డిగూడెం గ్రామం వద్ద మహా శివరాత్రిని పురస్కరించుకొని, శివభక్తులు వేకువ జామునే పుణ్య స్నానాలను ఆచరించి, శివాలయాన్ని సందర్శించి భక్తి శ్రద్లతో ప్రత్యేక పూజలు చేసి, స్వామివార్ని దర్శించుకున్నారు.

**రేఖపల్లి కోటమైసమ్మ తల్లి ఆలయంలో.......**

మహా శివరాత్రి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని, శనివారం మండల కేంద్రం రేఖపల్లిలోగల, కోట మైసమ్మ తల్లి వారి ఆలయంలో స్వస్తి శ్రీ చాంద్రమాన శ్రీ శుభకృత్ నామ సంవత్సరం మాఘమాస బహుళ చతుర్దశాలు రాత్రి 12గం.కు స్వామివారికి లింగోర్భవ కాలమందు అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో పరిసర గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, స్వామివారి కృపకు పాత్రులై, స్వామి వారి తీర్ద ప్రసాదాలను స్వీకరించారు. ఆలయ ప్రాంగాణంలో భక్తులకు నిర్వాహకులు అన్నదానం నిర్వహించి, స్వామివారిపై తమకున్న భక్తి విశ్వాసాన్ని చాటుకున్నారు. ఎంపిపి కారం లక్ష్మి, జడ్‌పిటిసి వాళ్ళ రంగారెడ్డి, స్థానిక సర్పంచ్‌లు సోడి నర్సమ్మ, పూనెం సరోజిని, తహశీల్దార్ శ్రీధర్, ఎంపిడిఒ ఫణీంద్ర, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, పుర ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రజా స్వామ్యాన్ని అపహాస్యం చేసేలా ప్రభుత్వ నిర్ణయం

### టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



భీమునిపట్నం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

ప్రజా స్వామ్యాన్ని అపహాస్యం చేసేలా, తెలుగు వారు తల దించుకునేలా ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పరిపాలన సాగుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కురుపాం నియోజక వర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్ర బాబు నాయుడు రాజమహేంద్రవరం పర్యటన లో భాగంగా అనపర్తి దగ్గర పోలీసులు వ్యవహరించిన తీరు హాస్యాస్పదంగా ఉందని గంటా నూకరాజు అన్నారు. ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు చెప్పినట్లే చేస్తే ఇక చట్టాలకు విలువ ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు. ఎంతో ఉన్నతమైన చదువులు చదువుకొని, ఎంతో విలువలతో కూడిన శిక్షణ పొంది, ప్రజలకు అండగా ఉండవలసిన పోలీసులు ఇలా రాజ్యాంగాన్ని, చట్టాలను ఉల్లంఘిస్తే ఇక ఈ రాష్ట్ర భవిష్యత్ ఎలా ఉంటుందని అన్నారు. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన దగ్గర నుండి ఈ రాష్ట్రంలో రాజ్యాంగ ఉల్లంఘనలు జరుగుతున్నాయని అన్నారు. రాజ్యాంగాన్ని కాపాడ వలసిన పోలీసులు అధికార పార్టీ పెద్దల ఒత్తిడిలో చట్టాలను అపహాస్యం చేసేలా చేస్తున్నారని అన్నారు. ఈ రాష్ట్రాన్ని 14సం.లు పాలించిన నేత, ప్రస్తుతం జెడ్ ప్లస్ కేటగిరి భద్రత రక్షణలో ఉన్న నారా చంద్రబాబు నాయుడు అనపర్తి పర్యటనకు వెళితే ఎందుకు జగన్ రెడ్డి ఉలిక్కి పడుతున్నారని అన్నారు. జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువ గళానికి, నారా చంద్రబాబు నాయుడు పర్యటనలకు, మరోపక్క జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వారాహి యాత్రకు జనాల స్పందన ఊహించిన దానికంటే రెట్టింపు ఉండటంతో ఈ రాష్ట్ర ప్రభుత్వం డిఫెన్స్‌లో పడిందని అన్నారు. అందుకే ఏమి చేయాలో తెలియక పోలీసులను అడ్డంపెట్టుకొని ప్రతిపక్ష నేతల యాత్రలను అడ్డుకుంటుందని ఎద్దేవా చేశారు. ఏ ప్రభుత్వం అయినా ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ పాలన చేయాలని, మహోను భావుడు డా.బి. ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేలా ఉండకూడదని గంటా నూకరాజు అన్నారు.

## ఢిల్లీ ఎస్.సి.ఇ.ఆర్.టి. టీం సందర్శనం



భీమునిపట్నం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ విద్యా విధానంలో దేశానికే ఆదర్శప్రాయంగా ఉందని రీజనల్ జాయింట్ డైరక్టర్ ఎం.జ్యోతికుమారి అన్నారు. ఢిల్లీ విద్యాధికారులు, టీచర్ మెంటర్లు భీమిలి డైట్, కెజిబివిల సందర్శన సందర్భంగా ఆమె అన్నారు. ఇటువంటి పరస్పర స్టడీ టూర్ల వలన ఉపాధ్యాయులకు పాఠశాల నిర్వహణ, బోధనా సామర్థ్యాలు పెరుగుతాయన్నారు. ఢిల్లీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్, ఢిల్లీ నుంచి వచ్చిన టీం శనివారం సందర్శించడం జరిగింది. భీమిలి డైట్ నందు జరుగుతున్న కార్యక్రమాలు విద్యా విధానంలో శిక్షణ తరగతులు నిర్వహించిన కార్యక్రమాల గురించి వివిధ ఉపాధ్యాయులతో మాట్లాడడం జరిగింది. డైట్ నిర్వహిస్తున్న కార్యక్రమాలను పిపిటి ద్వారా ప్రన్సిపాల్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ నుండి ఎస్‌సిఆర్‌టి ప్రిన్సిపాల్ రామ్ కిషోర్, రును చౌదరి, వైస్ ప్రిన్సిపల్ సునీత మిట్టల్, ఎస్.డి.ఓ. ఢిల్లీ ఇతర టీం సభ్యులు పాల్గొన్నారు. వారు తమ రాష్ట్రంలో అమలవుతున్న దేశభక్తి కరికులం, హేపీ కరికులం గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి ప్రాంతీయ సంయుక్త సంచాలకులు ఎం.జ్యోతి కుమారి, విశాఖపట్నం జిల్లా విద్యాశాఖ అధికారిని ఎల్.చంద్రకళ, డైట్ ప్రిన్సిపల్ యు.మాణిక్యం నాయుడు, అడిషనల్ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ సమగ్ర బి.శ్రీనివాసరావు, డిప్యూటీ ఈవో ఏ.గౌరీ శంకర్రావు, తదితరులు హాజరైనారు. విద్యార్థులతో సంభాషించి ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. ఛాత్రోపాధ్యాయులు నిర్వహించిన కార్యక్రమాలు, ప్రతిభను చూసి అభినందించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఎల్.సుధాకర్, జి.నాగేశ్వరరావు, గొట్టేటి రవి, అల్లావుద్దీన్, త్రినాధ రావు, మాధవి తదితర అధ్యాపకులు, బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు.

## చిట్టివలస క్రీడాకారులను కాపాడుకోవాలి

### శివరాత్రి డే అండ్ నైట్ వాలీబాల్ టోర్నీ

భీమునిపట్నం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త



చిట్టివలస క్రీడాకారులు కాపాడుకోవాలని తగరపువలస పిఎసిఎస్ చైర్మన్ అక్రమాని రామానాయుడు అన్నారు. ఈ టోర్నీ రామునాయుడు ప్రారంభించారు. టోర్నీలో మొదటి మ్యాచ్ భీమిలి, వెల్సన్‌పేట క్రీడాకారులను రామునాయుడు పరిచయం చేసుకున్నారు. వాలీబాల్ క్రీడాకారుడు బోర శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన టోర్నీలో 20 జట్లు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా రాము నాయుడు మాట్లాడుతూ క్రీడాకారులు ప్రోత్సహించే టోర్నమెంట్లు అవసరం అన్నారు. న్యాయవాది కె.ఎస్.ఎమ్.సుధాకర్ మాట్లాడుతూ క్రీడా మైదానాల అవసరం ఉందని, క్రీడలకు ప్రాధాన్యత అవసరమని అన్నారు. ప్రముఖ ఫుట్‌బాల్ క్రీడాకారులు అక్రమాన్ని చిన్నబాబు మాట్లాడుతూ తగరపు వలస క్రీడా మైదానం కాపాడుకోవాలన్నారు. క్రీడా మైదానం లేకపోతే క్రీడలకు కష్టం ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సేవకుడు వేంపాడ శ్రీనివాస్ రెడ్డి, షటిల్ క్రీడాకారుడు పాసినాయుడు, విశ్రాంత ఉపాధ్యాయుడు పిట్టా త్రినాధరావు, మణికంఠ స్వీట్స్ బేకరీ అధినేత ఆదిమూలం నాగరాజు పాల్గొన్నారు. టోర్నీ నిర్వాహకుడు బోర శ్రీనివాసరెడ్డి టోర్నీలో 20జట్లు పోటీ పడుతున్నాయని చెప్పారు. ప్రథమ స్థానం పొందిన జట్టుకు రూ.10వేల నగదు, ద్వితీయ స్థానం పొందిన జట్టుకు రూ.6వేలు నగదు, షీల్డ్‌లు అందిస్తామని చెప్పారు.

## ఘనంగా వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం

### పాల్గొన్న వేములవలస వైస్ సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వరరావు



ఆనందపురం ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

భీమునిపట్నం బ్రహ్మగిరిపై వెలసి ఉన్న శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. భీమిలి విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు యానాపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణ మహోత్సవానికి మాజీ ఏఎంసీ చైర్మన్ కోరాడ నాగభూషణరావు, ఆనందపురం మండలం వేములవలస వైస్ సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ రావులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యాణ మహోత్సవానికి తమవంతు ఆర్థిక సహాయాన్ని కోరాడ నాగభూషణరావు, నవీన్ జ్ఞానేశ్వరరావులు నిర్వాహకులకు అందజేశారు. కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్‌రావు మాట్లాడుతూ ప్రతి ఏటా ఘనంగా నిర్వహించే ఈ కార్యక్రమంలో తాము క్రమం తప్పకుండా పాల్గొంటున్నామని, శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణ మహోత్సవాలు ప్రతి ఏటా నిర్వహించడానికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

## శివనామంతో మారుమ్రోగిన శివాలయాలు

ఆనందపురం ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని పలు శివాలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని ఆనందపురం, పొడుగుపాలెం, గుడిలోవ, గిడిజాల, కణమాం పంచాయితీ అరిగిమేరక సొంత్యాం గ్రామాలలో ఉన్న శివాలయాలు తెల్లవారు జాము నుండి భక్తులతో కిటకిటలాడాయి. శనివారం మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు చేపట్టారు. పొడుగుపాలెంలో ఆనందపురం సర్పంచ్ చందక లక్ష్మి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. గుడిలోవలో ఆలయ చైర్మన్ కోరాడ గిరిరాజు భక్తులకు పూజల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశారు. కనమాం పంచాయితీ అరిగిమేరకలో స్థానిక యువ నాయకుడు పినిశెట్టి సింహాచలం నాయుడు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేపట్టారు.

## మహాశివరాత్రి సందర్భంగా వాలీబాల్ పోటీలు



యలమంచిలి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో కట్టుపాలెం గ్రామంలో శనివారం మహాశివరాత్రి సందర్భంగా వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను ఎంపీపీ బోదుపు గోవింద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గోవింద మాట్లాడుతూ యువకులు క్రీడల్లో మంచి ప్రావీణ్యత సంపాదించి భవిష్యత్తులో యలమంచిలి పేరు ప్రతిష్టలను నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ పండూరి హరినాథ్, నాయుడు నాగేశ్వరరావు, పండూరి గోవింద్ నానేపల్లి నాయుడు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## శివాలయాల్లో ప్రత్యేక పూజలు

యలమంచిలి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలో మండలంలోని గ్రామాల్లో శివరాత్రి సందర్భంగా శనివారం శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుండే దేవాలయాలు వద్ద భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివన్నామ స్వరంతో శివాలయాలన్నీ మారుమోగిపోయాయి. యలమంచిలి పట్టణంలో కొత్తపేట శివాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్ల రామకుమారి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో రమాకుమారితోపాటు ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ బంగారు శెట్టి పాల్గొన్నారు. యలమంచిలి పట్టణంలో మెయిన్ రోడ్డు వద్ద త్రిమూర్తులు స్వామి గుడి ఆలయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. అది యలమంచిలి శివారు గ్రామాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ప్రభుత్వ వైఖరికి నిరసనగా టీడీపీ ధర్నా

ఎస్.రాయవరం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త



తూర్పు గోదావరి జిల్లా అనపర్తిలో తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనకు అనుమతి నిరాకరించిన ప్రభుత్వ చర్యకు నిరసనగా శనివారం తెదేపా శ్రేణులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టాయి. మండలంలోని పెదగుమ్ము లూరు గ్రామంలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద కళ్ళకు గంతలు కట్టుకుని నల్ల బ్యాడ్జిలతో ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తూ రోడ్డుపై బైటాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఎస్.రాయవరం మాజీ ఎంపీపీ యేజర్ల వినోద్‌రాజు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో నిరంకుశ పాలన సాగుతుందని, మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష పార్టీ నాయకుడు ప్రజా సమస్యలపై పర్యటన చేస్తుంటే ఈ సైకో ముఖ్యమంత్రికి చెమటలు పడుతున్నాయని, ప్రజల్లో వస్తున్న ఆధరణకు భయపడి ఇటువంటి నీచ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. ఇదే విధంగా గత టిడిపి ప్రభుత్వం ఆలోచించి ఉంటే జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో పర్యటించ గలిగేవాడా అని ఆయన ప్రశ్నిం చారు. ఇప్పటికైనా ఈ ముఖ్యమంత్రికి మంచి బుద్ధిని ప్రసాదించాలని ఆ దేవుడిని కోరుతున్నామని, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాదని రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు అమలకంటి అబద్దం, గుర్రం రామకృష్ణ, కోన అప్పలరాజు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ల శివాలయంలో పూజలు

చింతపల్లి ఫిబ్రవరి 18ప్రభాతవార్త



మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని అంతర్ల లింగేశ్వర స్వామి ఆలయం వద్ద అధిక సంఖ్యలో భక్తుల హాజరై పూజలు నిర్వహించారు. శనివారం ఆలయ ధర్మకర్త శివానంద మాతాజీ ఆధ్వర్యంలో అర్చకులు వినోద్ స్వామి వారికి రుద్రాభిషేకం, కుంకుమ పూజ, అన్నాభిషేకం నిర్వహించారు. చింతపల్లి గూడెం కొత్త వీధి మండలాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజర య్యారు. ఆలయం వద్ద మధ్యాహ్నం అన్న సమారాధన నిర్వచించారు. ఆదివారం శివపార్వతుల కళ్యా ణం, స్వామి వారి ఊరేగింపు ఉంటుందని, భార్యాభర్తలు కళ్యాణంలో పాల్గొన్న వచ్చునని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయం వద్ద సిఐ రమేష్, ఎస్సై రమణ ఆధ్వర్యంలో పటిష్టమైన పోలీసు బందో బస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కంకిపాటి వీరన్న పడాల్, వర్తక సంఘం పెద్దలు జోగేశ్వర రావు బేతాళుడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి రాజయ్య పేటలో నూకతాత సంబరాలు

### ఘనంగా ఏర్పాట్లు -విద్యుత్ కాంతులతో కలకలాడుతున్న రాజయ్యపేట

నక్కపల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



మండలంలోని రాజయ్యపేట, శివారు బోయపాడు మత్స్యకార గ్రామాల్లో గంగపుత్రులు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే నూకతాత పండుగకు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. ఇందుకోసం పలు ప్రాంతాలు, ఇతర రాష్ట్రాల్లో ఉపాధి కోసం చలన వెళ్లిన మత్స్యకారులంతా రెండు రోజుల ముందుగానే ఇక్కడకు చేరుకున్నారు. ఈ పండుగను తిలకించేందుకు పలు గ్రామాల నుంచి వేల సంఖ్యలో భక్తులు రాజయ్యపేట వస్తుంటారు. మత్స్యకారుల భక్తిశ్రద్ధలకు, ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలకు నూకతాత పండుగ నిదర్శనంగా చెబుతుంటారు. ప్రతీ ఏటా మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఈ వేడుకలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. దీనిలో భాగంగా ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకూ ప్రత్యేక పూజలు, రాత్రి గ్రామంలో జాతర జరుగుతుంది. ఇందుకోసం ఉత్సవ కమిటీ, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేపట్టారు. సోమవారం నూకతాత పండుగ జరుగుతుంది. ఈ సందర్భంగా ఉపవాస దీక్షలతో వున్న పూజారులతో (సపం) అనే కార్యక్రమం నిర్వహిస్తారు. అంటే దాదాపు కిలోమీటరు పొడవునా భక్తులు, మత్స్యకారులు. రోడ్డుపై పడుకుని వుండగా, వారిపై నుంచి పూజారులు నడిచివెళ్తుంటారు. దీనినే సఫం అంటారు.

## రాజ్యాంగాన్ని కాపాడాలంటూ అంబేద్కర్‌కు వినతిపత్రం



కోటవురట్ల, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

రాజ్యాంగాన్ని కాపాడాలంటూ కోటవురట్ల మండలం రాట్నాలపాలెం గ్రామంలో టిడిపి నాయకులు అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. అనపర్తిలో చంద్ర బాబు సభను అడ్డుకున్నందుకు నిరసనగా పార్టీ నాయకులు సుంకరబాజ్జి, కశిరెడ్డి ఏసు, వేచలపు భాస్కరరావు ఆధ్వర్యంలో నల్లరిబ్బన్లు ధరించి నిరసన తెలియజేశారు. పద్ధతి మార్చుకోవాలని వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శివయ్యా.. కరుణించవయ్యా?

### భక్తులతో కళకళలాడిన ఉపమాక శివాలయం

నక్కపల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



మహాశివరాత్రి పర్వదినాన మండలంలోని ఉపమాక ప్రాచీన శివాలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. శనివారం తెల్లవారు జామున 3.30గం.కు ఆలయంలో వున్న శివుడికి అర్చకులు వెలవలపల్లి మహేశ్, సంతోష్ పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం ముక్కంటికి సప్తహారతులిచ్చారు. అనంతరం భక్తులను దర్శనాలకు అనుమతించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు నక్కపల్లి, ఎస్.రాయవరం మండలాల్లోని అనేక గ్రామాల నుంచి వేల సంఖ్యలో భక్తులు ఉపమాక శివాలయానికి తరలివచ్చారు. శివ పంచాక్షరీ నామంతో ఆలయం మార్మోగింది. శివాలయం చైర్మన్ చెరుకూరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేపట్టారు. క్యూలైన్లతో పాటు, ఆలయ ప్రాకారమంతా భక్తులతో కిక్కిరిసిపోయింది. అనేక మంది మహిళా భక్తులు ధ్వజస్తంభం వద్ద దీపాలు వెలిగించారు. అదేవిధంగా శని త్రయోదశి కావడంతో ఉపమాక శివాలయంలో అనేక మంది భక్తులు శని త్రయోదశి పూజలు చేశారు. నక్కపల్లి మండలం గొడిచెర్ల శేష లింగేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా త్రినేత్రుడికి ప్రత్యేక పూజలు చేశారు. నక్కపల్లి మండలం పాటిమీద గ్రామంలో వున్న శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనేక మంది భక్తులు ఆలయాన్ని దర్శించుకున్నారు.

## శివనామస్మరణతో మారుమ్రోగిన శైవక్షేత్రాలు



కోటవురట్ల, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

శివరాత్రి పర్వదినం సందర్భాన్ని పురస్కరించుకుని కోటవురట్ల మండలంలో లింగాపురం, ఎండపల్లి, పందూరు,కోటవురట్ల తదితర శైవ క్షేత్రాలు శివ నామ స్మరణతో మారుమ్రోగుతున్నాయి. భక్తులు వేకువ జాము నుంచి పుణ్యస్నానాలు ఆచరించి శైవ క్షేత్రాలకు వెళ్లి శివునికి పూజలు నిర్వహిస్తున్నారు. కోటవురట్ల శివాలయం వద్ద భక్తులు క్యూలో నిలబడి పరమేశ్వరుడిని దర్శించుకుని పూజలు నిర్వహిస్తున్నారు. అధికసంఖ్యలో భక్తులు శివుణ్ణి దర్శించుకున్నారు.

## చింతలపూడి కలసిన వైకాపా నేత వీసం



నక్కపల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజవర్గం ఎన్నికల పరిశీలకులు, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్యను రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్, విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు వీసం రామకృష్ణ మర్యాదపూర్వకంగా విశాఖలోని కలిశారు. ఆ సమయంలో పాయకరావుపేట నియోజకవర్గానికి సంబంధించిన పలు విషయాలను మాట్లాడారు. ఆయనతోపాటు వైకాపా నాయకులు పొడగట్ల పాపారావు, మనబాల తాతారావులు కలిసిన వారిలో ఉన్నారు.

## శివరాత్రి సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం



జి.మాడుగుల, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

శివరాత్రి సందర్భంగా జి.మాడుగుల బి.కాయ్, 198 బిఎన్ సిఆర్‌పీఎఫ్ అండ్ ఏపిఎస్పీ అండ్ పోలీస్ సిబ్బంది సహకారంతో ఏఓపి ఔట్ పోస్ట్ యందు మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. గత రెండు సంవత్సరాలు నుండి మహాఅన్నదాన కార్య క్రమం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీఎఫ్ 198బిఎన్ డిఎస్పీ కెసి రాజా, ఐఎన్ఎస్పీ ఝాన్సీరావమ్, సీఆర్పీఎఫ్ ఏపిఎస్పీ సివిల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జల్లిపల్లి సుభద్ర,మూర్తి దంపతులకు ఆత్మీయ సన్మానం





ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

జిల్లా పరిషత్తు చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, మూర్తి దంపతులను దేగలపుట్టు గ్రామస్తులు శనివారం ఆత్మీయంగా సన్మానం చేశారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీశ్రీశ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో ఈ సన్మానం గ్రామస్తుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడింది. అనంతరం సుభద్ర మాట్లాడుతూ తాను మీ బిడ్డనని, మీ కుటుంబ సభ్యుల్లో ఒకరినని మీకు ఏ సమస్య వచ్చినా తీర్చేందుకు నిరంతరం అందుబాటులో ఉంటానని చెప్పారు. మా ఇద్దరి దంపతులను అత్యంత ఆప్యాయంగా పిలిచి సన్మానించినందుకు గాను గ్రామస్తులకు, దేగలపుట్టు నీలకంఠేశ్వర స్వామి ఆలయ కమిటీ బృందానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. మీ అతిథి మర్యాదలను తాను ఎప్పుడూ మరువబోనని సుభద్ర పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరిసెల సీతమ్మ దంపతులు, వైస్ ఎంపీపీ భాగ్యవతి దంపతులు, ముంచంగి పుట్టు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాంగి మల్లికార్జున్, జర్రెల సర్పంచ్ భాగ్యవతి దంపతులు, సుజన కోట ఎంపీటీసీ దామోదరం దంపతులు, వైసిపి నాయకులు రాంప్రసాద్, త్రినాథ్, నాగేష్, సుందర్‌రావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**పెద్దగూడలో ప్రత్యేక పూజలు..**

ముంచంగిపుట్టు మండలం పెదగూడలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, డా.తమర్బ నర్సింగరావు దంపతులు స్వయం నిర్మిత శివాలయంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర మూర్తి దంపతులు ప్రత్యేక ఆహ్వానం మేరకు హాజరై పూజలు నిర్వహించారు. భాగ్యలక్ష్మి నర్సింగరావు దంపతుల ఆహ్వానం మేరకు ఆ శివాలయంలోని నీలకంఠేస్తున్న దర్శించుకుని పూజలు నిర్వహించారు.

## మహాశివరాత్రి పర్వదినం నేపథ్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన వై.వి.సుబ్బారెడ్డి

విశాఖపట్నం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

మహాశివరాత్రి పర్వదినం సందర్బంగా టీటీడీ చైర్మన్, మూడు జిల్లాల ఇంచార్జి వై.వి.సుబ్బారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ద్వారకనగర్ శంకరమఠంలో విచ్చేసివున్న కాంచి కామకోటి పీఠాధిపతులు శ్రీ జగద్గురు శంకరాచార్య శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి మహాస్వామి వారి ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శంకరమఠం ఆలయం వద్ద యాగశాలలో జరుగుతున్న పూజ కార్యక్రమాల్లో విశాఖ, అనకాపల్లి, విజయనగరం జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ టిటిడి చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సీతంరాజు సుధాకర్, జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు, ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొన్న విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఈ సంజీవినితో డిజిటల్ ఆరోగ్య సేవలు బలోపేతం

7వపేజీ తరువాయి

అవుతోందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన ఈ సంజీవిని యాప్ ద్వారా ప్రజలు తమ ఇంటివద్ద నుంచే వైద్యులు సలహాలు పొందవచ్చని అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ శాసనసభ్యులు క్షత్రియ కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ పాతపాటి సర్రాజు మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు విజయసాయిరెడ్డి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## వడ్డాది గ్రోయిన్ నిర్మాణ పనులను పరిశీలించిన ఆడారి ఆనంద్‌కుమార్

7వపేజీ తరువాయి

సూచనలు తెలిపి పని వేగవంతం చేయవలసిందిగా ఆదేశించారు. ఈకార్యక్రమంలో రావకమతం, బుచ్చయ్యపేట మండలాల నందు గల నాయకులు, పాల సంఘాల అధ్యక్షులు రైతులు, కార్యకర్_లు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మాజీ మంత్రి టి.సుబ్బరామిరెడ్డి ఆధ్వర్యంలో మహాశివరాత్రి ఉత్సవాలు

7వపేజీ తరువాయి

శివలింగాలకు మహాకుంభాభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం శ్రీ స్వామి వారికి ఏకాంతసేవ కళ్యాణం జరిగింది. అనంతరం హోమం పూర్ణాహుతి జరిగింది. సాయంత్రం నుండి ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరుగుతాయి. భక్తులకు పసుపు తాళ్ళు, రుద్రాక్షలు పంపిణీ చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

## బ్రమ్మాకుమారీస్ శ్రీహరిపురం ఆధ్వర్యంలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

7వపేజీ తరువాయి

చెప్పడం జరిగింది. అదేవిధంగా ఏదైన కష్టం ఉంటేనేననున్నానని భరోసా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైయస్సార్‌టియుసి జిల్లా స్టాండింగ్ కమిటీ సభ్యులు పీవీ సురేష్ కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు బోగవెల్లి నాగభూషణం 61వ వార్డు ఇంచార్జి దాడి సత్యనారాయణ, 90వ వార్డు నాయకులు నమ్మి శ్రీను, సీనియర్ నాయకులు గుల్లల బాబురావు, పొట్టి మూర్తి, రాయపరెడ్డి అనిల్, సంతోష్ నూకరెడ్డి, హనుమంతరావు, సచివాలయ కన్వీనర్లు గృహప్రతులు పార్టీ కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొనడం జరిగింది.

## మైనర్ బాలికపై లైంగిక దాడి

7వపేజ తరువాయి

సహకారంతో పోలీసులకు సమాచారం అందజేశారు. దీంతో న్యూ పోర్టు పోలీసులు కేసు నమోదు చేశారు. తదుపరి ఈ కేసును దిశా పోలీసులకు అప్పగించారు. దర్యాప్తు అనంతరం దిశా పోలీసులు నేరస్తుడు సంతోష్‌ను అరెస్ట్ చేశారు. బాలికపై దౌర్జన్యానికి పాల్పడిన కామాంధుడు సంతోష్‌ను కోర్టులో హాజరుపరిచారు. ఈమేరకు న్యాయమూర్తి సంతోష్‌కు 14 రోజుల రిమాండ్‌ను విధించారు. కేసును త్వరితగతిన దర్యాప్తు చేసి నిందితుడ్ని అరెస్ట్ చేసి కటకటాల వెనక్కు నెట్టిన దిశా పోలీసులకు ప్రశంసలు వెల్లువెత్తాయి.

## మహాశివరాత్రికి భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు



7వపేజీ తరువాయి

మేళ తాళాలతో అమ్మవారిని ఊరేగింపు నిర్వహించారు. శనివారం అమ్మవారి క్షీరాభిషేకం, కుంకుమ పూజలు, దర్శనములు, అనంతరం రాధాప్రసాద్‌చే దేవి భాగవతం, ప్రవచనం, అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మహాశివరాత్రిని పురస్కరించుకుని శ్రీఅమ్మవారి దేవస్థానం వద్ద విద్యుత్ దీపాలంకరణ మిరుమిట్లుగొలిపే విధంగా అత్యంత వైభవంగా అలంకరించారు. మహాశివరాత్రి సందర్భంగా సాయంత్రం శ్రీనీలమ్మ అమ్మవారి పరస మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవంలో అమ్మవారి దేవస్థానం ఆలయ మాజీ చైర్మన్, 33వ వార్డు టిడిపి అధ్యక్షుడు బంటుపల్లి సూర్యనారాయణ, చైర్మన్ శ్రీనివాసరెడ్డి, టిడిపి కార్యకర్తలు, మహిళా అధ్యక్షురాలు మదుపాలధనలక్ష్మి,బంటుపల్లి సూర్యనా రాయణ బృందం పాల్గొన్నారు. ఈ ఉత్సవంలో అనేక సాంస్కృతిక నృత్యాలతోను, తప్పిటగుళ్ళతో, గరిడిసే, పులివేషాలతో ఏర్పాటు చేశారు. ఈ పరస మహోత్సవంలో భక్తులు వందలాదిగా పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాల్సిందిగా కోరారు. భక్తులు ఉపవాసాలతో ఉన్నకారణంగా వారికి కాలక్షేపం కోసం పలు కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. మార్చి 5వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 12 గంటల నుండి శ్రీ నీలమ్మ అమ్మవారి దేవస్థానంవద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బొర్రా విజలక్ష్మిశ్రీనివాసరెడ్డి, ధర్మకర్తలు సిహెచ్.శ్రీనివాసరెడ్డి, కె.లోఈశ్మకాంతం,కన్నూరు గంగ, భీమరశెట్టిచంద్రకళ, కార్యనిర్వహణాధికారి ఎ.దేవుళ్ళు, ప్రధాన అర్చకులు శంభరజోగారావుశర్మ తదితరులు పాల్గొన్నారు.



### దొండపర్తి శివాలయంలో ...

మహాశివరాత్రిని పురస్కరించుకుని దొండపర్తి శివాలయంలో భక్తులు పూజలు నిర్వహించి ఉపవాసాలను ప్రారంభించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాన్ని అలంకరించారు. ఆలయంలోని ఉత్సవ విగ్రహాలకు సుందరంగా అలంకరించారు. దీంతోపాటు ఆలయం వెలుపల భక్తిప్రపత్తులతో ఆలయాన్ని పరిశుభ్రంగా ఉంచి భక్తులకు ప్రసాద వితరణ నిర్వహించారు. భక్తులు ఉపవాసాల కారణంగా ఆర్కెస్ట్రాలు,నృత్యాలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

జగదాంబ జంక్షన్ దసపల్లా హోటల్ సమీపంలో గల శివాలయంలో...

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులు జగదాంబ జంక్షన్‌లో గల దసపల్లా హోటల్ పక్కన గల శివాలయంకు చేరుకుని అత్యంత భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించారు. మహాశివరాత్రిని పురస్కరించుకుని ఆలయ ఇఒ ప్రత్యేక కార్య క్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు భక్తి సంగీత కార్యక్రమాలను నిర్వహించారు.

### బీచ్‌రోడ్డులో శివాలయంలో...

శివరాత్రిని పురస్కరించుకుని బీచ్‌రోడ్డులో గల శివాలయం వద్ద భక్తులు ఉదయం నుంచే బారులు తీరారు. తలకి స్నానాలు చేసుకుని శివాలయం వద్ద పూజలు చేసేందుకు కొబ్బరికాయలు, పూజా సామగ్రితో ఎండలో క్యూలైన్లలో నిల్చుని శివాలయంలో కుటుంబ సభ్యులతో పూజలు నిర్వహించారు.

### మద్దిలపాలెం శివాలయంలో...

మద్దిలపాలెం శివాలయంలో మహాశివరాత్రిని పురస్కరించుకుని ఆలయ నిర్వాహకులు అత్యంత వైభవంగా పలు ఏర్పాట్లను చేసారు. శివాలయానికి భక్తుల తాకిడి వేకువ జామునుంచే ఎక్కువగా ఉంది. అంతేకాకుండా పరిసర ప్రాంతాల నుండి శివాలయానికి విచ్చేసి పూజలు నిర్వహించుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది కల్గకుండా ఆలయ కమిటి సభ్యులు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసారు. అన్ని ప్రాంతాల్లోని శివాలయాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండటానికి పోలీసు బందోబస్తులు నిర్వహించారు.



## విశాఖపట్నం-కోరాపుట్ సెక్షన్‌ను తనిఖీ చేసిన రైల్వే డిఆర్ఎం

విశాఖపట్నం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



విశాఖపట్నం, కోరాపుట్ సెక్షన్‌ను శనివారం డివిజినల్ రైల్వే మేనేజర్ వాల్తేర్ అనూప్ సత్పతి తనిఖీ చేశారు. స్టేషన్లలో ఏర్పాటు చేసిన వివిధ సౌకర్యాలు, ఆ విభాగంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. క్యాటరింగ్ యూనిట్లు, వెయిటింగ్ హాళ్లు, ఇతర సౌకర్యాలను ఆయన పరిశీలించారు. శివలింగపురం, అరకు, సుక్కు, కోరాపుట్ స్టేషన్లలోని రైల్వే కార్యాలయాలు, స్టేషన్లలోని ముఖ్యమైన స్టేషన్లలో భద్రతా అంశాలను కూడా డిఆర్ఎం పరిశీలించారు. రైలు పట్టాలు తప్పడానికి గల కారణాలు అధ్యయనం చేసేందుకు అధికారులతో కలసి సుక్కు-కోరాపుట్టు మధ్య పట్టాలు తప్పిన సిట్‌ను ఆయన పరిశీలించారు. ప్రస్తుతం జరుగుతున్న ప్లాట్‌ఫారంల పనులు, స్టేషన్ అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. తన తనిఖీ సమయంలో, డిఆర్ఎం వెయిటింగ్ హాలన్స్, ప్లాట్‌ఫారంల వద్ద ప్రయాణీకులతో సంభాషించారు. సౌకర్యాలపై వారి అభిప్రాయాన్ని తీసుకున్నారు. సర్వీస్ ప్రొవైడర్లు, వివిధ సంఘాల ప్రతినిధులు, మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడారు. ఆయన వారి సలహాలు, సూచనలు, ఫిర్యాదులను సావధానంగా విని, సాధ్యమైనంత వరకు సమస్యలను పరిశీలిస్తామని లేదా సంబంధిత అధికారులకు తెలియజేస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట ఎడిఆర్ఎం (ఇన్‌ఫ్రా) సుధీర్‌కుమార్ గుప్తా, సీనియర్ డివిజినల్ ఇంజనీర్ (కో-ఆర్డినేషన్), పికె మహారాణా, సీనియర్ డివిజినల్ ఆపరేషన్స్ మేనేజర్ జి.సునీల్ కుమార్, సీనియర్ డివిజినల్ సేఫ్టీ ఆఫీసర్ ప్రవీణ్ భాటి, సీనియర్ డివిజినల్ మెకానికల్ ఇంజనీర్ ఎస్.కె.పాత్ర తదితరులు ఉన్నారు. తనిఖీ సందర్భంగా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అద్భుతంగా వంజంగి మేఘాల కొండలు అందాలు

### తన్మయం చెందుతున్న పర్యాటకులు

### వంజంగి హిల్స్..కొత్తపల్లి జలపాతం పర్యాటక ప్రదేశాలకు పోటెత్తిన వేలాది మంది పర్యాటకులు:

### పర్యాటకులతో కిటకిటలాడుతున్న వంజంగి మేఘాల కొండలు



పాడేరు, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా మన్యం ప్రకృతి అందాలకు పుట్టినిల్లు..ఎక్కడ చూసినా ప్రకృతి ప్రసాధించిన సహజ అందాలు పచ్చటి కొండలు..లోయలు,,జలపాతాలు.వలిశపూల అందాలు.. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ప్రకృతి సోయగాలు ఇలా అనేక అందాలతో పర్యాటకులను మంత్రముగ్ధుల్ని చేస్తూ మన్యం అందాలు పర్యాటకులను కట్టిపడేస్తున్నాయి.భారత దేశంలో రెండవ కాశ్మీర్‌గా రెండవ ఊటీగా ఖ్యాతి సంపాదించిన మన్యంలో ఉన్న అందాలు ఎంత వర్ణించినా తక్కువే.ఈ చలికాలంలో సీజన్‌లో అయితే మంచు కురుస్తూ..అలాగే వలిశపూల అందాలు పర్యాటకులను మరింత మంత్రముగ్ధుల్ని చేస్తూ ప్రకృతి అందాలు సోయగాలు కనువిందు చేస్తూ మన్యం అందాలు దర్శనం ఇస్తాయి.చలికాలంలో చింతపల్లి మండలం లమ్మసింగి అందాలతో పాటు ఈ ప్రాంతం జీరో డిగ్రీ ఉష్ణోగ్రత నమోదు అవుతూ పర్యాటకులను వింత అనుభూతిని కలిగిస్తూ ఉండటంతో లమ్మసింగి అందాలను తిలకించడానికి రాష్ట్ర నలుమూలల నుంచి పర్యాటకులు వస్తూ వింత అనుభూతిని పొందుతారు.లంబసింగి సమీపంలో పాలసముద్రంలా కొండల మధ్య నుంచి మేఘాలు వెళుతూ కనువిందు చేస్తూ ఉంటాయి.దీంతో లమ్మసింగి ప్రాంతానికి పర్యాటక ప్రదేశంలో ఒకటిగా గుర్తింపు వచ్చింది.అక్కడ పర్యాటకులకుఉండటానికి కాటేజీలు సైతం ప్రభుత్వం ఏర్పాటు చేసింది.ఉదయం పూట మాత్రమే చలికాలంలో దర్శనం ఇచ్చే పాలసముద్రంలా ఎంతగానో పర్యాటకులను అలరిస్తూ ఉంది.ఇదిలా ఉండగా పాడేరు మండలం వంజంగి గ్రామ శివారు పోతురాజు కొండ కళ్లాలబైలు ప్రదేశంలో పాలసముంద్రంలా దర్శనం ఇస్తూ పర్యాటకులను ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తూ ఉంది.వేకూవజామున మంచు మేఘాల అందాలతో పాటు కిండలు మద్య నుంచి మంచు మేఘాల నుంచి ఉదయించే సూర్యడు కిరణాలు ఉదయించే సమయంలో ఆకాశంలో రంగుల వెదజల్లుతూ ఎంతో ఆకర్షణీయంగా దర్శినం ఇస్తూఉంది.దీంతో వంజంగి మేఘాల కొండను సందర్శించడానికి ఆంధ్రా-తెలంగాణ రాష్ట్రాల నుంచే కాకుండా దేశంలోఉన్న వివిద ప్రాంతాల నుంచి పర్యాటకులు వేలాదిగా రావడంతో శని,ఆదివారాల్లో వంజంగి మేఘాల కొండ ప్రాంత మంతా పార్యటకులతో కిక్కిరిసిపోతుంది.ఎంతో అందంగా ఆకర్షణీయంగా కశ్మీర్ కొండల్లో కనిపించే మంచు దృశ్యాలుగా మాదిరిగా మేఘాలు పాల సముద్రంలా వెళుతూ ఎంతో ఆకర్షణీయంగా దర్శనం ఇస్తూ అందర్ని ఆకట్టుకుంటున్నాయి.లమ్మసింగి అందాలకు తలదన్నెలా కళ్లాలబైలు వద్ద దీవుల్లా కొండలు కనిపిస్తూ యద్యలో పాలసముద్రం మాదిరిగా వెండి మబ్బులు జారువారేలా వెళుతూ కనిపింస్తున్న అందాల దృశ్యాలు చూస్తున్న పర్యాటకులకు వింత అనుభూతితో పాటు ఇంత ప్రకృతి అందాలు తిలకించడం తో జన్మ దన్మమయిందని పర్యాటకులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ వంజంగి కొండలు అందాలను తనివితీరా చూస్తూ ఎంజాయ్ చేస్తున్నారు.పాలసముద్రంలా కనిపిస్తున్న ఈ ప్రకృతి అందాలను తిలకరించడానికి యువత ఈ కళ్లాలబైలు కొండ ప్రదేశానికి పర్యాటకులు బారులు తీరుతున్నారు.పర్యాటకులు రాష్ట్రంలో ఉన్న పలు ప్రాంతాల నుంచి తరలివస్తున్నారు.ఎంతో అహ్లాధకరంగా ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తున్న పాలసముద్రం దృశ్యాలు చూపరులకు వింత అనుభూతిని కలిగిస్తున్నాయి.మేఘాలు..నీలిరంగు ఆకాశం రెండూ కలస్తే కనిపించే అందాలు తిలకిస్తే రెండు కళ్లు చాలదు.అంతేకాకుండా ఒక్కొక్క సారి మంచు మేఘాలతో ఆకాశం భూము కలిసిపోయేలా దర్శనం ఇస్తూ ఉంటూ వంజంగి మేఘాల కొండ ఎంతగానో పర్యాటకులను అలరిస్తూ ఉంది.దీవిలో మద్యమద్యలో కనిపించేలా కొండల అందాలు వింత అనపుభూతిని ఇస్తుంది.రానున్న రోజులన్నీ చలి కాలం రోజూ మంచు కురిసే కాలం కాబట్టీ ఈ పాలసముద్రాన్ని తిలకించడానికి పర్యాటకులు సంఖ్యలో రాను రానూ పెరగనుంది. వంజంగి మేఘాల కొండల అందాలు పాలసముంద్రంలా కనిపించే మంచు దృశ్యాలను తిలకించి ఎంజాయ్ చేయడానికి పర్యాటకులు సుదూర ప్రాంతాల నుంచి వస్తూ వెళుతున్నారు.అయితే ఇక్కడ పర్యాటకులు అనుకూలంగా ఉండేలా రహదారి సదుపాయాలు మౌలిక వసతులు ప్రభుత్వం కల్పిస్తే ఈ ప్రాంతం పర్యాటకంగా ఎంతో అభివృద్ది చెందటమే కాకుండా స్థానిక గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు రానున్నాయి. గత ఏడాది తెల్లవారు జామునుంచే రాష్ట్రంలో నలుమూలల నుండి వంజంగి కొండలు,మేఘాల అందాలను తిలకించి ఎంజాయ్ చేయడానికి వేలాది మంది పర్యాటకులు వచ్చివెళ్లినట్టు ఈ ప్రాంతీయులు తెలియజేస్తున్నారు.వంజంగి కొండలు ,పాలసముంద్రంలా కనిపించే మంచు ,మేఘాల దృశ్యాలను సెల్ కెమెరాల్లో బంధీస్తున్న ఎంజాయ్ చేస్తున్నారు.పర్యాటకులు ఈ ప్రాంతానికి కారుల్లో,టూరిస్టు బస్సుల్లో,ద్విచక్రవాహనాల్లో పర్యాటకులు రావడంతో వంజంగి రహదారి అంతా పర్యాటకుల వాహనాలతో రద్దీగా మారింది.అయితే పర్యాటక శాఖ లేదా పాడేరు ఐటిడిఎ అధికారులు ఈ ప్రాంతానికి వచ్చె పర్యాటకులకు సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉంది. కాటేజీలు నిర్మాణాలు చేపడితే అల్లూరి జిల్లాలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా వంజంగి కొండల అందాలు ఖ్యాతి చెంది ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి లో దూసుకుపోనుందని పర్యాటకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వంజంగి మేఘాల కొండలు తిలకించడానికి వచ్చిన పర్యాటకులు పాడేరు పట్టణానికి టిఫిన్లు,భోజనాలకు రావడంతో కాంపెక్ల రోడ్డు అంతా హోటళ్లు వద్ద రోడ్డు అంతా పర్యాటకులతో కిటకిటలాడుతూ ఉంది.

### కొత్తపల్లి జలపాతం వద్ద పోటెత్తిన పర్యాటకులు:-

జి.మాడుగుల మండలం కొత్తపల్లి జలపాతాన్ని ఆదివారం వేలాది మంది పర్యాటకులు సందర్శించడంతో జలపాతం ప్రదేశంఅంతా పర్యాటకులతో కిక్కిరిసిపోయింది.జలపాతం అందాలను తిలకిస్తూ పర్యాటకులు తన్మయం చెందుతూ ఎంజాయ్ చేసారు.ఈ ఒక్క రోజే రెండువేల మందికి పైగా పర్యాటకులు సందర్శించినట్టు నిర్వాహకులు పేర్కొంటున్నారు.కొత్తపల్లి జలపాతం వద్ద ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఉండేలా కట్టుదిట్టమైన భారీ భద్రతా ఏర్పాట్లను చేసినట్టు నిర్వాహకులు మేనేజర్ బి.నవీన్,సూపర్‌వైజర్ వి.అభి,రాజు,మొత్తం 21 మంది సిబ్బంది జాగ్రత్తలు తీసుకున్నారు.



## అనకాపల్లి డీఎస్పీపై వేటు

### డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశం -అనకాపల్లి ఇన్‌చార్జ్ డీఎస్పీగా మల్ల మహేష్

(విశాఖ క్రైమ్/అనకాపల్లి - ప్రభాతవార్త)

గంజాయి కేసులో సీజ్ చేసిన కారును సొంతానికి వినియోగించిన అనకాపల్లి డిఎస్పీ బి.సునీల్ కుమార్ పై వేటు పడింది. ఆయన్ని డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాల్సిందిగా ఉన్నతాధికారులు ఆదేశించారు. అనకాపల్లి ఇన్‌చార్జ్ డీఎస్పీగా మల్ల మహేష్‌ను నియమించారు. అనకాపల్లి డిఎస్పీ సునీల్‌పై ఈ నెల 13,14వ తేదీల్లో ఆయన రూటే సపరేటు, విచారణపై మీనమేషాలెందుకో అనే కథనాలను ప్రభాతవార్త ప్రచురించింది. ఈ నేపథ్యంలో ప్రభాతవార్త కథనాలకు స్పందించిన ఉన్నతాధికారులు డిఎస్పీపై వేటు వేయకతప్పలేదు. గంజాయి కేసులో పట్టుబడిన ఓ నిందితుడికి చెందిన కారు సొంతానికి వాడుకోవడంతో పాటుగా కారు నెంబర్ ప్లేట్ మార్చి కుటుంబ సభ్యులతో కలిసి ఎంజాయ్ చేసేందుకు విశాఖ బీచ్‌కు వెళ్లటం విమర్శలకు దారి తీసింది. విశాఖ బీచ్‌లో మరో వాహనాన్ని డీఎస్పీ తీసుకెళ్లిన కారు ఢీకొట్టడంతో ఈ వ్యవహారం బయటపడింది. అనకాపల్లి జిల్లా కశింకోట పోలీసులు గత ఏడాది జూలై నెలలో 220 కిలోల గంజాయితో పాటు ఏపీ 31బిఎన్ 1116 నంబరుగల స్కార్పియో వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. వీటికి సంబంధించి నిందితులు పరారయ్యారు. ఈ వాహనం అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగుల మండలం సంతబయలుకు చెందిన సుల్తాన్ అజారుద్దీన్ కమల్ సింగ్ పేరున 2010వ సంవత్సరం నవంబరు నెలలో రిజిస్ట్రేషన్ అయినట్టు అప్పటి ఎస్ఐ దీనబంధు నిర్ధారించారు. వాహనాన్ని సీజ్ చేసి కశింకోట పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఉంచారు. ఈ నేపథ్యంలో గత ఏడాది నవంబరు 16న చోడవరంలో ఎస్ఐ ఆదినారాయణరెడ్డి వాహనాలను తనిఖీ చేస్తుండగా కశింకోటలో పట్టుబడిన గంజాయికి సంబంధించి నిందితుడు సుల్తాన్ అజారుద్దీన్ కమల్‌సింగ్ ఎర్ర రంగు మారుతి స్విఫ్ట్ కారులో వస్తూ పట్టుబడ్డాడు. అనంతరం అతనిని అరెస్టు చేశారు. కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిబంధనల ప్రకారం ఏదైనా కేసులో అరెస్టయిన నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న కారు, ఇతర సామగ్రిని కోర్టు ముందు ఉంచి, ఐదు రోజుల్లో కుటుంబ సభ్యులకు అప్పగించాలి. కానీ స్వాధీనం చేసుకున్న స్విఫ్ట్ కారుకు ఎటువంటి నంబరు లేకపోవడాన్ని గమనించిన అనకాపల్లి పోలీసులు గంజాయి రవాణా చేస్తూ గతంలో కశింకోటలో పట్టుబడిన అజారుద్దీన్ కమల్ సింగ్‌కు చెందిన స్కార్పియో (ఏపీ 31 బీఎన్ 1116) కారు నంబర్ ప్లేట్‌ను ఈ స్విఫ్ట్ కారుకు తగిలించి డీఎస్పీ సునీల్ కుమార్ తన సొంత అవసరాలకు వినియోగిస్తూ అడ్డంగా బుక్కైయ్యాడు. ఈ నెల 1న అనకాపల్లి డీఎస్పీ సునీల్ కుటుంబ సభ్యులతో కలిసి ఆ కారు తీసుకుని విహారానికి విశాఖపట్నం వెళ్లారు. బీచ్ రోడ్డులో డీఎస్పీ తీసుకెళ్లిన కారు మరో వాహనాన్ని ఢీకొట్టారు. అక్కడున్న పబ్లిక్ సెల్ ఫోన్లలో చిత్రీకరించి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. దీంతో ఈ వ్యవహారం రచ్చ కెక్కింది. ఈ ఘటనపై అనకాపల్లి ఎస్పీ గౌతమి విచారణ జరిపారు. డీఎస్పీ సునీల్ గంజాయితో పట్టుబడిన నిందితుడు సింగ్ కారులో ప్రయాణించినట్లు తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. నిందితుడి కారును సొంతానికి వాడుకోవడం ఒక నేరమైతే నంబరు ప్లేట్ మార్చడం మరో నేరంగా భావించి విచారణకు ఆదేశించారు. తప్పు చేసినట్లుగా ఉన్నతాధికారులకు నివేదిక ఇవ్వడంతో ఆయనపై బదిలీ వేటు వేశారు.

**మొదట నుంచి వివాదాస్పదమే..**

డీఎస్పీ సునీల్ వ్యవహారశైలి మొదటి నుంచి వివాదాస్పదంగానే ఉంది. ఎప్పటికప్పుడు వివాదంలో చిక్కుకోవడం అనకాపల్లి డిఎస్పీ సునీల్‌కి కొత్తేమీ కాదు. సివిల్ సెటిల్‌మెంట్స్, అక్రమ కేసులు బనాయిస్తానంటూ హెచ్చరింపులు, వ్యతిరేక కథనాలు రాసిన మీడియా ప్రతినిధులపై బెదిరింపులు, రాజకీయంగా పలుకుబడి ఉందని బిల్డప్‌లు, సహకరించని సిబ్బందిపై కస్సుబుస్సుల వరకు డిఎస్పీ సునీల్ వ్యవహారశైలి వివాదాస్పదంగానే నడిచింది. రాజకీయ అండదండలతో ఆయన అనకాపల్లిలో పోస్టింగ్ పొందారని ఆయన అండ ఉందని చెప్పి రాజకీయ వేధింపులకు కూడా పాల్పడేవారని ఇతర పార్టీల నేతల నుంచి కూడా ఆరోపణలు లేకపోలేదు. గంజాయి కేసుల్లో పట్టుబడిన వాహనాలను ఇలా పోలీసులు వినియోగించడం, అందుకోసం ఏకంగా నెంబర్ ప్లేట్లను మార్చడం, తీవ్రమైన నేరంగా భావిస్తున్నారు. అయితే ఉన్నతాధికారులు డిఎస్పీ సునీల్‌పై కేవలం బదిలీ వేటు వేసి సరి పెట్టారు. గంజాయి కేసులో సీజ్ చేసిన కారును సొంతానికి వాడుకోవడంపై కేసు నమోదు, సస్పెండ్ వంటివి చేయకపోవడానికి కారణం ఆయనకు ఉన్న రాజకీయ మద్దతేనన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

## దొంగ చిక్కాడు

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

విశాఖ నగరంలోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో బాయ్స్ హాస్టళ్లలో చోరీలకు పాల్పడిన దొంగను సీసీఎస్ పోలీసులు ఎట్టకేలకు కనిపెట్టి అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళ్తే విజయనగరం జిల్లా గుర్ల ప్రాంతానికి చెందిన కనకల దామోదర్ (24) విశాఖ పరిధిలోని ఎంవీపీ కాలనీ, మధురవాడ, గాజువాక, ద్వారకానగర్ తదితర ప్రాంతాల్లో బాయ్స్ హాస్టల్స్‌ను లక్షయంగా చేసుకొని దొంగతనాలకు ప్రణాళికలు రచించుకొన్నాడు. ఎవరూ లేని సమయంలో అదును చూసి సెల్‌ఫోన్లు, ల్యాప్ ట్యాప్‌లు దొంగిలించి పరారవ్వడంలో దామోదర్ సిద్ధహస్తుడు. నగరంలో జరుగుతున్న దింగతనాలపై దృష్టి పెట్టిన సీసీఎస్ పోలిసులు నిఘా వేయడంతో దామోదర్ చిక్కాడు. నిందితుడు నుంచి 22 సెల్ ఫోన్లు, మూడు ల్యాప్ ట్యాప్‌లు స్వాధీనం చేసుకుని కేసు తదుపరి దర్యాప్తును గాజువాక క్రైం పోలీసులకు అప్పగించారు.

## నగర సుందరీకరణ పనులు త్వరితగతిన పూర్తి చేయండి

### జివిఎంసి కమిషనర్ పి రాజాబాబు

విశాఖపట్నం, ఫిబ్రవరి18 ప్రభాతవార్త

నగర సుందరీకరణ పనులు వేగవంతం చేయాలని జివిఎంసి కమిషనర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్ అనంత శంకర్‌తో కలసి జోడుగుళ్లపాలెం నుండి రాడిసన్ హొటల్ వరకు పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జి-20 సదస్సుకు దేశ విదేశాల నుండి దాదాపు 200 మంది అతిథులు వస్తున్నారని వారికి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు నగర సుందరీకరణ పనులు, అటవీ శాఖకు సంబంధించిన స్థలాలలోని పనులు అటవీ శాఖ అధికారుల అనుమతితో నిర్ణీత కాలంలోపు పూర్తి చేయాలని, అవసరమైతే అదనపు పని గంటలు పనిచేసి పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా పారిశుద్ధ్యం, మొబైల్ టాయిలెట్స్, విద్యుత్ దీపాలంకరణ, పెయింటింగ్ పనులు సుందరీకరణలో భాగంగా పచ్చదనాన్ని పెంపొందించడం, మొక్కల ట్రిమ్మింగ్, ఇంజనీరింగ్ పనులు త్వరతగతిన చేపట్టాలన్నారు. నిర్దేశించిన ప్రాంతాలలో బీచ్ అభివృద్ధి పనులు సందర్శకులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయడంతో పాటు చిల్లర వ్యాపారులు ఒక క్రమ పద్ధతిలో వ్యాపారం చేసుకునే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ పర్యటనలో అదనపు కమిషనర్ వై.శ్రీనివాస రావు, సబ్ డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్ ధర్మరక్షిత్, చీఫ్ సిటీ ప్లానర్ బి సురేష్ కుమార్, డిడిహెచ్ ఎం దామోదరరావు, జోనల్ కమీషనర్ కనకమాలక్ష్మి పర్యవేక్షక ఇంజనీర్ శ్యాంసన్ రాజు, ఏఎంఓహెచ్ డాక్టర్ ఎన్ కిషోర్, డిసిపి పద్మజ, ఇపిడిసిఎల్ కార్యనిర్వాహక ఇంజనీర్ డి శ్రీనివాసరావు, జివిఎంసి కార్య నిర్వాహక ఇంజనీర్ మత్యరాజు, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

## స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని లక్ష సంతకాల సేకరణ

అగనంపూడి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

డిఫెన్స్ కోఆర్డినేషన్‌కమిటి ఆధ్వర్యంలో లక్ష సంతకాల కార్యక్రమం శనివారం ప్రారంభించారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని, రక్షణ, స్టీల్‌ప్లాంట్, పబ్లిక్‌రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని ప్రజలలో అవగాహన కల్పిస్తూ అదేవిధంగా గౌరవనీయులు ప్రథమ పౌరురాలు మాన్యశ్రీ రాష్ట్రపతికి సంతకాలు సేకరించిన పత్రాలను సమర్పించడంకోసం శనివారం విశాఖపట్నంలో అన్ని శివక్షేత్రాలు, ప్రధాన కూడళ్ళలో డిఫెన్స్ కో ఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో రక్షణ రంగ కార్మికులు సంతకాల సేకరణ చేపట్టారని జిల్లాటిఎన్‌టియుసి అధికార ప్రతినిధి, ఎన్‌సిఇ యూనియన్‌జాయింట్‌సెక్రెటరీ కొర్రాయి నాగార్జునరావు తెలిపారు. దీనిలో భాగంగా మన ప్రాంతం అగనంపూడిలో శివాలయం దగ్గర ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. జీవితం చివరి దశలో బ్రతకునకు భద్రత కల్పించే ఉద్దేశ్యంతో ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పెన్షన్‌విధానాన్ని బ్రిటిష్‌కాలం నుండి అమలు జరుగుతుందని, పెన్షన్‌ఉద్యోగి జన్మహక్కని సుప్రీంకోర్టు చెప్పిందని, అటువంటి పెన్షన్ బిజెపి, కాంగ్రెస్ పార్టీలురెండు కుమ్మక్కై రద్దు చేసాయని ఆరోపించారు.2004 జనవరి 1వ తేదీ తర్వాత ఉద్యోగంలో చేరిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ స్థానంలో పెన్షన్ గ్యారెంటీ లేని కొత్త పెన్షన్ విధానం తీసుకుని వచ్చారు. ఐదు సంవత్సరాలు పదవుల్లో ఉన్న ఎంపి, ఎమ్మెల్యే, పాత పెన్షన్ విధానం అనుభవిస్తుంటే, 40 సంవత్సరాలు ఈ దేశం, రాష్ట్రంకోసంపనిచేసే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ తీసివేశారన్నారు. కార్మికులకు వారి కుటుంబ సభ్యులకుపదవీ విరమణ తర్వాత భద్రత కల్పించే పాత పెన్షన్ విధానాన్ని అమలు జరపాలని విజ్ఞప్తిచేస్తున్నాం. ప్రభుత్వ రంగ పరిశ్రమలు బహుళార్థక సాధక ప్రాజెక్టులను ఆధునిక దేవాలయాలని భారత ప్రథమ ప్రధాని నెహ్రూ చెప్పారన్నారు. ప్రజాధనంతో వాటిని నిర్మించారు.దేశ ఆర్థిక పారిశ్రామిక అభివృద్ధికి పునాదులు వేశారు. కోట్లమందికి ఉద్యోగాలు కలి ్పంచారు. రిజర్వేషన్లు అమలు జరపడం ద్వారా బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధికి దోహదపడ్డారు.న 1990 తర్వాత అధికారంలోకి వచ్చి కాంగ్రెస్,బిజెపి ప్రభుత్వాలు ప్రపంచబ్యాంకు అడుగుజాడలలోకారొ ్పరేటీకరన, ప్రైవేటీకరణ విధానాలను నెత్తిన పెట్టుకుని ప్రజాధనంతో నిర్మించిన ప్రభుత్వ రంగ సంస్థలను చౌకగా విదేశీ, స్వదేశీ బహుళ జాతి కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారు. అందులో భాగంగానే 32 మంది తెలుగు బిడ్డల బలిదానంతో నిర్మించబడ్డ విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను అమ్మడానికి సిద్దపడ్డారని ఆవేదనను వ్యక్తం చేసారు. దీనిని అందరూ వ్యతిరేకించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిఫెన్స్‌కో ఆర్డినేషన్‌కమిటి చైర్మన్ రెడ్డి వెంకట్రావు, జిల్లా టిఎన్‌టియుసి అధికార ప్రతినిధి , ఎన్సీఈ యూనియన్ జాయింట్ సెక్రటరీ కొర్రాయి నాగార్జునరావు ఆధ్వర్యంలో నిర్వహించిన సంతకాల సేకరణ కార్యక్రమంలో డిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి చిట్టిరాజు, రక్షణ రంగ కార్మికులు గవర వెంకటేశ్వరరావు, గెద్దాడ రమేష్, కాశీం,కరణం జగన్,దాసరి సింహాద్రినాయుడు, నర్సింగ్‌రావు, వేదురి సోమునాయుడు, పి.వెంకటరమణ, ఉమామహేశ్వరరావు, స్టీల్‌ప్లాంట్ కార్మికులు కరణం సత్యారావు, దానబాల అప్పలకొండ, ఎల్‌వి.రమణ,చిత్తా అబ్బాయి, కరణం అప్పారావు, ప్రజా సంఘాలు రామశివ, మోహిత్,శ్రీను, హేమంత్, మామిడి బొర్రయ్యానాయుడు,వందల సంఖ్యలో గ్రామ పురజనులు ఈ కార్యక్రమంలో పాల్గొని సంతకాలు చేసి మద్దతును తెలిపారు.

## వ్యవసాయ రంగంలో కొత్త ఆలోచనల కోసం టఫె మాస్సే డైనాస్టార్ పోటీ

విశాఖపట్నం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

వ్యవసాయరంగంలో కొత్త ఆలోచనలను స్ఫూర్తివంతమైన పారిశ్రామిక తత్వాన్ని గుర్తించేందుకు మాస్సే డైనాస్టార్-2023పోటీనేఇ ప్రారంభించనట్టు ట్రాక్టర్స్ అండ్ ఫార్మ్ ఎక్విప్మెంట్ లిమిటెడ్ ఒక ప్రకటనలో తెలిపింది. మాసెస ఫెర్మ్యూసన్ డైనా ట్రాక్ ట్రాక్టర్తో విభిన్నంగా మీరు ఏమి చేయగలరు అనే ప్రశ్నకు సమాధానం చెప్పడంతో పాటు పోటీదారులు వ్యవసాయం కోసం వినూత్న పరిస్కారాలు మెళుకువలు వ్యవసాయం కోసం వినూత్న మెళుకువలు డైనాట్రాక్ వినియోగం సమాజాన్ని విస్తృత స్థాయిలో రూపాంతరీకరించడం వంటి అంశాలపై తమ ప్రత్యేకమైన వినూత్నమైన ఆలోచనలను పది నిమిషాలకు మించకుండా పంపాలని సూచింది. పజ్యూరీ ప్యానెల్ 20మంది పోటీదారులను ఎంపికచేస్తారని పేర్కొంది విజేతకు రూ.75 లక్ష విలువైన మాస్సే డైనాట్రాక్ ట్రాక్టర్సు అందజేస్తామని ప్రకటించింది. ఇద్దరు రన్నరప్‌కు 8గ్రాముల బంగారు నాణాలు, టాప్-20లో ఉన్నవారికిరూ. 5వేల రూపాయలు విలువ చేసే గిఫ్టులు ఇస్తామని తెలిపింది.

## టీడీపీ అధినేత పర్యటనను అడ్డుకోవడం అనైతికం

### – విజయనగరం మాజీ ఎమ్మెల్యే మీసాల గీత



**విజయనగరం, ఫిబ్రవరి 18 (ప్రభాత వార్త) :**
రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు పర్యటనకు అడ్డంకులు కల్పించడం అనైతికమని విజయనగరం మాజీ ఎమ్మెల్యే మీసాల గీత అన్నారు. ప్రజల గొంతుకై వస్తున్న చంద్రబాబుకి ప్రజల్లో వస్తున్న స్పందన చూసి అడ్డంకులు సృష్టిస్తున్నారన్నారు. అనపర్తిలో పోలీసులే రోడ్డుకు అడ్డంగా కూర్చోవడం చూస్తుంటే వైకాపా ప్రభుత్వం రాజ్యాంగ వ్యవస్థలను ఎంతలా నాశనం చేస్తోందో అర్థమవుతుందని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వానికి ప్రజాస్వామ్యం, వాక్ స్వాతంత్ర్యం, భావ ప్రకటన వంటి మాటలకు అర్థం తెలియదని దుయ్యబట్టారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఓటు రూపంలో బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.

## శివాలయంలో పూజలు నిర్వహించిన ఎమ్మెల్సీ



**శృంగవరపుకోట, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :**
మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని శనివారం మండలంలోని రాజీపేట గ్రామంలోని శివాలయంలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, సతీమణి ఎస్ కోట వైస్ ఎంపీపీ సుధారాజులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సోమేశ్వరరావు, క్రిష్ణమహంతిపురం సహకార బ్యాంకు చైర్మన్ ఐ.రామరాజు, సర్పంచ్ లు సుంకరి ఈశ్వరరావు, యాళ్ళ రమణ ,మాజీ ఎంపీపీ ఒంటిఅప్పారావు,మాజీ ఎంపీటీసీ దొడ్డ నారాయణరావు,ఎంపీటీసీ బోదల దేముడు, వైసీపీ నాయకులు చల్లారాము,సుంకరి బుల్లి,ఇందుకూరి తాతబాబురాజు,సుంకరి సన్యాసిరావు,ఆల్తి బుచ్చిబాబు,సారికి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years
ఆదివారం, 19 ఫిబ్రవరి 2023

## శివనామస్మరణతో మారు మోగిన శివాలయాలు



**శృంగవరపుకోట, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :**
మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని శనివారం నాడు మండలంలో ఉన్న శివాలయాలు శివనామస్మరణతో మారుమోగిపోయాయి. ముఖ్యంగా పుణ్యగిరి శ్రీ ఉమా కోటిలింగేశ్వరస్వామి, ధర్మవరం శ్రీ సన్యాశేశ్వరస్వామి ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. తెల్లవారు జామున మూడుగంటల ప్రాంతం నుంచే అత్యధిక సంఖ్యలో ఆయా ఆలయాలకు భక్తులు పోటెత్తారు. ఈసందర్భంగా స్వామి వారికి, ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయికళ్యాణ చక్రవర్తి పుణ్యగిరిలో శ్రీ ఉమాకోటిలింగేశ్వర స్వామి, సన్యాశేస్వరస్వామి ఆలయాలకు చేరుకుని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈమేరకు ముందుగా ఆయా ఆలయాల అధికారులు, వేదపండితులు ప్రధాన న్యాయమూర్తికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే ఎస్.కోట దారగంగమ్మ ఆలయంలో ఆయన అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఇక మండల పరిధిలో రాజీపేట శంభలనగరి(నాన్న గారి ఆశ్రమం), తాటిపూడి, కొత్తూరు, గోపాలపల్లి, వెంకటరమణపేట ప్రాంతాల్లో ఉన్న శివాలయాల్లో కూడా తెల్లవారు జామున నుంచే భక్తులు పోటెత్తారు. స్వామి వారికి ఘనంగా పూజలు నిర్వహించారు. భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయాలు వద్ద ఆలయ అధికారులు పక్కాగా ఏర్పాట్లు చేశారు. అలాగే ఆలయాలు వద్ద ఎటువంటి అవాంతరాలు లేకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ కోట సీఐ సింహాద్రి నాయుడు ఆధ్వర్యంలో ఎస్ ఐ తారకేశ్వరరావు పర్యవేక్షణలో గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. మొత్తం మీద మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండలంలో నున్న అన్ని శివాలయాలు శివనామస్మరణతో మారు మ్రోగిపోయాయి. ఈకార్యక్రమంలో ఎస్.కోట జూనియర్ సివిల్ జడ్జి సబ్బవరపు వాణి, ఆలయాల అధికారులు నాగేంద్ర, శీనివాస్,ఎస్ఐ లోవరాజు, కోర్టు సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## రామతీర్థంలో ఘనంగా శివరాత్రి జాతర

### – వేలాది మంది భక్తులు హాజరు – భక్తులతో కిటకిటలాడిన దేవస్థానం పరిసరాలు









**నెల్లిమర్ల, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి వారి దేవస్థానం వద్ద శివరాత్రి జాతర శనివారం ఘనంగా జరిగింది. రామతీర్థం రామస్వామి వారి దేవస్థానంలోని సీతారామలక్ష్మణులను, ఆ ఆవరణ లోనే ఉన్న క్షేత్ర పాలకుడు ఉమా సదా శివస్వామిలను శనివారం ఉదయం నుంచి వేలాది మంది భక్తులు దర్శించుకున్నారు.దేవస్థానం వద్ద ఏర్పాటు చేసిన క్యూలైన్‌లలో శనివారం వేకువ జామునుంచే భక్తులు కిట కిటలాడారు. ప్రధానంగా దేవస్థానం పరిసరాల్లో భక్తులు శనివారం రాత్రి బస చేసి జాగరణ చేశారు.పూసపాటిరేగ, భోగాపురం, రణస్థలం మండలాలకు చెందిన మత్స్యకారులు ఒళ్లంతా నూనె పూసుకుని నృత్యం చేసే కోలాట ప్రదర్శన లు ఏర్పాటు చేసుకుని వీరంతా జాగరణ కాలక్షేపం చేశారు. ఈ జాతరకు వివిధ పల్లె గ్రామాలు, మత్స్యకార గ్రామాలకు చెందిన భకులు కుటుంబీకులు, పిల్లలతో పాటు రామతీర్థం చేరుకున్నారు.

కోనేరు వద్ద ఎలాంటి అవాంచనీయసంఘటనలు జరుగుకుండా ముందు జాగ్రత్త చర్యగా హెచ్చరిక బోర్డులు పెట్టారు. అలాగే కోనేరు లోతట్టు ప్రాంతాల వరకు భక్తులు వెళ్లకుండా బారికేడ్లు ఏర్పాటు చేశారు.అందువల్ల కోనేరు ప్రాంతం కూడా భక్తులతో కిట కిట లాడింది.భక్తులు దర్శనంతో పాటు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ జాతరకు ఇటు విజయనగరం జిల్లాతో పాటు శ్రీకాకుళం జిల్లాలకు చెందిన భక్తులు కూడా వచ్చారు. ప్రయాణికుల సౌకర్యార్థం ఆర్‌టిసి అధికారులు రెండు చోట్ల తాత్కాలిక బస్ స్టాండులను ఏర్పాటు చేశారు ఆలయానికి వెనుక భాగాన ఉన్న ఖాళీ స్థలంలో ఏర్పాటు చేసిన స్టాండుకు విజయనగరం, రాజాం ప్రాంతాలనుంచి, ప్రాథమిక పాఠశాల ఎదురుగా ఉన్న ఆవరణలో ఏర్పాటు చేసిన బస్ స్టాండుకు శ్రీకాకుళం ప్రాంతం నుంచి భక్తుల రాకపోకలు చేశారు.

దేవస్తానం వద్ద జాతర ఏర్పాట్లను ప్రత్యేక అధికారి బిహెచ్ఎస్ఎన్ కిషోర్‌కుమార్ ఆలయ కార్యనిర్వహణాదికారి డివివి ప్రసాదరావు పర్యవేక్షించారు.. జాతరలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగుకుండా గట్టి పోలీసు బందో బస్తు ఏర్పాటయింది. భోగాపురం సిఐ కెకెవి విజయానాద్ ఆధ్వర్యంలో నెల్లిమర్ల ఎస్ఐ పి.నారాయణరావు, సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు, సిబ్బంది గట్టి బందోబస్తు నిర్వహించారు.బందోబస్తు ఏర్పాట్లను విజయనగరం విజయనగరం ఎస్‌పి దీపికా ఎం.పాటిల్, డిఎస్‌పి శ్రీనివాసరావు పరిశీలించారు. కింది స్థాయి అధికారులకు పలు సలహాలు, సూచనలు అందజేశారు. భక్తులకు దేవస్థానం అధికారులతో పాటు నెల్లిమర్ల జూట్ మిల్లు యాజమాన్యం ఉచితంగా మంచి నీటి సదుపాయం కల్పించింది. అలాగే విజయనగరం, నెల్లిమర్ల ప్రాంతాలకు చెందిన కళాశాలల ఎన్ఎస్ఎస్ విద్యార్దులు, శ్రీ వారి సేవా బృందాల మహిళలు క్యూలైన్లవద్ద ప్రసాద పంపిణీ కేంద్రాల వద్ద సేవా కార్యక్రమాలు చేపట్టారు. భక్తులను తరలించే ఆటోలను సుమారు కిలో మీటర్ దూరంలో ఉన్న సీతారామునిపేట వద్ద పోలీసులు నిలువరించారు. ఫలితంగా ఆలయ పరిసరాల్లో ట్రాఫిక్ ఇబ్బందులకు తెరపడింది. జాతరకు వచ్చిన భక్తులు సీతారాములను ఉమాసదా శివస్వామి ఆలయాల సందర్శన అనంతరం భక్తులపక్కనున్న గురుభక్త కొండ (బోడికొండ)పైకి ఎక్కడంతో కొండపై మరో జాతరలా కనిపించింది.

బోడికొండపై ఉన్న స్థంభం వద్ద అఖండ జ్యోతిని ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడు శనివారం సాయంత్రం లాంఛనంగా వెలిగించారు.కాగా జాగరణ చేసే భక్తుల కోసం టిడిపి మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్ తన స్వంత సొమ్ముతో సంగీత కచేరీ ఏర్పాటు చేశారు.

**సీతారాములను దర్శించుకున్న ప్రముఖులు :**
శివరాత్రిని పురస్కరించుకుని పలువురు ప్రముఖులు సీతారాములను, ఉమాసదాశివ స్వామిని దర్శించుకున్నారు. అర్చకుల నుంచి ఆశీర్వాదం అందుకున్నారు.సీతారాములను దర్శించుకున్న వారిలో ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడు,పద్మావతి దంపతులతో పాటు డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ, ఎంపీపీ అంబల్ల సుధారాణి, శ్రీరాములునాయుడు దంపతులు ఉన్నారు. అలాగే టిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు, మంగమ్మ దంపతులుతో పాటు జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి, సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్,మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు,జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, ఎస్‌పి దీపికా ఎం.పాటిల్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వానికి గద్దె దిగే రోజులు దగ్గరపడ్డాయి

### – టీడీపీ రాష్ట్ర కార్యదర్శి చింతల రామకృష్ణ



**రామభద్రపురం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :**
మండల కేంద్రంలో శనివారం చంద్రబాబు నాయుడు సభను అడ్డుకుని కేసులు బనాయించే దుశ్చర్యకు నిరసన తెలిపుతూ దర్నా నిర్వహించారు. ఫ్ల కార్డులతో నినదించారు. ప్రజలు త్వరలో వైకాపా ప్రభుత్వానికి బుద్ధి చెబుతారు. గద్దెదింపుతారని, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి చింతల రామకృష్ణ, మండల అధ్యక్షుడు కరణం విజయబాస్కరరావు అన్నారు. నీతిమాలిన ప్రభుత్వం ఇది ప్రజలను నిలువునా ముంచుతున్న వైకాపా ప్రభుత్వానికి వినాసనం తప్పదని ఉద్ఘాటించారు. సైకో జగన్ తగ్లక్ పరిపాలనకు త్వరలో చరమగీతం పాడాలని దర్నాలో నినదించారు. రోడ్డు దిగ్బంధన చేశారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వినతి పత్రం సమర్పించారు. దర్నాలో ప్రెసిడెంట్ రవ్వా ఈశ్వరరావు, చింతల చిన్నమ్మ తల్లి,కూనిశెట్టి బాస్కరావు, మండల నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## రాజయోగము ద్వారా ప్రశాంత జీవనం



**చీపురుపల్లి ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :**
రాజయోగము ద్వారా ప్రశాంత జీవనం సాధ్యమవుతుందని బ్రహ్మకుమారిస్ చీపురుపల్లి సేవా కేంద్ర ఇన్‌ఛార్జి బి.కె. శాంతి అన్నారు. బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో శివ జయంతి సందర్భంగా చీపురుపల్లిలో శనివారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక సేవా కేంద్రం నుంచి శాంతియాత్ర, చైతన్యదేవిల ప్రదర్శన శ్రీకాకుళం రోడ్, విజయనగరం పాలకొండ ప్రధాన రహదారుల మీదగా సాగింది. శివునికి సంబంధించి పలు గీతాలకు చిన్నారుల చేసిన నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్వాత్మల తండ్రి పరంపిత పరమాత్మ భూమి మీదకు అవతరించిన దానికి గుర్తుగానే శివరాత్రి జరుపుకుంటారన్నారు. ప్రస్తుత కాలంలో మనిషిని వేధిస్తున్న మానసిక రుగ్మతలు, ఒత్తిడి, అశాంతి దూరం కావాలంటే రాజయోగం (మెడిటేషన్) చేయాలని సూచించారు. కార్యక్రమంలో చీపురుపల్లి చుట్టుపక్కల 20 గ్రామాల చెందిన బి.కె విద్యార్థులు పాల్గొన్నారు.

## శివ నామ స్మరణలతో మారుమ్రోగిన శివాలయాలు



**కురుపాం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :**
శివరాత్రి సందర్భంగా కురుపాం నియోజకవర్గలో గల శివుని దేవాలయాలు శివనామ స్మరణతో మారుమోగాయి. శనివారం తెల్లవారుజాము నుంచే భక్తులు శివాలయాలలో పూజలు నిర్వహించారు. ఉత్తరాంధ్రలో ఆరాధ్య దైవమైన గుంపు సోమేశ్వర దేవాలయంలో భక్తులు దండోపదండాలుగా వచ్చారా. నాగావళి ,జంఝావతి నదుల సంగమంమైన నది ఒడ్డున ఉన్న ఈ దేవాలయం భక్తులు పోటెత్తారు. ఈ గుడికి భక్తులు బారులుతీరి ఉన్నారు ఎంతో నమ్మకమైన ఈ గుడి దర్శనం నిమిత్తం. పార్వతీపురం మన్యం జిల్లాలో పలు మండలాల నుంచి గ్రామాల నుంచి గుంపులో గల గుడికి వచ్చే భక్తులు దర్శించుకున్నారు.

## జగన్‌కు బుద్ధి రావాలని గాంధీ బొమ్మకు వినతి



**సాలూరు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :**
సీఎం జగన్మోహన్‌రెడ్డి నిరంకుశ పాలనలో ప్రతిపక్ష నాయకులను అణచివేయడం దారుణమని తూర్పుగోదావరి జిల్లా అనపర్తి పర్యటనకు వెళుతున్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుని పోలీసులు అప్రజాస్వామికంగా అడ్డుకున్నందుకు ప్రభుత్వ మొండివైఖరిని వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా టిడిపి శ్రేణులు నిరసన చేపట్టాయి. అందులో భాగంగా శనివారం ఉదయం టీడీపీ పోలీట్ బ్యూరో సభ్యురాలు జి.సంధ్యారాణి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి బుద్ధి రావాలని నినాదాలు చేస్తూ తహశీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న గాంధీ బొమ్మకు వినతిపత్రం అందించారు. మా అధినేత చంద్రబాబు సభలను అడ్డుకొని, టీడీపీ కార్యకర్తలపై లాఠీచార్జి చేసి ప్రజల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వ వైఖరికి రాబోయే ఎన్నికలల్లో ప్రజలే ఓటుతో బుద్ధి చెబుతారని తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఈ సందర్భంగా తెలియజేశాయి. టీడీపీ పట్టణ అధ్యక్షుడు నిమ్మాది చిట్టి, లక్ష్మీజి, మోహన్,సతీష్,రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ చంద్రశేఖర్ పుట్టినరోజు వేడుకలు



**చీపురుపల్లి ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :**
విజయనగరం పార్లమెంట్ సభ్యుడు బెల్లాన చంద్రశేఖర్ జన్మదిన వేడుకలు వైసీపీ మండల నాయకుడు ఇప్పిలి అనంతం, మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు ఆధ్వర్యంలో శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో ఘనంగా జరిగింది. ముందుగా బర్తడే కేక్‌ను ఎంపీ తనయుడు బెల్లాన వంశీకృష్ణతో కలిసి మండల నాయకులు కట్ చేసారు. అనంతరం గ్రామ దేవత శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక బాబుజీ వృధాశ్రమంలో వృద్దులకు, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంచి పెట్టారు. శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక సర్పంచ్ మంగళగిరి సుధారాణి, శ్రీనివాసరావు భక్తుల కొరకు ఏర్పాటు చేసిన అన్న సమారాధనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ పతివాడ రాజారావు, కరిమజ్జి శ్రీనివాసరావునాయుడు, ఆలయ కమిటీ చైర్మన్ ఇప్పిలి సూర్యప్రకాష్, మీసాల వెంకటరమణ, రఘుమండ త్రినాథ్, రేవళ్ళ సత్తిబాబు, బిటిఆర్ యాదవ్, మండల ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్లు, దేవస్థానం కమిటీ సభ్యులు, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాగృతి జ్ఞానం పొందడమే.. మహాశివరాత్రి



**విజయనగరం రూరల్, ఫిబ్రవరి 18 (ప్రభాత వార్త) :**
మహాశివరాత్రి జాగరణమంటే మాయ (ప్రకృతి) పట్ల జాగృతి కలిగి జ్ఞానం పొందడం అని అర్థంతో పాటు మతాలకతీతంగా దైవజ్ఞానాన్ని తెలియ జేయడం కూడా ఈ పండగ యొక్క ముఖ్య ఉద్దేశ్యమని ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక విజయనగరం జిల్లాశాఖ అధ్యక్షులు వి.శంకరరావు అన్నారు. మహాశివరాత్రి సందర్భంగా శనివారం విజయనగరం పరిసర ప్రాంతల్లో ప్రబోధానందా యోగిశ్వర్లు రచించిన త్రైత సిద్ధాంత భగవద్గీతతో పాటు వంద ఆధ్యాత్మిక గ్రంథాలను ఇంటింటికి వెళ్లి ప్రచారం చేసినట్లు తెలిపారు. ఈమేరకు శివరాత్రి పండగ పర్వదినం జాగరణ కోసం పలువురికి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శివరాత్రిలో 'శి'అంటే అగ్నికి గుర్తు, 'వ' అంటే నీటికి గుర్తు అని అన్నారు. కర్మను కాల్చివేసే అగ్నిని జ్ఞానాగ్ని అంటామన్నారు. ఇటువంటి పండగల ద్వారా ప్రతి ఒక్కరూ జీవాత్మచ, ఆత్మ, పరమాత్మ అను మూడు ఆత్మల వివరాలను ప్రతి ఒక్కరికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమితి ప్రతినిధులు సి.వి.ఎస్.నాయుడు మాస్టర్, భాను, భారతి, సూరిబాబు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి : టీడీపీ



**గరివిడి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :**
మాజీ సిఎం, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు సభ అనపర్తిలో అడ్డుకోవడంపై గరివిడి మండల తెలుగుదేశం నాయకులు నిరసన తెలిపారు. రాజ్యాంగ ఉల్లంఘనకు వైకాపా ప్రభుత్వం ప్రయత్నించిందని దేశం నాయకులు శనివారం గరివిడి అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపి, విగ్రహానికి వినతి పత్రం అందించారు. జగన్ సర్కార్‌కి రోజులు దగ్గర పడ్డాయని ఈ సందర్భంగా నిరసన కారులైన దేశీయులు విరుచుకుపడ్డారు. జిల్లా దేశం పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున ఆదేశాలు మేరకు శనివారం నిరసన చేపట్టిన మాజీ ఎంపిపి పైల బలరాం, గరివిడి మండల దేశం నాయకులు సారేపాక సురేష్‌కుమార్, యజ్జిపురపు సత్యం, వెంపడాపు రమణమూర్తి, మహంతి రమణమూర్తి తదితరులు ప్రభుత్వ చర్యల్ని ఖండించారు. జడ్‌ప్లస్ భద్రత కలిగిన చంద్రబాబు ఆగమనం చెందుతుంటే ట్రాఫిక్ నియంత్రించకుండా పోలీసులు చోద్యం చూడటం దారుణమని బలరాం, సురేష్, సత్యం తదితరులు ఆక్షేపించారు. జగన్‌సర్కార్‌కి నూకలు చెల్లే రోజులు అసననమయ్యాయని వారు ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యం ఖూనీ చేసే విధంగా వ్యవహరించడం దారుణనమని మండిపడ్డారు.

## పారమ్మ కొండ జాతరకు పోటెత్తిన భక్తజనం

### – శివ పార్వతిలకు ప్రత్యేక పూజలు చేసిన డిప్యూటీ సీఎం, భక్తులు

### – జాతరకు ప్రత్యేక బస్సులు

### – అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు



**పాచిపెంట, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :**
ఆంధ్ర ఒరిస్సా భక్తుల ఇలవేల్పు అయినటువంటి శివపార్వతుల వెలిసినటువంటి పారమ్మ కొండ జాతరకు భక్తులు పోటెత్తారు. మహాశివరాత్రిని పురస్కరించుకొని శనివారం తెల్లవారి నుండిశివ నామస్మరణం చేసుకుంటూ భక్తులు రోడ్డు మార్గం ద్వారా మరియు మెట్లు మార్గం ద్వారా నడుచుకుంటూ వెళ్లి శివ పార్వతి స్వాములవారు దర్శనార్థం భక్తులు బార్లు తీశారు. తడిసిన అర్థం కొరకు దర్శించుకోవడం జరిగింది. రాష్ట్ర డిప్యూటీ సీఎం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు పీడిక రాజన్న దొర ముందుగా పార్వతీదేవి పాదాలను దర్శించుకుని అనంతరం శివపార్వతులను దర్శించుకున్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శివపార్వతులను దర్శనం చేసుకున్నారు. పారమ్మకొండ జాతర వద్ద దేవదాయ శాఖ కార్యనిర్వాహకులు ప్రసాద్ రావు ఆధ్వర్యంలో భక్తులకు ఇబ్బంది కలగనీయకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటూ దేవస్థానం వద్ద ఏర్పాట్లు చేయడం జరిగింది. అలాగే పారమ్మ కొండపైకి నడుచుకుంటూ వెళ్లిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగనీయకుండా మంచినీరు, అన్న ప్రసాదాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పారమ్మకొండ జాతరకు సాలూరు ఏపీఎస్ఆర్టీసీ డిపో నుండి ప్రత్యేకంగా బస్సులను ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే సాలూరు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్ ధనంజయరావు నేతృత్వంలో పోలీసు సిబ్బందితో గట్టి బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగినట్లు తెలిపారు. భక్తులు ఇబ్బందులు పడకుండా అవాంఛనీయ సంఘటన జరగనీయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు మార్గమధ్యంలో సాలూరు నుండి పారమ్మ కొండ వరకు, అలాగే పికోనవలసి నుండి ప్రారంభ కొండ వరకు పోలీస్ సిబ్బందినీ ఏర్పాటు చేయడం జరిగినట్లు తెలిపారు. పాచిపెంట మండలంలో పాచిపెంట గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి వారిని భక్తులు ప్రత్యేక పూజలు చేస్తూ వారిని దర్శించుకున్నారు. అలాగే మంచాడ వలస గ్రామం వద్ద వెలిసిన శివలింగాన్ని శనివారం ఉదయం నుండి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. పంచాది, తాడూరు గ్రామాలలో కూడా శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## నాలుగేళ్లుగా నిర్విరామంగా అన్నదానం



**విజయనగరం రూరల్ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :**
పట్టణంలోని వైష్ణవ వీధిలో చిన్ని వారి మందిరం వద్ద గత నాలుగు సంవత్సరాలుగా అన్నదాన కార్యక్రమం జరుగుతోంది. ఇందులో భాగంగా శనివారం బి.కె.స్క్రీన్ దుకాణం వద్ద అన్నదానం నిర్వహించారు. ప్రతీ వారం 200 మందికి గత నాలుగేళ్లుగా ఈ కార్యక్రమాన్ని నిర్విరామంగా నిర్వహిస్తున్నట్లు బి.కె.స్క్రీన్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో సూర్యనారాయణ, ఏడుకొండలు, శివాజీ, పండు పలువురు సౌజన్యంతో అన్నదానం నిర్వహిస్తున్నట్లు దాతలు పేర్కొన్నారు.నిత్యమూ వ్యాపారాల్లో ఉండే తామంతా వారానికి ఒకరోజు ఇటువంటి సేవాకార్యక్రమాలు చేసి పలువురికి కడుపునిండా తిండి పెడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## వైసీపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అణిచివేస్తోంది



**గంట్యాడ, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :**
ప్రస్తుత పాలక ప్రభుత్వం ప్రజా స్వామ్యాన్ని అణిచివేస్తుందని గంట్యాడ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొండపల్లి భాస్కర్ నాయుడు అన్నారు. మండలంలోని కొర్లాం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసే కార్యక్రమం నిర్వహించారు. అనపర్తిలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సభకు అనుమతిని ఇచ్చి తీరా సభ ఏర్పాటు చేసుకునే సమయంలో అనుమతి లేదంటూ పోలీసులతో కార్యకర్తలను ఇష్టం వచ్చినట్లు కొట్టి నియంతృత్వ ధోరణికి ప్రభుత్వం పాల్పడుతుందని ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేసేందుకు చూసే ప్రతిపక్ష నేతలను ఇబ్బంది పెట్టే రీతిలో ప్రభుత్వం వ్యవహరిస్తోందని దీనిని నిరసిస్తూ ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ప్రస్తుత ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు తిరుగుబాటు చేయాలని పిలుపునిస్తూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అల్లు విజయ్‌కుమార్, రంధి చినరామునాయుడు, సతీష్, బూడి అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## కాశీ విశ్వేశ్వరుడుని దర్శించుకున్న జెడ్పీ ఛైర్‌పర్సన్



**విజయనగరం (ప్రభాత వార్త) :** కాశీ విశ్వేశ్వరుడుని జెడ్పీ ఛైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు దర్శించుకున్నారు. శనివారం మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా కాశీలోని శ్రీ కాశీ విశ్వేశ్వరుడుని దేవాలయాన్ని జిల్లా ప్రజా పరిషత్ ఛైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు, రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్నాద్‌లు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్ర ప్రజలపై పరమేశ్వరుని కరుణా కటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని, మహా శివుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని ఆ భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు యడ్ల పైడిరాజు, గంట సతీష్, పీలకా శ్రీనివాసరెడ్డి, పైలా పెద్ద, అట్టాడ శ్రీను, పువ్వుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు సభను అడ్డుకోవడం తగదు



**బొండపల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** చంద్రబాబునాయుడు సభను అడ్డుకోవడం పట్ల మండల టీడీపీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం మండల సముదాయం వద్ద గల అంబేడ్కర్ విగ్రహానికి మండల టీడీపీ అధ్యక్షుడు కోరాడ కృష్ణ, పార్లమెంటు అధికార ప్రతినిధి బండారు బాలాజీ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు శనపతి శ్రీనివాసరావు, బొడ్డు ఉమామహేశ్వరరావు, మాజీ ఎంపిటిసి సభ్యుడు తాళ్ళపూడి సన్యాసప్పలనాయుడు, పత్తిగుళ్ళ రాజినాయుడు, బూర్లె ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్షాల అణచివేతను నిరసిస్తూ టీడీపీ ర్యాలీ



**సంతకవిటి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు రాష్ట్రంలో రాజ్యాంగం మౌలిక స్వరూపానికి వ్యతిరేకంగా పాలన ప్రమాదంలో ప్రజాస్వామ్యం, ప్రజల హక్కులు కాలరాత ప్రతిపక్షాల అణచివేత గురించి శనివారం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం పార్టీ సభ్యులందరూ కలిపి ఇవ్వడం జరిగింది. చుట్టుపక్కల గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున వచ్చి ర్యాలీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ తూర్పు కాపు చైర్మన్ గొల్ల అప్పలనాయుడు, మండల టీడీపీ అధ్యక్షుడు గట్టి భాను, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రాక్షస పాలన సాగిస్తున్న వైసీపీ ప్రభుత్వం

### టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బంగార్రాజు



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం రాక్షస పాలన సాగిస్తున్నదని టిడిపి నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు విమర్శించారు. కాకినాడ జిల్లా బలభద్రపురం వద్ద టిడిపి అధినేత చంద్రబాబునాయుడు పర్యటనను పోలీసులు అడ్డుకోవడంపై టిడిపి నెల్లిమర్ల మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్ ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా స్థానిక రామతీర్థం జంక్షన్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పార్టీ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మెయిన్‌రోడ్డులో కొద్ది సేపు రాస్తారోకో నిర్వహించారు. కళ్లకు నల్లబ్యాడ్జీలు కట్టుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నియోజక వర్గ ఇన్‌చార్జ్ బంగార్రాజు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థకు తూట్లు పొడుస్తున్నదని అన్నారు. చంద్రబాబు పర్యటనకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వ లేక సిఎం జగన్ పోలీసులను అడ్డంపెట్టుకుని అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ విధమైన తీరు సమంజసం కాదని ఆయన పేర్కొన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వ సమయంలో జగన్ పాదయాత్రకు గాని, షర్మిళ పాదయాత్రకు గాని చంద్రబాబు ఏమైనా అడ్డంకులు సృష్టించారా అని ఆయన ప్రశ్నించారు. టిడిపి హయాంలో చంద్రబాబు హుందాగా పాలన చేశారని, ఈ విషయాన్ని వైసిపి పాలకులు తెలుసుకోవాలని బంగార్రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్ కుమార్, సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్‌లతో పాటు పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, పార్టీ కార్యదర్శి లెంక అప్పలనాయుడు, నగర పంచాయితీ కమిటి అధ్యక్షురాలు బయిరెడ్డి లీలావతి, ప్రధాన కార్యదర్శి అవనాపు సత్యనారాయణ, తెలుగు యువత మండల కమిటి అధ్యక్షుడు నల్లం శ్రీనివాసరావు, గురాన చక్రధర్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## హర హర మహాదేవ.. శంభోశంకర..!





**విజయనగరం కలెక్టరేట్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నగరంలోని శివాలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. శనివారం వేకువ జామునుంచే భక్తులు ఆయా శివాలయాల ముందు బారులు తీరి శివుని దర్శనం చేసుకున్నారు. ఈ ఏడాది మహాశివరాత్రితో పాటు శనిత్రయోదశి కూడా రావడంతో భక్తుల తాకిడి పెరిగింది. నగర పరిధిలోని పురాతన మూడు కోవెళ్లు, శివాలయం వీధి రామలింగేశ్వర స్వామి ఆలయం, బాబామెట్ట ఏడు కోవెళ్లు, ఎస్‌విఎన్ నగర్‌లోని పశుపతి నాథ స్ఫటికలింగ శివాలయం, కంటోన్మెంట్ గూడ్స్ షెడ్ సమీపంలో ఉన్న పురాతన సుబ్రహ్మణ్య స్వామి దేవాలయం, ఎపీఎస్పీదరి శివాలయం తదితర దేవస్థానాలలో విశేష పూజలు, అభిషేకాలు జరిపించారు. ఆయా దేవాలయాల్లో భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేసారు.

## తెట్టంగిలో ఘనంగా శివపార్వతుల కళ్యాణం



**వీరఘట్టం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** 22 సంవత్సరాల తర్వాత మహాశివ రాత్రి, మాస శివరాత్రి, శనివారం, శనిత్రయోదశి నాలుగు ఒకే రోజు రావడం అపూర్వ పర్వదినంగా భావించి మండలంలో శనివారం వేకువజాము నుండే ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెట్టంగి గ్రామంలో మాజీ సర్పంచ్, ఎంపీటీసీ వండాన భానుబాబు సతీమణి ధనలక్ష్మిల ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణాన్ని తిలకించేందుకు భారీగా భక్తులు విచ్చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని వీరఘట్టంతో పాటు నడుకూరు, కిమ్మి, విక్రమపురం, కడకెల్లి, చిదిమి, వండువ తదితర గ్రామాల్లో శివనామస్మరణతో శివాలయాలు మారుమ్రోగాయి.

## కాశీ సుందర విశ్వేశ్వర స్వామిని దర్శించుకున్న డాక్టర్ రామ్మోహనరావు



**వీరఘట్టం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** ఆరోగ్య ప్రధాత, ఈ ప్రాంత ప్రజల ఆరాధ్య దైవం, అమృత ఆహార సృష్టికర్త, కర్షక మహర్షి ఆసుపత్రి అధినేత డాక్టర్ ద్వారపురెడ్డి రామ్మోహనరావు శనివారం మండలంలోని చిదిమి గ్రామంలో ఇటీవల ఎంపిపి దమలపాటి వెంకటరమణ నాయుడు కుటుంబ సభ్యులు నూతనంగా నిర్మించిన పార్వతీ సమేత కాశీ సుందర విశ్వేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురష్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామ్మోహనరావును దుశ్శాలువతో ఘనంగా సత్కరించి మెమోంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దమలపాటి ఉమామహేశ్వరరావు, నీటి పారుదలశాఖ డీఈఈ దమలపాటి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# బరితెగించారు..!



- మండల రెవిన్యూ అధికారుల భూభాగోతం..!
- సామాన్యులకే 'ఇంటి' నిబంధనలు..!
- పలుకుబడి ఉంటే చిటికెలో ఇంటి స్థలం!

**విజయనగరం (ప్రభాత వార్త) :** విజయనగరం మండల రెవిన్యూ అధికారుల లీలలు ఇన్నీ అన్నీ కావు. తవ్వినకొద్ది ఒక్కొక్కటి వెలుగు చూస్తున్నాయి. నలుగురు నవ్విపోదురుగాక.. నాకేమిటి... అన్న చందంగా అన్ని దులుపేసుకుని మరి రెవిన్యూ సిబ్బంది వ్యవహరించడం గమనార్హం. నగరం, మండలం పరిధిలో ఎవరికైనా ఇంటి స్థలం కావాలనుకుంటే వెంటనే మండల కార్యాలయంలో ఆ ఇద్దరిని సంప్రదిస్తే చాలు. ఎలాంటివారికైనా, ఎంతటివారికైనా క్షణాల్లో ఇంటిపట్టా పుట్టుకొస్తుంది. ఎక్కడ కావాలంటే అక్కడ స్థలాన్ని అప్పగిస్తారు కూడా. వినడానికి ఇది ఆశ్చర్యంగా ఉన్నా ప్రస్తుతం జరుగుతున్నది అదే. మరి ఇంటి స్థలం రావాలి అంటే దానికో విధాన ప్రక్రియ ఉంటుంది. కానీ ఆ ఇద్దరూ తల్చుకుంటే ఏ ప్రక్రియ ప్రభావం చూపించదు. అర క్షణంలో ఇంటిపట్టా చేతిలోకి వస్తుంది.

### ఇదేమి చోద్యం..!

వాస్తవానికి ఇంటి స్థలం ఇవ్వాలి అంటే ఓ విధాన ప్రక్రియ ఉంది. నిరుపేదలకు, బడుగు, బలహీన వర్గాలవారికి మాత్రమే ఇంటి స్థలం ఇవ్వాలి. మొదట సంబంధిత గ్రామ, వార్డు సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలి. ఆ దరఖాస్తు మండల కార్యాలయానికి వెళుతుంది. దాని మీద రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ మొదలుకొని విఆర్‌ఏ వరకు దర్యాప్తు జరుపుతారు. మరోవైపు దరఖాస్తుదారుని ఆర్థిక స్థితిగతులపై విచారణ చేస్తారు. దరఖాస్తు దారునికి స్థిర చరాస్తుల వివరాలు, 200 చదరపు గజాల ఇంటి స్థలం ఉందా? దరఖాస్తు దారుని పేరున స్వంత ఇల్లు ఏమైనా ఉందా, స్వంత కారు ఉందా?, దరఖాస్తు దారుని కుటుంబ సభ్యులు ఎవరైనా ఆదాయపు పన్ను చెల్లిస్తున్నారా?, విద్యుత్ బిల్లు నెలకు 300 యూనిట్లు దాటుతోందా?, దరఖాస్తు దారునికి వ్యవసాయ భూమి ఏమైనా ఉందా? మొదలైన వివరాలన్నీ సేకరిస్తారు. వీటిలో ఏ ఒక్కటీ ఉన్నా ఇంటి స్థలం మంజూరు కాదు. ఈ తంతు పూర్తయ్యేసరికి పుణ్యకాలం గడిచిపోతుంది. అంటే దరఖాస్తు చేసుకున్న నాటి నుంచి ఆరు నెలల వరకు సమయం తీసుకుంటుంది. ఈలోగా దరఖాస్తు దారుడు సచివాలయం చుట్టూ, మండల కార్యాలయం చుట్టూ అలా తిరుగుతూనే ఉండాలి. అధికారులను బ్రతిమలాడుతూనే ఉండాలి. ఎదురైన ప్రతీ ఒక్కరికి నమస్కారాలు పెడుతూనే ఉండాలి. అవసరమైతే రాజకీయ నాయకుని కరుణకటాక్షాలు పొందాలి. ఇంత తతంగం ఉంటుంది. ఈలోగా దరఖాస్తు దారుడే విసిగివేసారి ఓ నమస్కారం పెట్టేసి దులుపేసుకుని వెళ్లిపోతాడు. ఈ కారణంగానే నిజమైన లబ్ధిదారులెవరికీ ఇంటి స్థలాలు రావు. కానీ అదే కనుక పై నిబంధనలతో నిమిత్తం లేకుండా ఎవరైనా సరే మండల రెవిన్యూ కార్యాలయానికి వెళితే ఇట్టే ఇంటి స్థలం మంజూరవుతుంది. లక్షాధికారైనా, కోటీశ్వరుడైనా, ఎన్నికార్లున్నా, ఇల్లంతా సెంట్రల్ ఏసీ ఉన్నా వందలాది ఎకరాల భూమి ఉన్నా ఏమీ పరిగణలోకి రావు. వారికి కావాల్సింది ఇచ్చేస్తే ఇంటికొచ్చి మరీ ఇంటి పట్టా ఇచ్చేస్తారు. కె.ఎల్.పురం సమీపంలోని సర్వే నెంబరు 33/20లో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. మార్కెట్ ధరకు విక్రయించింది. ఆ స్థలంలో ఉన్న కొన్ని ఖాళీ ఇళ్ల స్థలాలపై కొందరి పెద్దల కన్ను పడింది. వెంటనే మండల రెవిన్యూ కార్యాలయంలో సంప్రదించారు. వారికి కావాల్సింది అప్పగించారు. ఎలాంటి ప్రలోభం పెట్టారో తెలియదు కానీ.. క్షణంలో జర్నలిస్టు కాలనీలోని ఖాళీ స్థలాలకు సంబంధించి ఇళ్ల పట్టాలు సిద్ధమయ్యాయి. ఆ ఖాళీ స్థలాల్లో నిర్మాణాలు కూడా ప్రారంభమయ్యాయి. పక్క నియోజకవర్గం వారికి కూడా ఇక్కడి స్థలాలను కేటాయించిన ఘనత విజయనగరం రెవిన్యూ అధికారులదే. రెవిన్యూ అధికారుల దారుణాలకు ఇంతకంటే వేరే ప్రత్యేకమైన ఉదాహరణ అవసరం లేదు. అంతే కాదు నగరం నడిబొడ్డున ఎక్కడైనా ఖాళీ స్థలం ఉంటే అది ఎలాంటిదైనా ఎంఆర్‌ఓ కార్యాలయంలో సంప్రదిస్తే చాలు.. ఇంటి పట్టా చేతికి వచ్చేస్తుంది.

### శిక్ష తప్పదు..!

సామాన్యులైనా, అధికారులైనా, రాజకీయ నాయకులైనా చట్టానికి లోబడే పని చేయాలి. వారి విధులను నిర్వర్తించాలి. చట్టాలను అతిక్రమిస్తే ఎంతటివారికైనా శిక్ష తప్పదు. మండల రెవిన్యూ కార్యాలయంలో విచ్చలవిడిగా అవినీతి కార్యాకలాపాలు నిర్వహిస్తూ ఇందుకు కారణాన్ని రాజకీయ నాయకులపైకి తోసేస్తున్నారు. విచిత్రం ఏమిటంటే ఇంతటి దారుణమైన పరిస్థితి విజయనగరం నియోజకవర్గంలోనే కనిపిస్తోంది. రాజకీయ నాయకుల పేరు చెప్పి విజయనగరం మండల కార్యాలయంలో భూభాగోతం నడిపిస్తున్నారు.

ఒకవేళ ఏ రాజకీయ నాయకుడు చెప్పినా, దాని ప్రకారం రెవిన్యూ అధికారులు చేసినా భవిష్యత్‌లో చట్ట ప్రకారం బాధ్యులయ్యేది, శిక్ష పడేది అధికారులకే. ఈ విషయం కూడా తెలియకుండా రెవిన్యూ అధికారులు ఎలా ఉన్నారో బోధపడడం లేదు. అంతే కాదు.. మండలం పరిధిలో పలు చెరువులు కబ్జాకు గురయ్యాయి. చెరువులు మాయమవుతున్నాయి. వాటి స్థానంలో లేఅవుట్లు వెలుస్తున్నాయి. దీనికి కూడా రెవిన్యూ అధికారులే సూత్రధారులు. ఇంత యథేచ్ఛగా మండల రెవిన్యూ అధికారులు రెచ్చిపోతుంటే పట్టించుకునే నాథుడు లేకపోయాడు. ఇంటి స్థలం విషయంలో సామాన్యుడికి ఒకలాగ, పలుకుబడి ఉన్నవారికి మరోలాగ వ్యవహరిస్తున్నారు. సామాన్యుడికైతే సచివాలయంలో దరఖాస్తు చేసుకోవడం తదితర సుదీర్ఘ ప్రక్రియ ఉంటోంది. అదే పలుకు బడి, ధనవంతులకు ఇవేమీ వర్తించడం లేదు. రెవిన్యూ అధికారుల వత్తాసుతో నచ్చిన స్థలంలో దర్జాగా స్థలం పొందే వెసులుబాటు ఉంది. విజయనగరం మండల రెవిన్యూ అధికారుల తీరుపై జనంలో ఆగ్రహావేశాలు వెల్లువెత్తుతున్నాయి. రెవిన్యూ అవినీతిపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది.

## భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు



**చీపురుపల్లి ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** మహాశివరాత్రి సందర్భంగా శనివారం మండలంలోని శివాలయాలు శివనామ స్మరణతో మార్మోగాయి. పట్టణంలోని శ్రీ నీలకంఠేశ్వరస్వామి ఆలయం, ఆంజనేయ పురంలోని హరి హర క్షేత్రంలోని శివాలయం, జి.అగ్రహారంలోని ఉమా రుద్రకోటేశ్వర స్వామి ఆలయంతో పాటు మండలంలోని మెట్టపల్లి, నడిపల్లి, రామలింగాపురం, అలజంగి తదితర గ్రామాల్లోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు భక్తి శ్రద్ధలతో శివలింగానికి అభిషేకం చేశారు. తెల్లవారు జామున నుంచే భక్తులు ఆలయాల వద్ద బారులు తీరారు. ఆయా ఆలయాల వద్ద నిర్వాహకులు భక్తులకు ప్రసాదాలు అందజేశారు. కాగా పట్టణంలోని జి.అగ్రహారంలో రెడ్డి కుంటుబీకులు ప్రతి సంవత్సరం నిర్వహించు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించే వారు, కాగా కొన్ని కారణాల వలన ఈ శివరాత్రికి 50 రెడ్డి కుటుంబీకులు తమ ఇలవేల్పు అయిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామికి పూజలు ఘనంగా నిర్వహించారు. స్వామిని ఊరేగించి చీపురుపల్లి పెద్ద చెరువు దగ్గరకు చేరుకొన్ని అనుపు ఉత్సవం నిర్వహించారు.

## సైకో పోవాలి సైకిల్ రావాలి : తెలుగు తమ్ముళ్ల నిరసన



**గుర్ల, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** ఈ రాష్ట్రానికి సైకో పోవాలి సైకిల్ రావాలని మండల టీడీపీ పార్టీ నేతలు కళ్ళకు గంతలు కట్టుకొని మండల కేంద్రంలో అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిరసన కార్యక్రమం చేపట్టారు. శనివారం తేదేపా పార్టీ అధ్యక్షుడు చనమళ్ల మహేశ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీసీసెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వెన్నె సన్యాసి నాయుడు పాల్గొని ప్రసంగించారు. విజయనగరం జిల్లా పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడు, చీపురుపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కిమిడి నాగార్జున సూచనల మేరకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శనివారం అనపర్తిలో చేపట్టిన ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం జరుగుతుండగా పోలీసులు ఈ కార్యక్రమం అడ్డగించడం జరిగిందని ఇందుకు నిరసనగా ఈ నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి రాజ్యాంగానికి విరుద్ధంగా ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి తిరుమల రాజు కిరణ్‌కుమార్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు కిలారి సూర్య నారాయణ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పిళ్లా అప్పలనాయుడు, మండల టీడీపీ నాయుకులు సంచానా సన్యాసి నాయుడు, పున్నపు రెడ్డి శ్రీను నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షుడు ఎన్.నారాయణ రావు తదితర నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంగమేశ్వరుని ఆలయానికి పోటెత్తిన భక్తులు



**వంగర, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** మండలంలోని సంగాం సంగమేశ్వర ఆలయానికి శనివారం భక్తులు పోటెత్తారు. భక్తులు తాకిడి కిటకిటలాడుతుండగా, మరోవైపు విఐపిల తాకిడి పెరిగింది. వేకువ జామున నుంచి సంగమేశ్వర స్వామిని దర్శించుకునేందుకు భక్తుల తాకిడి విపరీతంగాపెరిగింది. ఇటు గుడి వద్దను, అటు త్రివేణి సంగమం వద్దను ఎక్కడ చూసిన భక్తులే, భక్తులు తాకిడితో సంగమేశ్వర ఆలయంలో ఊపిరాడనంతగా భక్తులుతాకిడి పెరిగింది. ఆలయంలో బయట, చుట్టుపక్కల ఎటువైపు, ఎక్కడ చూసిన భక్తుల శివనామ స్మరణతో మారుమోగింది. భక్తులు ఆలయం లోపలకు వెళ్లటానికి క్యూలో గంటల కొలదీ నిలబడి వచ్చింది. ముఖ్యంగా మహిళలు క్యూలో ఇబ్బందులు పడుతుండడం కనిపించింది. నాగావళి, సువర్ణముఖీ, వేఘావతి నదులు సంగమేశ్వరునికి సమీపాన ఈ మూడు నదులు కలుస్తాయి. మూడు నదులు కలిసే త్రివేణి సంఘమం వద్ద భక్తులు లక్షల్లో స్నాన మాచరించి, అనంతరం మహాశివున్ని దర్శించుకుని పునీతులవుతారు. అనంతరం జాతరలో తమకు నచ్చిన వస్తువులను భక్తులు కొనుగోలు చేసుకుని ఆనందంగా వారి వారి గ్రామాలకు చేరుకుంటారు. చాలా మంది భక్తులు దేవాలయం వద్ద ఉన్న పెద్ద మర్రిచెట్టు కిందన అన్న సమారాధన కార్యక్రమంలో అన్నప్రసాదాలను స్వీకరిస్తారు. మహా శివరాత్రి మొదటి రోజు సంగమేశ్వరుని చాలా వరకూ విఐపిలు తాకిడి పెరిగింది. రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు, పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి, ఎమ్మెల్సీ విక్రాంత్ సతీసమేతంగాను, ఈయన మాతృమూర్తి, మాజీ రాజ్య సభ సభ్యులు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పాలవలస రాజశేఖరం సతీమణి పాలవలస ఇందుమతి, అవంతి శ్రీనివాసరావు సోదరుడు అవంతి మహేష్, వంగర ఎంపిపీ సురేష్ ముఖర్జీ తదితరులు సంగమేశ్వరుని దర్శించుకున్నారు. శివుని దర్శనానికి వచ్చిన వారికి సకల మర్యాదలతో ఆలయ ఛైర్మన్ బోను ఆనందరావు, ఇఒ శ్యామలరావు, పిఎంపి డాక్టర్ ఉగిరి ముత్యాలరావు, వావిల పల్లిసూర్యనారాయణ తదితరులు చేశారు. ఆలయం వద్ద అన్నసమారాధన కార్యక్రమాన్ని ముందుగా ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, ఎంపిపి సురేష్‌ముఖర్జీ ప్రారంభించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వంగర డాక్టర్ సి హెచ్ జ్యోతి వారి సిబ్బంది ప్రత్యేకవైద్యశిబిరాన్ని జాతరలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో చొక్కాపు రామారావు, హెల్త్ అసిస్టెంట్ వెంకన్న తదితర సిబ్బంది ఉన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వాహనాలను ఆలయ సమీపాన నిలుపుకోవటానికి ప్రత్యేక ఏర్పాట్లు ఛైర్మెన్‌తో పాటు పోలీసులు చేసి, తగిన బందోబస్తును ఏర్పాటు చేశారు.

## ఎన్ని అడ్డంకులు వచ్చిన చంద్రబాబే సీఎం

### – తెలుగుదేశం పార్టీ కురుపాం ఇన్‌ఛార్జి తోయక జగదీశ్వరి



**కురుపాం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** ఎన్ని అడ్డంకులు సృష్టించిన రానున్న ఎన్నికల్లో చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయమని తెలుగుదేశం పార్టీ కురుపాం ఇన్‌ఛార్జి తోయక జగదీశ్వరి అన్నారు. రాష్ట్రంలో ఎన్ని అడ్డంకులు సృష్టించిన రానున్న ఎన్నికల్లో చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయమని జగదీశ్వరి ధీమా వ్యక్తం చేశారు. శనివారం కురుపాం మండల కేంద్రంలో అనపర్తిలో చంద్రబాబు పర్యటనలో పోలీసులు పెట్టిన అడ్డంకులకు నిరసనగా ప్లే కార్డులు ప్రదర్శన నిరసన వ్యక్తం చేశారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో రోజురోజుకు తెలుగుదేశం పార్టీ పట్ల ప్రజల ఆదరణ పెరుగుతుండడంతో ఓర్వలేక చంద్రబాబు పర్యటనలకు అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆరోపించారు వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజావ్యతిరేకత రోజు రోజుకు పెరుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు కలిశెట్టి కొండయ్య, శేఖర్ పాత్రుడు, అక్కేన మధు, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కోలా రంజిత్ ఎంపిపి బొంగు సురేష్ పల్ల రాంబాబు తెలుగుదేశం పార్టీ నాయకులు దేవ కోటి వెంకట నాయుడు లంక గోపాలం పొట్నూరు వెంకటనాయుడు కృష్ణబాబు, చంటి, సాయి, పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శివ నామ స్మరణతో పోటెత్తిన ఆలయాలు



**మక్కువ, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండలంలోని పలు శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. శాంతేశ్వర ఆలయం, ములక్కాలవలస కాశీవిశ్వేశ్వర ఆలయం భక్తులతో పోటెత్తాయి. ఆలయాల దగ్గర పులిహోర ప్రసాదాలు అన్న సమారాధనలు జరిగాయి. భక్తులకు ఇబ్బందులు కలగకుండా చలువ పందిర్లు, క్యూలైన్‌లను ఆలయ సిబ్బంది ఏర్పాటు చేశారు.

## పోలీసులు తీరును ఖండిస్తూ టీడీపీ నిరసన



**పార్వతీపురం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** టీడీపీ అధినేత శాసనసభ ప్రతిపక్ష నేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్ల అనపర్తి పోలీసులు శుక్రవారం వ్యవహరించిన తీరును నిరసిస్తూ, శనివారం పార్వతీపురం నియోజవర్గం టీడీపీ నాయకులు, కార్యకర్తలు కలిసి పార్వతీపురం పట్టణంలో నిరసనగ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ, ద్వారపూడి జగదీష్ మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు మాట్లాడుతూ వైఎస్సార్ ప్రభుత్వం ఎన్ని ఆటంకాలు కలిగించిన ఎన్ని కేసులు పెట్టినా తాము వెనక్కి తగ్గేదేలేదని అన్నారు. చంద్రబాబునాయుడుపై కేసులు పెట్టడం ఈ ప్రభుత్వానికి అలవాటని జగన్ పాదయాత్రకు టీడీపీ ప్రభుత్వంలో ఆటంకం కలిగిస్తే జగన్ పాదయాత్ర చేసేవాడా అని ప్రశ్నించారు. ఈ వైఎస్సార్ ప్రభుత్వంలో ప్రతిపక్షాల్ని అన్నింటినీ ఏ కార్యక్రమం చేసిన అలాగే యాత్రను అడ్డుకోవడమే ఈ ప్రభుత్వ లక్ష్యమన్నారు. లోకేష్ చేస్తున్న పాదయాత్ర ప్రజలందరూ సహాయ సహకారంతో ఈ పాదయాత్ర ముందుకు సాగుతుందని తెలిపారు. రాజ్యాంగం విలువలు కాపాడాల్సిన పోలీసులు దిగజారి ప్రవర్తించడం సరికాదని సమాజానికి చేటు కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ద్వారపూడి జగదీష్, మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు టీడీపీ సీనియర్ నాయకులు గర్భపు ఉదయభాను, టీడీపీ సీనియర్ నాయకులు దగ్గు మోహన్‌రావు, మండల టీడీపీ నాయకులు, పట్టణ టీడీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కొనసాగుతున్న దర్యాప్తుల పరంపర




**గరివిడి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** కోనూరు శ్రీరామ తులసి మోడరన్ రైస్ మిల్లు యజమాని మీసాల సూర్య నారాయణపై ఆ గ్రామానికి చెందిన పది మంది రైతులు స్పందనలో కలెక్టర్, ఎస్పీలకిచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తుల పరంపరం కొనసాగుతోంది. జెసీ కార్యాలయానికి చెందిన ముగ్గురు సివిస్‌డిటిలు, ఒక ఎఎస్ఒ రైసుమిల్లుని తనిఖీ చేశారు. ప్రజా పంపిణీ బియ్యం నిల్వ చేశారా అన్న కోణం దిశగా దర్యాప్తు చేయడంతో పాటు నిల్వలు ఇతర అంశాలపై క్షుణ్ణంగా పరిశీలించారు. రైతు మిల్లు యజమాని, ఫిర్యాదుదారులతో గతంలో గరివిడి సివిస్‌డిటి వేర్వేరుగా దర్యాప్తు నిర్వహించారు. దర్యాప్తు నివేదికలు కలెక్టర్, జెసీలకు నివేదించనున్నారు. మిలులలో నిల్వలు ఇతర అంశాలపై కూడా అధికారులు పరిశీలన చేశారు.

# రవితేజ 'రావణాసుర' సెకండ్ సింగిల్



మాస్ మహారాజా రవితేజ, క్రియేటివ్ డైరెక్టర్ సుధీర్ వర్మల హైఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లర్ రావణాసుర.. విడుదలకు సిద్ధమవుతోంది.. అభిషేక్ పిక్చర్స్, ఆర్‌టి టీమ్ వర్క్స్ పతాకాలపై రూపొందుతున్న ఈచిత్రానికి అభిషేక్ నామా, రవితేజ నిర్మాతలు. హర్షవర్ధన్ రామేశ్వర్, భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్న ఈచిత్రం ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి.. మొదటి పాట ఇప్పటికే సంచలనం సృష్టించింది..శనివారం మహాశివ రాత్రి సందర్భంగా రెండో సింగిల్ ప్యార్‌లోన పాగల్.. లిరికల్ వీడియోను విడుదల చేశారు. హర్షవర్ధన్ రామే శ్వర్ ఈ పాటను ఆకట్టుకునేలా కంపోజ్ ఏశారు. ఈ బ్రేకప్ సాంగ్ డైనమిక్‌గా ఉంది. రవి తేజ కూడ ఈ పాటను డైనమిక్‌గా ఆలపించారు. కాసర్ల శ్యామ్ అందించిన లిరిక్స్ రవితేజ హావభా వాలను చక్కగా ఆవిష్క రించింది. రవితేజ, ఫరియా అబ్దుల్లా , శ్రీరామ్ మధ్య నడిచే సీన్‌ను కలర్‌ఫుల్‌గా అద్భుతమైన విజువల్స్‌తో చూపించారు. సుశాంత్ కీలకపాత్రలో నటిసు న్నారు. ఈఏడాది ఏప్రిల్ 7న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.




# 'మిస్టర్ కింగ్' ట్రైలర్ లాంచ్

దివంగత దర్శకురాలు విజయనిర్మల మనుమడు శరణ్‌కుమార్ హీరోగా నటిస్తున్న చిత్రం మిస్టర్ కింగ్.. శశిధర్ చావలి దర్శకత్వం వహిస్తున్నారు. యూత్‌ఫుల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రం రూపొందుతోంది. హన్విక క్రియేషన్ బ్యానర్‌పై బిఎన్‌రావునిర్మించారు. యశ్విక నిష్కల,




ఊర్వీసింగ్ హీరోయిన్లుగా నటించారు. మణిశర్మ సంగీతం అందిస్తున్నారు. ఈనెల24న ఈచిత్రం విడుదల కానుంది ఈసందర్భంగా యూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించింది. ముఖ్య అతిథులుగా సీనియర్‌నటుడు నరేష్, నిర్మాత ఎమ్మెస్ రాజు తదితరులు హాజరయ్యారు. నరేష్ మాట్లాడుతూ ఈచిత్రం ట్రైలర్ చాలా ప్రామిసింగ్‌గా ఉందన్నారు. యూత్‌ఫుల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌తో పాటు సైన్స్ ఫిక్షన్ కూడ కన్పిస్తుందన్నారు. చాలా ఇంటెన్స్‌గా ఉందన్నారు. చాలా క్యూరియాసిటీ పెంచిందన్నారు. తనకు చాలా నచ్చిందన్నారు. ఈచిత్రంతో మా అల్లుడు హీరోగా పరిచయం అవుతున్నాడని మాకుటుంబం నుంచి 8వ హీరో అన్నారు. కార్యక్రమంలో శరణ్, నిర్మాత బిఎన్‌రావు, రాజ్‌కుమార్, శశిధర్, ఊర్వీసింగ్, యశ్విక తదితరులు మాట్లాడారు.




# మహాశివరాత్రి స్పెషల్ పోస్టర్

మెగాస్టార్ చిరంజీవి, స్టైలిష్ ఫిల్మ్‌మేకర్ మెహర్ రమేష్ మెగా మాసివ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ భోళాశంకర్.. రామబ్రహ్మం సుంకర ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈచిత్రం ప్రస్తుతం హైదరాబాద్‌లో శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. ప్రధాన తారాగణం అంతా పాల్గొంటున్నారు.. మహాశివరాత్రి సందర్భంగా మేకర్స్ మోషన్ పోస్టర్‌ను విడుదల చేశారు. పోస్టర్‌లో చిరంజీవి ఫెరోషియస్‌గా కన్పించారు. చేతిలో డమరుని పట్టుకుని నటరాజ నాట్యంచేస్తున్నట్టు కన్పించారు.. శివుడు శివతాండవం చేస్తున్నట్టుగా కన్పిస్తోంది. మహతి స్వరసాగర్ సంగీతం ఆకట్టుకుంది.. ఈ సినిమాలో తమన్నా హీరోయిన్ గానటిస్తోంది. కీర్తిసురేష్ చిరంజీవికి చెల్లెలు పాత్రలో నటిస్తోంది. క్రియేటివ్ కమర్షియల్స్‌తో కలిసి అనిల్ సుంకర ఏకెఎంటర్‌టైన్‌మెంట్స్ ఈచిత్రానిన నిర్మిస్తోంది. కిశోర్ గరికపాటి ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

# వచ్చే ఏడాదిలో ప్రభాస్ ప్రాజెక్టు-కె



రెబల్‌స్టార్ ప్రభాస్ క్రియేటివ్ డైరెక్టర్ నాగ్‌అశ్విన్ కాంబినేషన్‌లో రాబోతున్న చిత్రం ప్రాజెక్టు-కె.. ఈ సినిమా రిలీజ్ డేట్‌ను మేకర్స్ ప్రకటించారు.. ప్రాజెక్టు కె జనవరి 12 2024న సంక్రాంతి కానుకగా ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.. యుద్ధ సన్నివేశంలో విడుదల చేసిన అద్భుతమైన రిలీజ్ పోస్టర్ ప్రేక్షకులను కట్టిపడేసింది.. ముగ్గురు వ్యయక్తులు భారీ చేతికి తుపాకిని గురిపెట్టి చూస్తున్నారు. బ్యాక్‌డ్రాప్‌లో మైదానంలో ఆయుధాలతో యుద్ధవాతావరణం కన్పిస్తోంది.. ప్రపంచం ఎదురుచూస్తోంది. అని పోస్టర్‌పై రాసి ఉంది.. ఇండియాలో అత్యంత ఖరీదైన చిత్రంగా నిలిచిన ఈ అద్భుతమైన సినిమా విడుదల కోసం ప్రపంచం మొత్తం ఎదురుచూస్తోంది. దర్శకుడు నాగ్‌అశ్విన్ స్క్రిప్టుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ప్రపంచస్థాయి నిర్మాణ ప్రమాణాలతో చిత్రాన్ని రూపొందిస్తున్నారు.. టెక్నికల్‌గా ఈసినిమా మరో లెవల్‌గా ఉండబోతోంది.. విజయవంతంగా 50 ఏళ్ల సినీ ప్రయాణం పూర్తిచేసుకుంటున్న ప్రముఖ నిర్మాణ సంస్థ వైజయంతీ మూవీస్ నిర్మాణంలో ఈ గోల్డెన్ జూబ్లీ ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈచిత్రానికి అశ్వనీదత్ నిర్మాత. బాలీవుడ్ నటి దీపికా పడుకొనే హీరోయిన్‌గా నటిస్తోంది. బిగ్‌బి అమితాబ్ బచ్చన్ కీలకపాత్రలో కన్పించనున్నారు. ఈచిత్రానికి సంబంధించి ప్రమోషన్స్‌ను భారీగా నిర్వహించనున్నారు.

# మనసున్న ప్రతి మనిషికి నచ్చే 'సార్': వెంకీ అట్లూరి



**ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ . ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ సంయుక్తంగా తెలుగు, తమిళ భాషల్లో నిర్మించిన చిత్రం 'సార్' (తెలుగు), వాతి(తమిళం) , శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తున్న ఈచిత్రానికి సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మాతలు.. స్టార్ యాక్టర్ ధనుష్, సంయుక్త మీనన్ జంటగా నటించారు. ఈచిత్రానికి వెంకీ అట్లూరి దర్శకత్వం వహించారు. ఈచిత్రం శుక్రవారం విడుదలైన సూపర్‌హిట్ టాక్ అందుకుంది.. ఈసందర్భంగా దర్శకుడు వెంకీ అట్లూరి మీడియాతో మాట్లాడారు.**

**ఇది 1990-2000 నాటి కథ కదా.. ఇప్పటి యువతకు నచ్చుతుందా అనే సందేహం కలగలేదా?**

ఏ కథైనా చక్కగా చెబితే ఎవరైనా వింటారు. ఇది విద్య నేపథ్యంలో తెరకెక్కిన సినిమా.. అప్పటికీ, ఇప్పటికీ పరిస్థితులు మెరుగుపడలేదు.. 90ల కథ అయినప్పటికీ ఇప్పటికీ కూడ సరిగ్గా సరిపోయే కథ., ఎంట్రెన్స్ ఎగ్జామ్స్‌లు, ఒత్తిడులు, ఇపుడూ న్నాయి.. చదువు అనేది నిత్యావసరం.. అందుకే ఈ కథ ఎపుడూ కనెక్ట్ అవుతుంది.

**ఈకథలో ధనుష్ కంటే ముందు ఎవరినైనా అనుకున్నారా?**

లేదండీ. ధనుష్ గారిచే అనుకున్నాం.. లాక్‌డౌన్‌లో ఈ కథ రాసుకున్నాను ఆ సమయంలో ధనుష్‌గారికి కథ చెప్పాలి అనుకున్నాను.. ఆయనకు కథ చెప్పే అవకాశం వచ్చింది.. లాక్‌డౌన్ సమయంలో ఓటిటి వల్ల భాషతో సంబంధం లేకుండా ఫహద్ ఫాజిల్, ధనుష్, పృధ్వీరాజ్ నటులు మనకు మరింత చేరువయ్యారు. ఓటిటిల వల్ల నేను ధనుష్‌గారిని ఇంకా ఎక్కువ అర్థంచేసుకోవటం , ఇంకా ఎక్కువ ఇష్టపడటం చేశాను. ఆయనతో సినిమాతో చేయాలనే కోరిక పెరిగింది. మా నిర్మాతలు ధనుష్‌గారికి కథ చెప్పారా? అనగానే చాలా సంతోషించాను. కథ చెప్పగానే ఆయన క్లాప్స్ కొట్టి డేట్స్ ఎపుడు కావాలి అనటంతో ఆనందం కలిగింది.

**త్రివిక్రమ్‌గారు ఏమైనా సలహాలు, సూచనలు ఇచ్చారా?**

నిర్మాణంలో భాగస్వామిగా ఉన్నారు కాబట్టి. ఒక ప్రొడ్యూసర్‌కి, డైరెక్టర్‌కి మధ్య కథాపరంగా ఎలాంటి చర్చలు జరుగుతాయో అలాంటి చర్చలు జరిగాయి.. ఏదైనా సీన్ నచ్చితే వెంటనే బాగుందని మెచ్చుకొనేవాళ్లు.. కొన్నికొన్ని సీన్లు ఇలా చేస్తే బాగుంటుందని సలహాలు ఇచ్చారు. ఇందులో తండ్రీకొడుకుల మధ్య మంచి సన్నివేశం ఉంటుంది.. అది త్రివిక్రమ్‌గారితో జరిపిన సంభాషణల నుంచే పుట్టింది.

**తమిళంలో ఎలాంటి స్పందన ఉంది?**

నేను చెన్నైలో ప్రేక్షకులతో కలిసి షో చూశాను.. వాళ్లు సినిమా చూస్తూ చప్పట్లు కొడుతూనే ఉన్నారు. అది చాలు అక్కడ స్పందన ఎలా ఉందో చెప్పటానికి.. తెలుగులో కూడ ప్రీమియర్ షోల నుంచే సినిమా బాగుందంటూ చాలా ఫోన్లు వస్తున్నాయి.. కొందరైతే హిందీలో కూడ విడుదల చేయాల్సింది అన్నారు అది యూనివర్సల్ సబ్జెక్టు. అన్నిభాషల ప్రేక్షకులను మెప్పిస్తుంది.

**మీ తదుపరి చిత్రం సితార బ్యానర్‌లో ఉంటుందా?**

సితార నాకు హోం బ్యానర్ లాంటిది.. నిర్మాత వంశీగారు నాకు చాలా మంచి స్నేహితుడు. త్రివిక్రమ్ గారంటే ప్రతేయక అభిమానం ఉంటుంది. వారితో కలిసి పనిచేయటం నాకెపుడూ సంతోషాన్ని ఇస్తుంది.. అయితే తదుపరి చిత్రం గురించి ఇపుడే చెప్పలేను.. నేను సార్ అనే ఒక మంచి సినిమా తీశాను.. అది ఎక్కువ మందికి చేరువ అవ్వాలి అనుకుంటున్నాను. ఆ తర్వాతే కొత్త సినిమా గురించి ఆలోచిస్తాను.

**ఇక నుంచి కమర్షియల్ సినిమాల వైపు అడుగులు వేస్తారా?**

ఇది పూర్తి కమర్షియల్ సినిమా అనను.. కమర్షియల్ ఎలిమెంట్స్‌తో కూడిన సందేశాత్మకచిత్రం.. ఇక నుంచిసినిమా సినిమాకి వైవిధ్యం చూపించాలని అనుకుంటున్నాను.

# 'ప్రొడ్యూసర్ గిల్డ్' మాఫియాగా మారింది: సి.కల్యాణ్



ప్రముఖ సినీ నిర్మాత సి.కల్యాణ్ తాజాగా మీడియాతో మాట్లాడారు ప్రొడ్యూసర్స్ గిల్డ్‌పై ఆసక్తి కర కామెంట్లు చేశారు. ప్రొడ్యూసర్ గిల్డ్ మాఫియాగా మారిందని ఆరోపించారు. దీని వల్ల సినీ ఇండస్ట్రీ నాశనం అవుతుందని విమర్శించారు. నిర్మాతల మండలిలో 1200 మంది సభ్యులుం టే గిల్డ్ 27 మంది సభ్యులున్నారని తెలిపారు. ఇక గుత్తాధిపత్యం వల్ల పరిశ్రమ నాశనం అవు తోందని అన్నారు. రేపు జరగబోయే ఎలక్షన్స్ అందరినీ ఆహ్వాసిఉత్త తన అభిప్రాయాన్ని పంచు కున్నారు. 2019 నుంచి 2023 ఫిబ్రవరి వరకు ప్రెసిడెంట్ కౌన్సిల్ ప్రెసిడెంట్‌గా రెండోసారి ఎన్నుకోబడ్డానని అన్నారు. ఇది నాకు ఇష్టం లేకపోయినా ఎవరో వచ్చి కూర్చునే బదులు నువ్వు ఉంటే బావుంటుందని అందరూ చెప్పటంతో నేను ఈ బాధ్యతను తీసుకోవటం జరిగిందన్నారు. మీ అందరికీ తెలుసునని, ఎలక్షన్‌కు పోటీలో ఉండే పేర్లు చూస్తే ఎవరు సంస్థకు న్యాయం చేస్తారు. ఎవరు కమిషన్లు తీసుకోరు. ఎవరు సంస్థను లీడ్ చేస్తారు అనేది మీ అందరికీ తెలుసు అని అన్నారు. కల్యాణ్ లీడ్ చేస్తే మంచి జరుగుతుంది అనే నమ్మకం మీకు కలిగితే మీరందరూ వచ్చి మా ప్యానల్‌కు వచ్చి ఓటేయ్యండని అన్నారు. ఈ ఆర్గనైజేషన్‌ను కాపాడండి అని అన్నారు. చాలా మంది గిల్డ్ ఏంటి కౌన్సిల్ ఏంటి రెండింటినీ కలిపేయెచ్చు కదా అని అన్నారని, అలా కలపటానికి పుట్టిందే మా ప్యానల్ అన్నారు. దీన్ని విఫలయత్నం చేయాలని కొందరు దుండగులు అనుకుంటున్నారని అన్నారు. వారు ఆ సీటు మీద ఉండే వ్యామోహంతో చేయటమే కాకుండా దిల్‌రాజుగారిని నన్ను పోలుస్తూ కామెంట్స్ చేస్తున్నారని అన్నారు.

# అఖిల్ అక్కినేని 'ఏజెంట్'

యంగ్ అండ్ డైనమిక్ హీరో అఖిల్ అక్కినేని, స్టైలిష్ ఫిల్మ్‌మేకర్ సురేందర్‌రెడ్డి, మోస్ట్ అవైటెడ్ పాన్‌ఇండియా ప్రాజెక్టు ఏజెంట్... ఇప్పటికే విడుదలైన ఏజెంట్ ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వచ్చింది.. ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ నేషనల్ వైడ్‌గా ట్రెండ్ అవుతోంది.. ఇటీవల విడుదల చేసిన రిలీజ్ డేట్ వైల్డ్‌యాక్షన్ గ్లింప్స్ కూడ క్యూరియాసిటీని పెంచింది.. మహాశివరాత్రి సందర్భంగా శనివారం శుభాకాంక్షలు తెలుపుతూ త్వరలోనే ఏజెంట్ మ్యూజికల్ ప్రమోషన్స్ స్టార్ట్ చేయబోతున్నట్టు మేకర్స్ తెలిపారు.. చార్ట్‌బస్టర్ కంపోజర్స్ హిప్ హాప్ తమిళ సంగీతం అందించిన ఏజెంట్ ఎక్స్‌ట్రార్డినరీ సాంగ్స్‌ను గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారు. ఈసందర్భంగా విడుదల చేసిన న్యూపోస్టర్‌లో అఖిల్ టెర్రిఫిక్‌గా కన్పించారు.. ఈసినిమా కోసం అఖిల్ స్టైలిష్‌గా మేకోవర్ అయ్యారు. సురేందర్‌రెడ్డి ఈచిత్రాన్ని థ్రిల్లర్‌గా రూపొందించారు. సాక్షి వైద్య అఖిల్‌కు జోడీగా నటిస్తోంది.. మమ్ముట్టి కీలకపాత్రలో నటిస్తున్నారు. ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్, సురేందర్2 సినిమా పతాకాలపై రామబ్రహ్మం సుంకర నిర్మిస్తున్నారు. అజయ్ సుంకర, దీపక్రెడ్డి సహ నిర్మాతలుగా వ్యవహ రిస్తున్నారు. తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఏప్రిల్ 28న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.



# 'మాధవే మదుసూధనా' ఫస్ట్‌లుక్

బొమ్మదేవర శ్రీదేవి సమర్పణలో సాయిరత్న క్రియేషన్స్ పతాకంపై తేజ బొమ్మదేవర, రిషిక లోక్రే జంటగా బొమ్మదేవర రామచంద్రరావు దర్శక, నిర్మాణ సారధ్యంలో తెరకెక్కుతున్న ప్రొడక్షన్ నెం2 చిత్రం హైదరాబాద్‌లో అన్నపూర్ణ స్టూడియోస్‌లో సినీ ప్రముఖుల మధ్య వైభవంగా





ప్రారంభమైన సంగతి తెలిసిందే. అయితే పిఉడు ఈ మూవీ ప్రమోషన్స్ కార్యక్రమాలు పెంచేశారు. ఈ మూవీ నుంచి ఫస్ట్‌లుక్ మోషన్ పోస్టర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు.. కింగ్ అక్కినేని నాగార్జున చేతులమీదుగా ఈ ఫస్ట్‌లుక్ మోషన్ పోస్టర్‌ను రిలీజ్ చేయించారు. అనంతరం నాగార్జున మాట్లాడుతూ, ఫస్ట్‌లుక్ మోషన్ పోస్టర్ బాగుందని, అందరినీ మెప్పించేలా ఉందని ప్రశంసించారు. యూనిట్‌కు ఆల్‌దిబెస్ట్ తెలిపారు. ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు

# 'మాఊరి పొలిమేర'

శ్రీకృష్ణ క్రియేషన్స్ బ్యానర్‌పై గౌరు గణబాబు సమర్పణలో గౌరికృష్ణ నిర్మాతగా మా ఊరి పొలిమేర.కు సీక్వెల్‌కు తెరకెక్కుతోంది.. డాక్టర్ అనిల్‌విశ్వనాథ్ దర్శకుడు.. సత్యం రాజేష్ డాక్టర్ కామాక్షి భాస్కర్ల , గెటప్ శ్రీను, బాలాదిత్య, రవివర్మ, చిత్రం శ్రీను, అక్షత శ్రీనివాస్







ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. ఉత్తరాఖండ్, కేరళ, ఎపి, ఖమ్మం, హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఇప్పటికే షూటింగ్ పూర్తిచేసుకుంది.. ప్రస్తుతం ఈచిత్రానికి సంబంధించిన పోస్ట్‌ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.. త్వరలో ఈచిత్రానికి సంబందించిన పూర్తివివరాలను వెల్లడించనున్నారు.

## చంద్రబాబును అడ్డుకోవడం అన్యాయం



గార, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

చంద్రబాబునాయుడు ఉభయగోదావరి జిల్లాల పర్యటనలో అడ్డుకోవడం అన్యాయమని గార మండల దేశం పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు ఎల్.రాధాకృష్ణరెడ్డి, జల్లు రాజీవ్ అన్నారు. శనివారం గారలో ప్రభుత్వం వహిస్తున్న అప్రజాస్వామ్యానికి నిరసనగా అంబేద్కర్ విగ్రహంకు వినతిపత్రాన్ని అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు ఇలా చేస్తే జగన్ పాదయాత్ర చేసేవారా అలాగే ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలనకు చరమగీతం పాడడం పాడడం చంద్రబాబు సిఎం కావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పొట్నూరు కృష్ణమూర్తి, వైకుంఠరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్మోగిన శివనామస్మరణ



గార, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

మహాశివరాత్రి పురస్కరించుకుని గార, కొర్ని, కొర్లాం, లంకపేట, సతివాడ, అంపోలు, శ్రీకూర్మంలో శివాలయాలు జనంతో కిక్కిరిసాయి. శనివారం వేకువజామునుంచే భక్తులు దర్శించుకున్నారు. అలాగే శని త్రయోదశితో శనివారం నవగ్రహ పూజలు కూడా చేశారు. కొన్ని చోట్ల హోమాలు, భజనలు, సత్సంగం వంటి కార్యక్రమాలు చేపట్టారు. శ్రీకూర్మంలోని పాతాళ సిద్దేశ్వరుని కూర్మనాధుని ప్రముఖులు దర్శించుకున్నారు.

## హరహర మహాదేవ శంభో శంకరా...

### శివనామస్మరణతో మార్మోగిన శైవ క్షేత్రాలు



సంతబొమ్మాళి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా సంతబొమ్మాళి మండలంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. హర హర మహాదేవ శంభో శివ శంకరా అంటూ శైవ క్షేత్రాలు మార్మోగాయి. సంతబొమ్మాళి ఉమాపాలేశ్వర స్వామి ఆలయంలో వేకువజాము నుంచి శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చుట్టుప్రక్కల గ్రామాల నుంచి వేలాది మంది భక్తులు రావడంతో గుడి బయట వరకు క్యూలైన్‌లో నిలబడి శివునికి పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, పోలీసులు సహకారంతో గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి ప్రశాంతంగా పూజలు నిర్వహించారు. కాపుగోదాయవలస శివ సన్నిధి ఆలయంలో గత నాలుగు రోజుల నుంచి ద్వాదశ జ్యోతిర్లింగం, శివకోటి, శివలింగ ప్రతిష్ట మహోత్సవం, శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. అలాగే శివరాత్రి పర్వదినం సందర్భంగా ఇక్కడ ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ సందర్భంగా కోటి వత్తులతో ఏకదీపం, దీపారాధన జరిపారు. మూలపేట ముక్తేశ్వరస్వామి ఆలయంలో, నౌపడ, బోరుభద్ర, డిజిపురం, కొల్లిపాడు, ఎస్.జగన్నాధపురం, వల్లేవలస, వడ్డివాడ తదితర గ్రామాల్లో శివాలయాల్లో విశేష పూజలు నిర్వహించారు. ఈ పర్వదినం పురస్కరించుకుని మండలం నలుమూలల నుంచి వేలాది మంది భక్తులు రావివలస తరలి వెళ్లి ఎండల మల్లికార్జునస్వామిని దర్శించుకున్నారు. ఈ పర్వదినం సందర్భంగా పలు ఆలయాలు వద్ద రాత్రి భజనలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## శిగలపుట్టుగలో ఘనంగా శివరాత్రులు

మందస, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



మండలంలో బేతాళపురం పంచాయతీ శిగలపుట్టుగ గ్రామంలో శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర ఆలయంలో ఘనంగా శివరాత్రులు నిర్వహించారు. శనివారం మధ్యాహ్నం సుమారు 2వేల మందికి గ్రామస్తులు అన్న సమర్పణ కార్యక్రమం నిర్వహించారు. సముద్రతీరానికి 100 మీటర్ల దూరంలో ఉన్న ఈ దేవాలయంలో వేకువజామున రెండు గంటల నుంచి భక్తులు భక్తిశ్రద్ధలతో పోటెత్తారు. దేవాలయ కమిటీ సభ్యులు భక్తులకి మంచి నీరు సౌకర్యం మరియు టెంట్లను ఏర్పాటు చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేశారని చుట్టుప్రక్కల గ్రామస్తులు దేవాలయ కమిటీ సభ్యులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో శిగలపుట్టుగ గ్రామ పెద్దలు మరియు యువకులు పెద్దసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శివాలయాన్ని సందర్శించిన ఎంపీపీ



సోంపేట, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

మహాశివరాత్రి సందర్భంగా సోంపేట మండలం బారువ గ్రామంలో గల శ్రీశ్రీశ్రీ కోటిలింగేశ్వరస్వామి ఆలయాన్ని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించిన సోంపేట మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు డాక్టర్ నిమ్మన దాసు, సుంకిడి ఎంపీటీసీ సభ్యులు నిమ్మన లీలారాణి. ఈ కార్యక్రమంలో ఎంపిపి దాసుతో పాటు సర్పంచ్ తారకేశ్వరరావు, ఈఓపిఆర్‌డి వాసు, ఎంపిటిసి సభ్యులు, వార్డు మెంబర్లు, ఆలయ సిబ్బంది, గ్రామపెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## అనుమానంతోనే భార్యపై హత్యాప్రయత్నం : సీఐ

ఆమదాలవలస, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



భార్యపై అనుమానంతోనే కత్తితో దాడికి పాల్పడ్డాడని, అడ్డు వచ్చిన కుమార్తె విజయ (26) పైనా కత్తితో తలపై దాడి చేశాడని ఆమదాలవలస సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పైడయ్య శనివారం తెలిపారు. విలేకర్లతో మాట్లాడుతూ చాలా రోజుల నుంచి భార్య సూర్యం (55)పై రామారావు అనుమానంతో ఉండేవాడని తెలిపారు. సతీష్ అనే వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకుందనే అనుమానంతో తరచూ భార్యభర్తలు గొడవ పడేవారని తెలిపారు. ఈ విషయంపై కూతురు విజయ తల్లికి సహకరిస్తుందనే అనుమానంతో ఇద్దరిపై కక్ష పెంచుకున్నాడు. ఇద్దరిని ఎలాగైనా చంపాలనే ఉద్దేశ్యంతో ఇంట్లో ఎవరు లేని సమయంలో భార్యపై కత్తితో దాడి చేయబోగా అడ్డు వచ్చిన కూతురు విజయపై దాడి చేశాడు. దీంతో విజయ అక్కడికక్కడే మృతి చెందిందని వివరించారు. ఘటన జరిగిన వెంటనే సొట్టవానిపేట గ్రామానికి చేరుకుని సూర్యం ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేశామని అన్నారు. శనివారం నిందితుడు రామారావును కోర్టుకు తరలించినట్లు సిఐ పి.పైడయ్య తెలిపారు.

## దివ్యాంగునికి కన్యాదానం చేసిన ఏపిఎం



ఆమదాలవలస, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

సమాజంలో దివ్యాంగులకు కొంత మంది సకలాంగుల కంటే ఎక్కువ ప్రతిభ ఉంటుందని నిరూపించుకున్న గురుగుబెల్లి వెంకట అప్పలనాయుడుకు వివాహ మహోత్సవంలో ఆమదాలవలస ఎపిఎం స్వయంగా కన్యాదానం చేసి సమాజంలో గల దివ్యాంగులకు ప్రేరణ కల్పించారు. వెంకటప్పలనాయుడు, బూర్జ మండలం ఒపివాడ వెంకంపేట గ్రామ సంఘంలో విఓఎగా పని చేస్తున్న గురుగుబెల్లి వసంతకుమారి, నర్సింగరావునాయుడుల ఏకైక పుత్రుడు చిన్నతనం నుంచి తనకు మాటలు రానప్పటికీ అధైర్యపడకుండా ఉన్నత విద్యను చదివించారు. ఇతను గతంలో ప్రస్తుతం మన జిల్లా కలెక్టర్ దగ్గర విభిన్న ప్రతిభావంతుల పోస్టులలో ప్రతిభ కనబర్చి స్వయంగా కలెక్టర్ ద్వారా పోస్టింగ్ ఆర్డర్ పొంది బూర్జ మండల పరిషత్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నారు. ఇలాంటి వ్యక్తులను ఆదర్శంగా తీసుకుని సమాజంలో దివ్యాంగులు, వారి తల్లిదండ్రులు మానసిక స్థైర్యం పొందాలని ఎపిఎం సూచించారు.

## ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు

జలుమూరు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



మండలంలోని యలమంచిలి (కొండ కామేశ్వరిపేట) కోలువై ఉన్న ఎండకామేశ్వరస్వామి ఆలయం సన్నిధిలో మహాశివరాత్రి ఉత్సవమును యలమంచిలి గ్రామ ఉపసర్పంచ్ కోర్ను జగ్గారావు ఘనంగా నిర్వహించారు. మహాశివరాత్రి సందర్భంగా ఆలయం లో కోర్ను చినబాబు దంపతులు రుద్రాభిషేకం స్వామి వారికి చేశారు. అదే విధంగా సుమారు 4వేల మందికి అన్నదాన కార్యక్రమం ఘనంగా 4 సంవత్సరాల నుంచి నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## శ్రీముఖలింగంను దర్శించుకున్న కలెక్టర్, ఎస్‌పి, స్పీకర్

జలుమూరు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



దక్షిణ కాశీగా పేరొందిన శ్రీముఖలింగేశ్వర ఆలయంలో రాత్రి 2 గంటల నుంచి మహాశివరాత్రి సందర్భంగా భక్తులు తండోపతండాలుగా క్యూలైన్‌లో బారులు తీరి స్వామి వారిని దర్శించుకున్నారు. ఓం నమఃశ్శివాయ, హరహర మహాదేవ శంభో శంకర అంటూ ప్రజలు భక్తిప్రపత్తులతో స్వామిని దర్శించుకున్నారు. జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బిలాతకర్ కుటుంబ సమేతంగా, ఎస్పి జిఆర్.రాధిక, శాసనసభాపతి తమ్మినేని సీతారాం కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకున్నారు. ముందుగా పూర్ణకుంభంతో ఇఒ ప్రభాకరరావు, పురోహితులు నాయుడుగారి రాజశేఖర్ స్వాగతం పలికి వారి గోత్రనామాలు చదివి పసుపుకుంకుమ పూలతో పూజలు చేశారు. అదే విధంగా సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు కుటుంబ సమేతం, వైస్ ఎంపీపీ తంగి మురళీకృష్ణ స్వామివారిని దర్శించుకున్నారు. సాయిరాం భక్తులు మజ్జిగ, మంచినీరు ప్యాకెట్లు భక్తులకు అందజేశారు. భక్తులకు ఉచిత ప్రసాదమును ఆలయ ట్రస్టు సభ్యులు దేవాదాయశాఖ ఆధ్వర్యంలో అందజేశారు. సీఐ రాము, ఎస్సై పారినాయుడు ఆధ్వర్యంలో సుమారు 250మందితో బందోబస్తు, భద్రతాచర్యలు నిర్వహించినప్పటికి విఐపీలను విడిచిపెట్టే గేటు వద్ద సక్రమంగా విధులను నిర్వహించలేకపోయారని పలువురు భక్తులు ఆరోపిస్తున్నారు. ఆరోపణలలో సాక్షాత్తు జలుమూరు ఎంపిపి వాన గోపి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు దామ మన్మధరావు, బొడ్డపాడు సర్పంచ్ ప్రతినిధి అంపోలు భానుమతి, తిరుపతిరావు కలిసి స్వామి దర్శనమునకు విఐపి గేటు వద్దకు వెళితే ఎంపిపిని ప్రవేశించడానికి అవకాశం ఇవ్వనందున ఇంటికి తిరుగు ముఖం పట్టారు. ఇకనైనా అధికారులు స్పందించి చక్రతీర్థస్నానాలకు సక్రమంగా నిర్వహించవలెనని పలువురు అంటున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ బి.శాంతి, ఎమ్మార్వో బి.సత్యం, ఎంపిడిఓ రవికుమార్, డిటి శ్రీనివాసరావు, ఇఓపిఆర్‌డి ఉమామహేశ్వరరావు, ఎలక్ట్రికల్ ఎఇ వెంకటేశ్వరరావు, ఆర్.ఐ సతీష్, విఆర్వోలు రామారావు, విజయబాబు, ప్రధానంగా అహర్నిశలు గ్రామసర్పంచ్ తమ్మన్నగారి సతీష్ ధనలక్ష్మి దైవసేవలు చేస్తున్నారు.



## లోవోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చేసిన సర్పంచ్



కొత్తూరు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

కొత్తూరు మండలం గురండి గ్రామ పంచాయతీ కాశీపురం గ్రామంలో చాలా రోజులుగా విద్యుత్ లోవోల్టేజ్ సమస్యతో గ్రామస్తులు అవస్థలు పడుతున్న విషయం పాఠకులకు విధితమే. ప్రధానంగా గ్రామంలో కరెంట్ లేక త్రాగునీటి సమస్యతో పాటు ఇళ్లకు విద్యుత్ సరఫరా లేకపోవడం వంటి సమస్యలతో బాధ పడుతూ ఇదే విషయాన్ని గురండి సర్పంచ్ బోర సింహాద్రినాయుడు దృష్టికి కాశీపురం గ్రామస్తులు తీసుకెళ్లగా స్పందించిన సర్పంచ్ సింహాద్రినాయుడు తక్షణమే సంబంధిత విద్యుత్‌శాఖ అధికారులతో మాట్లాడి శనివారం నాడు శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టి డిపిని ఏర్పాటు చేశారు. చెప్పిన వెంటనే సమస్య పట్ల స్పందించి గ్రామస్తుల ఇబ్బందులను గుర్తెరిగిన సర్పంచ్ సింహాద్రినాయుడు తీరుపట్ల సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తూ గ్రామస్తులైన కిరణ్ తిరుపతిరావు, జనార్ధనరావు, నర్సింహులు, ఉమా, మధు, రాంబాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రమాదంలో ప్రజాస్వామ్యం

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



దేశంలో ఎక్కడా లేని విధంగా మూడున్నర సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్‌లో అడుగడుగునా రాజ్యాంగం ఉల్లంఘన, చట్టాల ధిక్కరణ జరుగుతుందని, దాని వలన ప్రజాస్వామ్యానికి ప్రమాదం వాటిల్లుతుందని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు తూర్పు గోదావరి జిల్లా అనపర్తిలోసభ నిర్వహించకుండా పోలీసులే అడ్డుకున్నారని దానికి నిరసనగా టీడీపీ శ్రేణులు నల్లబ్యాడ్జీలు ధరించి స్థానికంగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి పలు నినాదాలు చేశారు. చంద్రబాబు సభకు ఉదయం అనుమతులిచ్చి సాయంత్రం అనుమతులు లేవంటూ సభను అడ్డుకున్నారని పోలీసులు, టీడీపీ కార్యకర్తలను రెచ్చగొట్టి వారిపై లాఠీచార్జి చేసి శాంతి భద్రతలకు విఘాతం కల్పించారని ఆ వినతిపత్రంలో వారు పేర్కొన్నారు. జెడ్‌ప్లస్ ఉన్న రక్షణ ఉన్న చంద్రబాబునాయుడు వస్తుంటే ట్రాఫిక్ క్లియర్ చేయాల్సిన పోలీసులే ఆయన కాన్వాయ్‌కి అడ్డంగా రోడ్డుపై ధర్నాకు కూర్చోవడం విచారకరమన్నారు. ఇలాంటి చర్యలతో రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడి ఉందన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షుడు బోయిన రమేష్, మాజీ ఎంపీపీ తర్ర రామకృష్ణ, మాజీ జెడ్పీటిసి పట్ట సింహాచలం, మాజీ సర్పంచ్‌లు దేవాది సింహాద్రి, సిమ్మ నారాయణరావు, కోటబొమ్మాళి పట్టణ అధ్యక్షుడు కోరాడ గోవిందరావు, తంగుడు సునీల్, లాడి శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

## శివనామస్మరణతో మారుమ్రోగిన శివాలయాలు



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

మహాశివరాత్రి పురస్కరించుకుని మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న శివాలయాల్లో శివనామస్మరణతో శనివారం మారుమ్రోగాయి. భక్తులు వేకువజాము నుంచే శివుని దర్శనం కోసం బారులు తీరారు. ఈ మేరకు కొత్తపల్లి, సరియాపల్లి, దంత, కురుడు, కొత్తపేట, కోటబొమ్మాళి, జర్జంగి, రేగులపాడు, లకందిడ్డి, సుబ్బారావుపేట, హరిశ్చంద్రపురం తదితర గ్రామాల్లోని ఆలయాల్లో భక్తులతోరద్దీ నెలకొంది.

## మహాశివరాత్రి సందర్భంగా స్వామి వారి ఉత్సవ విగ్రహాలు ఊరేగింపు

కొత్తూరు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని కొత్తూరులోని శ్రీశ్రీశ్రీ ఉమా మల్లిఖార్జునస్వామి వారి ఉత్సవ విగ్రహాలు ఊరేగింపు ఘనంగా జరిపారు. శనివారం ఉదయం నుంచే ఉమా మల్లిఖార్జున స్వామి వారి ఆలయానికి భక్తులు పోటెత్తడం విశేషం. ఉదయం నుంచి స్వామి వారికి ఆలయ అర్చకుల సమక్షంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ నేపథ్యంలో ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో మార్మోగింది. అనంతరం స్వామి వారి ఉత్సవ విగ్రహాలకు తిరువీధి గావించారు. మహాశివరాత్రి సందర్భంగా శ్రీశ్రీశ్రీ ఉమామల్లిఖార్జునస్వామి వారి ఆలయానికి గ్రామస్తులతో పాటు చుట్టుప్రక్కల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాతపట్నంలో శివనామ స్మరణతో హోరెత్తిన భక్త జనావళి



పాతపట్నం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

ఆంధ్ర ఒడిశా సరిహద్దు ప్రాంతమైన పాతపట్నంలో తూర్పుదిశలో సుమారు ఐదు కిలోమీటర్ల ఎత్తులో ఉన్న జోగి కొండపై వెలసిన స్వయంభూ జోగేశ్వరుని దర్శనార్థమై శివరాత్రి పర్వదిన సందర్భంగా సూర్యోదయం ప్రారంభమైన నుంచి సూర్యాస్తమయం వరకు అనేక ప్రాంతాల భక్తులు సుమారు 14వందల మెట్లు ఎక్కుతూ చిన్నారుల నుంచి వృద్ధుల వరకు శివనామస్మరణ చేస్తూ జోగి కొండ పర్వత ప్రాంతం ఓం నమఃశ్శివాయ నినాదాలతో శంకరుని దర్శనార్థమై పాతపట్నంలో కనుల పండువగా శివరాత్రి పర్వదినాన జాతర ఘనంగా జరిగింది. పాతపట్నంలో మహేంద్రతనయ నది తీరాన స్వయంభు శ్రీనీలకంఠేశ్వరుడు కార్తీక మాసం నుంచి శివరాత్రి వరకు నేత మునిగి ఉండి శివరాత్రి పర్వదినాన భక్తులకు దర్శనమిస్తారు. అనాధిగా ఆనవాయితీగా ఈ రోజు భక్తుల పరంపర ఎక్కువగా ఉంటుంది. శివరాత్రి సందర్భంగా ముందు రోజు అర్ధరాత్రి నుంచి స్వామివారి దర్శనార్థమై వేలాది మంది భక్తులు క్యూలైన్‌లో ఉంటూ భక్తిశ్రద్ధలతో శివనామ స్మరణ చేస్తూ పూజలు నిర్వహించుకుంటారు. అలాగే శ్రీ నీలకంఠేశ్వరుడు వెళ్లేదారిలో నది ఇవాలి ఒడ్డున శ్రీకేదారేశ్వరుడు స్వయంభు శివ స్వరూపం ఆలయంలో కూడా భక్తుల రద్దీ నిండుగా ఉన్నది. శ్రీనీలమణి దుర్గ అమ్మతల్లి ఆలయం దాటిన తర్వాత శ్రీమంజునాధ స్వామి ఆలయంలో కూడా తెల్లవారి నుంచి భక్తులు కిటకిటలాడుతూ స్వామి దర్శనార్థం క్యూలైన్‌లో ఉండి శివ దర్శనాన్ని చేసుకున్నారు.

## ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి పూజలు

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



విశ్వబ్రాహ్మణుల ఆరాధ్య దైవం వీరబ్రహ్మేంద్రస్వామి పూజలు ఘనంగా నిర్వహించారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా కంచికామాక్షి విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. వీరబ్రహ్మేంద్రస్వామి చిత్రపటంతో దాసన్నపేట బస్టాండ్, మెయిన్‌రోడ్డు, హాస్పిటల్ రోడ్డు, మంగళవారంపేట, చినమేదరివీధి మీదుగా డైలీమార్కెట్ జంక్షన్ రథం వీధిలో ఉత్సవ మండపం ఏర్పాటు చేశారు. అక్కడ పూజలు నిర్వహించారు. ప్రముఖ వ్యాపారవేత్త వెచ్చా కేశవరావు పూజల్లో పాల్గొన్నారు.



# శ్రీకాకుళం వార్త

## ఆకలి అన్నవారికి అన్న క్యాంటీన్

పాతపట్నం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో తెలుగుదేశం పార్టీనాయకుల ప్రోత్సాహంతో ఎన్నారైలు ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్ శనివారం నాడు శివరాత్రి సందర్భంగా పరిసర ప్రాంతాల నుంచి చిన్నారుల నుంచి వృద్ధుల వరకు ఆయా ఆలయాలకు వచ్చిన భక్తులకు, అనేక మందికి మధ్యాహ్నం ఆకలితో అలమటిస్తున్న అనేక మంది భక్త జనాలకి అన్నా క్యాంటీన్ ద్వారా అందరికీ అన్నం అందివ్వడంతో ప్రజల నుంచి అన్నా క్యాంటీన్ పనితీరు శభాష్ అనిపించుకుందని పలువురు హర్షం వెలిబుచ్చారు. సుమారు పదిరోజులు క్రితం పాతపట్నం మండల కేంద్రంలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తాజా, మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలమట సాగర్ అలాగే మండల పార్టీ అధ్యక్షులు పైల బాబ్జీ ఈ అన్నా క్యాంటీన్ ప్రారంభించారు. పట్టణ అధ్యక్షులు సైలాడ సతీష్ మరియు ఆయన మిత్రబృందం స్థానిక టీడీపీ కుటుంబ సభ్యులు నేతృత్వన ప్రతిరోజు అన్న క్యాంటీన్ సరైన సమయంలో నిర్వహిస్తుండడం ఆకలి అన్నవారికి అన్నం అందుతుంది. తద్వారా టీడీపీ చేపడుతున్న కార్యక్రమం పట్ల అనేక మంది ఆకర్షితులవుతున్నారు. శివరాత్రి ప్రజలకు ప్రత్యక్ష నిదర్శనం కనబడడంతో నిత్యం ఈ కార్యక్రమం నిర్వహించాలని పలువురు కోరుతున్నారు.

## టీడీపీలో పలువురు చేరిక

పాతపట్నం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



మండలంలోని గుప్పిలి, సంతలక్ష్మీపురం గ్రామాలకు చెందిన పలువురు వైకాపాను వీడి తెలుగుదేశం పార్టీలో శనివారం చేరారు. వీరికి పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ తెలుగుదేశం పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ పాలనను ప్రజలు విసుగు చెంది వైకాపాను వీడి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారన్నారు. సంతలక్ష్మీపురం మాజీ ఎంపీటీసీ కోట తిరుపతిరావు, కె.పురుషోత్తంతోపాటు 50 కుటుంబాలు వైకాపాను వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆయనతో పాటు మండల టీడీపీ నేతలు ఉన్నారు.

## చైతన్యదీపిక శ్రీశయన విద్యార్ధులకు స్టడీమెటీరియల్ పంపిణీ



ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

చైతన్యదీపిక ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధి 17వ వార్డు లాలాపేటలో శ్రీశయన పదో తరగతి విద్యార్ధులకు స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. అధ్యక్షులు దేవాడ మోహనరావు ఆధ్వర్యంలో నియోజకవర్గంలో 180 మందికి ఇంగ్లీష్, తెలుగుమీడియం స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. లాలాపేట సామాజిక భవనంలో వీటిని అందజేస్తూ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్ధులకు ఉపకార వేతనాలు కౌండిన్య ఎడ్యుకేషన్ ట్రస్టు తరపున అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పైల గిరిబాబు, సిందిరి మోహనరావు, దుద్ది వీర్రాజు, దూగాన లోకనాధం, మరిడి జోగారావు, పైల రమేష్, బొమ్మిడి దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

## లొద్దపుట్టిలో జనసేన వైద్యశిబిరం



ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

మండలం లొద్దపుట్టి గ్రామంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహిం చారు. మెడికవర్ హాస్పిటల్ సౌజన్యంతో తిప్పన సురేష్ వైద్య శిబిరం నిర్వహిం చారు. ధర్మపురంలో జెమ్స్ హాస్పిటల్ సౌజన్యంతో రామకృష్ణ, వాసు, పురు షోత్తం తదితరులు వైద్యశిబిరం నిర్వహించారు. సుమారు 450 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. మందులు పంపిణీ చేశారు. బిపి, షుగర్, ఇసీజీ పరీక్షలు నిర్వహించారు. జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తిప్పన దుర్యోధనరెడ్డి, దుంగు భాస్కర్, హేమంత్, దివాకర్, బొనమాళి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివరాత్రిపూజలు



ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఘనంగా శివరాత్రి పూజలు నిర్వహించారు. అన్ని శివాలయాలు శివనామస్మరణతో మారుమ్రో గాయి. నీలకంఠేశ్వర, ఉమామహేశ్వర, నర్మదేశ్వర, పాతళ సిద్దేశ్వర, కాశీవిశ్వేశ్వర, చంద్రశేఖర, తారకేశ్వర, రత్నేశ్వర, చిదంబరేశ్వర తదితర అన్ని శివాలయాల్లో భక్తులు పెద్దఎత్తున పూజలు నిర్వహించారు. వేకువజాము 3 గంటల నుంచే ఆలయాలకు భక్తులు బారులు తీరారు. అభిషేకాలు, విశేష పూజలు, లింగోద్భవం, రుద్రాక్ష హోమాలు నిర్వహించారు.

## తులేశ్వర ఆలయానికి వెండి ఆభరణాలు బహుకరణ

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



మండలం తులసిగాం గ్రామంలో కొలువుతీరిన తులేశ్వర స్వామి ఆలయానికి వెండి ఆభరణాలను బహుకరించారు. గ్రామానికి చెందిన పండూరి చిరంజీవి యమున దంపతులు, పండూరి నీలవతి సంయుక్తంగా వెండినామాలు, కళ్లు, ముక్కు, శివలింగానికి మీసం బహుకరించారు. సుమారు 600 గ్రాముల వెండితో 60వేల రూపాయల విలువ గల వీటిని అందజేశారు.ఇచ్ఛాపురం 5

19-2Pg10:Layout 1 2/19/23 12:44 AM Page 1



# 262 పరుగులకు భారత్ ఆలౌట్

## ఒక్కపరుగు లీడ్‌తో కొనసాగుతున్న ఆసీస్



**న్యూఢిల్లీ:** భారత్ ఆస్ట్రేలియా జట్లమధ్య అరుణ్‌జైట్లీ స్టేడియంలోజరుగుతున్న రెండో టెస్టులో శనివారం ఆట ముగిసేసమయానికి ఓవర్‌నైట్‌స్కోరు 29/0తో తొలి ఇన్నింగ్స్‌కొనసాగించిన భారత్ జట్టు 262 పరుగులకు చివరి సెషన్‌లో ఆలౌట్ అయింది. ఒక పరుగు లీడ్‌తో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆస్ట్రేలియా టీమ్ ఈరోజు ఆటముగిసే సమయానికి 61/1తో నిలిచింది. క్రీజులో ఓపెనర్‌ట్రావిస్ హెడ్ 39 పరుగులుచేసాడు. 40 బంతుల్లో ఐదు ఫోర్లు, ఒక సిక్స్‌కూడా ఆయన ఖాతాలో ఉంది. మార్కస్ లబుషేన్ 16 పరుగులుచేసాడు. 19 బంతుల్లో మూడు ఫోర్లు కూడా ఆయనఖాతాలో పడ్డాయి. ఆస్ట్రేలియా ప్రస్తుతం 62 పరుగుల ఆధిక్యంలో కొనసాగుతోంది. రెండో ఇన్నింగ్స్ స్టార్ట్‌చేసిన ఆస్ట్రేలియా టీమ్‌కి ఆరంభంలోనే గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఓపెనర్ ఉస్మాన్‌ఖవాజా ఆరుపరుగులు చేసాడు. 13 బంతుల్లో ఒకఫోర్ కూడా సాధించాడు. ఇన్నింగ్స్ ఆరో ఓవర్‌లోనే భారత స్పిన్నర్ రవీంద్రజడేజాకి వికెట్ ఇచ్చుకున్నాడు.

తొలి ఇన్నింగ్స్‌లో స్వీప్, రివర్స్ స్వీప్ ఆడి 81 పరుగులు చేసిన ఖవాజా రెండో ఇన్నింగ్స్‌లోనూ అదే ప్లాన్‌తో స్వీప్ ఆడి ఫీల్డర్‌శ్రేయస్ అయ్యర్‌చేతికి చిక్కాడు. ఫసస్టలోనే వికెట్‌పడినా ట్రావిస్ హెడ్ వన్డే తరహాలో దూకుడుగా హిట్టింగ్‌చేసాడు. దాంతో భారత బౌలర్లుకూడా కొంత ఆత్మరక్షణలో పడ్డారు. ఆదివారం తొలిసెషన్‌లో ట్రావిస్ హెడ్ ఏమేరకు చెలరేగుతాడో చూద్దామన్న ధీమాతో భారత్ బౌలరున్నారు. భారత్‌జట్టులో అక్షర్‌పటేల్ ఆట హైలైట్‌గా నిలిచింది. తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియా 139/7తో నిలిచి ఆస్ట్రేలియాకి 100కి పైగానే ఆధిక్యం కట్టబెట్టేలా కనిపించింది. కానీ ఆస్టేజ్‌లో వీరోచితంగా అక్షర్‌పటేల్ బ్యాటింగ్ చేసాడు. 115 బంతులాడిన ఈ అల్‌రౌండర్ తొమ్మిది ఫోర్లు, మూడు సిక్స్‌లసాయంతో 74 పరుగులుచేసాడు.

అంతేకాకుండా అశ్విన్ 37తోకలిసి ఎనిమిదో వికెట్‌కి 114 పరుగులు భాగస్వామ్యం తెచ్చాడు. దాంతో ఆస్ట్రేలియాకి కేవలం ఒక్కపరుగుమాత్రమే తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది. మరోమూడు రోజులు ఆట మిగిలి ఉండటంతో విజయావకాశాలు రెండుజట్లకు సమానంగా ఉన్నాయి. భారత్ జట్టులో అక్షర్‌ఫటేల్‌తోపాటు కోహ్లీ జడేజాలు కూడా భారత్ జట్టును ఆసాంతం ఆదుకున్నారు. ఎనిమిదవ వికెట్‌కు పటేల్; అశ్విన్‌లు కలిసి 114 పరుగుల తెచ్చారు. అయితే అశ్విన్ ఔట్ అయ్యాక అక్షర్‌పటేల్ ఎంతోసేపు నిలవలేదు. చివరి వికెట్‌గా షమీ క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. దాంతో భారత తొలి ఇన్నింగ్స్‌కు తెరపడింది.



## ఆర్సీబీ టీమ్‌కెప్టెన్‌గా స్మృతి మంధాన

**బెంగళూరు:** ఆర్సీబీ మహిళా టీమ్‌కి కెప్టెన్‌ని స్టార్‌క్రికెటర్ విరాట్‌కోహ్లీ శనివారంప్రకటించాడు. మార్చి నాలుగునుంచి మహిళా ప్రీమియర్‌లీగ్ 2023 మ్యాచ్‌లు ప్రారంభం కానుండగా టోర్నీలో ఆర్సీబీ మహిళా టీమ్‌ని స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన కెప్టెన్‌గా నడిపించబోతున్నట్లు కోహ్లీ వెల్లడించాడు. సుదీర్ఘకాలం ఆర్సీబీ మెన్స్‌టీమ్‌ని కెప్టెన్‌గా నడిపించిన కోహ్లీ 2021లో కెప్టెన్సీనుంచి వైదొలిగిన సంగతి తెలిసిందే. 2022లో ఆర్సీబీ జట్టుని దక్షిణాఫ్రికా మాజీ కెప్టెన్ డుప్లెసిస్ కెప్టెన్సీ తీసుకున్నాడు. శనివారం విడియో లింక్‌ద్వారా ఆర్సీబీ మహిళా కెప్టెన్ పేరును కోహ్లీప్రకటించగా అదే విడియోలో డుప్లెసిస్‌కూడా మద్దతిస్తున్నట్లు తెలిపాడు. అదేవిధంగా స్మృతికూడా స్పందించింది. ఇటీవలి వేలంలో మంధానాను రూ.3.4 కోట్లకు ఆర్సీబీ కొనుగోలుచేసింది. రూ.50 లక్షల కనీసధరతో వేలంలోకి వచ్చిన స్మృతికోసం ముంబయి ఇండియన్స్‌కూడా గట్టిపోటీ ఇచ్చింది కానీ వెనక్కి తగ్గని ఆర్సీబి ఎట్టకేలకు భారత మహిళాటీమ్ ఓపెనర్‌ను దక్కించుకుంది. తాజాగా ఆమెకే కెప్టెన్సీ కూడా ఇచ్చింది. ఉమన్‌ప్రీమియర్ లీగ్‌లో అత్యధిక ధరపలికిన క్రికెటర్‌గా మంధాన రికార్డు సృష్టించింది. 2008నుంచి ఐపిఎల్ జరుగుతుండగా ఇప్పటికే 15 సీజన్లు ముగిసాయి. కానీ కనీసం ఒక్కసారికూడా రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరుటీమ్ టైటిల్ విజేతగా నిలవలేకపోయింది. అయితేమూడుసార్లుమాత్రం ఫైనల్‌లో ఆడింది. ఈ ఏడాది ఐపిఎల్ 2023 సీజన్‌మ్యాచ్‌లు మార్చి 31నుంచి ప్రారంభం అవుతున్నాయి. మే 28న ఫైనల్‌జరుగుతుంది.

## ఐపిఎల్ తర్వాత ధోనీ కెరీర్ ఔట్!

### ఆసీస్ మాజీ ఓపెనర్ మాథ్యూ హెడెన్



**ముంబయి:** భారత మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ కెరీర్ ఐపిఎల్ 2023తో ముగుస్తుందని ఆసీస్ మాజీ ఓపెనర్ మాత్యూ హెడెన్ జోస్యం చెప్పాడు. మార్చి 31నుంచి ఐపిఎల్ 2023 సీజన్‌మ్యాచ్‌లు ప్రారంభం అవుతుంటే మే 28న టోర్నీ ఫైనల్‌జరుగుతుంది. ఈసారి పదిజట్లు టోర్నీల్లో పోటీపడుతున్నాయి. మూడేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత చెన్నై జట్టు మళ్లీ చెన్నైలోని చెపాక్‌స్టేడియంలోమ్యాచ్ ఆడబోతోంది. ఈనేపథ్యంలో చేపాక్‌లోనే ధోనీ తన ఐపిఎల్ కెరీర్‌కి గుడ్‌బై చెప్పేస్తాడని మాథ్యూ హెడెన్ అంచనావేసాడు. గత ఏడాది అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్‌ప్రకటించిన ధోనీ ఐపిఎల్ 2022 సీజన్‌తో కెరీరహుగించాలని భావించాడు. రవీంద్ర జడేజాని కెప్టెన్‌గాకూడా ఎంపికచేసారు.

చెన్నై టీమ్ వరుస ఓటములతో ఒత్తిడికి గురైన జడేజా సీజన్‌మధ్యలోనే కెప్టెన్సీనుంచి తప్పుకున్నాడు. దాంతో ధోనీచేతికి మళ్లీ చెన్నై టీమ్ పగ్గాలు వెళ్లాయి. ఈఏడాది కూడా ధోనీనే కెప్టెన్‌గా చెన్నై టీమ్‌ని నడిపించబోతున్నాడు. 41 ఏళ్లధోనీ ఇంకెంతో కాలం క్రికెట్ ఆడలేడని హెడెన్ చెపుతూ ఏడాదిలోరెండునెలలపాటు జరిగే ఐపిఎల్‌లో మాత్రమే ఆడుతూ బ్యాటింగ్ టచ్‌లో ఉండటం కష్టమని తేల్చేసాడు. భారత మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్‌కూడా అంగీకరిస్తూ ఐపిఎల్ 2023లో ధోనీ బ్యాటర్గఆకంటే కెప్టెన్‌గామాత్రమే జట్టుకి ఉపయోగం అని చెప్పాడు. ఓవరాల్‌గా హెడెన్‌ధోనీ ఐపిఎల్‌కెరీర్ ఐపిఎల్ 2023సీజన్‌తోముగుస్తుందని చెప్పాడు. 2008నుంచి ఐపిఎల్‌లో ఆడుతున్న ధోనీ ఇప్పటివకూ 234 మ్యాచ్‌లు ఆడి 135.2 స్ట్రైక్‌రేట్‌తో 4978 పరుగులుచేసాడు. అలాగే కెప్టెన్‌గాచెన్నై టీమ్‌ని 2010, 2011, 2018, 2021లో ఐపిఎల్ విజేతగా నిలిపాడు. ధోనీ తర్వాత చెన్నై కెప్టెన్ ఎవరు అనే ప్రశ్నకు ఇప్పటివరకూ ఫ్రాంచైజీవద్ద సమాధానం కూడా లేదు. అయితే చెన్నై యంగ్ ఓపెనర్ రుతురాజ్‌గైక్వాడ్‌పేరుమాత్రం వినిపిస్తోంది.

## టర్కీ భూకంపంలో ఘనా ఫుట్‌బాలర్‌మృతి



**అంకారా:** ఫుట్‌బాల్ రంగంలో ఘోరవిషాదం నెలకొంది. టర్కీలో సంభవించిన భూకంపంలో శిథిలాలకింద చిక్కుకున్న ఘనా ఫుట్‌బాలర్ క్రిస్టియన్ అట్సూ 11 రోజులు మృత్యువుతోపోరాడి శనివారం కన్నుమూసాడు. క్రిస్టియన్ అట్సూ మృతిని ఘనా ఫుట్‌బాల్ అధికారికంగా ప్రకటించింది. అట్సూ మృతిని జీర్ణించుకోలేకపోతున్నామని మృత్యువుతోపోరాడి అలిసిపోయిన క్రిస్టియన్ అట్సూ ఇవాళ శాశ్వత నిద్రలోకి వెళ్లిపోయాడు. ఆతని కుటుంబసభ్యులకు ప్రగాఢసానుభూతి అంటూ నానాసెక్కోర్‌ట్వీట్‌చేసారు. ప్రస్తుతం అట్సూ టర్కీస్ సూపర్‌క్లబ్ హాట్సే పోర్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. భూకంపంరావడంతో క్రిస్టియన్ అట్సూ సదరన్‌ప్రావిన్స్ ఆఫ్ హాటే ప్రాంతంలో శిథిలాల కింద చిక్కుకున్నాడు. ఈనెల ఏడో తేదీ రెస్క్యూటీమ్ వచ్చి అట్సూను శిథిలానుంచి బయటికి తీసి ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్సపొందిన అట్సూకు ఊపిరి తీసుకోడం కష్టంగామారి చనిపోయినట్లు వైద్యులు తెలిపారు. అటు చెల్సియా ఫుట్‌బాల్ క్లబ్‌కు కూడా గతంలోప్రాతినిధ్యం వహించాడు. న్యూక్యాసిల్‌కు ఐదేళ్లపాటు ఆడినక్రిస్టియన్ 2021లో సౌదీ అరేబియా క్లబ్‌కుప్రాతినిధ్యం వహించాడు. ఇటీవలే టర్కీస్ ఫుట్‌బాల్‌క్లబ్‌కు మారాడు. ఇక ఘనా తరపున 65 మ్యాచ్‌లు ఆడిన అట్సూ తొమ్మిదిగోల్స్‌చేసాడు.

## వందో టెస్టులో పుజారా చెత్తరికార్డు



**న్యూఢిల్లీ:** తన కెరీర్‌లో 100వ టెస్టు ఆడుతున్న టీమిండియా నయావాల్ ఛతేశ్వర్‌పుజారా అభిమానులను నిరాశకు గురిచేసాడు. బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో ఆసీస్‌తో జరిగిన రెండో టెస్ట్‌లో పుజారా డకౌట్‌గా వెనుదిరిగి చెత్తరికార్డు తెచ్చుకున్నాడు. ఏడు బంతుల వ్యవధిలోనే పుజారా రెండుసార్లు డకౌటవ్వడం విశేషం. అయితే అంపైర్, ఆస్ట్రేలియా తప్పిదంతో గట్టెక్కిన పుజారా ఆఛాన్స్ తిరిగి అందుకోలేకపోయాడు. కెఎల్‌రాహుల్ ఔట్ అయిన అనంతరం క్రీజులోకి వచ్చిన పుజారా ఎదుర్కొన్న తొలిబంతికే నాథన్ లయన్ వికెట్లముందు దొరికిపోయాడు. అయితే ఫీల్డ్ అంపైర్ తప్పిదంతోపాటు ఆసీస్ రివ్యూ తీసుకోకపోవడం పూజారాకు కలిసొచ్చింది అంపైర్ ఔటిచ్చినా ఆసీస్ రివ్యూ తీసుకున్నా పుజారా గోల్డెన్ డక్‌గా వెనుదిరిగేవాడు. అప్పటికే రెండు రివ్యూలు వేస్ట్‌చేసిన ఆసీస్ మరో సమీక్షకు సాహసించలేదు. దాంతో ఊపిరితీసుకున్న పుజారా లయన్‌వేసిన మరుసటి ఓవర్‌లోనే ఎల్బీగా వెనుదిరిగాడు. మరోసారి అంపైర్ ఔట్ ఇవ్వకపోగా ఈసారి ఆసీస్ కాన్ఫిడెన్స్‌తో రివ్యూకువెళ్లి ఫలితం సాధించింది. రిప్లేలో బంతిముందుగ ఆప్యాడ్‌ను తాకిన తర్వాత బ్యాట్ తాకినట్లు తేలడంతో పుజారా వెనుదిరగక తప్పలేదు. దాంతో 100వ టెస్ట్‌లో డకౌట్‌గా వెనుదిరిగి 8వ బ్యాటర్గఆ పుజారా అప్రతిష్టను మూటగట్టుకున్నాడు.

## ఐఫోన్ యూజర్లకు అలర్ట్: ప్రభుత్వ హెచ్చరిక

**ముంబై, ఫిబ్రవరి 18:** ఆపిల్ ఐఫోన్లు ప్రపంచంలో అత్యంత ఆదరణ పొందిన స్మార్ట్‌ఫోన్లు. చాలా మందికి ఇవంటే మోజు. డిజైన్, ఇతరత్రా ఫీచర్ల కోసం వీటిని ఇష్టపడతారు. ప్రపంచ వ్యాప్తంగా కోట్ల మంది వినియోగిస్తున్న తమ ఫోన్ల భద్రత విషయంలో ఆపిల్ సంస్థ ఎప్పటికప్పుడు నూతన ఐఒఎస్ వెర్షన్లను విడుదల చేస్తూనే ఉంటుంది. వాటిని వెంటనే అప్‌డేట్ చేసుకోవాలని యూజర్లకు సూచిస్తూ ఉంటుంది. అయితే కొంతమంది కొత్త వెర్షన్లను అప్‌డేట్ చేయకుండా పాత వెర్షన్లనే వినియోగిస్తుంటారు. అలాంటి వారిని భారత ప్రభుత్వం హెచ్చరించింది. పాత వెర్షన్లు సురక్షితం కాదని, హ్యాకర్లు సులువుగా వాటిని హ్యాక్ చేస్తున్నారని గుర్తించిన మీదట ప్రభుత్వం ఈ హెచ్చరిక జారీచేసింది. ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖకు అందించిన నివేదిక ప్రకారం ఐఒఎస్‌లో హ్యాకింగ్‌కు అనేక ఆస్కారాలు ఉన్నాయి. యూజర్ల సున్నితమైన సమాచారం చోరీకి గురయ్యే ప్రమాదం ఉంది. 16.3.1, అంతకు ముందటి వెర్షన్లతో ఉన్న ఐఫోన్8 లేదా ఆ తర్వాత వచ్చినవి, ఐపాడ్ ప్రో అన్ని మోడళ్లు, ఐపాడ్ ఎయిర్‌థర్డ్ జనరేషన్, ఆ తర్వాతవి, ఐపాడ్ ఎయిర్ ఫిఫ్త్ జనరేషన్, ఆ తర్వాతివి, ఐపాడ్ మినీ ఫిఫ్త్ జనరేషన్, ఆ తర్వాత వాటిపై



హ్యాకర్ల ప్రభావం ఉంటుందని పేర్కొంది. అలాగే శాంసంగ్ గెలాక్సీ వినియోగదారులకు కూడా భారత ప్రభుత్వం హెచ్చరికలు జారీచేసింది. శాంసంగ్ కూడా తమ యూజర్లకు ఎప్పటికప్పుడు కొత్తవెర్షన్లను సూచిస్తూనే ఉంటుంది. అయితే పాత వెర్షన్లకు అలవాటుపడిన వినియోగదారులు వాటిని అలాగే కొనసాగిస్తుంటారు. ఈ స్మార్ట్‌ఫోన్‌లలో వచ్చే శాంసంగ్ గెలాక్సీ స్టోర్ యాప్‌లో హ్యాకింగ్ ప్రమాద ఆస్కారాన్ని గుర్తించినట్లు సెర్ట్-ఇన్ పేర్కొంది. 4.5.49.8కి ముందటి శాంసంగ్ గెలాక్సీ స్టోర్ యాప్ వెర్షన్‌తో ఫోన్లను ఇది ప్రభావితం చేస్తుంది. అదేవిధంగా మైక్రోసాఫ్ట్ ఎడ్జ్ బ్రౌజర్‌లలోనూ ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ హ్యాకింగ్ ప్రమాదాన్ని గుర్తించింది. 109.0.1518.78కి ముందున్న ఎడ్జ్ బ్రౌజర్ వెర్షన్ వినియోగదారులకు హెచ్చరిక జారీచేసింది. ఇది టార్గెటెడ్ సిస్టమ్‌లో డినైల్ ఆఫ్ సర్వీస్ ఆప్షన్లను కూడా మార్చగలిగే అవకాశాన్ని హ్యాకర్‌కు ఇస్తుంది.

## తగ్గుముఖం పట్టిన బంగారం, వెండి ధరలు

**ముంబై, ఫిబ్రవరి 18:** బులియన్ మార్కెట్లో గత కొన్ని రోజుల నుంచి పరుగులు పెడుతున్న బంగారం ధరలకు బ్రేక్ పడుతోంది. వరుసగా నాలుగో రోజు కూడా పసిడి ధరలు తగ్గాయి. శనివారం 22 క్యారెట్ల తులం గోల్డ్‌పై రూ.200 తగ్గగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.220 తగ్గింది. మారిన ధరలతో ప్రస్తుతం దేశంలోని బులియన్ మార్కెట్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.52వేలుగా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.56,510గా ఉంది. ఇక వెండి ధరలు కూడా బంగారం బాటలోనే పయనిస్తున్నాయి. శనివారం కిలో వెండిపై రూ.400 తగ్గడం విశేషం. ప్రస్తుతం బులియన్ మార్కెట్లో కిలో వెండి ధర రూ.68,600లుగా ఉంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.51,800లుగా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.56,510గా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.51,800లుగా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర 56,510 రూపాయలుగా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల బంగారం ధర




51,800 రూపాయలుగా ఉండగా, 24 క్యారెట్లు 56,510 రూపాయలుగా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల బంగారం ధర 51,850 రూపాయలుగా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర 56,560 రూపాయలుగా ఉంది. హైదరాబాద్‌లో వెండి కిలో 71,200 రూపాయలుగా ఉంది. ఇక ఢిల్లీలో వెండి ధర రూ.68,600 రూపాయలుగా కొనసాగుతోంది.

## వాణిజ్యం

## రూ.1.28 లక్షల కోట్లకు ఎలక్ట్రానిక్స్ తయారీ


**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18:** వచ్చే ఆర్థిక సంవత్సరంలో దేశీయ ఎలక్ట్రానిక్స్ తయారీ రూ.1.28లక్షల కోట్లను దాటుతుందని అంచనా వేస్తున్నట్లు కేంద్ర ఐటి శాఖ వెల్లడించింది. ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన, ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ తయారీని



విస్తరించే చర్యలు తీసుకుంటోంది. ఐటి హార్డ్‌వేర్, పరికరాల తయారీ కంపెనీల కోసం ఉత్పత్తి అనుసంధాన ప్రోత్సాహక పథకాన్ని అమలు చేయబోతోంది. దీని ద్వారా మొత్తం ఎలక్ట్రానిక్స్ తయారీ వచ్చే యేడాది నాటికి కనీసం రూ.1.28 లక్షల కోట్లను అందుకోగలదని, అలాగే 2023-24లో మొబైల్‌ఫోన్‌ల ఉత్పత్తి రూ.లక్ష కోట్లను అధిగమిస్తుందని ఆయన తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఎలక్ట్రానిక్స్ విభాగంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న మొబైల్ ఫోన్ ఉత్పత్తిపై ప్రభుత్వం దృష్టిసారించడం ద్వారా అనుకున్న లక్ష్యం చేరుకోగలమని వెల్లడించారు. కాగా ఎలక్ట్రానిక్ భాగాల తయారీ రంగం సెమీకండక్టర్లు కాకుండా ఇతర ఎలక్ట్రానిక్ భాగాలు, కీలక మాడ్యూళ్ల తయారీకి వచ్చే ఎనిమిదేళ్లకు రూ.80 వేల కోట్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించింది.

## తగ్గుతున్న విదేశీ కరెన్సీ ఖజానా

**ముంబై, ఫిబ్రవరి 18:** ఒక దేశం ఆర్థిక స్థిరత్వానికి వారి దగ్గరున్న విదేశీ మారక ద్రవ్య నిల్వలే కొలమానాలుగా భావించవచ్చు. పొరుగునున్న శ్రీలంక, పాకిస్థాన్‌లో ఇవి అడుగంటటడం కారణంగానే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. విదేశాల నుంచి దిగుమతులు చేసుకోలేక



సతమతమవుతున్నాయి. ఇప్పుడు భారత్‌లోని ఈ విదేశీ నిల్వలు దాదాపు యేడాది కనిష్టానికి పడిపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఫిబ్రవరి 10 నాటికి భారత విదేశీ మారక నిల్వలు 8.3 శాతం మేర పడిపోయినట్లు రిజర్వ్‌బ్యాంకు ఆఫ్ ఇండియా తెలిపింది. 8.31 బిలియన్ డాలర్లు తగ్గి, ప్రస్తుతానికి 566.94 బిలియన్ డాలర్ల విదేశీ మారక ద్రవ్య నిల్వలు అందుబాటులో ఉన్నట్లు ప్రకటించింది. గత 11 నెలల్లో ఇదే అతిపెద్ద వారాంతపు క్షీణత కావడం కలవరపెడుతోంది. అంతకుముందు వారం ఫిబ్రవరి 3 నాటికి విదేశీ నిల్వలు 1.49 బిలియన్ డాలర్లు తగ్గి 575.27కు చేరాయి. అక్టోబరు 2021లో 645 బిలియన్ డాలర్లతో ఆల్‌టైం గరిష్టస్థాయికి వెళ్లాయి. అనంతరం ప్రపంచ పరిణామాల్లో ఏర్పడిన ఒత్తిళ్ల మధ్య రూపాయి విలువలో క్షీణత నమోదవుతూ వస్తోంది. దానిని రక్షించడానికి కేంద్ర బ్యాంకు చేస్తోన్న ప్రయత్నాలవల్ల ఈ తగ్గుదల ఏర్పడినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. భారత విదేశీ కరెన్సీ ఆస్తులు కూడా 7.11 బిలియన్ డాలర్లు తగ్గి 500.59 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. బంగారం నిల్వల్లో కూడా 919 మిలియన్‌డాలర్ల మేర తగ్గుదల నమోదైంది. తద్వారా దాని విలువ 42.86 బిలియన్ డాలర్లకు చేరుకుంది. వరుసగా నాల్గవ వారం కూడా రూపాయి విలువ క్షీణించింది. అయితే నాన్-డెలివరబుల్ ఫార్వర్డ్ మార్కెట్‌లో ఆర్‌బిఐ జోక్యంతో కీలక దిగువ స్థాయికి బలహీనపడ లేదు. కానీ ఆసియాలోని ఇతర కరెన్సీలతో పోలిస్తే రూపాయి నష్టం తక్కువగానే ఉంది. దేశీయ విదేశీ నిల్వల పరిమాణం సౌకర్యవంతంగా ఉందని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా గవర్నర్ ఇటీవల ప్రకటించారు. గతేడాది అక్టోబరు 21 నాటికి 524 బిలియన్ డాలర్ల విదేశీమారక ద్రవ్యం ఉండగా, జనవరి 13 నాటికి 572 బిలియన్ డాలర్లకు పెరిగినట్లు వెల్లడించారు. భారత రుణాలు కూడా అంతర్జాతీయ ప్రమాణాల కంటే తక్కువే ఉన్నట్లు చెప్పారు. మూలధన ప్రవాహాలను నియంత్రించడానికి, దేశీయ కరెన్సీని అంతర్జాతీయ స్థాయిలో ప్రమోట్ చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## రెండు దశాబ్దాల బ్రాండ్లను విక్రయించిన హెచ్‌యుఎల్!

**ముంబై, ఫిబ్రవరి 18:** హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ దశాబ్దాల నాటి రెండు బ్రాండ్‌లు 'అన్నపూర్ణ' 'కెప్టెన్ కుక్'లను ఉపసంహరించుకోవాలని తీసుకున్న నిర్ణయించింది. అయితే ఈ నిర్ణయం దలాల్ స్ట్రీట్‌కు స్టాక్‌పై ఎలాంటి ప్రభావం చూపే అవకాశం లేదని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ఇది నాన్-కోర్ కేటగిరీల నుంచి నిష్క్రమించడానికి కంపెనీ



వ్యూహానికి అనుగుణంగా ఉందన్నారు. ఎఫ్‌ఎంసిజి సింగపూర్‌కు చెందిన రీయాక్టివేట్ బ్రాండ్స్ ఇంటర్నేషనల్‌కు రెండు బ్రాండ్‌లను అన్నపూర్ణ అట్టా, కెప్టెన్ కుక్ ఉప్పు బ్రాండ్లను రూ.60.4 కోట్లకు విక్రయించడానికి ఒప్పందం కుదుర్చుకుంది. 'డ్రెసింగ్స్', స్క్రాచ్ కుకింగ్, సూప్‌ల ప్యాకేజ్డ్ ఫుడ్స్ బిజినెస్‌లో దాని వృద్ధి ఎజెండాను కొనసాగిస్తూనే, నాన్-కోర్ కేటగిరీల నుంచి నిష్క్రమించడాలనే ఉద్దేశంతో హెచ్‌యుఎల్ ఈ నిర్ణయం తీసుకుందని కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. రెండు దశాబ్దాల కంటే పాతది అయినప్పటికీ, 2022లో బ్రాండ్‌ల టర్నోవర్ రూ.127కోట్లు మాత్రమే. ఈబ్రాండ్ల ఆదాయం హెచ్‌యుఎల్ మొత్తం టర్నోవర్‌లో ఒకశాతం కంటే తక్కువగా ఉన్నాయి. ఈ ఒప్పందం 90 రోజులలోపు ముగియనుంది. ట్రేడ్‌మార్క్‌లు, కాపీరైట్‌లు, ఇతర మేధోపరమైన ఆస్తుల విక్రయం ఈ ఒప్పందంలో పూర్తి చేయాల్సి ఉంటుంది. సింగపూర్ కంపెనీకి అనుబంధంగా ఉన్న ఉమా గ్లోబల్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఉమా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లకు ఈ రెండు బ్రాండ్‌లు మళ్లిస్తారు. రెండు దశాబ్దాల క్రితం హెచ్‌యుఎల్ యొక్క 'కెప్టెన్ కుక్' ఉప్పు బ్రాండ్ నేరుగా టాటా సాల్ట్‌తో పోటీపడింది. కానీ టాటా సాల్ట్ అప్పటికి వ్యవస్థీకృత ఉప్పు మార్కెట్‌లో తన స్థానాన్ని బలోపేతం చేసుకుంది. డిసెంబర్ త్రైమాసికంలో టాటా కన్స్యూమర్స్ సాల్ట్ సెగ్మెంట్ ధర తగ్గింపులు ఉన్నప్పటికీ ఆదాయంలో రెండంకెల వృద్ధిని నమోదు చేసింది. కంపెనీ మరింత మార్కెట్ వాటాను పొందింది. ఉప్పులాగే గోధుమ పిండి విభాగంలో కూడా పోటీ దూకుడుగా మారింది.

## యేడాదిలోగా 2,500 ఈవీ ఛార్జింగ్ స్టేషన్‌లు: ఏథర్ ఎనర్జీ!

**బెంగళూరు, ఫిబ్రవరి 18:** ప్రముఖ ఎలక్ట్రిక్ వాహన తయారీ సంస్థ ఏథర్ ఎనర్జీ దేశ వ్యాప్తంగా భారీ సంఖ్యలో మౌలికసదుపాయాలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. వినియోగదారులకు మరిన్ని సేవలందించేందుకు ఈ యేడాది చివరి నాటికి మొత్తం 2,500 ఛార్జింగ్ స్టేషన్లను ఇన్‌స్టాల్ చేయాలని భావిస్తున్నట్లు తెలిపింది. ప్రస్తుతానికి దేశంలోని 80 నగరాల్లో కంపెనీకి వెయ్యికిపైగా ఫాస్ట్ ఛార్జింగ్ స్టేషన్లు ఉన్నాయి. ఇప్పటి వరకు దేశంలో ద్విచక్ర ఈవీల కోసం అతిపెద్ద ఫాస్ట్ ఛార్జింగ్ నెట్‌వర్క్‌ను కలిగి ఉన్నామని, ముఖ్యంగా టైర్2, టైర్3 నగరాల్లో 60 శాతం ఛార్జింగ్ స్టేషన్లు ఇన్‌స్టాల్ చేశామని కంపెనీ వెల్లడించింది. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరిగేందుకు ఛార్జింగ్ సదుపాయాలను పెంచడం ఎంతో కీలకం. దేశీయంగా పటిష్టమైన ఈవీ మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడంపై తాము దృష్టిసారించాం. ఇప్పటికే అతిపెద్ద పబ్లిక్ ఫాస్ట్ ఛార్జింగ్ నెట్‌వర్క్ కోసం భారీగా పెట్టుబడులు పెట్టామని ఏథర్ ఎనర్జీ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ తెలిపారు. కంపెనీ ఛార్జింగ్ సౌకర్యాలను మరింత వేగవంతం చేయాలని నిర్ణయించింది. ప్రజలకు అందుబాటులోనే ఛార్జింగ్ సదుపాయాలు లభించేలా అపార్ట్‌మెంట్, ఆఫీస్, టెక్ పార్క్ ఉండే ప్రాంతాల్లో వీటి ఏర్పాటు ఉంటుందని అన్నారు. కాగా దిగ్గజ ఈవీ సంస్థ హీరోమోటోకార్ప్ మద్దతున్న ఏథర్ ఎనర్జీ గత నెలలో 12,419 యూనిట్లను డెలివరీ చేసింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.